



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

విశాఖపట్నం f: fb.com/vaartha

PUBLISHED FROM VISAKHAPATNAM ,VIJAYAWADA, HYDERABAD, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

16-9-2023 శనివారం సంపుటి : 29 సంచిక : 228, పేజీలు : 10+6 వెల : 6.50








"వైఎస్సార్ కాపు నేస్తం" ద్వారా 45 నుండి 60 ఏళ్లలోపు ఉన్న కాపు, బలిజ, తెలగ, ఒంటరి కులాలకు చెందిన పేద అక్కచెల్లెమ్మలు ఆర్థికంగా నిలదొక్కుకోవాలని, వారికి మంచి జరగాలన్న తపనతో.. ఏటా రూ.15,000 చొప్పున 5 ఏళ్లలో మొత్తం రూ.75,000 ఆర్థిక సాయం అందిస్తున్న జగనన్న ప్రభుత్వం..

నేడు అందిస్తున్న రూ. 536.77 కోట్లతో కలిపి జగనన్న ప్రభుత్వం ఇప్పటివరకు అర్హులైన పేద కాపు అక్కచెల్లెమ్మలకు కేవలం "వైఎస్సార్ కాపు నేస్తం" ద్వారా అందించిన మొత్తం ఆర్థిక సాయం రూ. 2,029 కోట్లు.. ఒక్కో పేద కాపు అక్క చెల్లెమ్మకు నాలుగేళ్ళ కాలంలో అందించిన లబ్ధి అక్షరాలా రూ. 60,000..

## గత ప్రభుత్వ హయాంలో

కాపు, బలిజ, తెలగ, ఒంటరి కులాలకు వివిధ రూపాల్లో 5 ఏళ్లలో సగటున ఏడాదికి కనీసం రూ. 400 కోట్లు కూడా ఇవ్వని దుస్థితి..

## కానీ, మన జగనన్న ప్రభుత్వం 52 నెలల్లోనే

వివిధ పథకాల ద్వారా 77,00,628 మంది కాపు, బలిజ, తెలగ, ఒంటరి కులాల లబ్ధిదారులకు అనేక రెట్లు అధికంగా మొత్తం రూ. 39,247 కోట్ల (DBT + Non DBT) లబ్ధి చేకూర్చింది..

## కాపుల సంక్షేమం కోసం జగనన్న ప్రభుత్వం మేనిఫెస్టోలో చెప్పింది..

### కాపు సంక్షేమం

గత ప్రభుత్వం కాపు రిజర్వేషన్ల విషయంలో మోసం చేయడమే కాకుండా, సంవత్సరానికి రూ. 1,000 కోట్ల చొప్పున 5 సంవత్సరాలలో రూ.5,000 కోట్లు కేటాయిస్తామని హామీ ఇచ్చి ఈ 5 సంవత్సరాలలో కేవలం రూ. 1,340 కోట్లు కేటాయించిన నేపథ్యంలో, మేము ప్రభుత్వంలోకి వచ్చాక కాపు కార్పొరేషన్‌కు సం॥రానికి రూ. 2,000 కోట్లు చొప్పున 5 సంవత్సరాలకు కలిపి రూ. 10,000 కోట్లు కేటాయిస్తాం, ఖర్చు చేస్తాం..

..అని మేనిఫెస్టోలో ఇచ్చిన మాట కన్నా మిన్నగా కాపుల సంక్షేమం కోసం ఇప్పటివరకు కేవలం నాలుగేళ్లలో రూ. 39,247 కోట్ల లబ్ధి చేకూర్చాం..

- ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా కాపుల బలోపేతం కోసం విశేష కృషి.. సామాజిక సమతుల్యత పాటిస్తూ కాపులకు ఒక డిప్యూటీ సి.ఎం తో సహా ఏకంగా 4 మంత్రి పదవులు కేటాయింపు..
- అన్ని నామినేటెడ్ పదవులు, స్థానిక సంస్థల్లో కాపు వర్గాలకు తగు ప్రాధాన్యత..







## తేడా గమనించండి..

కాపు, బలిజ, తెలగ, ఒంటరి కులాల సంక్షేమం కోసం వివిధ పథకాల ద్వారా అందించిన లబ్ధి...

| కాపుల సంక్షేమానికి మనందరి జగనన్న ప్రభుత్వం ఈ 52 నెలల పాలనలో.. | | | కాపు కులాలకు గత ప్రభుత్వ 5 ఏళ్ల పాలనలో.. |
|---|---|---|---|
| పథకం పేరు | లబ్ధిదారులు | లబ్ధి (రూ. కోట్లలో) | |
| DBT (Direct Benefit Transfer) | | | |
| వైఎస్సార్ ఆసరా | 7,16,734 | 2,083 | మాఫీ చేస్తామని చెప్పి ఎగ్గొట్టడంతో మహిళా సంఘాల నిర్వీర్యం.. |
| జగనన్న అమ్మ ఒడి | 4,04,583 | 2,248 | లేదు |
| జగనన్న చేదోడు | 18,019 | 52 | లేదు |
| వైఎస్సార్ ఉచిత పంటల బీమా | 4,33,909 | 655 | అశాస్త్రీయంగా పంట నష్టాల అంచనా.. అయినవారికే పరిహారం.. |
| రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ | 2,11,178 | 191 | ఆలస్యంగా ఏళ్ళతరబడి పెండింగ్‌తో.. అదీ కొందరికే సాయం.. |
| జగనన్న తోడు (వడ్డీ) | 1,79,686 | 7 | చిరు వ్యాపారులను ఆదుకునే పథకమే లేదు.. రుణాలే లేవు, ఇక వడ్డీ చెల్లింపుల ఊసే లేదు.. |
| జగనన్న వసతి దీవెన | 2,08,064 | 387 | ఇచ్చినవే అరకొర ఫీజులు.. అవీ ఏళ్ల తరబడి పెండింగులు.. |
| జగనన్న విద్యా దీవెన | 2,29,030 | 1,192 | |
| వైఎస్సార్ కాపు నేస్తం | 3,57,844 | 2,029 | లేదు |
| వైఎస్సార్ మత్స్యకార భరోసా | 1,335 | 2 | చాలీచాలని సాయం.. అదీ బకాయిలు పెడుతూ |
| వైఎస్సార్ నేతన్న నేస్తం | 2,577 | 35 | లేదు |
| వైఎస్సార్ పెన్షన్ కానుక | 7,19,845 | 7,734 | కోటాలు, కోతలతో వీలైనంతమందికి ఎగ్గొడుతూ.. తమవారికే సాయం.. |
| వైఎస్సార్ రైతు భరోసా | 7,85,700 | 4,383 | లేదు |
| వైఎస్సార్ సున్నా వడ్డీ పంట రుణాలు | 5,52,662 | 105 | ఎప్పుడైనా ఇచ్చే అరకొర సాయం.. |
| వైఎస్సార్ సున్నా వడ్డీ (SHGs) | 8,77,589 | 437 | 2016-17కే స్కీముకు స్వస్తి.. అప్పటికి ఇచ్చింది అతి స్వల్పం.. అప్పుల్లో డ్వాక్రా సంఘాలు.. |
| వైఎస్సార్ వాహన మిత్ర | 29,957 | 84 | లేదు |
| డా॥ వైఎస్సార్ ఆరోగ్య ఆసరా | 28,638 | 45 | లేదు |
| డా॥ వైఎస్సార్ ఆరోగ్యశ్రీ | 1,33,925 | 465 | అరకొర సాయం.. అదీ ఆసుపత్రులకు బకాయిలు పెడుతూ.. అతి తక్కువ ప్రొసీజర్లకే వర్తింపు |
| వైఎస్సార్ బీమా | 8,151 | 143 | అస్మదీయులకే లబ్ధి |
| జగనన్న విదేశీ విద్యా దీవెన | 51 | 14 | ఇచ్చిందే అరకొర, అదీ కొందరికే..! ఎంపిక ప్రక్రియలో అవినీతి, సిఫార్సులకే పెద్దపీట.. |
| అగ్రిగోల్డ్ | 24,617 | 21 | ఒక్క రూపాయి కూడా చెల్లించకుండా లక్షలాది మందిని గాలికి వదిలేసిన వైనం.. |
| తెల్ల రేషన్ కార్డుదార్లకు ప్రత్యేక కోవిడ్ సాయం | 2,12,101 | 21 | వర్తించదు |
| DBT మొత్తం | 61,36,195 | 22,333 | |
| Non - DBT | | | |
| జగనన్న తోడు (రుణాలు) | 1,79,686 | 361 | చిరు వ్యాపారులను ఆదుకునే పథకమే లేదు |
| జగనన్న గోరు ముద్ద | 4,02,076 | 376 | నాసిరకం ఆహారం.. ఉడికీ ఉడకని అన్నం, రుచీపచీ లేని కూరలు.. బకాయిలు |
| వైఎస్సార్ సంపూర్ణ పోషణ | 1,50,800 | 229 | నామమాత్రంగా పౌష్టికాహారం.. అదీ కొందరికే పరిమితం |
| జగనన్న విద్యా కానుక | 4,05,450 | 203 | అరకొరగా కొద్దిమందికే.. అదీ బడులు తెరిచిన 6-7 నెలలకు.. |
| వైఎస్సార్ - జగనన్న ఇళ్ల పట్టాలు (ఇప్పటికే నిర్మాణంలో ఉన్న ఇళ్ళు) | 2,46,080 ఒక్కో ఇంటి స్థలం విలువ కనీసం రూ.5 లక్షలు | 12,304 | లేదు |
| 8వ తరగతి చదువుతున్న పిల్లలకు బైజూస్ కంటెంట్‌తో కూడిన ట్యాబ్‌ల పంపిణీ | 45,105 | 60 | లేదు |
| హౌసింగ్ | 1,35,236 | 3,381 | అతికొద్ది మందికే.. |
| Non - DBT మొత్తం | 15,64,433 | 16,914 | |
| మొత్తం (DBT + Non - DBT) | 77,00,628 | 39,247 | |

శ్రీ. అడపా శేషగిరి, ఛైర్మన్, కాపు సంక్షేమ, అభివృద్ధి కార్పొరేషన్

గమనిక: "వైఎస్సార్ కాపు నేస్తం" కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ. వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి 16 సెప్టెంబర్ 2023 నాడు ఉదయం 11 గంటలకు తూర్పు గోదావరి జిల్లా నిడదవోలులో బటన్ నొక్కి నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లో ఆర్థికసాయాన్ని జమ చేస్తారు.. ఈ కార్యక్రమాన్ని అన్ని ప్రముఖ న్యూస్ ఛానళ్ల లైవ్ లో వీక్షించవచ్చు...

జారీచేసినవారు: కమిషనర్, సమాచార, పౌర సంబంధాల శాఖ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం



శుక్రవారం టిడిపి శ్రేణుల దీక్షాశిబిరాన్ని అడ్డుకుంటున్న పోలీసులు

# భారీగా టిడిపి నిరసనలు, ఆందోళనలు

≫ దామలచెరువుపంచాయతీ పత్తిపాటి గ్రామంలోచంద్రగిరి నియోజకవర్గం ఇన్‌చార్జి పులివర్తిని నాని ఆధ్వర్యంలో సప్తకన్యల శాంతి హోమం చేపట్టారు.. కాకినాడ, గుండేపల్లి మండలం సూరంపాలెం ఆదిత్య కాలేజీలోస్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్‌ను జ్యోతుల నెహ్రూ సందర్శించారు..వివరాలను ప్రొఫెసర్లనుంచి అడిగి తెలుసుకున్నారు.నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కార్యాలయంలో కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి ఆధ్వర్యంలో చంద్రబాబుకు మద్దతుగా నిరసన జ్యోతి కార్యక్రమం నిర్వహించారు. పలాసనియోజకవర్గంలో శాంతి యుతంగా చేస్తున్న దీక్షను పోలీసులు భగ్నం చేశారు. రాయవోటిలోమాజీ ఎమ్మెల్యేరమేష్ కుమార్‌రెడ్డి, పలువురుటీడీపీ నేతలు,. కార్యకర్తలు రక్తదానం చేసి, రక్తంతోసంతకాలు చేసిమద్దతు పలికారు.. పీలేరు టీడీపీ కార్యాలయం వద్ద ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ ఆధ్వర్యంలో నిరాహారదీక్ష చేయగా, పోలీసులు అడ్డుకున్నారు. ఏలూరు జిల్లా ద్వారకా తిరుమల మండలం తిరుమలా యపాలెంలో చేపట్టిన పాదయాత్రను పోలీసులు అడ్డుకున్నారు.గుంటూరు సిటీలో జాతీయ అధికార ప్రతినిధి నసీర్ అహ్మద్ ఆధ్వర్యంలోమసీదులో దువా చేపట్టారు. ఈ దీక్షల్లో పొలిట్ బ్యూరో సభ్యులు నిమ్మకాయల చిన రాజప్ప, సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, కాల్వ శ్రీనివాసులు,నందమూరి బాలకృష్ణ, నక్కా ఆనందబాబు, గోరంట్ల బుచ్చయ్యచౌదరి, ఎంపి షరీఫ్, బొండా ఉమా మహేశ్వర రావు, ఎన్ఎండి ఫరూక్, గల్లాజ యదేవ్, రెడ్డప్పగారి శ్రీనివాసరెడ్డి, పార్లమెంట్ అధ్యక్షుడు కిమిడిణా గార్జున, పల్లా శ్రీనివాసరావు, జ్యోతులనవీన్, రెడ్డి అనంతకుమారి, కెఎస్‌జవహార్, గన్నివీరాంజ నేయులు, నెట్టెం రఘురామ్, తెనాలిశ్రావణ్‌కుమార్, జివి ఆంజనేయులు, ఏలూరి సాంబశివరావు, నూకసాని బాలాజీ,మల్లెల రాజశేఖర్ గౌడ్, బీటెనాయుడు, బికెపార్థసారథి, మల్లెల లింగారెడ్డి, పులివర్తి నాని, నియోజకవర్గ ఇన్‌చార్జిలు, రాష్ట్రకమిటీ సభ్యులు, పార్లమెంట్, నియోజకవర్గ,మండల నాయకులు, ఇన్‌చార్జిలు పాల్గొన్నారు.

# కడప మాజీ మున్సిపల్ కమిషనర్‌కు 30 రోజులు జైలు, రూ.15వేల జరిమానా

## కోర్టు ధిక్కరణ కేసు

**విజయవాడ,సెప్టెంబర్15,ప్రభాతవార్తప్రతినిధి:** కడప మాజీ మున్సిపల్ కమిషనర్ లవన్నకు ఏపీ హైకోర్టు లో ఎదురుదెబ్బ తగిలింది.ఆయనకు నెల రోజులు జైలు శిక్ష, రూ.15వేలు జరిమానాను విధిస్తూ శుక్రవారం ఏపీ హైకోర్టు తీర్పును ఇచ్చింది.కడపకు చెందిన పద్మావతి బాయి అనే మహిళ హైకోర్టు తనకు అనుకూల రీతిలో ఉత్తర్వులు ఇచ్చినట్లు తెలిపినప్పటికి, లవన్న పట్టించుకోలేదని ఆరోపిస్తూ రాష్ట్ర ఉన్నత న్యాయస్థా నాన్ని ఆశ్రయించారు.లవన్నపై హైకోర్టు ధిక్కారణ కేసు వేసారు.నేడుపై హైకోర్టు విచారణను నిర్వహిం చింది.పిటిషనర్ తరపున న్యాయవాది జడ శ్రవణ్‌కుమార్ వాదనలను న్యాయస్థానంలో విన్పించారు.హైకోర్టు ఉత్తర్వులు ఉన్నప్పటికి ఫిర్యాదుదారు ఇంటిని కూల్చివేసి,ఒక రాజకీయ నాయకుని ఇంటికి రోడ్డు వేశారంటూ జడ శ్రావణ్‌కుమార్ హైకోర్టు దృష్టికి తీసుకుని వెళ్లారు.ఈ పిటిషన్‌పై వాదోపవాదాలు విన్న జస్టిస్ సత్తి సుబ్బారెడ్డి కడప మున్సిపల్ అధికారులు తప్పు చేసారని నిర్దారణ అయినట్లు ప్రకటించారు.నెలరోజుల పాటు నేరస్తునికి రూ.30రోజుల జైలు శిక్షతో పాటుగా రూ.15వేలు జరిమానా విధిస్తూ తీర్పును ప్రకటించారు.

# వ్యవస్థల నిర్వహణలో మహిళలు కీలకం

≫ ప్రణాళిక(మేనిఫెస్టో)లో వాగ్దానాలన్నింటిని దాదాపు ప్రజలకు అందుబాటులోకి తీసుకుని రాగలిగామన్నారు. చంద్రబాబు ఎగొట్టిన బకాయిలను ఈ ప్రభుత్వం చెల్లిస్తోం దన్నారు. లక్షల మందికి ఉపాధిని ఇచ్చే ఎంఎస్ఎంఇని బాబు కూల్చేసాడన్నారు. మా ప్రభుత్వ చర్యలతో పారిశ్రామిక రంగం నిలదొక్కు కుందన్నారు. యువతలో స్కిల్ డెవలప్‌మెంట్‌పై ప్రత్యేక దృష్టి పెట్టామన్నారు.గ్రానైట్ పరిశ్రమలకు కుడా ప్రోత్స హకాలు ప్రకటించామన్నారు.ప్రభుత్వంపై పారిశ్రామికవేత్తలకు భరోసా పెరిగిందన్నారు. గతంలో దేనికైనా లంచాలు ఇవ్వాల్సిన పరిస్థితి ఉండేదన్నారు.ఇప్పుడు పారదర్శకంగా పనులు జరుగుతున్నా యన్నారు.చంద్రబాబు మాదిరిగా మేము అవాస్తవాలు ప్రచారం చేయడం లేదన్నారు.పారిశ్రామిక వేత్తలు ప్రభుత్వంపై విశ్వాసం పెరిగిందన్నారు.ఎంఎస్ఎంఇ రంగానికి రూ.2,500కోట్లు ఇస్తాం టీడీలు ఇవ్వ మన్నారు. చిన్న తరహా పరిశ్రమలను ప్రోత్సహిస్తున్నామన్నారు.ఎంఎస్ఎంఇ రంగం ద్వారా 12లక్షల మందికి ఉపాధి కల్పిస్తున్నామన్నారు మా ప్రభుత్వ చర్యలతో పారిశ్రామిక రంగం నిలదొక్కుకుందన్నారు.యువతలో స్కిల్ డెవలప్‌మెంట్‌పై ప్రత్యేక దృష్టి పెట్టామన్నారు. గ్రానైట్ పరిశ్రమలకు కూడా ప్రోత్స హకాలు ప్రకటించామన్నారు.ప్రభుత్వంపై పారిశ్రామిక వేతలకు భరోసా పెరిగిందన్నారు.గతంలో దేనికైనా లంచాలు ఇవ్వాల్సిన పరిస్థితి ఉండేదన్నారు.ఇప్పుడు పారదర్శకంగా పనులు జరుగుతున్నా యన్నారు. చంద్రబాబు మాదిరిగా మేము అవాస్తవాలు ప్రచారం చేయ డం లేదన్నారు.పారిశ్రామిక వేత్తలకు ప్రభుత్వంపై విశ్వాసం పెరిగిం దన్నారుఆజాగారికం వర్గాల్లోని పరిపాలన దక్షత ఉన్న మహిళలు,యువతకు గుర్తింపు దేవ్వేదిశలో నామినేటెడ్ పదవుల్లో అత్యధిక భాగస్వామ్యం కల్పించామన్నారు. పాలనా వ్యవస్థలో ప్రాధాన్యతను కల్పించడంతో పాటుగా వారికి సంక్షేమ ఫలాలను కల్పిస్తున్నామన్నారు. సూక్ష్మ,చిన్న, మధ్యతరగతి పరిశ్రమల్లో యువతకు ప్రాధాన్యతను కల్పిస్తున్నామన్నారు. పెట్టుబడిలో రాయితీపాటు,విద్యుత్తు సరఫరాలోను సబ్సిడిని అందిస్తున్నామన్నారు.ప్రతి సం క్షేమ పథకానికి ప్రాధాన్యత ఉంది.ఆయా పథకాల అమలు వలన ఇంచుమించు నాలుగుకోట్లమందికి లబ్ది చేకూరుతుందన్నారు.

# ఆయిల్ ట్యాంకర్‌ను ఢీకొన్న అంబులెన్స్

≫ వైపు నుండి వేగంగా వెళ్లి ఢీకొంది. ఈఘటనలో ఉమేష్ చంద్ర సాహు(46), అతని భార్య రష్మితా సాహు(45), త్రిలోచన్ నాయక్(63), బిజయ్ నాయక్(56)లు తీవ్రగాయాలకు గురై అక్కడిక్కడే మృతి చెందారు. అలాగే అంబులెన్స్ డ్రైవర్ సంజయ్ కుమార్ జేన(30), అంబులెన్స్‌లో ప్రయాణిస్తున్న జసిన్ కుమార్ సాహు, బేబి బ్రాదన్‌లకు తీవ్ర గాయాలయ్యాయి. వీరిని వెంటనే చికిత్స నిమిత్తం చిత్తూరు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. అక్కడ నుండి మెరుగైన వైద్యం కోసం వేలూరు సీఎంసీకి తరలించగా అంబులెన్స్ డ్రైవర్ సంజయ్ కుమార్ సేన(30) మృతి చెందారు. సంఘటన సమాచారం తెలుసుకున్న చిత్తూరు రూరల్ వెస్ట్ సీఐ రవిశంకర్‌రెడ్డి, తవణంపల్లె, కాణిపాకం, యాదమరిఎస్సైలు సుధాకర్‌రెడ్డి, శ్రీనివాస్, సుమన్‌లు సిబ్బందితో సంఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. ఈమేరకు జెసిబి సహాయంతో అంబులెన్స్‌ను బయటకు తీసి అందులోని మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం చిత్తూరు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ఈమేరకు తవణంపల్లె పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# తుఫాన్ వాహనం,లారీ ఢీ

≫ తిరుమల దర్శనానికి వెళ్లి తిరుగు ప్రయాణంలో కేవీ.పల్లె మండలం మఠంపల్లె వద్ద శుక్రవారం వేకువజామున 3గంటల ప్రాంతంలో ఘోర రోడ్డు ప్రమాదం జరగడంతో అక్కడికక్కడే ఐదుగురు మతిచెందగా 11 మంది తీవ్రగాయాలైయ్యాయి. అందులో ఏడుగురు పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన చికిత్స కోసం తిరుపతి రుయాసుపత్రికి తరలించారు.మతదేహాలను పీలేరు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఈసంఘటనా స్థలాన్ని జిల్లా ఎస్పీ కృష్ణారావు, డీఎస్పీ మహబూబ్‌బాషా పరిశీలించారు. వీరి వెంట కలకడ సీఐ నాగేంద్ర, ఎస్సై తిప్పేస్వామి, ఎస్సై లోకేష్ ఉన్నారు. ఈ మేరకు కేవి పల్లె ఎస్సై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# రూ.20ల స్టాంపును విడుదల చేసిన హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్

## ఇక నుండి ప్రతి పిటీషన్‌పై రూ.20లు అతికించాలన్న బార్ కౌన్సిల్ చైర్మన్ ఘంటా రామారావు

### పాల్గొన్న బార్ కౌన్సిల్ సభ్యులు చిదంబరం తదితరులు

**విజయవాడ,సెప్టెంబరు 15,ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం, ఎపి న్యాయవాదుల సంక్షేమ నిధి చట్టం, 1987ను సవరించింది. దాని ప్రకారం సంక్షేమ నిధి స్టాంపును ముద్రించడానికి వీలు కల్పిస్తుందని, దీని ప్రకారం ప్రతి పిటీషన్ పై రూ.20 స్టాంపు అతికించాల్సి ఉంటుందని బార్ కౌన్సిల్ చైర్మన్ ఘంటా రామారావు పేర్కొన్నారు. ఈ స్టాంపును శుక్రవారం హైకోర్టు ప్రాంగణంలో రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్,న్యాయమూర్తులు,బార్ కౌన్సిల్ సభ్యులు చిదంబరం,అడ్వకేట్ జనరల్ సమక్షంలో స్టాంపును ప్రధాన న్యాయమూర్తి విడుదల చేశారు. కార్యక్రమానికి రాష్ట్ర బార్ కౌన్సిల్ చైర్మన్ గంటా రామారావు అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ న్యాయకార్యదర్శి,రాష్ట్ర బార్ కౌన్సిల్ సభ్యులు,ఎపి హైకోర్టు న్యాయవాదుల సంఘ అధ్యక్షులు,ఆఫీస్ బేరర్లు,సీనియర్ న్యాయవాదులు,న్యాయవాద సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా చైర్మన్ గంటా రామారావు మాట్లాడుతూ సవరించిన చట్టం ప్రకారం రూ.20 విలువైన స్టాంపు ప్రతిని ఇంటెర్మ్ అప్లికేషన్,వివిధ పిటీషన్‌లపై అతికించాలని, తద్వారా సంక్షేమ నిధిని సమీకరించడానికి, న్యాయవాదులకు ప్రయోజనం అందించడానికి వీలు కలుగుతుందన్నారు. సదరు స్టాంపు నోటిపై చేయబడిన తేదీ నుండి అతికించాల్సి ఉంటుందని ఆయన పేర్కొన్నారు. అనంతరం బార్ కౌన్సిల్ సభ్యులు చిదంబరం తదితరులు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాగూర్‌కు జ్ఞాపికను బహూకరించారు. కార్యక్రమాన్ని బార్‌కౌన్సిల్ ఆఫ్ ఇండియా సభ్యులు ఎ.రామిరెడ్డి ధన్యవాదాలు ప్రతిపాదిస్తూ ముగించారు.

SINGAM KUIL ORANGE FRIDAY
DrawDate on:15/09/23

DAY - SINGAM SERIES Dr No:204
1st Prize Rs.100000/- 257583
2nd Prize Rs.7000/- 88310
3rd Prize Rs.3500/-
19156 26415 38677 39753 45236
48902 52833 56192 75570 99257
4th Prize Rs.200/-
0945 1524 2351 2738 3528 4292 6476
6570 8589 8654
5th Prize Rs.100/-
3180 3396 4097 4533 4974 5802 6512
7075 7771 8795
6th Prize Rs.50/-
0041 1616 2790 4267 5644 7228 8652
0134 1663 2792 4313 5683 7235 8689
0156 1677 2838 4373 5722 7237 8794
0286 1741 2840 4388 5892 7379 8989
0297 1834 2928 4652 6325 7494 9190
0366 1869 3141 4727 6399 7558 9272
0367 1949 3292 4848 6718 7576 9325
0702 2111 3404 4863 6784 7753 9366
0787 2171 3413 4878 6892 7878 9495
1339 2270 3514 4912 6958 8157 9505
1401 2282 3613 5018 7022 8161
1429 2391 3688 5199 7067 8222
1566 2467 3864 5302 7089 8275
1571 2490 4094 5310 7140 8376
1614 2758 4173 5500 7214 8591

DAY - KUIL SERIES Dr No:204
1st Prize Rs.100000/- 896851
2nd Prize Rs.7000/- 58151
3rd Prize Rs.3500/-
15084 17782 39309 45190 45347
57068 60973 67076 75621 95911
4th Prize Rs.200/-
0357 0650 0966 3319 4973 6949 6967
7200 9150 9813
5th Prize Rs.100/-
0300 0437 4492 4914 4938 5292 6186
7098 7301 8624
6th Prize Rs.50/-
0000 1480 2862 5145 6605 8086 9384
0197 1541 2947 5182 6699 8223 9421
0204 1794 3136 5183 6755 8231 9461
0380 1804 3635 5198 6757 8274 9498
0403 1909 3656 5314 6878 8378 9525
0549 2063 3747 5378 7024 8442 9671
0741 2117 3773 5474 7126 8490 9782
0880 2276 4034 5484 7286 8584 9821
0999 2285 4115 5653 7398 8725 9854
1034 2286 4466 5709 7426 8770 9890
1063 2322 4690 5789 7564 8801
1164 2534 4800 5940 7722 8877
1237 2580 4903 5982 7896 8898
1238 2589 4996 6104 7967 9253
1432 2621 5064 6135 7991 9284

ROSA DEAR GOLD FRIDAY
DrawDate on:15/09/23

DAY - ROSA SERIES Dr No:204
1st Prize Rs.100000/- 631214
2nd Prize Rs.7000/- 48104
3rd Prize Rs.3500/-
01187 06117 35365 48408 59955
64852 73505 75581 85420 97739
4th Prize Rs.200/-
2212 3865 3977 4701 6036 6474 6649
8675 8903 9081
5th Prize Rs.100/-
0141 0880 2658 4013 4637 5309 6563
7740 8700 8714
6th Prize Rs.50/-
0006 1649 2788 4045 5292 7639 9132
0007 1654 2892 4094 5380 7641 9134
0086 1764 2915 4304 5586 7675 9492
0094 1859 2947 4327 5636 7852 9542
0125 1965 2956 4396 5767 7983 9575
0216 2079 3295 4402 5928 8008 9731
0725 2154 3310 4454 6060 8118 9799
0727 2341 3314 4552 6335 8248 9863
0763 2397 3344 4567 6503 8277 9891
0826 2453 3389 4608 6864 8535 9976
0864 2589 3396 4767 7255 8588
0866 2590 3409 4863 7268 8615
0998 2620 3753 4904 7343 8647
1522 2715 3854 4939 7363 8728
1547 2743 4034 4976 7552 8902

DAY - DEAR SERIES Dr No:204
1st Prize Rs.100000/- 918709
2nd Prize Rs.7000/- 48974
3rd Prize Rs.3500/-
05532 25938 37202 45015 46501
47083 62678 78300 90645 99643
4th Prize Rs.200/-
0541 0552 3776 3824 4369 6055 7214
7345 8947 9370
5th Prize Rs.100/-
1269 3667 4298 4422 6425 6919 8080
9456 9661 9850
6th Prize Rs.50/-
0150 1891 3656 4771 5743 6861 8665
0254 1893 3735 4775 5745 6965 8995
0264 1935 3769 4909 5784 7115 9093
0268 1989 3992 4990 5843 7170 9465
0423 2062 4012 5031 6070 7207 9485
0738 2128 4110 5046 6173 7304 9508
0797 2227 4260 5090 6511 7325 9595
0873 2344 4262 5112 6540 7467 9747
1080 2767 4278 5195 6546 7501 9832
1081 2831 4377 5238 6572 7676 9836
1202 2869 4702 5428 6604 7692
1280 3141 4705 5579 6642 7747
1294 3427 4719 5583 6720 7800
1555 3468 4766 5727 6785 8257
1598 3611 4768 5738 6823 8336

THANGAM VAIRAM CHARM FRIDAY
DrawDate on:15/09/23

DAY - THANGAM SERIES Dr No:204
1st Prize Rs.100000/- 343100
2nd Prize Rs.7000/- 43394
3rd Prize Rs.3500/-
04042 04243 08667 19537 25736
38873 39572 40330 47697 58947
4th Prize Rs.200/-
0909 1406 2320 3482 4778 6230 6544
7422 8853 9416
5th Prize Rs.100/-
0083 0341 1628 1723 1970 3513 5138
6859 7145 8537
6th Prize Rs.50/-
0124 1634 3378 4764 6288 7405 8871
0352 1800 3529 4879 6401 7445 9031
0450 1936 3587 4969 6546 7543 9213
0593 2264 3752 4985 6588 7745 9216
0632 2546 3769 4989 6597 7825 9292
0713 2585 4023 5025 6703 8018 9311
0718 2671 4074 5192 6736 8143 9326
0792 2677 4102 5195 6760 8147 9353
1109 2683 4130 5326 6827 8181 9524
1181 2716 4143 5476 6945 8285 9802
1231 2767 4181 5755 7042 8476
1353 3158 4364 5912 7097 8535
1443 3172 4428 5950 7167 8656
1468 3202 4513 6164 7209 8677
1494 3301 4757 6247 7329 8766

DAY - VAIRAM SERIES Dr No:63
1st Prize Rs.50000/- 173985
2nd Prize Rs.7000/- 77413
3rd Prize Rs.3500/-
04301 04360 19848 30864 40853
46957 49204 59866 87084 96910
4th Prize Rs.200/-
1080 1405 1603 2489 4091 4103 4215
4875 6397 8512
5th Prize Rs.100/-
0442 0527 1144 2158 4515 5796 5891
6564 9548 9614
6th Prize Rs.50/-
0310 2244 3359 4413 5376 6968 8384
0327 2309 3422 4524 5488 6976 8740
0400 2368 3503 4581 5501 7157 9033
0450 2464 3576 4599 5736 7202 9202
0536 2594 3607 4614 5745 7292 9233
0994 2622 3724 4660 5882 7465 9366
1049 2674 3804 4711 5992 7560 9392
1087 2680 3822 4712 6164 7639 9396
1191 2716 3892 4719 6287 7676 9770
1261 2984 4012 4724 6295 7811 9799
1410 3024 4072 4793 6322 7985
1718 3053 4159 4814 6363 8182
1869 3268 4180 4938 6546 8221
1991 3331 4210 5152 6647 8336
2030 3349 4313 5318 6730 8340

NALLANERAM MANI CHARM FRIDAY
DrawDate on:15/09/23

DAY - NALLANERAM SERIES Dr No:204
1st Prize Rs.50000/- 164191
2nd Prize Rs.7000/- 80107
3rd Prize Rs.3500/-
10066 31391 40195 55027 66941
77741 83356 89659 90834 95194
4th Prize Rs.200/-
1374 2296 2777 3633 6404 6465 7941
8746 9507 9663
5th Prize Rs.100/-
0290 1552 2023 3097 3188 4806 5100
6889 7733 9070
6th Prize Rs.50/-
0252 1921 3568 4809 6022 7701 8678
0280 1957 3763 4872 6038 7705 8688
0505 2146 3767 4900 6292 7714 8984
0514 2624 3918 5024 6347 7726 9104
0697 2835 4041 5115 6565 7827 9175
0718 2866 4065 5126 6728 7834 9625
0777 2996 4112 5226 6749 7862 9645
0783 3164 4252 5248 6841 7975 9726
0847 3196 4418 5381 6923 8065 9875
0889 3211 4442 5433 6973 8135 9941
0975 3250 4454 5569 6981 8252
0997 3318 4484 5583 7024 8485
1318 3339 4532 5613 7430 8497
1583 3363 4719 5814 7487 8552
1899 3510 4744 6011 7498 8619

DAY - MANI SERIES Dr No:63
1st Prize Rs.50000/- 449523
2nd Prize Rs.7000/- 82280
3rd Prize Rs.3500/-
16839 32479 56360 57026 60060
62633 68093 85616 95568 97931
4th Prize Rs.200/-
1858 2983 3229 3778 3837 4739 6613
7840 8622 9886
5th Prize Rs.100/-
0588 1560 2151 3074 3589 3622 7846
9030 9294 9386
6th Prize Rs.50/-
0046 1611 2720 4329 5906 7307 8828
0109 1658 2827 4454 5944 7313 8912
0110 1676 2925 4479 6120 7490 9097
0136 1725 2937 4624 6157 7491 9197
0173 1800 3041 4717 6206 7527 9417
0477 1818 3299 4814 6228 7542 9490
0547 1899 3347 4821 6454 7626 9589
0603 1910 3416 4922 6610 7857 9696
0624 2125 3481 5039 6912 7878 9740
0676 2220 3625 5204 6931 7916 9982
0743 2379 3708 5374 6956 8057
0744 2404 3722 5379 7079 8390
0870 2531 3766 5442 7124 8631
1014 2599 3858 5682 7207 8728
1333 2709 3898 5884 7258 8753

KUMARAN VISHNU STORM FRIDAY
DrawDate on:15/09/23

DAY - KUMARAN SERIES Dr No:204
1st Prize Rs.50000/- 842640
2nd Prize Rs.7000/- 35931
3rd Prize Rs.3500/-
06784 24835 28542 32066 32205
38845 52414 56945 57000 94633
4th Prize Rs.200/-
1412 2224 3237 3990 5754 6219 7841
7920 8550 9578
5th Prize Rs.100/-
0549 0800 3648 3844 4624 4818 5892
5894 7665 8579
6th Prize Rs.50/-
0002 1278 2949 4776 5865 7413 9201
0005 1378 2951 4794 6142 7670 9484
0135 1394 2953 4966 6198 7673 9533
0147 1532 3124 4988 6231 7828 9637
0158 1667 3179 5023 6272 7850 9680
0258 1866 3293 5047 6347 7976 9694
0266 2330 3337 5052 6398 8095 9715
0270 2353 3470 5167 6463 8223 9768
0319 2449 3808 5211 6653 8287 9847
0671 2550 3855 5275 6677 8456 9850
0791 2740 3922 5357 6862 8594
0870 2848 3967 5428 7048 8784
1072 2856 4408 5578 7277 8937
1210 2893 4416 5725 7321 9018
1246 2909 4496 5740 7323 9082

DAY - VISHNU SERIES Dr No:204
1st Prize Rs.50000/- 252426
2nd Prize Rs.7000/- 57142
3rd Prize Rs.3500/-
04457 13477 15894 36695 38935
44744 58335 62643 69134 98947
4th Prize Rs.200/-
0015 4819 5786 6421 6699 7023 9355
9516 9629 9922
5th Prize Rs.100/-
0712 1544 2427 2726 5205 5721 6116
6616 6687 8424
6th Prize Rs.50/-
0074 1283 2819 4451 5541 7133 9550
0132 1325 2881 4455 5545 7311 9644
0390 1357 2888 4502 5557 7377 9656
0396 1418 2911 4552 5706 7587 9664
0650 1684 3020 4668 5780 7822 9741
0683 1813 3146 4805 5870 8187 9775
0813 1882 3187 4818 6071 8265 9814
0871 1976 3302 4864 6089 8537 9912
0872 2283 3444 4874 6224 8623 9944
0992 2540 3887 5049 6436 8968 9948
1014 2603 4091 5075 6540 8971
1015 2644 4140 5296 6647 9215
1060 2756 4164 5350 6798 9267
1107 2765 4247 5384 6832 9431
1137 2799 4440 5532 6971 9462

SWARNALAXMI LION DIAMOND FRIDAY
DrawDate on:15/09/23

SWARNALAXMI SERIES Dr No:204
1st Prize Rs.50000/- 952995
2nd Prize Rs.7000/- 85737
3rd Prize Rs.3500/-
17919 28705 39303 41678 52377
63209 74150 74962 85415 96121
4th Prize Rs.200/-
0387 0956 1240 2145 5675 6779 7294
8684 8955 9044
5th Prize Rs.100/-
0250 2686 3116 5451 6836 7251 8127
9609 9869 9948
6th Prize Rs.50/-
0110 2266 4018 4995 6293 7764 8601
0213 2440 4146 4997 6336 7847 8612
0445 2555 4244 5010 6458 7878 8932
0670 2695 4388 5146 6467 7907 9100
0823 3052 4398 5208 6580 7913 9313
1096 3298 4435 5292 6618 7914 9331
1169 3352 4457 5380 7033 7975 9428
1676 3493 4472 5463 7075 8112 9874
1706 3507 4497 5536 7357 8209 9911
1779 3743 4513 5564 7368 8246 9920
1855 3813 4614 5689 7452 8269
1911 3814 4670 5766 7500 8300
1918 3906 4750 5831 7554 8401
2029 3983 4830 6123 7660 8417
2078 4008 4863 6137 7682 8500

DAY - LION SERIES Dr No:63
1st Prize Rs.50000/- 816240
2nd Prize Rs.7000/- 51443
3rd Prize Rs.3500/-
16658 27728 38738 49353 51786
62327 62850 73453 84515 95405
4th Prize Rs.200/-
0065 0523 0652 1426 3864 4725 7681
8147 9144 9385
5th Prize Rs.100/-
0431 0813 1656 1768 1886 2434 4221
7558 7847 8417
6th Prize Rs.50/-
0018 1403 2987 4750 6647 7837 9233
0182 1688 3056 4815 6682 7838 9337
0231 1792 3074 4990 6732 7918 9377
0375 1898 3100 5165 6763 8063 9502
0563 2004 3265 5267 6889 8186 9587
0642 2123 3268 5302 6894 8232 9774
0738 2388 3395 5326 7020 8357 9864
0884 2400 3460 5868 7054 8416 9882
0934 2431 3862 5967 7064 8593 9963
0973 2437 3958 5980 7096 8614 9984
1032 2495 4018 6098 7106 8856
1149 2610 4053 6110 7200 8925
1327 2785 4243 6129 7647 8942
1356 2927 4372 6225 7707 8943
1391 2939 4491 6484 7740 9055



శుక్రవారం చంద్రబాబు అక్రమ అరెస్టుకు నిరసనగా బెంగళూరులో ఆందోళన వ్యక్తం చేస్తున్న ఐటి ఉద్యోగులు

# ప్రాణం తీసిన 'పరుగు'

## ఎస్ఐ పోస్టుల దేహదారుఢ్య పరీక్షలో యువకుని మృతి

**గుంటూరు క్రైమ్, సెప్టెంబర్ 15, ప్రభాతవార్త :** గుంటూరు పోలీసు నియామక ప్రక్రియలో భాగంగా 16వ రోజు కొనసాగుతున్న ఎస్సై అభ్యర్థుల ఈవెంట్స్ గుంటూరు రేంజ్ పరిధికి సంబంధించి ఎస్సై ఉద్యోగాల ప్రాథమిక రాత పరీక్షలో అర్హత సాధించిన అభ్యర్థులకు గుంటూరు పోలీస్ పెరేడ్ గ్రౌండ్స్ మైదానంలో దేహదారుఢ్య పరీక్షల్లో భాగంగా అపశృతి నెలకొంది.పరుగు పోటీల్లో పరిగెత్తుతూ మోహన్ అనే ఎస్సై అభ్యర్థి సొమ్మసిల్లి పడిపోయాడు.గమనించిన అధికారులు వెంటనే చికిత్స నిమిత్తం గుంటూరు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. మోహన్ ని పరీక్షించి అక్కడి వైద్యులు అప్పటికే చనిపోయాడని నిర్ధారించారు.



# కేంద్రానికి ఎన్ఎస్‌జి నివేదిక

≫ ఉన్న ఆయన్ను రోడ్డు మార్గంలో విజ యవాడ తరలింపు అంశాన్ని ప్రస్తావిస్తూ చంద్ర బాబు హెలికాప్టర్‌లో తరలింపు అంగీకరించక పోవడంతో ఆయన వాహనంలో తీసుకుని వచ్చి నట్లు తెలిపింది.10వ తేదీ తెల్లవారు జాము 3,30గంటల నుంచి సిట్ కార్యాలయం నుంచి జీజీహెచ్ అనంతరం ఏసీబీ కోర్టుకు తరలిం చినట్లు పేర్కొంది. ఆ రోజు మొత్తంగా కోర్టు వెలుపల పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు నుంచి,కోర్టుహాలు పరిస్థితులుపై నివేదికలో స్పష్టతను ఇచ్చింది.రాజమండ్రి సెంట్రల్ జైలులో ప్రస్తుత భద్రతంశాలపైన నివేదికను ఇచ్చింది. చంద్రబాబు భద్రతా ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్న ఎన్ఎస్‌సీ సిబ్బంది కేంద్రహోంశాఖకు,ఎన్ఎస్‌జీ ప్రధాన కార్యాలయానికి నివేదిక సమర్పిం చింది. నివేదికతో పాటు ఆయా అంశాలపై తగిన ఆధా రాలను ఎన్ఎస్‌సీ తన నివేదికలో పంపినట్లు సమాచారం.

# ప్రతి పౌరుడికి అవగాహన కల్పించేందుకే అంతర్జాతీయ ప్రజాస్వామ్య దినోత్సవం: రిపబ్లిక్ పార్టీ ఆఫ్ ఇండియా

**విజయవాడ, సెప్టెంబరు 15, ప్రభాతవార్త :** ప్రపంచ వ్యాప్తంగా ప్రజాస్వామ్య దినోత్సవం ప్రతి పౌరుడికి అవగాహన కల్పించాలన్న ఉద్దేశంతో నిర్వహించబడుతుందని నేషనల్ సెక్రటరీ రిపబ్లిక్ పార్టీ ఆఫ్ ఇండియా పేరం శివ నాగేశ్వరరావు ప్రకటనలో తెలియచేశారు. ఆ క్రమంలో ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్య సూత్రాలు, ప్రజా స్వామ్య ప్రభుత్వ అంశాలు, ప్రజాస్వామ్యం యొక్క అంతర్జాతీయ పరిధిని ధృవీకరించేందుకు ఇంటర్ పార్లమెంటరీ యూనియన్ ఆధ్వర్యంలో 1997 సెప్టెంబర్ 16 ఈజిప్టు రాజధాని కైరోలో జరిగిన సమావేశంలో ప్రజాస్వామ్యంపై సార్వత్రిక ప్రకటన వెలువడిందని ఆయన తెలియచేశారు. ప్రజాస్వామ్య వ్యవస్థ రూపం కలిగించిన వ్యక్తి భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ అని ధనిక పేద అనే తేడా లేకుండా అందరికి అవకాశం కల్పించిన టువంటి ఓటు అనే ఆయుధాన్ని భారతదేశ ప్రజాస్వామ్యంలో ఒక విలువలు తీసుకొచ్చినటువంటి రోజు ప్రపంచంలోనే అతిపెద్ద భారత రాజ్యాంగ వ్యవస్థ అని అన్నారు. ప్రస్తుతం కుటుంబ పరిపాలన పరిమితం అవుతుందని ప్రతి పౌరులు కూడా రానున్న ఎన్నికల్లో ఎవరు కూడా ఓటును అమ్ముకోవద్దని ఓటుద్వారా మంచి నాయకుని పరిపాలన దక్షత కలిగిన నాయకుడిని ఎన్నుకుని భారతరాజ్యాంగాన్ని కాపాడవలసినదిగా ప్రార్థిస్తున్నానని అన్నారు. డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ అక్టోబర్ 3,1956లో రిపబ్లిక్ ఆఫ్ ఇండియా స్థాపించిన రోజు ఐదు లక్షల జనాభాతో ఆయన నాగపూర్‌లో పేద ప్రజలకు అండగా రిపబ్లిక్ పార్టీ ఆఫ్ ఇండియా అన్నారు. హైదరాబాద్ నగరంలో బహిరంగసభ అక్టోబర్ 3న సభ ఏర్పాటు చేయడం జరుగుతుందని, ఆ బహిరంగ సభకు కేంద్ర మంత్రి రిపబ్లిక్ పార్టీ ఆఫ్ ఇండియా అధ్యక్షులు రాందాస్ అథవాలే ముఖ్యఅతిథిగావిచ్చేశారని ఆర్‌పిఐ నేషనల్‌సెక్రటరీ శివనాగేశ్వరరావుప్రకటనలో తెలిపారు.

# విచారణ 19కి వాయిదా

≫ ఈ కేసులోకి లాగారని ఆరోపించారు. ముఖ్యమంత్రి జగన్ ప్రోద్భలంతో తనను ఇరికించారని ఆరోపించారు.ఈ అంశాల్ని పరిగణనలోకి తీసు కుని బెయిల్ మంజూరు చేయాలని కోర్టును అభ్యర్థించారు. ప్రధాన పిటిషన్ తెల్చేలోపుగా మధ్యంతర బెయిల్ ఇవ్వండని చంద్రబాబు తన పిటిషన్లో కోరారు.

# వారం - వర్జ్యం

16-9-2023 శనివారం

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం
భాద్రపద మాసం, వర్షఋతువు, శుక్ల పక్షం
పాడ్యమి ఉ.9.17; ఉత్తర ఉ.7.35
వర్జ్యం: సా.4.51-6.36
దుర్ముహూర్తం: ఉ.5.56-6.45
శుభ సమయం: ఉ.7.45-8.05
రాహుకాలం: ఉ.9.00-10.30 వరకు

# మావోయిస్టు రాజీ అరెస్ట్

≫ అప్పటి ఆర్‌వైఎఫ్ నాయకుడైన ఎస్ఎ రవూఫ్ బావ జాలానికి ఆమె ఆకర్షితురాలై మావోయిస్టులో చేరినట్లు తెలియజేశారు. ఈమె పార్టీలో అంచలంచెలుగా ఎదుగుతూ ప్రస్తుతం ఆ పార్టీ స్పెషల్ జూన్ కమిటీ మెంబర్ స్థానంలో కొనసాగుతోందన్నారు. కేరళ, తమిళనాడు, కర్ణాటక మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల సరిహద్దులు కలిపే ప్రాంతంలో తన కార్యకలాపాలు కొనసాగిస్తోందని, ఆర్‌వైఎఫ్ పార్టీ కార్యాచరణలో భాగంగా దాడులకు వ్యూహం రచించడం, నిరుద్యోగ యువతను మావోయిస్టు పార్టీలోకి చేర్చుకోవడం, వారికి శిక్షణ ఇవ్వడం, బలవంతంగా ఫండ్స్ సమకూర్చడంలో ఈమె కార్యకలాపాలు కొనసాగిస్తోందన్నారు. శుక్రవారం శ్రీసత్యసాయి జిల్లా కొత్తచెరువు పోలీస్ స్టేషన్ పరిధిలో పుట్టపర్తి డిఎస్‌పి ఆర్ వాసుదేవన్ ఆధ్వర్యంలో స్పెషల్ బ్రాంచ్ ఇన్‌స్పెక్టర్ రవీంద్రనాథ్ రెడ్డి, పుట్టపర్తి రూరల్ సిఐ రాగిరి రామయ్య, కొత్తచెరువు ఎస్‌ప కె.ఎం.లింగన్న, పోలీస్ సిబ్బంది మాయిస్టు పార్టీ స్పెషల్ జోన్ కమిటీ మెంబర్ అయిన మరువపల్లి రాజిని అరెష్ట చేయడం జరిగిందన్నారు. ఆమె వద్ద నుండి 20 వేల నగదు, వివిధ భాషల్లోని విప్లవసాహిత్యం పుస్తకాలను స్వాధీనం చేసుకొని ఆమెపై 20 లక్షల రివార్డ్ ఉందని, ఆమెను అరెస్ట్ చేసి విచారణ చేసి కోర్టులో హాజరుపరచనున్నట్లు ఆయన తెలియజేశారు. అజ్ఞాతంలో ఉన్న మావోయిస్టులు చట్టవ్యతిరేకకార్యకలాపాలు విరమించి వారి కుటుంబ సభ్యుల ద్వాఆర లేదా గ్రామ పెద్దల ద్వారా స్వచ్ఛధంగా పోలీసులు ఎదుట లొంగిపోతే అటువంటి వారికి ప్రభుత్వం తరఫున వచ్చే అన్ని సదుపాయాలను కల్పించడం జరుగుతందని ఎస్‌పి తెలియజేశారు. కాగా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గత కొన్నేళ్ళుగా ఎటువంటి మావోయిస్టు కార్యకలాపాలు, కదలికలు లేని తరుణంలో శ్రీసత్యసాయి జిల్లా కదిరి ప్రాంతంలో ఇంతకాలం అజ్ఞాతంలో ఉంటున్న మావోయిస్టు రాజీ పోలీసులకు పట్టుబడడం, ఆమె వ్యవహారం బయట పడడం సంచలనాంశమైంది. కాగా అటు తెలంగాణలో, ఇటు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉన్న భార్య భర్తలు ఇరువురినీ తెలంగాణ పోలీసులు, ఆంధ్రపోలీసులు ఒకే సారి అరెస్ట్ చేయడం విశేషం.

# వార్తాఫలం

**మేషం:** మీ వైఖరిలో మార్పులు ఏర్పడతాయి. వ్యాపారస్తులు మెలకువతో వ్యవహరించడం మంచిది.

**వృషభం:** కొనుగోలు, అమ్మకాలకు సంబంధించిన అంశాలు సానుకూలం. దైవ చింతన కలిగి వుంటారు.

**మిథునం:** ధనాన్ని ఇచ్చి పుచ్చుకునే విషయాల్లో జాగ్రత్త. అనుకూలమైన ఉత్తర్వులు చేతికందుతాయి.

**కర్కాటకం:** పుస్తక పఠనం సాగిస్తారు. నిందారోపణలకు గురి చేస్తున్న వారిని గుర్తిస్తారు. స్వల్ప ధన లాభ సూచన.

**సింహం:** బహుమతులు అందుకుంటారు. ఉపయుక్తమని భావించిన ప్రతి అంశం పట్ల శ్రద్ధ వహిస్తారు.

**కన్య:** జీవిత భాగస్వామితో సమాలోచనలు సాగిస్తారు. ఉద్యోగస్తులకు అనుకూలం.

**తుల:** దీర్ఘాలోచనలు చేస్తారు. పెద్దల సలహాలు తప్పకుండా పాటిస్తారు. పొదుపు పైన దృష్టి సారిస్తారు.

**వృశ్చికం:** ఆరోగ్యం నలతగా ఉంటుంది. ఓర్పు, నేర్పులతో వ్యవహరిస్తారు. క్రమశిక్షణ పాటిస్తారు.

**ధనుస్సు:** సంస్కృతి, సాంప్రదాయాల పట్ల ఆసక్తి కనబరుస్తారు. లౌక్యంగా వ్యవహరిస్తారు. రుణాలు తీరుస్తారు.

**మకరం:** మంచి నైపుణ్యం కనబరుస్తారు. ఉచిత సలహాలకు దూరంగా ఉంటారు. ఆదాయ, వ్యయాలు సమానం.

**కుంభం:** ఆంతర్యం బయట పడకుండా గోప్యంగా వ్యవహరిస్తారు. వ్యవహారాలు సానుకూలం. ఆర్థికంగా బాగుంటుంది.

**మీనం:** దైనందిన కార్యక్రమాలలో మార్పులు చేస్తారు. చిరు పరిచయాలను బలపరచుకుంటారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
విశాఖపట్నం fb.com/vaartha
PUBLISHED FROM VISAKHAPATNAM, VIJAYAWADA, HYDERABAD, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
16-9-2023 శనివారం సంపుటి : 29 సంచిక : 228, పేజీలు : 10+4 వెల : 6.50

ప్రాణం తీసిన పరుగు: ఎస్ఐ పరీక్షలో యువకుని మృతి 2లో
కర్ణాటక విద్యాసంస్థల్లో రాజ్యాంగ పీఠిక తప్పనిసరి 5లో

చంద్రబాబు మధ్యంతర బెయిలుపై

## విచారణ 19కి వాయిదా

### ఈలోగా సిఐడి కౌంటర్ దాఖలు చేయాలని ఎసిబి కోర్టు ఆదేశం



**విజయవాడ,సెప్టెంబర్ 15,ప్రభాతవార్తప్రతినిధి:** స్కిల్‌డెవలప్‌మెంట్ కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న మాజీ ముఖ్యమంత్రి మధ్యంతర బెయిల్‌కోసం దాఖలు చేసి పిటిషన్ వాయిదా పడింది. ఈ పిటిషన్‌పై విచారణను ఈ నెల 19కివాయిదా వేస్తూ విజయవాడ ఏసీబీ కోర్టు ఉత్త_ర్వులు జారీ చేసింది. ఈ లోపుగా సిఐడి కౌంటర్ దాఖలు చేయాలని ఏసీబీ కోర్టు ఆదేశించింది. హైకోర్టులో క్వాష్ పిటిషన్ పెండింగ్ లో ఉండటాన్ని ఏసీబీ న్యాయమూర్తి నేడు బెయిల్ అభ్యర్థనపై విచారణ సందర్భంగా ప్రస్తావించారు. మధ్యంతర బెయిల్‌పై విచారిస్తే క్వాష్ పిటిషన్‌పై ప్రభావం పడుతుందనే అభిప్రాయాన్ని వ్యక్తంచేసారు. బెయిల్‌పై తమ వాదనలు వినాలని చంద్రబాబు న్యాయవాది దమ్మాలపాటి శ్రీనివాస్ కోర్టును అభ్యర్థించారు. కౌంటరు దాఖలకు సీఐడీ తరపున్యాయవాది గడువు కోరారు. ఏపీ నైపుణ్యాభివృద్ధి సంస్థ నిధుల వినియోగంలో అక్రమాలు జరిగాయనే అభియోగాలపై సీఐడీ తనపై నమోదు చేసిన కేసులో బెయిల్ మంజూరు చేయాలని కోరుతూ నిన్ననే చంద్రబాబు తన న్యాయవాదుల ద్వారా ఏసీబీ కోర్టులో పిటిషన్ దాఖలు చేసారు. ప్రాథమిక ఆధారాలు లేకపోయినా సీఐడీ కేసులో తన పేరు ఎప్పుడు చేర్చారో కనీసం తనకు తెలియజేయ లేదన్నారు. ఏ ఆధారాలతో తనను నిందితుడిగా చేర్చారో చెప్పేందుకు సీఐడీ ప్రాథమిక వివరాలు లేవన్నారు. రాజకీయ ప్రతీకారంతో దురుద్దేశపూర్వకంగా తనను

≫2

వ్యవస్థల నిర్వహణలో

# మహిళలు కీలకం

### ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీ వర్గాల సమర్థతకు గుర్తింపు

### పరిశ్రమల్లో యువతకు ప్రాధాన్యం

### పారదర్శకంగా పాలన: సిఎం జగన్



**విజయవాడ.సెప్టెంబరు15,ప్రభాతవార్తప్రతినిధి:**మహిళలకు రాజకీయాల్లో కీలస్థానం కల్పించే దిశగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అడుగులు ముందుకు వేస్తోందని ఏపీ సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు. పేదల సమస్యలను శాశ్వతంగా పరిష్కరించే దిశగా కార్పోరేషన్‌లు ఏర్పాటు చేసామన్నారు. ఇందులో చైర్మన్లు, డైరెక్టర్లు వరకు స్త్రీలకు 50శాతం అవకాశం కల్పించామన్నారు. అవినీతి రహిత పారదర్శక పాలనను అందించే దిశలోనే రాష్ట్ర ప్రభుత్వం కార్యచరణను చేపట్టిందని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు. ఎక్కడ అవినీతి జరిగినట్లు సమాచారం అందినా ఆ దిశలో స్పందించి ప్రభుత్వ యం త్రాంగం పని చేస్తుందన్నారు. సంక్షేమ కార్యక్రమాలను అవినీతికి తావులేకుండా పారదర్శకతతో అమలు చేస్తున్నామన్నారు, అవినీతి తలెత్తకుండా ప్రత్యేక కాల్ సెంటరును ఏర్పాటు చేసి. బాధితులు నేరుగా ఫిర్యాదు చేసే అవకాశం కల్పించామన్నారు. అవినీతి నిరోధం కోసం అందుబాటులోకి వచ్చిన 14400టోల్ ఫ్రీ నెంబరును మరింతగా ప్రజలు వినియోగించుకోవాలన్నారు. ఈ కాల్‌సెంటరు వచ్చే ప్రతి ఫిర్యాదు పరిష్కారం అవుతుందన్నారు. అధికారులనుంచి ఫిర్యాదులు, వాటి పరిష్కారంపై ఎప్పటికప్పుడు నివేదికలు అందించాలన్నారు రాష్ట్రానికి ఆదాయం వచ్చే మైనింగ్ కార్యకలపాలపై దృష్టి పెట్టాలన్నారు. రాష్ట్రంలో ఉన్న ఎర్రచందనం నిల్వలను విక్రయించేందుకు కేంద్రం నుంచి అనుమతులు తీసుకోవాలన్నారు. వివిధశాఖ అధికారుల పలు అభివృద్ధి పనుల ప్రగతితో సహా పలు అంశాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆయా కార్యక్రమాల అమలుపై మౌఖిక ఆదేశాలు జారీ చేసారు. ప్రభుత్వం నిర్వహిస్తున్న సంక్షేమ కార్యక్రమాలకు సంబంధించి అధికారులతో సీఎం జగన్ పలు పర్యాయాలు ప్రస్తావించారు. ఈ సందర్భంలో వైద్య రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకుని వచ్చామన్నారు. రూ. ఐదు లక్షలలోపు ఆదాయం వున్న అందరికి ఆరోగ్యశ్రీ వర్తింపజేసామన్నారు. రేషన్ బియ్యంతో సహా నిత్యావసర వస్తువులు డోర్‌డెలవరీ చేస్తున్నామన్నారు. రైతు భరోసా ద్వారా రైతులకు ఆర్థిక సాయం చేస్తున్నామన్నారు. పరిపాలనా వ్యవస్థలో పూర్తిగా మార్పులు తీసుకుని రావడం ద్వారా రాష్ట్రాన్ని ప్రగతి పథంలో ముందుకు తీసుకుని వెళ్తుతున్నామని సీఎం వైఎస్ జగన్మో హనరెడ్డి అన్నారు. ప్రజల అవసరతలకు అనుగుణంగా అన్ని సేవలు, సదుపాయాలు అందుబాటులోకి తీసుకుని వస్తున్నామన్నారు. వ్యవ సాయ రంగంలో విప్లవాత్మకమార్పులు చోటు చేసుకుంటున్నాయన్నారు. పరిపాలనా వ్యవస్థను ప్రజల వద్దకే తీసుకుని వెళ్ళామన్నారు. ప్రతి రెండువేల జనభా కలిగిన గ్రామాన్ని యూ నిట్‌గా తీసుకుని గ్రామ సచివాలయాలు ఏర్పాటు చేసామన్నారు. ప్రభుత్వ పథకాలు, అన్ని రకాల సంక్షేమసేవలను ప్రజల గడపవద్దకే తీసుకుని వెళ్ళామన్నారు. అవినీతిలేని, పారదర్శకత ఉన్న ఓ గొప్పపాల నావ్యవస్థను సృష్టించామన్నారు. అర్హులైన అందరికి సంతృప్త స్థాయిలో ప్రభుత్వ పథకాలు, సేవలు అందిస్తున్నామన్నారు. ఎన్నికల

≫2

మేం ప్రతిఘటనకు దిగితే

# ప్రభుత్వం తట్టుకోలేదు..

### విద్యార్థులపై అక్రమ కేసులు పెడితే ఊరుకోం

### చంద్రబాబుకు జరిగిన అన్యాయాన్ని చెప్పడానికే ఢిల్లీ వచ్చా: లోకేష్

**విజయవాడ,సెప్టెంబర్15,ప్రభాతవార్తప్రతినిధి:** చంద్రబాబు అక్రమ అరెస్ట్‌పై స్పందించి ఆందోళనకు ఉపక్రమిస్తున్న విద్యార్థులపై పోలీసుల అరాచక ప్రవర్తనను సహించేది లేదని తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యదర్శి నారా లోకేష్ హెచ్చరించారు. అన్యాయాన్ని ప్రతిఘటిస్తున్న వారిపై రాజ్యాంగ విరుద్ధంగా చర్యలు తీసుకుంటే తాము చాలా తీవ్రస్థాయిలో బదులు ఇస్తామన్నారు. నారా లోకేష్ ఢిల్లీలో పర్యటిస్తున్నారు. అక్కడ మీడియాతో ఆయన మాట్లాడుతూ చంద్రబాబును అరెస్ట్ చేయడం ద్వారా సీఎం జగన్ చారిత్రక తప్పిదం చేసారన్నారు. చంద్రబాబుకు జరిగిన అన్యాయం చెప్పేందుకే ఢిల్లీ వచ్చినట్లు తెలిపారు. అవినీతి పరులు నీతిపరులను జైలుకు పంపుతున్నార న్నారు. స్కిల్ డెవలప్‌మెంట్ అంశంలో అవినీతిని నిరూపించలేని స్థితిలో సీఐడీ ఉందన్నారు. ప్రభుత్వం దగ్గర ఇందుకు సంబంధించిన ఆధారాలు లేవన్నారు. చంద్రబాబుకు డబ్బు అం దిందని నిరూపించలేక పోయారన్నారు. ఎలాంటి స్కామ్ జరుగలేదన్నారు. ఈ విషయాన్ని నిరూపించగల సత్తా తన దగ్గర ఉందన్నారు. అన్ని పత్రాలు చూపించి అవినీతి జరగలేదని నిరూపిస్తామన్నారు. అపరిమిత అధికారం అపరిమిత అవినీతికి దారి తీస్తుందన్నారు. చంద్రబాబు కారణంగానే అభ్యున్నతి సాధించిన ఐటి రంగానికి చెందిన వారు, విద్యార్థులు ఆయన అక్రమ అరెస్ట్‌ను తట్టుకోలేక కేసులకు, బెదిరింపులకు భయపడక ఆందోళనకు దిగారన్నారు. రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో చంద్రబాబు అరెస్ట్‌కు వ్యతిరేకంగా ఆందోళనలు జరుగుతున్నాయన్నారు. జగన్ అవినీతికి వ్యతిరేకంగా జనసేనతో కలిసి ముందకు వెళ్తామన్నారు. సార్వత్రిక ఎన్నికల్లోను కలిసిపోరాటం చేస్తా మన్నారు. జగన్ ప్రభుత్వాని చివరి గడియలు దగ్గర పడ్డాయన్నారు. చంద్రబాబుపై ఈ ప్రభుత్వం ఏ నేరం నిరూపించలేదన్నారు. ఆయనపై అక్రమపద్ధతులో నిర్బంధం పెంచాలనుకుంటే ఆందోళన ఉధృతంచేస్తామన్నారు. తమ ప్రతిఘటనను ప్రభుత్వం తట్టుకోలేదన్నారు. ఎక్స్ వేదికగా ఆయన ట్వీట్ చేస్తూ చంద్రబాబు అక్రమ అరెస్ట్‌కు నిరసనగా



శాంతియుతంగా ఆందోళన చేయాలనుకున్న విజయవాడలోని వివిధ కళాశాలల విద్యార్థుల పట్ల పోలీసులు వ్యవహరించిన తీరు దుర్మార్గం అన్నారు. కళాశాలల్లోకి పెద్ద ఎత్తున పోలీసులు చొరబడటం ఎమర్జెన్సీ తలపిస్తోంది. తరగతుల సస్పెండ్ చేయించి, కళాశాలలకు పోలీసులే సెలవు ప్రకటించడం వెనుక సైకో జగన్ ప్రభుత్వ ఆదేశాలే కారణమని ఆరోపించారు. నిర్బంధం తీవ్రమైతే తిరుగుబాటు ఉధృతమవుతుందని గుర్తుంచుకోండి సైకో పాలకులారా అని లోకేష్ ట్వీట్ చేసారు.



తాజా పరిణామాలపై

## కేంద్రానికి ఎన్ఎస్‌జి నివేదిక

**విజయవాడ,సెప్టెంబరు15,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు అరెస్ట్‌తో పాటు రాష్ట్రంలో నెలకొన్న ఇతర పరిణామాలపై కేంద్ర హోంశాఖకు ఎన్ఎస జీ నివేదికను పంపింది. సెప్టెంబర్ 8వ తేది అర్ధరాత్రి దాటిన తరువాత నుంచి 10వ తేదీ వరకు చోటు చేసుకున్న పరిణామాలను ఈనివేదికలో వివరించింది. నంద్యాలలో చంద్రబాబు అరెస్ట్, ఆయనను విజయవాడకు గగనమార్గంలో తరలిస్తామని సీఐడీ అధికారుల విజ్ఞప్తి, ఆయన నిరాకరణ, రోడ్డు మార్గంలో విజయవాడ తరలింపు గురించి ఎన్ఎస్‌జీ తన నివేదికలో వివరించింది. ఏసీబీ కోర్టురిమాండ్, జైలేలో భద్రత తదితరంశాలను నివేదికలో పేర్కొంది. 9వ తేదీ ఉదయం 6గంటలకు సీఐడీ అరెస్ట్‌తోపాటు ఎన్ఎస్‌జీ ప్రొటెక్ట్‌గా

≫2



శుక్రవారం నిర్వహించిన రిలే నిరాహార దీక్షాశిబిరంలో మాట్లాడుతున్న మాజీ మంత్రి పరిటాల సునీత

## భారీగా టిడిపి నిరసనలు, ఆందోళనలు

### పలుచోట్ల దీక్షలను భగ్నం చేసిన పోలీసులు

### పాదయాత్రలను అడ్డుకోవడంతో వాగ్వాదాలు

**అమరావతి, సెప్టెంబర్ 15, ప్రభాతవార్త ప్రతినిధి:** చంద్రబాబునాయుడు యువతకు శిక్షణ ఇవ్వాలి.. వారు మెరుగైన ఉద్యోగాలు సాధించాలని ఆలోచించారని, స్కిల్ డెవలప్‌మెంట్ కేంద్రాలను ఏర్పాటుచేసి యువతకు, వారి భవిష్యత్తుకు మెరుగైన బాటలు వేశారని టిడిపి నేతలు పేర్కొన్నారు. చంద్రబాబు అరెస్టు అక్రమం అని పేర్కొంటూ రాష్ట్రవ్యాప్తంగా రిలే నిరాహారదీక్షల్లో భాగంగా 3వరోజైన శుక్రవారం వైకాపా ప్రభుత్వం తీరుపై విరుచుకుపడ్డారు. యువత కోసం చంద్రబాబు ఆలోచిస్తే. జగన్‌రెడ్డిమాత్రం చంద్రబాబుపై కక్షసాధింపే ఆలోచనగా పెట్టుకున్నారని అన్నారు. అందులో భాగంగానే ఆయనపై తప్పుడు కేసుపెట్టి అరెస్టు చేయించారని ధ్వజమెత్తారు. ఈసందర్భంగా 'బాబుతోనేను' సంతకాల సేకరణ కార్యక్రమాన్ని రాష్ట్రవ్యాప్తంగా చేపట్టారు. జగన్‌రెడ్డిలాంటివారు ఎన్ని కుట్రలు చేసినా ఎన్ని అభాండాలు వేసినా చంద్రబాబు కాలిగోటికి కూడా ఎలాంటి నష్టం లేదనిఅంటూ హోరెత్తించారు. రాష్ట్రవ్యాప్తంగా మసీదుల్లో దువా చేపట్టారు. జనసేనతోపాలు పలు పార్టీలు మద్దతు తెలిపాయి. పాకాల మండలం

≫2



శుక్రవారం అసెంబ్లీ సమావేశాల నిర్వహణ,భద్రతాంశాలపై అధికారులతో సమీక్ష నిర్వహిస్తున్న మంత్రి బుగ్గన

## 21 నుంచి అసెంబ్లీ

### నిర్వహణ, భద్రతపై మంత్రి బుగ్గన సమీక్ష

**విజయవాడ,సెప్టెంబరు15,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ సమావేశాలు ఈ నెల 21 వతేది నుంచి జరుగనున్నాయి, ఈ నేపథ్యంలో ఈ సమావేశాల నిర్వహణకు సంబంధించిన అంశాలు, భద్రత, వసతుల ఏర్పాట్లుపై ప్రభుత్వ విప్‌లతో శాసనసభా వ్యవహారాల మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ శుక్రవారం చర్చించారు. అసెంబ్లీలోని తన కార్యాలయంలో సమీక్ష నిర్వహించిన బుగ్గన సమావేశాలు ఎన్ని రోజులు నిర్వహించాలి, ఏఏ అంశాలపై చర్చించాలనే విషయాలపై చర్చించారు. సమావేశాల్లో ఎటువంటి వ్యూహంతో వ్యవహరించాలనే అంశంపై ఆయన కీలకంగా మాట్లాడారు. సమావేశాల్లో అన్ని పక్షాల సభ్యులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు మంత్రి బుగ్గన తెలిపారు. సమావేశాలు ప్రజలకు ఉపయోగపడే విధంగా ఉండాలని సూచించారు. అసెంబ్లీ సమావేశాలను ఫలవంతం చేయాలన్నారు. అభివృద్ధిపై చర్చించాలని చెప్పారు. వ్యక్తిగత విమర్శలకు అసెంబ్లీ స్థానం కాదనే విషయం విపక్షనేతలకు సూచించారు. ఏపీ అసెంబ్లీ సమావేశాలు ఈ సారి కీలకమైన పరిస్థితుల నేపథ్యంలో జరుగుతున్నాయి, కాంట్రాక్ట్ ఉద్యోగుల క్రమబద్ధీకరణ, సీపీఎస్ రద్దు, ఆ స్థానే ఉద్యోగుల ఆమోదయోగ రీతిలో జీపీఎస్ అమలు, ఇతరంశాలపై సమావేశాల్లో చర్చిస్తారు. ఈ నెల 21 నుంచే శాసన సభ, శాసనమండలి సమావేశాలు జరుగుతాయి. అయిదు రోజులపాటు ఈ సమావేశాలు నిర్వహిస్తారు. చీఫ్‌విప్‌లు ముదునూరి నాగరాజ వర ప్రసాద్‌రాజు, జంగా కృష్ణమూర్తి, కాపు రామం చంద్రారెడ్డి ఇతర అధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

# రెండు ఘోర ప్రమాదాలు



తెల్లగుండపల్లె వద్ద పాల ట్యాంకర్‌ను ఢీకొన్న అంబులెన్స్

### ఆయిల్ ట్యాంకర్‌ను ఢీ కొన్న అంబులెన్స్

## ఐదుగురు దుర్మరణం

**తవణంపల్లె, సెప్టెంబర్ 15 ప్రభాతవార్త:** చిత్తూరు జిల్లా తవణంపల్లె మండలం తెల్లగుండ్లపల్లె వద శుక్రవారం ఉదయం జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ఐదు మంది దుర్మరణం పాలయ్యారు. సంఘటనకు సంభందించి తవణంపల్లె పోలీసుల కథనం మేరకు వివరాలిలావున్నాయి. మండలంలోని బెంగుళూరు-తిరుపతి సిక్స్‌లేన్ రోడ్డు తెల్లగుండ్లపల్లె వద్ద రోడ్డు పక్కన ఆగివున్న ఆయిల్ ట్యాంకర్‌ను బెంగుళూరు నుండి ఒడిస్సాకు రోగిని తీసుకెళుతున్న అంబులెన్స్ శుక్రవారం ఉదయం సుమారు 4.30 గంటలకు వెనుక

≫2



నుజ్జునుజ్జు అయిన తుఫాన్ వాహనం

### అన్నమయ్య జిల్లాలో తుఫాన్ వాహనం, లారీ ఢీ

## ఐదుగురు మృతి, 11మందికి తీవ్రగాయాలు

**కెవిపల్లె, సెప్టెంబరు 15 ప్రభాతవార్త:**అన్నమయ్య జిల్లా కేవీ.పల్లె మండలంలోని కడప-చిత్తూరు జాతీయ రహదారి మఠంపల్లె వద్ద ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఈప్రమాదంలో ఐదుగురు అక్కడికక్కడే మతిచెందగా మరో ఆరుగురు తీవ్రగాయాలకు గురైయ్యారు. మఠంపల్లె క్రాసు వద్ద తుఫాన్ వాహనం, లారీ ఢీకొన్నాయి. తుఫాన్ వాహనంలో ప్రయాణిస్తున్న ప్రయాణికుల్లో ఐదుగురు మృతిచెందగా ఆరుగురికి తీవ్రగాయాలైయ్యాయి. మృతులందరూ కర్ణాటక రాష్ట్రం బెల్గామ్‌జిల్లా అత్తినికి చెందిన 16 మంది

≫2

## కడప మాజీ మున్సిపల్ కమిషనర్‌కు 30 రోజుల జైలు, రూ.15వేల జరిమానా

2లో



మరువపల్లి రాజీ

## మావోయిస్టు రాజీ అరెస్ట్

**పుట్టపర్తి, సెప్టెంబర్ 15, ప్రభాతవార్త:** మావోయిస్టు మరువపల్లి రాజీ అలియాస్ సరస్వతిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు జిల్లా ఎస్‌పి ఎస్. వి. మాధవ రెడ్డి తెలియజేశారు. శుక్రవారం ఎస్‌పి కార్యాలయంనందు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మరువపల్లి రాజి(45) అలియాస్ సరస్వతి, అలియాస్ మాధవి, అలియాస్ పల్లవి, అలియాస్ ప్రీతి, అలియాస్ సంగీత, అలియాస్ కమల) పేర్లతో మావోయిస్టు నాయకురాలుగా ఆమె చలామణిలో ఉందని, మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ సభ్యుడు వెస్టన్ గాడ్స్ స్పెషల్‌జోన్ కమిటీ ఇన్‌చార్జ్ అయినటువంటి సంజయ్ దీపక్ రావు2007లో వివాహం చేసుకుందని, ఈమె భర్తను కూడా హైదరాబాద్‌లోని సైబరాబాద్ పోలీసులు అరెస్ట్‌చేసి ఆ రాష్ట్ర డిజిపిసమక్షంలో హాజరుపరచినట్లు తెలియజేశారు. 1999లో సంవత్సరంలో మావోయిస్టుగా మారిందని,

≫2

వార్త

గొప్పవానిగా ఉండడం గొప్ప విషయమే కాని, మనిషిగా ఉండడం మరింత గొప్ప విషయం.

-విల్ రోగర్స్

# ప్రజారోగ్యాన్ని కాటేస్తున్న కాలుష్యం

కాలుష్యనివారణకై కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఆచరణయోగ్యంకాని విధానాలతో ప్రయోగాలు చేస్తూ రోజురోజుకు సమస్యను జటిలం చేస్తున్నాయి. ఫలితంగా పర్యావరణం విషతుల్యంగా మారుతున్నది.దేశవ్యాప్తంగా లక్షలాదిమంది ప్రజలు అనేక వ్యాధులకు లోనవుతున్నారు. మరికొందరు దీర్ఘకాల వ్యాధులబారినపడి మంచానికే పరిమితమై అసువులు బాస్తున్నారు. ఈ కాలుష్యమేఘాలు అంతకంతకు కమ్ముకోవడం ఆందోళన కలిగించే అంశం. నగరాల పరిస్థితి మరింత ఆందోళనకరంగా ఉంది. వాయుకాలుష్యంతోపాటు నీటి కాలుష్యం, నగరజీవనాన్ని అతలాకుతలం చేస్తున్నాయి. మరొకపక్క రోజురోజుకు గ్రామాల నుండి నగరాలకు వలసవచ్చేవారు పెరిగిపోతుండడంతో సమస్య మరింత జటిలంగా తయారవుతున్నది. మురికివాడల నిర్మూలనకు పాలకులు ఎంత ప్రయత్నించినా మరొకపక్క రెట్టింపు స్థాయిలో కొత్తకొత్తవి పుట్టుకొస్తున్నాయి. నిర్దిష్టమైన ప్రణాళిక, ప్లాన్‌లు లేకుండా ఇష్టానుసారంగా కాలనీలు పల్లపుప్రాంతాల్లో కూడా ముఖ్యంగా చెరువులు, కుంటలు ఆక్రమించి నిర్మించుకోవడంతో అవి వర్షాకాలంలో కాలుష్యకాసారాలుగా మారుతున్నాయి. నీరు బయటకు వెళ్లే మార్గం లేక రోజులతరబడి నిల్వ ఉండడంతో దోమలకు స్థావరాలై రకరకాల విషజ్వరాలకు కేంద్రాలుగా మారుతున్నాయి. దేశంలో ఆరు మెట్రో నగరాలు ఢిల్లీ, చెన్నై, బెంగళూరు, ముంబయి, కోల్‌కతా, హైదరాబాద్‌లలో జరిపిన ఒకసర్వేలో విస్తుపోయే విషయాలు వెలుగుచూశాయి. పర్యావరణం నీటి, గాలి నాణ్యత వాతావరణంలో మార్పులు అటవీ విస్తీర్ణం, చెత్తనిర్వహణ తదితర అంశాలపై జరిపిన ఈ సర్వేలో వాయుకాలుష్యం నగరజీవి ఊపిరితిత్తులకు తూట్లు పొడుస్తుందనే విషయం వెలుగుచూసింది. కొన్ని నగరాల్లో వాయుకాలుష్యం తీవ్రంగా ఉన్నట్లు బయటపడింది. మరికొన్ని నగరాల్లో పారిశ్రామిక కాలుష్యం అగ్రస్థానంలో ఉంది. హైదరాబాద్ నగరంలో నీటి, వాయుకాలుష్యంతోపాటు నిర్మాణరంగం వల్ల పీల్చే గాలిలో ధూళికణాలు నిర్ణీతస్థాయి కంటే అధికంగా ఉన్నట్లు బయటపడింది. ఇక వాయుకాలుష్యం పరిస్థితి మితిమీరిపోతున్నది. నగరశివారుల్లోనూ పరిశ్రమలు, గాలిలో వదులుతున్న కాలుష్యాలకు అడ్డూఅదుపు లేకుండా పోతున్నది. మరొకపక్క పరిశ్రమలు నదులలో వదులుతున్న పారిశ్రామిక వ్యర్థాలు పర్యావరణానికి ప్రమాదంగా పరిణమిస్తున్నాయి. ఒకనాడు తాగునీరు అందించిన అనేక నీటి వనరులు ఇప్పుడు పూర్తిస్థాయిలో కాలుష్యకాసారంగా మారి వెదజల్లుతున్న దుర్వాసనలు చుట్టుపక్కల ప్రాంతాల వారికి తీవ్ర ఇబ్బందులు కలిగిస్తున్నాయి. ఇక నగరాల్లో నడుస్తున్న వాహనాల ద్వారా వెలువడుతున్న కాలుష్యం గురించి చెప్పక్కర్లేదు. వాహన కాలుష్యాన్ని నివారించేందుకు అధికారులు చేస్తున్న ప్రయత్నాలు అంతగా సఫలీకృతం కావడం లేదు.1989 నాటి మోటారు వాహనాల చట్టంలోని రూల్‌నెం.115 ప్రకారం నిర్ణీత ప్రమాణాలకు మించి పొగ వదిలే వాహనాలపై జరిమానాలు విధించాలి. అప్పటికీ అదుపు కాకపోతే ఏకంగా వాహనాలను స్వాధీనం చేసుకోవచ్చు. పర్యావరణాన్ని కాలుష్యం చేస్తూ మోతాదుకు మించి పొగను వదులుతున్న ఏ వాహనమైనా ఈ చట్టపరిధిలోకే వస్తుంది. ఈచట్టాన్ని కచ్చితంగా అమలుచేస్తే అటు రోడ్డు రవాణా సంస్థ కానీ ఇటు కొన్ని ప్రభుత్వ కార్యాలయాల వాహనాలు రోడ్లపై తిరిగే అవకాశం లేదు. వాహనకాలుష్యం నియంత్రణ కోసం ఏర్పాటు చేసిన కాలుష్యనియంత్రణ మండలి కూడా నిర్దిష్టమైన చర్యలు తీసుకోలేకపోతున్నది. మరెన్నో చట్టాలు తీసుకొచ్చారు. సవరణలు చేస్తున్నారు. అన్నీ కాగితాలకే పరిమితమవుతున్నాయి. ప్రయోగాలు విఫలమవుతున్నాయే తప్ప ఫలితాలు కానరావడం లేదు. వాతావరణంలో కార్బన్‌మోనాక్సైడ్, నైట్రిక్ ఆసిడ్, దుమ్ము,ధూళి పెరుగుతున్నది. వాహనాల సంఖ్య పెరిగే కొద్దీ పర్యావరణం కలుషితమైపోతున్నది.పెట్రోలులో జరుగుతున్న కల్తీ ఈ కాలుష్యాన్ని మరింత పెంచుతున్నది. మొత్తంమీద తీవ్రస్థాయిలో వెలువడుతున్న విష వాయువుల వల్ల పర్యావరణం విషతుల్యమై ప్రజలు రకరకాల వ్యాధులకు గురవుతున్నారు.గతంలో ఒక విశ్వవిద్యాలయం పర్యావరణ పరిశోధన శాస్త్రజ్ఞులు చేసిన అధ్యయనంలో ప్రపంచంలో 132దేశాల కంటే భారత్‌అట్టడుగున ఉన్నట్లు వెలుగుచూసింది. ఇటీవల కురిసిన, కురుస్తున్న వర్షాలతో చల్లబడిన వాతావరణం, ఎక్కడికక్కడ పేరుకుపోతున్న చెత్తాచెదారం పొంగిపొర్లుతున్న మురుగునీళ్లతో కలవడంతో వాటిని ఆవాసాలుగా చేసుకొని ఉత్పత్తి అవుతున్న దోమలు ప్రాణాంతక వ్యాధులను మోసుకొస్తున్నాయి. భారత్ వాతావరణంలో ధూళికణాలు ఉండాల్సిన స్థాయి కన్నా ఐదురెట్లు ఎక్కువగా ఉండడంతో శ్వాసకోశ సమస్యల నుంచి కేన్సర్ లాంటి ప్రాణాంతక వ్యాధులు విస్తరిస్తున్నాయి.ప్రత్యేకించి భావితరం బాలబాలికల బతుకుదీపాలను కాలుష్యం చిదిమేస్తున్నట్లు పరిశోధనలలో స్పష్టమైంది. ఐదేళ్లలోపు బాలబాలికల్లో పధ్నాలుగు శాతం శ్వాససంబంధిత వ్యాధులకు చికిత్స పొందుతూ ఆస్పత్రుల్లోనే కన్నుమూస్తున్న విషయం ఆందోళన కలిగిస్తున్నది. వాయుకాలుష్యం మంచి కొలెస్ట్రాల్‌ను చెడు కొలెస్ట్రాల్‌గా మారుస్తూ గుండెజబ్బులకు కారణమవుతూ పక్షవాతానికి, ఊపిరితిత్తుల కేన్సర్‌కు మూలమవుతున్నది. ప్రజారోగ్యంపై తీవ్రప్రభావం చూపుతున్న ఈ కాలుష్య భూతాన్ని నియంత్రించాల్సిన అవసరంఎంతైనాఉంది. సమస్య తీవ్రతనుగుర్తించి నివారణకు ఆచరణయోగ్యమైన విధానాలను ప్రకటించి త్రికరణశుద్ధిగా అమలు చేయాలి. అన్నింటికంటే ముఖ్యంగా ఈ పర్యావరణం పట్ల సాధారణ ప్రజల్లో అవగాహన పెంచేందుకు ప్రభుత్వం కృషి చేయాలి.

గతాన్ని సమీక్షించుకొనని వాడు, వర్తమానాన్ని ఆలోచించని వాడు, భవిష్యత్తుపై ఆశ లేనివాడు మనిషిగా మనలేడు.



పెంటలో

అధికారానికి ఎదిగిన ఒక సామాన్యునిలో కన్పించే అహంకారం ప్రపంచంలో మరెక్కడా కన్పించదు.



ఎసెన్‌బర్గ్

## ప్రజావాక్కు

### ప్రత్యేక సమావేశాలు

పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలు ఆ అత్యున్నత సభ డెబ్బై ఐదేళ్ల ప్రయాణాన్ని చర్చించబోతుందని ప్రభుత్వం తెలిపింది. ఇంతవరకూ ఆ ఆకస్మికసమావేశాల ఎజెండా ఏమిటో తెలియకఊహాగానాలు చేస్తున్నవారికి ఈప్రకటనతో స్పష్టత వచ్చిందని భావించలేం. ఇది ఒక అంశం కావొచ్చు గానీ ఇంకా ఏదో మిగిలేఉంది.ఆఖరునిమిషంలో బయటకు వస్తుందన్నది మెజారిటీ అభిప్రాయం.పార్లమెంట్ ప్రస్థానం, విజయాలు, నడకలో మార్పులు అన్నీ చర్చించబోవడం మంచిదే. ఈ సమీక్ష వల్ల ఒకసారి గతమంతా ఫోకస్‌లోకి వస్తుంది. ఒకప్పుడు ఆరోగ్యకరమైనచర్చలు ఎక్కువజరిగేవి. ప్రాముఖ్యత కలిగిన అంశాలు లోతుగా పరిశీలించబడేవి.ప్రభుత్వం పార్లమెంట్‌కి పూర్తి జవాబుదారీగా ఉండేది. చర్చలు ఎంత గంభీరంగా సాగినా ఒకరిపై ఒకరికి గౌరవంఉండేది. హాయిగా హాస్యం, చెణుకులు చర్చల్లో ఇమిడిపోయి వాటి ఆకర్షణ పెంచేవి. మరీ ప్రాముఖ్యమైన అంశాలను కమిటీలు లోతుగా చూసేవి. ఆ దారి నుండి పార్లమెంట్ నేడుపక్కకు జరుగుతోంది. ఆర్థికబిల్లులతోసహా ముఖ్యమైనవి చర్చ లేకుండానే పాస్ అయిపోతున్నాయి. అవరోధాలు, అవాంతరాలు నిత్యకృత్యంగా మారాయి.

-డా.డి.వి.జి.శంకరరావు, పార్వతీపురం

### వరదలను నియంత్రించలేమా?

మానవ మనుగడకు ప్రకృతి చేసే సవాళ్లల్లో వరదలు ఒకటి. వివిధ రీతుల్లోముంచుకొచ్చే వరదలకారణంగా భూమండలంపై ఎన్నోప్రాంతాలు తల్లడిల్లుతున్నవి. వరదల వల్ల ప్రపంచవ్యాప్తంగా కోట్ల సంఖ్యలో ప్రజలు ఆర్థికంగా, సామాజికంగా, పర్యావరణంగా నష్టపోతున్నారు.నదుల్లో నీరు కలుషితమవుతుంది. నదులపై ఆనకట్టలు, జలాశయాలు, నదుల అనుసంధానం చేస్తూ నదుల ఒడ్డున ఎత్తైన బలిష్టంగా ఉన్న చెట్లను పెంచడం వలన వరదలను నియంత్రించవచ్చు.

-ఆళవందార్ వేణు మాధవ్, హైదరాబాద్

### సంక్షేమ తాయిలాలు

స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి ఇప్పటివరకు అన్ని ఎన్నికల్లో అన్ని పార్టీలు సంక్షేమ పథకాల గురించి ప్రచారం చేశాయి. కానీ మౌలిక సదుపాయాల గురించి ప్రచారం చేయలేదు. సంక్షేమ పథకాల వల్ల తాత్కాలిక అభివృద్ధి మాత్రమే జరుగుతుంది.మౌలిక సదుపాయాల వల్ల దీర్ఘకాలిక అభివృద్ధి జరుగుతుంది. ప్రభుత్వం సంక్షేమంపైన చేసే ప్రతి రూపాయిని కూడా పన్నుల రూపంలో ప్రజల నుంచి వసూలు చేస్తుంది అని ఓటర్లు గమనించాలి.

-పాలెగార్ శ్రీరాములనాయుడు, కర్నూలు

### సమానదృష్టితో చూడాలి

తమిళనాడు ముఖ్యమంత్రి ఎం.కె.స్టాలిన్ ఇక నుంచి పార్టీ శ్రేణులు ఎవ్వరూ సనాతనధర్మం గురించి మాట్లాడకుండా ఉండాలని చెప్పడం మంచి పరిణామం. ఇక నుండి ఇతర విషయాలపై దృష్టి సాధించాలంటూ చేసిన సూచన ఆహ్వానించదగినది. ఇదే రీతిగా తన కుమారుడు సనాతన ధర్మంపై చేసిన అభ్యంతరకర మాటలను మొదట్లోనే అదుపు చేస్తే ఇంత రాద్ధాంతం ఉండేది కాదుకదా!తమిళనాడులో కేవలం పెరియార్ అనుచరులే కాకుండా అన్ని మతాల,వర్గాల వారు ఉన్నారు. ఇలాంటి నేపథ్యంలో ప్రభుత్వం అందరిని సమాన దృష్టితో చూడాలి. ఎవరికీ అన్యాయం జరిగినా వారిమతం మనోభావాలు ఎవరితోనైనా ముఖ్యంగా కుమారుడు చేసిన వ్యాఖ్యలు, వారి అనుచరులు ఘోరంగా మాట్లాడడం ముఖ్యమంత్రి వెనకేసుకు రావడం చివరికి ప్రధాన మంత్రి కూడా తీవ్రంగా స్పందించడం జరుగుతుంది. ఇతరులతోసహా ఒక అనవసరమైన పరిస్థితిని తమిళనాడులో సృష్టించి గందరగోళంచేశారు. కానీ నష్టపోయింది, లాభపడింది ఎవరో ముఖ్యమంత్రి ఆత్మావలోకనం చేసుకుంటే ఉత్తమం.

-డాక్టర్ జయప్రకాశ్‌రెడ్డి, నల్గొండ

### మూసిన స్కూళ్లను తెరవాలి

తెలంగాణ వస్తే చదువులు,కొలువులు వస్తాయనిఆశించిన విద్యార్థులు, నిరుద్యోగులకు పదేళ్ల ఏలుబడి తర్వాత కూడా నిరాశే మిగిలింది. ముఖ్యమంత్రి కలగా మొదలుపెట్టిన కెజి నుండి పిజి వరకు ఉచిత విద్య అద్దె భవనాల్లో అధ్యాపక కొరతతో, వసతుల లేమితో నడిపిస్తూ విద్య అందరికీ అందిదన్నట్లు డబ్బా కొట్టుకుంటున్నది. మరోపక్క భవనాలు ఉండి, విద్యార్థులు ఉన్న ప్రభుత్వ బడులనురేషనలైజేషన్ పేర పాఠశాలలను మూసివేసింది. మిగిలిన పాఠశాలల్లో వసతులు లేవు. ఇలాంటి సందర్భంలో విద్యావ్యవస్థను బలోపేతం చేసేందుకు మార్గాలను అన్వేషించాల్సిందిపోయి ఇంకా దిగజార్చి నాశనం చేయడమంటే ప్రభుత్వ చేతకానితనమే.

-అమృతరాజ్, హైదరాబాద్

### మోడీ ట్రిక్స్

కొద్దిరోజులక్రితం చంద్రయాన్ ఇటీవల జి-20 సమావేశాలు విజయవంతం అయ్యాయి. జమిలి ఎన్నికల ప్రయత్నాలు మొదలయ్యాయి. ఇండియా పేరు భారత్‌గా మారబోతున్నట్లు వార్తలొస్తున్నాయి. ఇవన్ని మోడీ ప్రధానిగా ఉండడంవల్లనే సాధ్యమయ్యాయని గొప్పతనమంతా నరేంద్రమోడీకే దక్కుతుందని బిజెపి ప్రచారం చేసుకుంటుందనడంలో ఎటువంటి సందేహం లేదు.

-మిథునం, హైదరాబాద్

# నేరచరితులతో పెరుగుతున్న దుర్రాజకీయాలు!

*గతంలో ఒకసారి ఈ విషయంలో ఆనాటి ముఖ్యమంత్రి ఎన్టీరామారావుకు విచిత్రమైన అనుభవం ఎదురైంది. కరీంనగర్‌లో ఎన్నికల ప్రచారంలో పాల్గొంటూ నేరచరితులకు, సారా రాజులకు టిక్కెట్లు ఇవ్వరాదని తమ పార్టీ నిర్ణయించినట్లు ప్రకటించారు. ఆ తర్వాత అదిలాబాద్ జిల్లాలో జరిగిన విలేకరుల సమావేశంలో అలా ప్రకటించారు కదా అలాంటి వారికి మీరెందుకు టిక్కెట్లు ఇచ్చారని ఒక విలేకరి ప్రశ్నించాడు. దానికి ఆయన స్పందిస్తూ 'ఏమి చేయమంటావు బ్రదర్ వజ్రాన్ని వజ్రంతో కోయాలి, దుష్టుడిని దుష్టుడితో కొట్టాలని జవాబు ఇచ్చారు.*

దామెర్ల సాయిబాబా

ఎన్నో ప్రజాసమస్యలు, ప్రభుత్వ విధానాలు కూలంకషంగా చర్చించి, నిర్ణయాలు తీసుకొని దేశ ప్రజలకు దిశా దశ నిర్దేశించాల్సిన ప్రజాస్వామ్యానికి పట్టుగొమ్మగా, రాజ్యాంగానికి పుట్టినిల్లుగా భావిస్తున్న ప్రజాప్రతినిధుల సభల్లో నేరచరితులు ప్రవేశిస్తుండడం పట్ల ప్రజాస్వామ్యవాదుల్లో ఆందోళన వ్యక్తమవుతున్నది. నేరచరితులను రాజకీయాల్లోకి ప్రవేశించకుండా చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పార్టీలన్నీ రాజకీయాలకు అతీతంగా నిర్ణయాలు తీసుకొని అమలు చేయాల్సిన తరుణం ఆసన్నమైందని ప్రజాస్వామ్యవాదులు అభిప్రాయపడుతున్నారు. ఏనాటి నుంచో నేరస్తులను రాజకీయాలకు దూరంగా ఉంచాలని అన్నిపార్టీలనేతలు ఎలుగెత్తి చాటుతూనే ఉన్నారు. మనసులో ఎలావున్నా నేరచరితుల పట్ల వ్యతిరేకవైఖరితో ఉన్నట్లే పార్టీల నేతలు కన్పిస్తున్నారు కానీ ఆచరణకు వచ్చేసరికి త్రికరణశుద్ధిగా నేరచరితులను అడ్డుకునేందుకు ప్రయత్నం చేయకపోగా కొన్ని పార్టీలు రెడ్‌కార్పెట్ వేసి స్వాగతం పలుకుతున్నాయి. అందుకే నేరచరితులు అవకాశాలను బట్టి పరిస్థితులకు అనుగుణంగా ఆయా పార్టీల్లోకి చేరి ప్రజాప్రతినిధులుగా ఎన్నికై మంత్రిపదవులు వెలగబెడుతున్నవారు కూడా ఎందరో ఉన్నారు. చివరకు ఈ విషయంలో సుప్రీంకోర్టు కూడా నాలుగేళ్ల క్రితం తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తూ కొన్ని మార్గదర్శకాలు కూడా సూచించింది. తీవ్రమైన క్రిమినల్ కేసుల్లో అభియోగాలు ఎదుర్కొంటున్నవారిని పోటీకి అనర్హులను చేసే విషయంలో పార్లమెంటు చట్టం చేయాల్సిన సమయం ఆసన్నమైందని సుప్రీంకోర్టు ధర్మాసనం వ్యాఖ్యానించింది. భారతదేశంలో నేరమయ రాజకీయాల సమస్య ప్రజాస్వామ్యానికి ప్రమాదకరంగా మారకముందే పార్లమెంటు చట్టం తెస్తుందనే విశ్వాసం తమకు ఉందని సుప్రీం వెల్లడించింది. క్రిమినల్ కేసుల్లో అభియోగాలు నమోదైన దశలోనే అనర్హతవేటు వేయాలని పబ్లిక్ ఇన్‌ట్రెస్టడ్ ఫౌండేషన్ సంస్థ,మరొక బిజెపి నాయకుడు తదితరులు సుప్రీంకోర్టులో వేసిన పిటిషన్‌ను విచారిస్తూ సుప్రీంకోర్టు ధర్మాసనం నాలుగేళ్ల క్రితమే ఈ వ్యాఖ్యలు చేసింది. ఈ కేసు సందర్భంగా తీర్పు చెబుతూ నేరస్తులు రాజకీయాల్లోకి ప్రవేశించకుండా కొత్తచట్టం కోసం భారతప్రజలు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారని, ప్రజాస్వామ్య దేశంలో రాజ్యాంగబద్ధమైన పాలనలో జీవించాలన్న ఆకాంక్షతో సమాజం ఎంతో ఆశతో ఎదురుచూస్తున్నదని ఐదుగురు సభ్యులతో కూడిన ధర్మాసనం ఆనాడే వ్యాఖ్యానించింది. అంతేకాదు రాజకీయాల్లో నేరమయం కావడం ప్రజాస్వామ్య వెన్నులో వణుకుపుట్టిస్తుందని రాజ్యాంగపరమైన ఆదేశాలను దెబ్బతీస్తుందని, చివరకు ప్రభుత్వ మూలాలపై కూడా దాడి చేస్తుందని నేరచరితులను రాజకీయాల్లో నిషేధించడం ద్వారానే దీనికి అడ్డుకట్ట వేయవచ్చునని అభిప్రాయపడింది. అర్థబలం, అంగబలం అన్నింటికంటే గొప్పశక్తులుగా మారినప్పుడు దేశం నష్టపోతుందని అంటూ ఈ విషయంలో చట్టం చేయాల్సిన బాధ్యత పార్లమెంటుకే వదిలిపెట్టింది. ఈ సందర్భంగా కొన్ని మార్గదర్శకాలను కూడా సుప్రీం జారీ చేసింది. ఎన్నికల్లో పోటీచేసే అభ్యర్థులు సమర్పించే దరఖాస్తుల్లో తమపై ఉన్న క్రిమినల్ కేసుల వివరాలను పేర్కొనడమేకాక ఎలక్ట్రానిక్ మీడియా, దినపత్రికల ద్వారా ప్రజలకు తెలియచేయాలని సూచించింది. అయినా పరిస్థితుల్లో పెద్దగా మార్పు కన్పించడం లేదు. నానాటికీ అనేక క్రిమినల్ కేసులు ఎదుర్కొంటున్నవారు కేసుల విచారణలో జరుగుతున్న జాప్యం కారణంగా ప్రజాప్రతినిధులుగానే కొనసాగుతున్నారు. దేశంలో ప్రస్తుతం సిట్టింగ్ ఎంపిల్లో దాదాపు నలభై శాతం వరకు క్రిమినల్ కేసులు నమోదైనట్లు తాజాగా అసోసియేషన్ ఫర్ డెమోక్రటిక్ రిఫార్మ్స్, (ఎడిఆర్) నేషనల్ ఎలక్షన్ వాచ్ (ఎన్‌ఇడబ్ల్యు) విశ్లేషించాయి. ప్రస్తుతం అందుబాటులో ఉన్న 763 సిట్టింగ్ ఎంపిలు పోటీచేసే ముందు వారు సమర్పించిన అఫిడవిట్‌లను విశ్లేషించగా అందులో 306 మంది సిట్టింగ్ ఎంపిలపై క్రిమినల్ కేసులు ఉన్నట్లు ఆ సంస్థలు వెల్లడించాయి. వారిలో 194 మంది సిట్టింగ్ ఎంపిలపై అంటే దాదాపు 25శాతంపై హత్య,హత్యాయత్నం, కిడ్నాప్, మహిళలపై నేరాలు వంటి తీవ్రమైన క్రిమినల్ కేసులు ఉన్నట్లు కూడా ఎడిఆర్ పేర్కొంది. లోక్‌సభ, రాజ్యసభలోని ఎంపిల్లో కేరళలోని 29 మందిలో 23మంది (79శాతం), బీహార్‌లోని 56మందిలో 41 మంది(73శాతం), మహారాష్ట్రలోని 65 మందిలో 37 మంది (57 శాతం), తెలంగాణలో 24మందిలో 13మంది (54శాతం), ఢిల్లీలో పది మందిలో ఐదుగురు (50 శాతం) ఎన్నికల్లో పోటీ చేసే

ఒక్క మాట

సమయంలో వారు సమర్పించిన స్వీయ ప్రమాణపత్రాల్లో వారిపై క్రిమినల్ కేసులున్నట్లు తేటతెల్లమయిందని ఎడిఆర్ పేర్కొంది. హెచ్చుతగ్గులుగా దాదాపు అన్ని పార్టీలకు చెందిన వారు ఈ జాబితాలో ఉన్నారు. వాస్తవంగా ఎన్నికలు వచ్చినప్పుడు రాజకీయాల నుండి నేరచరితులను దూరం చేయాలనే నినాదం చాలాకాలంగా వినిపిస్తూనే ఉంది. 1960 దశకంలో నేరచరితులను పక్కన కూర్చోబెట్టుకోవడానికి ప్రజలు ఏమనుకుంటారోనని జంకు,భయం ఉండేది. కాలంతోపాటు పరిస్థితులు కూడా మారిపోయాయి. నేరచరితులు నేరుగా రాజకీయాల్లోకి దిగే దురదృష్టపు రోజులు దాపురించాయి. ఇదిఎంతో కాలంగా గౌరవప్రదంగా రాజకీయమే జీవనంగా సాగించే కొందరి నేతలకు మనోవేదనగా మారింది. అప్పుడప్పుడు ఆ వేదన కట్టలుతెంచుకొని బయటకువస్తున్నది. గతంలో నేరచరితులను దూరంగా పెట్టాలనే విషయంలో అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో దాదాపు అన్ని రాజకీయ పార్టీలు ఏకాభిప్రాయానికి వచ్చాయి. కొన్ని స్వచ్ఛందసంస్థలు వివిధ పార్టీలకు చెందిన పలువురు నేరచరితుల పేర్లను కూడా బయటపెట్టాయి. కానీ ఆయా పార్టీలు వారికి టిక్కెట్లు ఇవ్వకుండా ఉండలేకపోయాయి. గతంలో ఒకసారి ఈ విషయంలో ఆనాటి ముఖ్యమంత్రి ఎన్టీరామారావుకు విచిత్రమైన అనుభవం ఎదురైంది. కరీంనగర్‌లో ఎన్నికల ప్రచారంలో పాల్గొంటూ నేరచరితులకు, సారా రాజులకు టిక్కెట్లు ఇవ్వరాదని తమ పార్టీ నిర్ణయించినట్లు ప్రకటించారు. ఆ తర్వాత అదిలాబాద్ జిల్లాలో జరిగిన విలేకరుల సమావేశంలో అలా ప్రకటించారు కదా అలాంటి వారికి మీరెందుకు టిక్కెట్లు ఇచ్చారని ఒక విలేకరి ప్రశ్నించాడు. దానికి ఆయన స్పందిస్తూ 'ఏమి చేయమంటావు బ్రదర్ వజ్రాన్ని వజ్రంతో కోయాలి, దుష్టుడిని దుష్టుడితో కొట్టాలని జవాబు ఇచ్చారు. ప్రత్యర్థులు దుష్టులు అవునోకాదో కానీ పార్టీ తరఫున పోటీచేసేవారు దుష్టులని ఎన్టీఆర్ తేల్చేశారు. ఇది అక్కడ ఉన్న ఆనాటి తెలుగుదేశం నేతలకు చాలా ఇబ్బంది కలిగించింది. కానీ వాస్తవంగాచూస్తే ఎన్టీఆర్ అన్నది నూటికినూరుపాళ్లు నిజమే. ఇలా ఒకరిని చూసి మరొకరు నేరచరితులను రంగంలోకి దింపుతున్నారు.నేరచరితుల నినాదం కేవలం తమ ప్రత్యర్థులను దెబ్బతీయడానికి ఉపయోగపడుతుందే తప్ప రాజకీయాల్లోకి వారిని రానీయకుండా నిరోధించలేకపోతున్నారు. అసలు నేరచరితులు అంటే ఎవరు?ఆరోపణలకు గురైనవారా? శిక్షలు పడ్డవారా? తదితర ప్రశ్నలకు ఇప్పటికీ స్పష్టమైన జవాబు లేకుండా పోతున్నది.1951లో అమలులోకి వచ్చిన ప్రజాప్రతినిధ్యం చట్టంలోని ఎనిమిదో సెక్షన్‌ప్రకారం నిర్దేశించిన నేరాలకు శిక్షపడినవారు కొంతకాలం పాటు ఎన్నికల్లో పోటీకి అనర్హులు. ఇందులో అనేక నేరాలున్నాయి. లంచగొండితనం, ఎన్నికల్లో అక్రమాలు, అత్యాచారాలు, దొంగరవాణా, మాదకద్రవ్యాల వ్యాపారం వంటి నేరాల్లో శిక్షపడినవారు ఆరేళ్లపాటు ఎన్నికల్లో పోటీ చేయడానికి అనర్హులు. ఇలా ఏయే నేరాల్లో శిక్షపడినవారు ఎంతకాలం పోటీకి అనర్హులో స్పష్టంగా నిబంధనలు విధించారు. అయితే ఆ తర్వాత చట్టంలో కొన్ని మినహాయింపులు కల్పించారు.దీనిప్రకారం శాసనసభ్యుడిగా, పార్లమెంటు సభ్యుడిగా ఉన్నప్పుడు శిక్షపడితే మూడు నెలలపాటు ఈ నిషేధం వర్తించదు.ఆ సభ్యుడిపై కోర్టుకు అప్పీలు చేసుకుంటే అది పరిష్కారం అయ్యేంతవరకు నిషేధం వర్తించదు.నాలుగున్నర దశాబ్దాలపాటు కొనసాగిన ఈ మినహాయింపు 1997లో శిక్షపడ్డాక అప్పీలు చేసుకున్నా నిషేధం వర్తిస్తుందని ఎన్నికల కమిషన్ వివరణ ఇవ్వడంతో కొంతలోకొంత మార్పువచ్చింది. ఇప్పుడుతాజాగా అభియోగ దశ నుండే (ఛార్జ్‌షీట్) అనర్హతవేటు వేయాలనే అభ్యర్థనను కొందరు న్యాయనిపుణులు నివేదిస్తున్నారు. పోలీసు వ్యవస్థ ఎంతటి పతనావస్థకు చేరిందో ప్రత్యేకించి చెప్పాల్సిన పనిలేదు. అధికారంలో ఉన్న రాజకీయ నేతలను ఎదిరించి పనిచేయలేని దుర్భరపరిస్థితులు నెలకొన్నాయి. ఈ దురదృష్టపు పరిస్థితుల్లో అధికారంలో ఉన్నవారు తమ ప్రత్యర్థి పార్టీలకు చెందినవారిపై ఎప్పుడైనా కేసులు పెట్టించడం పెద్దకష్టం కాకపోవచ్చు. అయితే ఛార్జ్‌షీట్ దాఖలైనంత మాత్రాన వారు నిందితులు మాత్రమే కానీ దోషులు కాదని చట్టాలు స్పష్టంగా చెప్తున్నాయి.ఒకవేళ ఛార్జ్‌షీట్‌తోనే అనర్హతవేటుపడే పరిస్థితులే వస్తే దేశంలో ఎన్నివేల మంది నేతలు పోటీకి అనర్హులు అవుతారో వేరే చెప్పక్కర్లేదు. అందుకే ఈ విషయంలో రాజ్యాంగ నిపుణులు, మేధావులు, న్యాయకోవిదులు సుదీర్ఘంగా ఆలోచించి మరింతలోతుగా అధ్యయనం చేయాల్సిన అవసరంఉంది. రాజకీయాలకుఅతీతంగా అన్నిపార్టీలనేతలు, ప్రజాస్వామ్యవాదులు మనస్సు పెట్టి ఆలోచించాల్సిన తరుణమిది. ఇదే పరిస్థితి కొనసాగితే నేరచరితులను రాజకీయా ల్లోకిరాకుండా నిరోధించలేకపోతేవారు విజృంభించి రాజకీయాలను శాసించే స్థాయికి చేరుకుంటే ప్రజాస్వామ్యం అపహాస్యమవుతుంది. ●

# చెరువుల అభివృద్ధే వరద ముంపు నివారణకు మార్గం!

దండంరాజు రాంచందర్‌రావు

హైదరాబాద్ నగరం వరద ముంపు బారినపడకుండా శాశ్వతంగా తగు విధంగా చర్యలు చేపట్టాలి. చిన్నపాటి వర్షం పడినా విశ్వనగరం జలమయమవుతుంది. నగరంలో పడుతున్న వర్షాలకు ట్రాఫిక్‌జామ్ అత్యంత భయంకరంగా ఉంటుంది. గంటల తరబడి ట్రాఫిక్ రద్దీలో వాహనదారులు సతమతమవుతున్నారు. వరద నీటిలో కార్లు ఎలా తేలుతున్నాయో, ద్విచక్ర వాహనాలు ఎట్లా నీటిలో కొట్టుకొనిపోతున్నాయో నగర ప్రజలు కళ్లారా చూస్తున్నారు. జనాభాకు అవసరమైన సౌకర్యాలు తగు విధంగా ఏర్పరచుకుంటూ ముందడుగు వేస్తున్న తరుణంలో వర్షాల వరదల నుండి నగరాన్ని రక్షించుకొనుటకు ప్రణాళికవంతంగా చర్యలు చేపట్టాలి. వర్షాలతో చెరువుల్లోకి నీరు చేరుతుంది. నీటి వనరుల్లోకి చేరే ప్రవాహానికి ఎటువంటి అడ్డంకులు ఉండకూడదు. ప్రస్తుతం వాతావరణంలో అనేక మార్పులు చోటు చేసుకుంటున్నాయి. మేఘాల ప్రభావంతో భారీ వర్షాలు పడుతున్నాయి. భవిష్యత్తులో ఇలాంటివి చాలానే జరుగుతాయని అంచనా వేస్తున్నారు. అందుకే ఈ విషయంలో జాగ్రత్తలు అవసరం. నీటిపారుదల రంగ నిపుణులు 1997, 2000 సంవత్సరాలలో చెరువుల పరిస్థితిని అధ్యయనం చేసి 30 చెరువులను అభివృద్ధి చేయడంపై ప్రభుత్వానికి నివేదిక సమర్పించారు. అందుకు అనుగుణంగా కొన్ని ప్రాంతాల్లో చెరువులను అభివృద్ధి చేశారు. ఫలితంగా వాటికి



ఎలాంటి ముప్పు ఏర్పడడం లేదు. మిగిలిన చెరువులను కూడా ఇదే విధంగా అభివృద్ధిపరచాలి. హైదరాబాద్‌లో దాదాపు 400 చెరువులు పైనుంచి కింది వరకు అనుసంధానించబడి ఉన్నాయి. నీరు ఒక చెరువు నుండి మరొక చెరువుకు ప్రవహించాలి. నీటి ప్రవాహ మార్గంలో అభివృద్ధి చేయబడిన నిర్మాణాలు నీరు ఒక చెరువు నుండి మరొక చెరువుకు చేరకుండా అంతరాయంగా ఉంటున్నవి. అందుకే నగరంలో ఆకస్మిక వరదలు వస్తున్నాయి. ఆకస్మిక వరదలను అరికట్టడానికి ఫీడర్ ఛానెల్‌లు, కాలువలను అభివృద్ధి చేయడం పరిష్కార మార్గం. చెరువులను పూర్తిస్థాయి సూచించే రాళ్లను తొలగించబడినవి. ఈ రాళ్లను పునరుద్ధరించేందుకు ప్రభుత్వ అధికారులు చర్యలు తీసుకోవాలి. ఇంకా చెరువులను శుభ్రం చేయాలి. చెరువులు వంద సంవత్సరాలకుపై నాటివి కాబట్టి గుర్రపు డెక్కలు, నాచు ఇతర విషపు చెట్లుచేమలు విపరీతంగా పెరిగిపోయినవి. పరిశుభ్రం చేయడం వలన చెరువు లోతు పెరుగుతుంది. ఇతర ప్రాంతాలకు వ్యాపించకుండా చేస్తుంది. చెరువుల్లో నీరు కలుషితం కాకుండా చూడాలి. చెరువులు ఆక్రమణలకు గురికాకుండా కాపాడాలి. ఈ చర్యలు తీసుకుంటే హైదరాబాద్ నగరం ఆకస్మిక వరదల ముప్పు నుంచి బయటపడి నగరం మరింత సుందరంగా మారుతుంది. భూగర్భజలాలు పెరుగుతాయి. ఫలితంగా నీటి సమస్య అసలు ఉద్భవించదు. జంటనగరాల ప్రజల దాహార్తిని తీర్చాలంటే ఉస్మాన్‌సాగర్ తరహాలో కనీసం నాలుగు రిజర్వాయర్లు కావాలి. ●

# భూమి రక్షణ కవచాన్ని పరిరక్షించుకుందాం

రామ కిష్టయ్య సంగనభట్ల

భూమిని ప్రమాదకరమైన కిరణాల నుంచి కాపాడే రక్షణ కవచం ఓజోన్. మరి అలాంటి ఓజోన్‌కే రక్షణలేకుండా పోతుండడం బాధాకరం. ఈ విషయం భవిష్యత్ తరాలను భయపెడుతుండడం అత్యంత సహజం. ఓజోన్‌పొర గురించి సైన్స్ విద్యార్థులకు బాగా తెలుసు.మిగిలిన వారికే దీని విలువ గురించి, దీని ప్రభావం గురించి తెలియక చాలా 'పొర'పాట్లు చేస్తున్నారు. వీటిపై అందరికీ అవగాహన కలిగించేందుకు, ఓజోన్ పొరను కాపాడుకోవడంతో పాటు ఇతర బలమైన కారణాల రీత్యా సెప్టెంబర్ 16వ తేదీని ఓజోన్ డేగా నిర్ణయించారు. ఇంతకీ ఓజోన్‌పొర అంటే ఏమిటి? దాన్ని ఎందుకు జాగ్రత్తగా కాపాడుకోవాలో తెలుసుకుందాం. భూమికి రక్షణ కవచంగా నిలిచేది 'ఓజోన్‌పొర' అని సైంటిస్టులు తేల్చారు. ఈ భూమిపై జీవరాశి ఉండటానికి ప్రధాన కారణం ఓజోన్. ఇది భూమి చుట్టూ ఇక గొడుగులా ఆవరించి కవచంలా ఉండి మనల్ని కాపాడుతుంది.ఈ పొర గనుక లేకపోతే భూమి అగ్ని గుండంగా మారి ఉండేది. ఓజోన్ అనేది మూడు పరమాణువులతో కూడిన ఆక్సిజన్ అణువు (ట్రై అటామిక్ ఆక్సిజన్ మాలిక్యూల్).ఇందులో ఉన్న అన్ని ఆక్సిజన్ పరమాణువులు రసాయనికంగా ఒకే లక్షణం ఉన్నవి కావు. కానీ మనం శ్వాసక్రియలో పీల్చే సాధారణ ద్విపరమాణుక ఆక్సిజన్ అణువులో మాత్రం రెండు పరమాణువులు ఒకే విధమైనవి. భూ వాతావరణాన్ని నేల మీద నుండి పైకి పోయేకొద్దీ అక్కడున్న భౌతిక ధర్మాల ఆధారంగా వీటిని కొన్ని పొరలుగా విభజించారు. నేలకు దగ్గరగా 20 కిలోమీటర్ల లోపే ఉన్న పొరను 'ట్రోపోస్పియర్' అని, 20 కిలోమీటర్ల నుండి 50 కిలోమీటర్ల మధ్య ఉన్న పొరను 'స్ట్రాటోస్ఫియర్ (స్ట్రాటో ఆవరణం) అని, ఆ తర్వాత 'మీసో స్పియర్', థర్మోస్పియర్, ఎక్సోస్పియర్ అనే పొరలు సుమారు ఐదువందల కిలోమీటర్ల వరకు వివిధ మార్గాల్లో విస్తరించి ఉన్నాయి. మన సాధారణ ఆక్సిజన్ అణువులు స్ట్రాటోస్పియర్లో ఓజోన్ అణువులుగా మారతాయి. ఇంత కీలకమైన పొరకు 1980లో రంధ్రంపడినట్లు సైంటిస్టులు గుర్తించారు. ఆ సమయంలోనే సూర్యకిరణాలు భూమి మీద నేరుగా తాకుతున్న విషయం బయటపడింది.అప్పటి నుండి సైంటిస్టులు దీన్ని పరిరక్షించేందుకు సెప్టెంబర్ 16న దాదాపు 24 దేశాల ప్రతినిధులు మాంట్రియల్ నగరంలో సమావేశమై, ఓజోన్‌పొర రక్షణ గురించి చర్చించారు. ఇందులో సుమారు 100 రకాల రసాయనాల వాడకాన్ని 2030 నాటికి అభివృద్ధి చెందిన, 2040 నాటికి అభివృద్ధి చెందుతున్న దేశాల్లో పూర్తిగా అరికట్టడమే లక్ష్యం. 1987 సెప్టెంబర్ 16న మాంట్రియల్ ప్రోటోకోల్ పైన ప్రపంచదేశాలు సంతకం చేశాయి. ఈ ఒప్పందంపై సంతకం చేసిన తేదీగా గుర్తుగా 'ఓజోన్ లేయర్ డే'ని నిర్వహించాలని తీర్మానించారు. భూమి మీద కాలుష్యం దెబ్బతింటున్న కారణంగా ఓజోన్ పొరను పరిరక్షించడం లక్ష్యంగా





ఐక్యరాజ్యసమితి యేటా సెప్టెంబర్ 16న 'ప్రపంచ ఓజోన్‌పొర సంరక్షణ రోజుగా' పాటించాలని 1994లో ప్రకటించింది. సూర్యుని నుండి విడుదలయ్యే సూర్యరశ్మిలో అతినీలలోహిత కిరణాలను అడ్డుకుంటూ వాటి నుంచి భూమిపై ఉన్న జీవజాలాన్నిరక్షిస్తున్నదే ఓజోన్ పొర. ప్రోటో ఆవరణానికి కింద 15 నుంచి 50 కి.మీ మందంగా ఉండే పొరను ఓజోన్ పొరగా పిలుస్తారు. ఇది అతినీలలోహిత కిరణాలను వడపోసి సూర్యరశ్మిని భూమిపైకి పంపుతుంది. ఇది భూమి చుట్టూ వేసి గొడుగులా ఆవరించి ఉండి, ఒక కవచంలా కాపాడుతుంది. ఇప్పుడు ఓజోను పొర మానవ తప్పిదాలకు కనుమరుగైపోతుంది. అధిక ఇంధన వాడకం, మితిమీరిన రసాయనాలు ఉపయోగించడం, చెట్లు నరికివేయడం, వంటి అంశాలు ఓజోన్ పొరను నాశనం చేస్తున్నాయి. ఈ ఓజోన్ పొరక్షీణత వల్ల మూలకణ, పొలుసల కణ క్యాన్సర్లు, ప్రాణాంతక పుట్టకురుపు, కంటిశుక్లాలు వంటి రోగాల బారిన ప్రజలు పడే అవకాశంఉంది. కాలుష్య కారకాల నుండి ఓజోన్‌ను రక్షించేందుకు ఐక్యరాజ్యసమితి కొన్ని ప్రణాళికలు రూపొందించింది. దానినే మాంట్రియల్ ప్రోటోకోల్ అంటారు. స్ట్రాటోస్పియర్ పొరలో గాలిలోని ఆక్సిజన్ (ఓ2) అణువులు ఓజోన్ (ఓ3) అణువులుగా మారుతుంటాయి. అయితే ఆక్సిజన్ అణువులు ఓజోన్ అణువులుగా మారాలంటే అతినీలలోహిత కిరణాలు కావాలి. సూర్యకాంతిలో దృశ్యకాంతితోపాటు ఎంతో తీవ్రతతో అతినీలలోహిత కాంతి, పరారుణకాంతి కూడా కలిసి ఉంటుంది. అయితే అందులో అతినీలలోహిత కాంతి బాగా శక్తివంతమైనది. కాబట్టి జీవజాతులకు ప్రమాదకరమైనది కూడా. అలాంటి ప్రమాదకర అతినీలలోహిత కాంతిని ఆక్సిజన్ అణువులు శోషించుకోవడం ద్వారా ఓజోన్ అణువులుగా మారతాయి. ఓజోన్‌పొర తనకున్న సహజమందాన్ని ఏదైనా కారణం వల్ల పోగొట్టుకున్నా, లేదా పూర్తిగా వినాశనం చెందిన ఓజోన్ పొరకు చిల్లుఏర్పడింది అంటాం.ఓజోన్ తరిగిపోయే క్రమంలో ఏర్పడేది ఆక్సిజన్ అణువులు, ఆక్సిజన్ నవజాత పరమాణువులు. ఇవి తిరిగి ఓజోన్‌గా మారగలవు. ఈ రోజుల్లో మనం తీసుకునే ప్రతీ నిర్ణయమూ ఓజోన్ పొరను దెబ్బతీస్తోంది.భూతాపం పెరిగినా, వానలు కురవకపోయినా, అడవులు తగ్గిపోయినా, కాలుష్యం ఎక్కువైనా ఇలాంటి అనర్థాలన్నీ ఓజోన్ పొరను దెబ్బతీసేవే.పాలపై మీగడలా ఈఓజోన్ అనే వాయువు. సమస్యేమిటంటే పెరుగుతున్న భూతాపం వల్ల నానాటికీ ఓజోన్ వాయువు తగ్గిపోతోంది. ఇలాగే పొరవిచ్ఛిన్నం అవుతూపోతే కోట్ల మంది ప్రజలు, జంతువులు, పక్షులు, చెట్లు అన్నింటిపైనా వ్యతిరేక ప్రభావం పడుతుంది. చర్మంపై తీవ్రమైన సూర్యకిరణాలు పడి కేన్సర్ వంటి రోగాలు వచ్చే ప్రమాదం ఉంది. అంతేకాదు పిల్లలు పుట్టే అవకాశాలు కూడా తగ్గిపోతాయి. ఓజోన్ పరిరక్షణ కోసం భూతాపాన్ని తగ్గించేందుకు వీలయ్యే అన్ని చర్యలూ చేపట్టాలి. పర్యావరణాన్ని రక్షించే చర్యలు తీసుకోవాలి. చెట్లు నరికే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి. ఇందుకోసం బలమైన చట్టాలు తేవాలి. అపార్ట్‌మెంట్లు, షాపింగ్ మాళ్లు నిర్మించేటప్పుడే 33 శాతం మొక్కలు, చెట్లు పెంచేందుకు స్థలం ఉండేలా నిబంధనలుతేవాలి. సంప్రదాయ ఇంధనవనరుల స్థానంలో సోలార్ విద్యుత్ వాడకాన్ని పెంచడం ద్వారా భూతాపాన్ని తగ్గిస్తూ ఓజోన్‌పొరను కాపాడేందుకు వీలవుతుంది. ●

ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# మణిపూర్ హింసకు ఇప్పటి దాకా 175 మంది మృతి



**ఇంఫాల్, సెప్టెంబరు 15:** జాతుల మధ్య వైరంతో అట్టుడికిన మణిపూర్‌లో ఇంకా పూర్తిగా పరిస్థితులు అదుపులోకి రాలేదు. ఈ క్రమంలో రాష్ట్రంలో చోటు చేసుకున్న ఘర్షణల్లో ఇప్పటివరకు 175 మంది మృతి చెందారని రాష్ట్ర పోలీసు విభాగం వెల్లడించింది. 33 మంది అదృశ్యమయ్యారని, 1,118 మంది గాయపడ్డారని తెలిపింది. చనిపోయిన 175 మందిలో 96 గుర్తు తెలియని మృతదేహాలు మార్చురీలోనే ఉన్నాయని పేర్కొంది. మే 3న తమను ఎస్టీల్లో చేర్చారన్న మైతేయ్‌ల డిమాండ్‌కు వ్యతిరేకంగా కుకీలు ఆందోళన చేపట్టడంతో హింసాకాండ మొదలైంది. కొన్నినెలల పాటు అది కొనసాగింది. సాధారణ పరిస్థితులు నెలకొల్పేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేస్తోన్న ప్రయత్నాలతో ప్రస్తుతం ఘర్షణలు కాస్త తగ్గుముఖం పట్టినట్లు కనిపిస్తోంది. ఈ క్రమంలోనే రాష్ట్రం గణాంకాలను విడుదల చేసింది. వీటి ప్రకారం, 5,172 నిప్పటించిన ఘట నలు చోటు చేసు కున్నాయి. నిరసనకారులు 4,786 ఇళ్లు, 386 ప్రార్థనా మందిరాలకు నిప్పు అంటించారు. రాష్ట్ర ఆయుధగారం నుంచి 5, 668 ఆయుధాలను లూటీ చేశారు. వాటిల్లో 1,329 ఆయుధాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఇక భద్రతా బలగాలు 360 బంకర్లను ధ్వంసం చేశారు. మైదాన, పర్వత ప్రాంతాల మధ్య ఏర్పాటు చేసిన బారికేడ్లను తొలగించారు. మణిపూర్ జనాభాలో మైతేయ్‌లు 53శాతం ఉంటారు. వారంతా ఎక్కువగా లోయ ప్రాంతంలో నివసిస్తున్నారు. నాగాలు, కుకీలు, ఇతర తెగలు పర్వతప్రాంతాలకు పరిమిత మయ్యారు.

**మృత దేహాలు మార్చురీలోనే**

# నివేదిక ఇవ్వడం నేరమెలా అవుతుంది?

## ఎడిటర్స్ గిల్డ్ కేసులో సుప్రీం



**న్యూఢిల్లీ, సెప్టెం బరు 15:** మణి పుర్ హింస పై ఎడి టర్స్ గిల్డ్ ఆఫ్ ఇండియా కమిటీ నివే దిక అంశానికి సంబంధించిన కేసులో సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. కమిటీలోని సభ్యులపై మణిపుర్ పోలీసులు దాఖలు చేసిన ఎఫ్ఐఆర్‌ను ప్రస్తావించిన సుప్రీం ధర్మాసనం ఇరు వర్గాల్లో శత్రుత్వాన్ని ప్రోత్స హించేదిగా ఏమీ కనిపించడం లేదని అభిప్రాయపడింది. కేవలం నివేదిక ఇవ్వడం నేరంగా ఎలా పరిగణిస్తారని ఆశ్చర్యం వ్యక్తం చేసిన సుప్రీం ధర్మాసనం వారిపై చర్యలు తీసుకోకుండా ఇచ్చిన రక్షణను మరో రెండు వారాలు పొడిగించింది. అంతేకాదు, ఎఫ్ఐఆర్‌ను ఎందుకు రద్దు చేయకూడదో అని పేర్కొంటూ ఫిర్యాదుదారుడి స్పందనను కోరింది. ఎడిటర్స్ గిల్డ్‌కు సంబంధించిన కేసును చీఫ్ జస్టిస్ డివై చంద్రచూడ్ నేతృత్వంలోని త్రిసభ్య ధర్మాసనం నేడు మరోసారి విచారించింది. ఎఫ్ఐఆర్‌లో పేర్కొన్నట్లుగా వాస్తవంగా కనిపించడంలేదు. క్షేత్రస్థాయిలో పర్యటించిన తర్వాతే నిజనిర్ధారణ కమిటీ నివేదిక ఇచ్చింది. వారిచ్చిన నివేదిక పక్షపాతంగా ఉందని ప్రభుత్వం చెబుతోంది. అది కరెక్టా, కాదా అనే విషయం పక్కనపెడితే ఇది భావ ప్రకటన స్వేచ్ఛ కదా అని సొలిసిటర్ జనరల్‌ను ఉద్దేశిస్తూ సుప్రీం ధర్మాసనం పేర్కొంది. ఈ క్రమంలో వారిపై ఎటువంటి చర్యలు తీసుకోకుండా మరో రెండు వారాలు రక్షణ కల్పిస్తూ ఆదేశాలిచ్చింది. మణిపుర్‌లో హింస సందర్భంగా ఆ రాష్ట్రంలోని ప్రచారసాధనాలు అనుసరించిన వైఖరిపై ఎడిటర్స్ గిల్డ్ ఆఫ్ ఇండియా నిజనిర్ధారణ కమిటీని వేసింది. హింసా త్మక ఘటనలు చోటుచేసుకున్న ప్రాంతాల్లో ఆగస్టు 7 నుంచి 10 తేదీల్లో పర్య టించిన నలుగురు సభ్యుల బృందం ఓ నివేదిక విడుదల చేసింది. అయితే ఈ నివేదిక ప్రజలను రెచ్చ గొట్టేలా ఉందని పేర్కొంటూ మణిపుర్‌కు చెందిన మాజీ ఇంజినీర్, మరో వ్యక్తి వేర్వేరుగా పిర్యాదు చేశారు. వాటిపై మణిపుర్ పోలీసులు రెండు ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. తమపై నమోదైన ఎఫ్ఐఆర్‌లను కొట్టివేయాలని కోరుతూ ఇజిఐ సుప్రీంకోర్టును ఆశ్రయించింది. ఈ క్రమంలో గత నెలలో విచారణ చేపట్టిన సుప్రీం కోర్టు తొలుత సెప్టెంబర్ 15 వరకు రక్షణ కల్పించగా తాజాగా మరోసారి పొడిగించింది.

# రామచరిత మానస్ ఓ సైనైడ్

## బీహార్ మంత్రి సంచలన వ్యాఖ్య



**పాట్నా, సెప్టెంబరు 15:** బీహార్ మంత్రి చంద్రశేఖర్ మరోసారి వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. రామ చరితమానస్‌ను సైనైడ్‌తో పోల్చి కలకలం రేపారు. హిందీ దివస్ సందర్భంగా ఏర్పాటు చేసిన ఓ కార్య క్రమంలో ఆయన ప్రసంగించారు. సైనైడ్ కలిపిన ఓ యాభై అయిదు రకాల ఆహార పదార్థాలను వడ్డిస్తే మీరు తింటారా? హిందూ మత గ్రంథాల విషయం కూడా ఇంతే. రామచరితమానస్ గ్రంథం విషయంలో నా అభిప్రాయాలు స్థిరమైనవి. నా జీవితాంతం అవి నిలిచి ఉంటాయి. ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ కూడా వీటిపై వ్యాఖ్యానించారు. మురుగులో దిగేవారి కులం మారేవరకు దేశంలో రిజర్వేషన్లు, కులగణన అవసరం ఉండి తీరుతుంది అని ఆయన వ్యాఖ్యానించారు. ఈ వ్యాఖ్యలపై సిఎం నితీశ్‌కుమార్ టార్గెట్‌గా బిజెపి విమర్శలు గుప్పించింది. మంత్రి చంద్రశేఖర్ వరుసగా రామచరితమానస్‌పై వివాదాస్పద వ్యాఖ్యలు చేస్తున్నారు. నితీశ్‌కుమార్‌కు ఇవి వినపడట్లేదా? నితీశ్ నిరంతంగా సనాతన ధర్మాన్ని అవమానిస్తున్నారు.

# కిమ్, పుతిన్ మధ్య ఏ ఒప్పందమూ జరగలేదు!

## స్పష్టం చేసిన క్రెమ్లిన్ ప్రతినిధి దిమిత్రి పెస్కోవ్



**మాస్కో, సెప్టెంబరు 15:** ఉత్తర కొరియా అధ్యక్షుడు కిమ్ జోంగ్ ఉన్ రష్యా పర్యటన సందర్భంగా ఎలాంటి ఒప్పందాలు జరగలేదని క్రెమ్లిన్ ప్రతినిధి దిమిత్రి పెస్కోవ్ స్పష్టం చేశారు. ఈ పర్యటనలో ఎలాంటి అధికారిక ఒప్పందాలపై సంతకాలు చేసే ఆలోచనే ఇరు దేశాలకు లేదని ఆయన పేర్కొన్నారు. దాంతో కేవలం రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్, కిమ్ మధ్య పరస్పర చర్చలు మాత్రమే జరిగినట్లు తెలుస్తోంది. ఉత్తర కొరియా అధ్యక్షుడు కిమ్ గత కొన్నేళ్లుగా ఎవరినీ ఖాతరు చేయకుండా స్వదేశంలో అణు పరీక్షలు చేయిస్తున్నారు. రకరకాల క్షిపణులను అభివృద్ధి చేసి వాటిని పరీక్షిస్తున్నారు. ఉక్రెయిన్‌పై రష్యా దండయాత్ర చేస్తున్న సమయంలోనే కిమ్ రష్యాలో పర్యటించడం, అమెరికా సహా దాని మిత్ర దేశాలను ఆందోళనకు గురి చేసింది. ప్యాంగ్యాంగ్‌లో తయారైన క్షిపణులను మాస్కో సేకరిస్తుందేమోనని అవి అనుమానం వ్యక్తం చేశాయి. ప్రస్తుతం రష్యాలోనే ఉన్న కిమ్ సుఖోయ్ 35 యుద్ధ విమానాలను తయారు చేసే ఫ్యాక్టరీని సందర్శించారు. కొమ్సొమోల్స్క్ ఆన్ అమూర్ నగరంలోని విమాన తయారీ ప్లాంట్ రష్యాలోకెల్లా అతిపెద్దది. ఇక్కడ సుఖోయ్ 35తో పాటు పలు రకాల యుద్ధ విమానాలను తయారు చేస్తారని రష్యా న్యూస్ ఏజెన్సీ టాస్ పేర్కొంది. వ ఎరోవైపు ఉత్తర కొరియాలో పర్యటించాలన్న ఆహ్వానాన్ని పుతిన్ అంగీకరించారు. అంతేకాదు ఉత్తరకొరియా ఉపగ్రహ, అంతరిక్ష కార్యక్రమాలను అభివృద్ధి చేసేందుకు రష్యా తరఫున సాయం చేయడానికి పుతిన్ సానుకూలత వ్యక్తం చేశారు. అక్టోబర్‌లో రష్యా రక్షణ మంత్రి సెర్గీ లవ్రోవ్ కూడా ప్యాంగ్యాంగ్‌ను సందర్శించనున్నారు.

# మెక్సికో పార్లమెంటులో వింత ఆకారాలు.. స్పందించిన నాసా



**వాషింగ్టన్, సెప్టెంబరు 15:** గ్రహాంతరవాసుల భౌతికకాయాలుగా భావిస్తున్న రెండు వింత ఆకారాలను కొందరు పరిశోధకులు మెక్సికో పార్లమెంటుకు తీసుకొచ్చారు. దీనిపై అమెరికా అంతరిక్ష సంస్థ నాసా తన అభిప్రాయం వ్యక్తంచేసింది. వాస్తవంగా అవి ఏంటో స్పష్టత లేదని, అయితే ఈ విషయంలో పారదర్శకత ముఖ్యమని పేర్కొంది. మెక్సికో పార్లమెంట్‌లో వింత ఆకారాల ప్రదర్శన గురించి మాట్లాడుతూ, 'సామాజిక మాధ్యమాల్లోనే నేను వీటిని చూశాను. ఏవైనా అసాధారణ విషయాలు మీ దృష్టికి వచ్చినప్పుడు వాటికి సంబంధించిన సమాచారం తెలియాలనుకుంటారు. అయితే ఆ ఆకారాలు దేనికి సంబంధించినవో స్పష్టత లేదు. ఏదైనా వింతగా అనిపించినప్పుడు, వాటిని శాస్త్రీయ నిపుణుల ముందుకు తీసుకెళ్లాలి' అని మెక్సికో ప్రభుత్వాన్ని ఉద్దేశించి నాసా ప్రతినిధి సూచన చేశారు. పెరూలోని నజ్కా ఎడారిలో జరిపిన తవ్వకాల్లో 2017లో రెండు విచిత్ర ఆకారాలు బయటపడ్డాయి. అవి గ్రహాంతరవాసులవేనని అప్పటి నుంచి పలువురు అభిప్రాయపడుతున్నారు. ఈ వ్యవహారంలో ఇప్పటి వరకు బయటపడ్డ వాస్తవాలను మెక్సికో కాంగ్రెస్ సభ్యులకు తెలియచేసేందుకు, ఆ రెండు ఆకారాలను పరిశోధకులు పార్లమెంటుకు తీసుకొచ్చారు. ఆ వింత ఆకారాలు గ్రహాంతరవాసులవేనని పక్కాగా ఇప్పుడే తాము చెప్పడం లేదన్నారు.

# పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లో..ఉగ్రవాదులకు చైనా ఆయుధాలు

**ఇస్లామాబాద్, సెప్టెంబరు 15:** భారత్‌లో విధ్వంసన సృష్టించాలని చూస్తున్న దాయాది పాక్ కుతంత్రాలు మరోసారి బయటపడ్డాయి. పాక్ ఆక్రమిత కశ్మీర్‌లోని శిబిరాల్లో ఉన్న ఉగ్రవాదులకు పాక్ గూఢచర్య సంస్థ ఐఎస్ఐ అధునాతన చైనా ఆయుధాలను అందిస్తోందని భారత నిఘా వర్గాలు హెచ్చరించినట్లు తెలుస్తోంది. ఈ మేరకు విశ్వసనీయ వర్గాలను ఉటంకిస్తూ జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి. పిస్తోళ్లు, గ్రనేడ్లు, నైట్ విజన్ పరికరాలు తదితర ఆయుధాలను ఉగ్రవాదులకు అందచేస్తున్నట్లు సదరు వర్గాలు పేర్కొన్నాయి. వీటిని చైనీస్ డ్రోన్ల సాయంతో పిఒకేలోకి తరలిస్తున్నట్లు తెలిసింది. అంతేకాకుండా భారత భూభాగంలోకి చొరబడేందుకు ఉగ్రవాదులకు డిజిటల్ మ్యాప్ షీట్లు, నేవిగేషన్ సిస్టమ్స్‌ను కూడా అందిస్తున్నట్లు నిఘా వర్గాలకు సమాచారం అందినట్లు తెలిసింది. ఇక పిఒకేలో ఉన్న ఉగ్రవాదుల రహస్య సంభాషణలు భారత నిఘా ఏజెన్సీలకు చిక్కకుండా అత్యాధునిక ఎన్‌క్రిప్టెడ్ కమ్యూనికేషన్ పరికరాలను కూడా ముష్కరులకు అందచేసినట్లు తెలిసింది. ఈ సమాచారంపై నిఘా వర్గాలు దర్యాప్తు సంస్థలను హెచ్చరించినట్లు తెలుస్తోంది.



భారత్‌లోకి చొరబడి విధ్వంసం సృష్టించేందుకు పాక్ ఆక్రమిత కశ్మీర్‌లో దాయాది ఉగ్ర కార్యకలాపాలు నిర్వహిస్తోందని గతంలోనూ నిఘా వర్గాలు హెచ్చరించిన విషయం విదితమే. ఈ క్రమంలోనే అప్రమత్తమైన భద్రతా బలగాలు, నియంత్రణ రేఖను దాటుకుని దేశంలోకి ప్రవేశించేందుకు ముష్కరులు చేసే యత్నాలను ఎప్పటికప్పుడు భగ్నం చేస్తూనే ఉన్నాయి. ఇదిలా ఉండగా, ఇటీవల పాక్ ఆక్రమిత కశ్మీర్‌లో ఓ లష్కరే తోయిబా ఉగ్రవాది గుర్తుతెలియని దుండగుల కాల్పుల్లో హతమయ్యాడు. అయితే ఈ ఘటనకు ప్రతీకారంగా, లష్కరే అనుబంధ సంస్థ ఉగ్రవాదులు అనంత్‌నాగ్‌లో రెచ్చిపోయారు. ముష్కరులు జరిపిన దాడిలో ఇద్దరు సైనికాధికారులు, ఓ డిఎస్పీ అమరులైన విషయం విదితమే.

# ఉదయనిధి వ్యాఖ్యలకు నిర్మలమ్మ కౌంటర్

## హిందువులపై ఇండియా కూటమి దాడి అంటూ విమర్శ



**న్యూఢిల్లీ, సెప్టెంబరు 15:** సనాతన ధర్మం మలేరియా లాంటిదని, దాన్ని వ్యతిరేకించడం కాదు నిర్మూలించాలంటూ తమిళనాడు మంత్రి ఉదయనిధి స్టాలిన్ చేసిన వ్యాఖ్యల దుమారం ఇంకా ఆగడం లేదు. ఉదయనిధి వ్యాఖ్యల్ని వాడుకుంటూ ఎన్నికల వేళ హిందూ సెంటిమెంట్‌ను రగిల్చేందుకు బిజెపి సిద్ధమైంది. ఇందులో భాగంగా కేంద్రమంత్రులు, బిజెపి సీనియర్ల వరుసగా ఇది హిందుత్వంపై దాడి అంటూ విమర్శలు చేస్తున్నారు. ఇదే క్రమంలో ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ కూడా స్పందించారు. డిఎంకెతో పాటు విపక్ష ఇండియా కూటమి సనాతన ధర్మానికి వ్యతిరేకమని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఆరోపించారు. ఉదయనిధి స్టాలిన్ వ్యాఖ్యలు విభజనను ప్రోత్సహిస్తున్నట్లు ఉన్నాయని నిర్మల విమర్శించారు. ప్రజల మధ్య వివక్షను రూపుమాపాలని ఆమె సూచించారు. భారతదేశాన్ని విచ్ఛిన్నం చేయాలనుకునే గ్రూపులకు కాంగ్రెస్ పార్టీ మద్దతు ఇస్తోందన్నారు. ఇది సనాతన ధర్మానికి వ్యతిరేకంగా కాదు, సనాతన ధర్మాన్ని నిర్మూలించేందుకే ఈ నిరసన అంటూ ఉదయనిధి చేసిన వ్యాఖ్యల్ని నిర్మలా సీతారామన్ గుర్తు చేశారు. మీడియాతో మాట్లాడుతూ, సనాతన వ్యతిరేకత డిఎంకె యొక్క ఉచ్చారణ విధానంగా ఆరోపించారు. దానిని తాను స్వయంగా చూశానన్నారు. తమిళనాడులో ప్రజలు కష్టాలు పడ్డారని, భాషా సమస్య వల్ల దేశం మొత్తం అర్థం కాలేదన్నారు. ఎప్పటి నుంచో అది అలాగే ఉందన్నారు. ఇప్పుడు సోషల్ మీడియా వల్ల మంత్రి అంటే ఏమిటో తెలుసుకోవడానికి అనువాదకుడి అవసరం లేదని నిర్మలమ్మ అన్నారు. 70యేళ్లుగా డిఎంకె ఇలాగా చేస్తోందన్నారు. ఇది కపటత్వం అన్నారు. ఉదయనిధి స్టాలిన్ వ్యాఖ్యలను రాజ్యాంగాన్ని అపహాస్యం చేయడమే అని పేర్కొన్న నిర్మల, ఆయన ప్రభుత్వ పదవిలో చేసిన ప్రమాణాన్ని ఉల్లంఘిస్తాడని తెలిసినప్పటికీ, ఉద్దేశపూర్వకంగా ఈ వివాదాస్పద వ్యాఖ్యలు చేశారని ఆరోపించారు.

# కర్ణాటక విద్యాసంస్థల్లో రాజ్యాంగ పీఠిక చదవడం తప్పనిసరి!

**బెంగళూరు, సెప్టెంబరు 15:** పాఠశాలలు, కళాశాలల్లో ఉదయం ప్రార్థనా సమయంలో తప్పనిసరిగా రాజ్యాంగ పీఠికను చదవాలని కర్ణాటక రాష్ట్ర ప్రభుత్వం ఆదేశించింది. ప్రభుత్వ, ప్రైవేట్ విద్యా సంస్థలు ఈ నియమాన్ని తప్పనిసరిగా పాటించాలని ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నేపథ్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి సిద్ధరామయ్య శుక్రవారం అసెంబ్లీ సమీపంలో రాజ్యాంగ పీఠికను చదివారు. అంతర్జాతీయ ప్రజాస్వామ్య దినోత్సవాన్ని పురస్కరించుకుని సిఎం సహా డిప్యూటీ సిఎం డికె శివకుమార్, మంత్రులు జి.పరమేశ్వర, రామలింగారెడ్డి, ఈశ్వర్ ఖండ్రే, కెజె జార్జ్, ఎమ్మెల్యే రిజ్వాన్ తదితరులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి హెచ్‌సి మహదేవప్ప మాట్లాడుతూ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ పౌరులందరికీ ఇచ్చిన బహుమతి భారత రాజ్యాంగం అని చెప్పారు. అది న్యాయం, సమానత్వం గురించి నొక్కి చెప్పే పవిత్ర శాసనగ్రంథమని పేర్కొన్నారు. పీఠిక చదవడం వెనుక ఓ ముఖ్యమైన ప్రయోజనం ఉందన్న ఆయన ఏ పునాదులపై మనదేశం నిర్మితమైందో విద్యార్థులంతా తెలుసుకునే వీలుందన్నారు. మన రాజ్యాంగంలో పొందుపరిచిన ప్రాథమిక విధులను పౌరులు నిర్వర్తించాలి. అందుకే పాఠశాలలు, కళాశాలల్లో రాజ్యాంగ ప్రవేశికను చదవడం తప్పనిసరి చేశాం. దాంతో పిల్లలకు రాజ్యాంగ విధుల గురించి తెలుస్తుంది. ఏ ఆదర్శాలు, సూత్రాల ఆధారంగా రాజ్యాంగం రూపొందించారో అవగాహన వస్తుందని చెప్పారు.



# నిఫా వైరస్ నియంత్రణకు రూ.100కోట్లు: కేంద్రం


**తిరువనంతపురం, సెప్టెంబరు 15:** కేరళలో కలకలం సృష్టిస్తున్న నిఫా వైరస్‌పై కేంద్ర ఆరోగ్య శాఖ అప్రమత్తమైంది. వైరస్ నియంత్రణకు రూ.100 కోట్ల నిధులు కేటాయిస్తున్నట్లు ప్రకటించింది. కేరళలోని వివిధ జిల్లాల్లో ఉన్న లేబరేటరీలను ఈ నిధులు విడుదల చేస్తూ వైరస్‌ను నియంత్రించేందుకు చర్యలు చేపట్టాలని ఆదేశించింది. ఈ మేరకు కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి మన్ సుఖ్ మాండవీయ శుక్రవారం మీడియాకు వివరాలు వెల్లడించారు. వైరస్ నిర్ధారణ పరీక్షలతో పాటు బాధితులకు అవసరమైన చికిత్స అందించడం, వైరస్ నియంత్రణ చర్యలకు ఈ నిధులు ఉపయోగించాలని అధికారులకు మంత్రి సూచించారు. కరోనా మహమ్మారి వ్యాప్తితో కేంద్ర ఆరోగ్య శాఖ చాలా పటిష్టంగా తయారైందని, దేశంలోని ఏ మారుమూల పల్లెలో అయినా ఎలాంటి వైరస్ బయటపడినా వెంటనే తెలుసుకునేలా ఏర్పాట్లు చేశామని మంత్రి చెప్పారు. ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సెంట్రల్ కమాండ్‌సిస్టం ద్వారా వైరస్ ఉనికిని వెంటనే తెలుసుకోగలుగుతున్నట్లు వివరించారు. కేరళలో నిఫా వైరస్ నియంత్రణకు జిల్లా స్థాయిలో ఇప్పటికే ఉన్న ల్యాబ్‌లకు అదనంగా మరిన్ని కొత్త ల్యాబ్‌లను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. కేరళలో తాజాగా మరొకరికి నిఫా వైరస్ సోకినట్లు గుర్తించామని మంత్రి మాండవీయ తెలిపారు. దీంతో కేరళలో నిఫా బాధితుల సంఖ్య ఆరుకు చేరిందన్నారు. వైరస్ బారినపడి ఇప్పటికే ఇద్దరు చనిపోయారని వివరించారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వంతో కలిసి నిఫా వైరస్ నియంత్రణకు మెరుగైన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. వైరస్ కేసులు బయటపడ్డ గ్రామాలతో పాటు చుట్టుపక్కల తొమ్మిది గ్రామాల్లో కంటైన్‌మెంట్ ప్రకటించామని మంత్రి చెప్పారు. వైరస్ వ్యాప్తి విషయంలో ప్రభుత్వాలు అలర్ట్‌గా ఉన్నాయని, ప్రజలు భయాందోళనలకు లోనవ్వాల్సిన అవసరం లేదన్నారు.

# జగతిని ప్రగతిపథాన నడిపే రథసారధులు ఇంజినీర్లే

## ఎన్.ఐ.టి రిజిస్ట్రార్ డాక్టర్ పి.దినేష్ శంకర్‌రెడ్డి

**గండేపల్లి, సెప్టెంబర్ 15, ప్రభాతవార్త:** జగతిని ప్రగతి పంథాను నడిపే రథసారధులు ఇంజనీర్లేనని ఎన్.ఐ.టి రిజిస్ట్రార్ డాక్టర్ పి.దినేష్ శంకర్‌రెడ్డి అన్నారు. గండేపల్లి మండలం సూరంపాలెం ఆదిత్య విద్యా ప్రాంగణంలో భారతరత్న మోక్షగుండం విశ్వేశ్వరయ్య జన్మదినం (ఇంజనీర్స్‌డే)ను పురస్కరించుకుని ఆదిత్య గ్రూప్ ఆఫ్ ఇంజనీరింగ్ కళాశాలలు సంయుక్తంగా (15,16 తేదీలలో) నిర్వహిస్తున్న వేద 2కె 23ను ఉత్సాహంగా ప్రారంభమైంది. ఇంజనీర్స్‌డే సందర్భంగా నిర్వహించిన సదస్సుకు క్యాంపస్ డైరెక్టర్ ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.శ్రీనివాస్‌రెడ్డి అధ్యక్షత వహించగా గౌరవ అతిథులుగా ఎన్.ఐ.టి డీన్ డా.వి.సందీప్ పాల్గొనగా ముఖ్య అతిథిగా ఎన్.ఐ.టి రిజిస్ట్రార్ డా.పి.దినేష్ శంకర్‌రెడ్డి పాల్గొన్నారు. తొలుత ప్రార్థనా గీతంతో ప్రారంభమైన సదస్సులో విశ్వేశ్వరయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనగా నివాళులు అర్పించారు. ఉపాధ్యాయులకు, భావి ఇంజనీర్లకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ నేటి ఈ విజ్ఞాన ప్రపంచంలో ఇంజనీర్లు లేని ప్రపంచాన్ని ఊహించడం అసాధ్యం అని అన్నారు. మనం అనుభవిస్తున్న సర్వ సుఖాలు సృజనాత్మక ఆవిష్కరణ, పరికరాలు ఫలితం అని భావి ఇంజనీర్లుగా యావత్ ప్రపంచ భవిష్యత్తు అంతా మీ భుజస్కందాలపై ఉంది అని ఇంజనీరింగ్ విద్యార్థులకు దిశా నిర్దేశం చేశారు. జగతిని ప్రగతి పథాన నడిపే రథసారథులు ఇంజనీర్లే అని అన్నారు. ఆదిత్య యాజమాన్యం తరుపున ముఖ్య అతిథులను జ్ఞాపిక, దుశ్శాలువా ఇచ్చి ఘనంగా సత్కరించారు. అనంతరం విద్యార్థులు రూపొందించిన వివిధ ప్రాజెక్టులు అతిథులు పరిశీలించారు. వేద 2కె23 జాతీయ స్థాయి టెక్ ఫెస్ట్ వేద విజ్ఞాన కాంతులు వెదజల్లుతూ విద్యార్థులచే రూపొందించబడిన ప్రాజెక్ట్స్ ఎంతో ఆకట్టుకున్నాయి. అధిక సంఖ్యలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొనడం పట్ల ప్రిన్సిపాల్స్ ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎం.శ్రీనివాస్‌రెడ్డి , డాక్టర్ ఎ.రమేష్, డాక్టర్ దోలా సంజయ్, వేద ప్రోగ్రాం కోఆర్డినేటర్ ఎం.వంశీకృష్ణ, డీన్ డాక్టర్ ఎ.రామకృష్ణ, వివిధ విభాగాల డీన్స్, వివిధ విభాగాల అధిపతులు, ఉపాధ్యాయ సిబ్బంది, గ్రంథాలయాధికారి కె.అశోక్‌కుమార్, విద్యార్థి కోఆర్డినేటర్స్, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# గాట్విక్ ఎయిర్‌పోర్టులో విమాన సర్వీసుల రద్దు - సేవలకు అంతరాయం



**లండన్, సెప్టెంబరు 15:** ఇంగ్లాండ్‌లోని లండన్ మహానగరంలో గాట్విక్ అంతర్జాతీయ విమానాశ్రయ సేవల్లో అంతరాయం ఏర్పడింది. దీంతో భారీగా విమానాలు నిలిచిపోయాయి. ఇప్పటికే 22 విమానాలను రద్దుచేసినట్లు షార్ట్ నోటీస్ వెలువరించింది. దీంతోపాటు ఈ ఎయిర్‌పోర్టుకు రావాల్సిన వందలాది విమానాల్లో తీవ్ర జాప్యం నెలకొంటోందని ఫ్లైట్ రాడార్ 24 పేర్కొంది. ఎయిర్ ట్రాఫిక్ కంట్రోలర్స్ కొరత కారణంగా ఈ పరిస్థితి నెలకొంది. దీంతో నాట్స్ (నేషనల్ ఎయిర్ ట్రాఫిక్ సర్వీసెస్) ప్రయాణికులకు క్షమాపణలు తెలిపింది. శుక్రవారం ఉదయం నాటికి పరిస్థితి సాధారణ స్థితికి చేరుతుందని తాము ఆశిస్తున్నట్లు గాట్విక్ విమానాశ్రయం ఓ ప్రకటనలో పేర్కొంది. 'నాట్స్ ఎయిర్ ట్రాఫిక్ సేవలు అందించడంలో ప్రపంచ స్థాయిలో పేరున్న సంస్థ. లండన్‌లోని గాట్విక్‌లో ఎయిర్ ట్రాఫిక్ కంట్రోలర్స్ శ్రమను సీనియర్ మేనేజ్‌మెంట్ గుర్తించింది. వేగంగా పునరుద్ధరించడానికి వీలైన ఎయిర్‌పోర్ట్ కంట్రోల్ టవర్ నిర్మించడానికి నాట్స్‌తో కలిసి పనిచేస్తున్నాం. సమస్యలను వీలైనంత తగ్గించడమే లక్ష్యం' అని విమానాశ్రయం ఓ ప్రకటనలో వెల్లడించింది. ఆగస్టు చివరి వారంలో యూకేలోని నాట్స్ తొలుత ఆటోమేటెడ్ ఫ్లైట్ ప్లానింగ్ సిస్టమ్‌లో సమస్యను గుర్తించి కొన్ని గంటల్లోనే దీనిని సరిచేశారు. దీంతో విమానాల షెడ్యూల్ ఆటోమెటిక్ వ్యవస్థలో సమస్యలు తలెత్తాయి. ఈ కారణంగా సిబ్బంది మాన్యువల్‌గా చేయాల్సిన పరిస్థితి నెలకొంది. దీంతో కొన్ని రోజుల పాటు ఇబ్బందులు నెలకొన్నాయి. ఈ ఘటన జరిగి రెండు వారాలైంది. ఈ నేపథ్యంలో మరోసారి గాట్విక్‌లో ఇబ్బంది మొదలు కావడంతో ప్రయాణికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# 20న రైల్వే పెన్షన్ అదాలత్

**గుంతకల్లు రైల్వే, సెప్టెంబర్ 15 ప్రభాతవార్త** దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు డివిజన్ పరిధిలో ఉద్యోగ విరమణ గావించిన పెన్షనర్ల సమస్యలను తక్షణం పరిష్కరించే నిమిత్తం ఈ నెల 20న ప్రత్యేక వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పెన్షన్ అదాలత్‌ను నిర్వహించనున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. దీర్ఘకాలంగా అపరిష్కృతంగా ఉన్న పెన్షనర్ల సమస్యలను తక్షణం పరిష్కరించాలనే ఉద్దేశ్యంతో రైల్వే బోర్డు 20న, దేశ వ్యాప్తంగా నేపథ్య పెన్షన్ అదాలత్‌ను నిర్వహించాలని, రైల్వేజోన్లకు ఆదేశించింది. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పెన్షన్ అదాలత్‌ను నిర్వహించనున్నారు. ఇందుకు సంబంధించిన లింకును త్వరలో తెలియజేస్తామని తెలిపారు. జూన్ 30లోగా ఉద్యోగ విరమణ గావించిన వారికి పెన్షన్ పేమెంట్ ఆర్డర్‌లను అలాగే మార్చి 31 నాటికి స్వచ్ఛంద పదవీ విరమణ సంబంధించిన పేమెంట్ ఆర్డర్‌లను జారీ కాని వారికి, 31 నాటికి సర్వీసులో మృతి చెందిన కుటుంబాలకు పెన్షన్ పేమెంట్ ఆర్డర్‌లు ముఖ్యమైన అంశాలను పరిష్కరించేందుకు ఈ 20న పెన్షన్ అదాలత్‌ను నిర్వహించనున్నారు.

# ఎఎన్‌యు విసి రాజశేఖర్‌కు బెస్ట్ విసిగా అవార్డు

## విద్యా, ఉపాధి రంగాల్లో కృషికి ముంబాయ్ సంస్థ ప్రదానం



ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,సెప్టెంబరు15, ప్రభాతవార్త: ఏఎన్‌యు వీసి ఆచార్య పి.రాజశేఖర్‌కు వైస్ ఛాన్సలర్ ఆఫ్ ది ఇయర్ అవార్డు లభించింది. ముంబాయిలోని టీమ్‌లీజ్ ఎడ్యుటెక్ సంస్థ ఇండియా ఎడ్యుకేషన్ ఫోరం, ఇండియా ఎంప్లాయర్ ఫోరంలు సంయుక్తంగా మేకింగ్ ఇండియా ఎంప్లాయిబుల్ కాన్ఫరెన్స్ అండ్ అవార్డ్స్-2023కు వీసి రాజశేఖర్‌ను ఎంపికచేసింది. ఈనెల 8వ జరిగిన అవార్డు ప్రదానోత్సవ కార్యక్రమంలో రాజశేఖర్‌ను అవార్డును ప్రకటించారు. ఈ సందర్భంగా సంస్థ ప్రతినిధులు శుక్రవారం వర్సిటీకి వచ్చి వీసి రాజశేఖర్‌కు అవార్డును అందజేశారు. అవార్డు ఎంపికకు పరిశ్రమ నిపుణలతో కూడిన స్వతంత్ర సంస్థ జ్యూరీ ప్యానెల్, విద్యా, ఉపాధి ప్రయత్నాల పట్ల నిరంతర నిబద్ధత, విద్యార్థుల జీవితాలపై ప్రభావం చూపినందుకు అవార్డును అందజేశారు. అవార్డును వ్యక్తిగత శ్రేష్టత, ఆవిష్కరణలు, విద్యా, ఉపాధి నైపుణ్యం రంగాలలో ఆదిపత్యం కనబరిచిన వారికి అవార్డును అందిస్తారు. ఈసందర్భంగా టీమ్‌లీజ్ ఎడ్యుటెక్ వ్యవస్థాపకుడు, సిఇఓ శాంతను రూజ్ మాట్లాడుతూ విద్యా ఉపాధి మధ్య అంతరాన్ని తగ్గించడంలో వ్యక్తులు, సంస్థలు చేసిన ప్రయత్నాలను గుర్తించి వారిని సన్మానించడం జరుగుతుందన్నారు. వీసి ఆచార్య రాజశేఖర్ ఉండటం గమనార్హం. అవార్డు 200 కార్పోరేట్లు, 250 యూనివర్సిటీల ప్రతినిధుల నుంచి నామినేషన్లు రాగా బెస్ట్ వీసిగా రాజశేఖర్‌ను ఎంపిక చేయడం జరిగిందన్నారు. భారతదేశం అభివృద్ధి దిశగా సాగిస్తున్న ప్రయాణంలో గణణీయమైన కృషిచేస్తున్న వ్యక్తులనుఅవార్డులలో భాగస్వామ్యం చేయడం గమనార్హం.

# సుఖోయ్-35 ప్లాంట్‌కు కిమ్

**ప్యాంగ్యాంగ్, సెప్టెంబరు 15:** రష్యా పర్యటనలో భాగంగా సుఖోయ్-35 యుద్ధ విమానాలను తయారు చేసే ఫ్యాక్టరీని ఉత్తరకొరియా నియంత కిమ్ జోంగ్ ఉన్న సందర్శించారు. కొమ్సొమోల్స్క్ అనే అముర్ నగరంలోని విమాన తయారీ ప్లాంట్ రష్యాలోకెల్లా అతిపెద్దది. ఇక్కడ సుఖోయ్-35తో పాటు పలు రకాల యుద్ధ విమానాలను తయారు చేస్తారని రష్యా పేర్కొంది. ఇరు దేశాలు సైనిక సహకారంపై ఒప్పందం చేసుకునేందుకు ఈ పర్యటన జరుగుతోంది. కిమ్ తన పర్యటనలో భాగంగా రష్యా తూర్పు నగరమైన వ్లాదివాస్తోక్‌ను కూడా సందర్శించనున్నారు. అక్కడ రష్యా పసిఫిక్ దళం శక్తి సామర్థ్యాలను స్వయంగా పరిశీలించనున్నారు. మరోవైపు ఉత్తర కొరియాలో పర్యటించాలన్న ఆహ్వానాన్ని పుతిన్ అంగీకరించారు. ఈ విషయాన్ని క్రెమ్లిన్ ప్రతినిధి దిమిత్రి పెస్కోవ్ వెల్లడించారు. అక్టోబర్‌లో రష్యా రక్షణ మంత్రి సెర్గీ లవ్రోవ్ కూడా ప్యాంగ్యాంగ్‌ను సందర్శించనున్నారు. అంతేకాకుండా ఉత్తర కొరియా ఉపగ్రహ, అంతరిక్ష కార్యక్రమాలను అభివృద్ధి చేసేందుకు రష్యా తరపున సాయం చేయడానికి పుతిన్ సానుకూలత వ్యక్తం చేశారు.



మట్టి సేకరించి పంపుతున్న బిజెపి కన్వీనర్ గన్నామదన్ మోహన్ తదితరులు

## స్మృతివనానికి నియోజకవర్గం నుంచి పవిత్రమట్టి

**పుంగనూరు,సెప్టెంబర్ 15 ప్రభాతవార్త:** మండలానికి మారుపేరైన పుంగనూరు నియోజకవర్గం నలుమూలల నుంచి సేకరించిన పవిత్రమైన మట్టిని ఢిల్లీలో అమర వీరుల స్మృతివనం కోసం పంపే కార్యక్రమం పూర్తి చేస్తున్నట్లు బిజెపి కన్వీనర్ గన్నామదన్మోహన్ తెలిపారు. శుక్రవారం ఆయన అధ్వర్యంలో పుంగనూరు, చౌడేపల్లి,సోమల,సదుం,పులిచర్ల,రొంపిచర్లప్రాంతాలనుంచి సేకరించిన పవిత్రమైన మట్టిని సేకరించి ఢిల్లీ పంపేందుకు కార్యక్రమాలను పూర్తిచేశారు. మదన్మోహన్ మాట్లాడుతూ నియోజకవర్గంలోని ప్రతి గ్రామనివాసి కూడా తమ గ్రామానికి చెందిన మట్టి ఢిల్లీలోని అమరవీరుల,స్వాతంత్ర్యవీరుల స్మారకంలో ఉపయోగ పడిందన్న భావనతో ఉప్పొంగిపోవాలన్నారు. దేశం కోసం ప్రాణాలు అర్పించిన అమరయోధులకు కృతజ్ఞతాంజలిగా ఈదేశం అందించే ఒక నివాళి,ఈమట్టి సమర్పణ అన్నారు. కార్యక్రమంలో నియోజకవర్గంలోని ప్రతి మండలంలోనూ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారని,అందరి సహకారంతోనే ఈ మహత్తర కార్యాన్ని పూర్తిచేసి ఢిల్లీ పంపుతున్నామన్నారు. కార్యక్రమంలో ఆయన వెంట జిల్లా ఉపాధ్యక్షులు విశ్వనాథంనాయుడు,వెంకటరమణ,సుధాకర్, మల్లిక్,కార్యదర్శి నాగ బాలకుమార్, కిషన్మోర్యా మనోహర్,సోషియల్ మీడియా నవీన్కుమార్, చౌడేపల్లినుంచి గణేష్,సోమల నుంచి రామమూర్తి,తదితరులతో ప్రతి ప్రాంతంలోని మాజీ సైనికులను,స్వాతంత్ర్య సమరయోధులను సత్కరించారు.

## పట్టణ వైఎస్సార్సీపీ అధ్యక్షుడుగా గంగారపు జయరాం



**పుంగనూరు,సెప్టెంబరు 15 ప్రభాతవార్త:** వైకాపా పట్టణాధ్యక్షుడుగా గంగారపు జయరాం నియమితులయ్యారు. ఈమేరకు ఆయనకు పార్టీ రాష్ట్రశాఖ నుంచి నియామక సమాచారం అందింది. మంత్రిపెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఎంపి మిధున్రెడ్డిల అనుచరుడుగా,వైకాపాలో ప్రధాన సేవలందిస్తున్న జయరాం వ్యాపార వేత్తగా రాణిస్తున్నారు. ఈక్రమంలో ఆయన పట్టణంలో ప్రతి వార్డులోనూ మిత్రులను,సహచరులను,కార్యకర్తలను అందుబాటులో ఉంటుండడంతో ఆయన సేవలు పార్టీకు అవసరంగా భావించినట్లు పార్టీ ప్రకటించింది. జయరాం నియామకం పట్ల పార్టీ నాయకులు కొండవీటి, వెంకటరెడ్డియాదవ్, చైర్మన్ అలీంబాషా, నాయకులు, కౌన్సిలర్లు హర్షం వ్యక్తం చేశారు.



మద్యం నేరస్తులను చూపుతున్న సిఐ సీతారామిరెడ్డి

## అక్రమ మద్యం స్వాధీనం : మహిళ అరెస్టు

**పుంగనూరు,సెప్టెంబరు 15 ప్రభాతవార్త:** ఎక్సైజ్ సర్కిల్ పరిధిలో అక్రమ మద్యం, నాటుసారా విక్రయదారులపై అధికారులు ఉక్కుపాదం మోపుతున్నారు. ఎస్ఇబి ఇన్స్పెక్టర్ సీతారామిరెడ్డి అధ్వర్యంలో తనిఖీలు,దాడులు ముమ్మరం చేశారు. కర్ణాటక మద్యాన్ని విక్రయించే దుకాణాదారులను అదుపులోనికి తీసుకుంటున్నారు. ఈక్రమంలో సోమల మండలంలో నిర్వహించిన దాడులలో వడ్డిపల్లికు చెందిన రెడ్డెప్ప భార్యను అదుపులోనికి తీసుకుని ఆమె ఇంట్లో దాచిపెట్టిన రూ.25వేలు విలువచేసే 768 కర్ణాటక మద్యం పాకెట్లు స్వాధీనం చేసుకుని ఆమెను అదుపులోనికి తీసుకున్నారు. ఈదాడులలో ఎస్ఐ అశోక్కుమార్ సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థుల ఆందోళన యోచన.. కాలేజీలు మూసిన యాజమాన్యాలు



విజయవాడలో ఓ ఇంజనీరింగ్ కళాశాలలో బందోబస్తులో పోలీసులు

**విజయవాడ,సెప్టెంబరు15,ప్రభాతవార్తప్రతినిధి:** చంద్రబాబు అరెస్ట్కు నిరసనగా ఆందోళనకు ఉపక్రమించేందుకు సామాజిక మాధ్యమాల ద్వారా విజయవాడలోని రెండు ఇంజనీరింగ్ కళాశాలలకు చెందిన కొందరు విద్యార్థులు సామాజిక మాధ్యమాలు పంపుకున్నారు.బాబు అరెస్టును ఖండిస్తూ ఐటి ఉద్యోగుల తరహాలో ఈ ఆందోళన చెద్దాము రండంటూ కొందరు విద్యార్థులు మేసేజ్లు పెట్టుకున్నారు.ఇవే కళాశాలలకు చెందిన మరికొంత మంది విద్యార్థులు ఈ సమాచారాన్ని పోలీసులకు అందించారు.దాంతో పోలీసులు రంగంలోకి దిగి,సామాజిక మాధ్యమాల ద్వారా సమాచారంతో విద్యార్థులు ఇచ్చిన ఉద్యమం పిలుపు ద్వారా సున్నిత పరిస్థితులు ఏర్పడతాయంటూ ఆయాకళాశాల యాజమాన్యాల చేత రెండు రోజులు విద్యాసంస్థలకు శెలవులు ప్రకటించాలని కోరారు.పోలీసులసూచన మేరకు యాజమాన్యాలు ఆ దిశలో స్పందించాయి.అయితే ఆందోళనకు పిలుపునిచ్చిన విద్యార్థులు తీవ్రంగా ఆక్షేపిస్తున్నారు.తాము ఎవ్వరినిబలవంతంగా ఆందోళనకు రమ్మని పిలుపు నివ్వలేదని, ఆందోళనకు మద్దతుప్రకటించే వారితోనే తాము శాంతియుతంగా ,రాజ్యాంగ బద్ధంగా తమ నిరసన తెలుపుతామన్నారు.ఈ విషయంలో తమతో కలిసిన విద్యార్థులతో తమకు ఎటువంటి ఇబ్బందులేవన్నారు.అయితే విద్యార్థుల మధ్య వైషమ్యాలు సృష్టించే విధంగా పోలీసులు వ్యవహరిస్తున్నారని ఆరోపించారు.కళాశాలలకు శెలవులు ఇచ్చినప్పటికిచంద్రబాబు అరెస్టును ఖండిస్తూ నిరసన తెలియ జేస్తామని వారు ప్రకటించారు.ఈ పరిణామాల నడుమ రెండు ఇంజనీరింగ్ కళాశాలలు, మరో విద్యాలయం వద్ద పోలీసులు భారీగా బందోబస్తు ఏర్పాటు చేసారు.



## భక్తుల అత్యవసర సేవకు అంబులెన్స్లు

### రూ.93లక్షలు విలువైన వాహనాలు ఎస్బిఐ విరాళం

**తిరుమల,సెప్టెంబర్ 15ప్రభాతవార్తప్రతినిధి:** గోవింద..గోవింద అంటూ తిరుమలకు వస్తున్న భక్తులకు అత్యవసర సమయంలో వైద్యసేవలందించేందుకు అవసరమైన అంబులెన్స్లను భారతీయ స్టేట్ బ్యాంకు విరాళంగా అందించింది. అత్యాధునిక వైద్యసదుపాయాలతో ఉన్న మూడు అంబులెన్స్లను 93లక్షలు రూపాయలు విలువైనవి శుక్రవారం తిరుమలకు తీసుకువచ్చారు. ఆలయం ముందు ప్రత్యేక పూజలు చేసిన అనంతరం ఈ అంబులెన్స్ల వాహనాల తాళాలను ఎస్బిఐ అమరావతి సర్కిల్ సిజిఎం నవీన్చంద్ర,ఎస్బిఐ డిజిఎం వరదరాజులు, ఆర్ఎం సత్యనారాయణ టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డికి అందజేశారు. బ్రహ్మోత్సవాల సమయంలో ఈ అంబులెన్స్లు భక్తుల సేవకు మరింతగా ఉపయోగపడనున్నాయి.

# బ్రహ్మోత్సవాలకు కొండ సిద్ధం

### రేపు అంకురార్పణ, ఎల్లుండి ధ్వజారోహణం

### తొలిరోజే సిఎం జగన్ పట్టువస్త్రాలు సమర్పణ

**తిరుమల,సెప్టెంబర్ 15ప్రభాతవార్తప్రతినిధి:** వెంకటేశ్వరస్వామి సాలకట్ల వార్షిక బ్రహ్మోత్సవాలకు ఏడుకొండలు ముస్తాబయ్యాయి.ప్రతిరోజూ స్వామివారికి సుప్రభాత సేవ మొదలు ఏకాంత సేవ వరకు 'నిత్యోత్సవాలు'తో బాటు వసంతోత్సవం, పద్మావతి పరిణయోత్సవం, జ్యేష్ఠాభిషేకం, తెప్పోత్సవం, పుష్పయాగం, పవిత్రోత్సవాలు సాంవత్సరిక ఉత్సవాల్లో ప్రత్యేకంగా తొమ్మిది రోజులుపాటు ఉదయం, రాత్రి వాహనసేవలతో అంగరంగవైభవంగా జరిగే 'బ్రహ్మోత్సవాలు' ప్రధానం. సర్వాలంకారభూషితుడై శ్రీవేంకటేశ్వరుని ఉత్సవమూర్తులు శ్రీదేవిభూదేవిసమేత శ్రీమలయప్పస్వామివారు ఒక్కో వాహనంపై ఒక్కో విశిష్టతతో ఊరేగి భక్తులను కటాక్షించడం ప్రత్యేకత. తొమ్మిదిరోజులు జరిగే బ్రహ్మోత్సవ వాహనసేవలను వీక్షించి వెనుదిరిగే భక్తులు మళ్ళీ బ్రహ్మోత్సవం ఎప్పుడువస్తుందా అని ఆసక్తితో భక్తుల మనస్సు ఉవ్విళ్ళూరుతుంటుంది.ఈ ఏడాది జరగనున్న రెండు బ్రహ్మోత్సవాల్లో తొలుత సాలకట్ల వార్షిక బ్రహ్మోత్సవాలకు 17వతేదీ ఆదివారం సాయంత్రం ఆగమోక్తంగా అంకురార్పణ చేపడతారు. 18న సాయంత్రం సోమవారం ధ్వజారోహణంతో బ్రహ్మోత్సవాలకు శ్రీకారం చుడతారు. ప్రతిరోజూ ఉదయం వాహనసేవ 8గంటలకు ప్రారంభమవుతుంది. రాత్రి వాహనసేవ 7గంటలకు జరిపిస్తారు. తొలివాహనసేవగా 18వతేదీ సోమవారం రాత్రి పెద్దశేషవాహన సేవ మొదలవుతుంది. ఆ రోజు రాత్రికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి స్వామివారికి పట్టువస్త్రాలు తీసుకువచ్చి సమర్పిస్తారు. 2024 నూతన సంవత్సరం టిటిడి క్యాలండర్లు, డైరీలు ఆవిష్కరిస్తారు. -స్వామి వాహనసేవలు:

**అన్ని సేవలు రద్దు:** బ్రహ్మోత్సవాలు జరిగే తొమ్మిదిరోజులు ఆలయంలో శ్రీవారికి జరిగే అన్ని రకాల సేవలు ,ప్రత్యేక ప్రవేశ దర్శనాలు రద్దుచేశారు. వేకువజామున సుప్రభాతం మినహా మిగిలిన తోమాల,అర్చన,కల్యాణోత్సవం, డోలోత్సవం, ఆర్జితబ్రహ్మోత్సవం, వసంతోత్సవం, సహస్రదీపాలంకరణ సేవలు రద్దుచేశారు. ప్రత్యేక దర్శనాలు పూర్తిగా రద్దయ్యాయి. ప్రోటోకాల్ ప్రముఖులు స్వయంగా వస్తే పరిమితంగా బ్రేక్ దర్శనం కల్పిస్తారు. పూర్తిగా

| తేదీ | ఉదయం | రాత్రి |
|---|---|---|
| 18 సోమవారం | ధ్వజారోహణం | పెద్దశేషవాహనం |
| 19 మంగళవారం | చిన్నశేషవాహనం | హంస వాహనం |
| 20 బుధవారం | సింహవాహనం | ముత్యపుపందిరివాహనం |
| 21గురువారం | కల్పవృక్షవాహనం | సర్వభూ పాలవాహనం |
| 22 శుక్రవారం | మోహినీఅవతారం | గరుడవాహనం |
| 23శనివారం | హనుమంతవాహనం, స్వర్ణరథం (సాయంత్రం) | గజవాహనం |
| 24 ఆదివారం | సూర్యప్రభవాహనం | చంద్రప్రభ వాహనం |
| 25 సోమవారం | రథోత్సవం | అశ్వ వాహనం |
| 26మంగళవారం | పల్లకీఉత్సవం,చక్రస్నానం | ధ్వజావరోహణం |



సర్వదర్శనం భక్తులకే ప్రాధాన్యత ఉంటుంది. కాగా సాలకట్ల బ్రహ్మోత్సవాలకు ఏడుకొండలు పూర్తిగా ముస్తాబయ్యాయి. మాడవీధుల్లో గ్యాలరీలు, రంగుల రంగవల్లులు, విద్యుద్దీపాలంకరణలు, తోరణాలు, పుష్పాలంకరణలు పూర్తిగా సిద్ధం చేశారు. దేవతామూర్తుల ప్రతిమలతో నిజంగానే కలియుగవైకుంఠంగా దేదీప్యమానంగా వెలుగొందుతోంది.

## టిటిడిలో సీనియర్ విశ్రాంత ఉద్యోగులకు ఇంటి స్థలాలు

### పాదిరేడు వద్ద మరో 200 ఎకరాలు కేటాయింపునకు సిఎం అంగీకారం: టిటిడి ఛైర్మన్ భూమన



**తిరుమల,సెప్టెంబర్ 15ప్రభాతవార్తప్రతినిధి:** ధార్మికసంస్థ తిరుమల తిరుపతి దేవస్థానంలో సేవాభావంతో విధులు నిర్వహించే ఉద్యోగులకేగాక ఇప్పటికే ఇంటిస్థలాల కోసం పేర్లు నమోదు చేసుకుని తమవంతుగా నగదు చెల్లించిన సీనియర్లయిన విశ్రాంత ఉద్యోగులకు ఇంటిస్థలాలు ఇచ్చేందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్ అంగీకరించారని టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్రెడ్డి తెలిపారు. ఎన్నోఏళ్ళుగా టిటిడి ఉద్యోగులు ఇంటిస్థలాల కోసం ఎదురుచూస్తున్నారని, ఈ కల రేపు నెరవేరనుందన్నారు. టిటిడిలో సుమారు 7వేలమంది వరకు ఉద్యోగులు పనిచేస్తున్నారు. వీరితోబాటు గత రెండు దశాబ్దాల క్రిందట టిటిడి ఉద్యోగులుగా ఉంటూ సేవలందించి,నేడు రిటైర్డ్అయిన వాళ్ళు అప్పట్లో ఇంటిస్థలాలకు దరఖాస్తుచేసుకున్నారు. వీరికి ప్రస్తుతం పాదిరేడుఅ అరణ్యంకండ్రిగ వద్ద ఇంటిస్థలాలు ఇవ్వడంలో కొన్ని ఇబ్బందులు ఎదురవడంతో ఉద్యోగులు టిటిడి ఛైర్మన్ను కలసి తమ ఆవేదన వ్యక్తం చేశారు. అంతేగాక నిజాయితీ, అంకితభావంతో సేవలందించిన ఉద్యోగులకు ఎక్కడా నష్టం కలిగించబోమని వెల్లడించారు. ఈ నేపథ్యంలో జూనియర్ ఉద్యోగులతో బాటు సీనియర్లకు రిటైర్డ్ అయిన వారికి ఇంటిస్థలాలు మంజూరుకు అదనంగా మరో 200 ఎకరాలు కేటాయింపుకు సిఎం అనుమతించారని తెలిపారు. తిరుపతి జిల్లాలోని పాదిరేడు అరణ్యంకండ్రిగ వద్ద ఇప్పటికే 300 ఎకరాలు కేటాయించిన ప్రభుత్వం అందుకు తగ్గట్లు అక్కడ పట్టాలు జారీకి సిద్ధమైంది. ఇదే సమయంలో సీనియర్లకు అన్యాయం జరుగుతోందని ఆవేదన వ్యక్తం కావడంతో స్వయంగా ఛైర్మన్ భూమన కరుణాకర్రెడ్డి, ఇఒ ఏవి ధర్మారెడ్డి కలగజేసుకుని ఉద్యోగులందరికీ న్యాయం చేసేలా చొరవ చూపారు. మరో 200 ఎకరాలు స్థలం అక్కడే కొనుగోలు చేసి కేటాయించేందుకు సిద్ధమైనట్లు భూమన స్పష్టం చేశారు. దీంతో నెలకొన్న అపోహలు తొలగిపోయాయి.

## దక్షిణ భారతదేశంలోనే వైభవ్ జ్యుయెలర్స్ ప్రముఖ ఆభరణాల బ్రాండ్




**విశాఖపట్నం, సెప్టెంబర్ 15, ప్రభాతవార్త ప్రతినిధి:** వైభవ్ జ్యువెలర్స్ దక్షిణ భారతదేశంలోని ప్రముఖ ప్రాంతీయ అభరణాల బ్రాండ్. ఇదీ ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో మైక్రో మార్కెట్లలో ఉంది. వైభవ్ జ్యువెలర్స్ ఎనిమిది పట్టణాలు, రెండు నగరాల్లో 13 షోరూమ్లలో కలిగిఉంది. ఎఫ్వై 2023లో ఈ రెండు రాష్ట్రాల్లో వ్యవస్థీకృత మార్కెట్లో పది శాతం కలిగి ఉంది. ప్రారంభ పబ్లిక్ ఆఫర్ కోసం ప్రైస్ బ్రాండ్ ఈక్విటీ షేరుకు 204 నుంచి 215 వరకు నిర్ణయించారు. కంపెనీ ప్రారంభ పబ్లిక్ కోసం ప్రైస్ బ్యాండ్ ఈక్విటీ షేరుకు 204 సబ్స్క్రిప్షన్ కోసం సెప్టెంబర్ 22, శుక్రవారం నుంచి తెరబడుతుంది. సెప్టెంబర్ 26,2023 మంగళవారం ముగుస్తుంది. పెట్టుబడిదారులు కనీసం 69ఈ క్విటీ షేర్లు, ఆ తర్వాత 69 ఈక్విటీ షేర్ల గుణిజాలలో వేలం వేయవచ్చు. ఫ్లోర్ ధర ఈక్విటీ షేర్ ముఖ విలువ కంటే 204 రెట్లు, క్యాప్ ధర ఈక్విటీ షేర్ ముఖవిలువ కంటే 21.5 రెట్లు. ఈక్విటీ షేర్కు పది రూపాయలు ముఖ విలువ కలిగిన పబ్లిక్లో 210 కోట్ల వరకు విలువైన ఈ క్విటీ షేర్లను తాజాగా జారీ చేయడం, 2.8 మిలియన్ల ఈ కి ్విటీ షేర్ల ఆఫర్ ఫర్ సేల్ ఉంటుంది. 2007లో విశాఖలో తమ ఫ్లాగ్షిప్ షోరూమ్ను 29,946 చదరపు అడుగుల విస్తీర్ణంలో ప్రారంభించింది. వీరి రిటైల్ షోరూమ్లలో 77శాతంటైర్ 2 టైర్ 3 నగరాల్లో ఉన్నాయి. ప్రతీ షోరూమ్లలో విభిన్నమైన డిజైన్లలో బంగారు అభరణాలు, వజ్రాభరణాల, రత్నాలు, ప్లాటినం అండ్ వెండి అభరణాలు, వస్తువులు విస్తృత శ్రేణిలో కలిగి ఉంది. వీరి సబ్ బ్రాండ్ విశేష బంగారం, వజ్రాభ రణాల ప్రీమియం సెగ్మెంట్కు సేవలు అందిస్తోంది. జూన్ 30, 2023 తో ముగిసిన మూడు నెలలు కాలానికి, కార్యకలాపాల ద్వారా వచ్చిన ఆదాయం 508.90 కోట్లు నికర లాభం 19.24కోట్లు, ఎఫ్వై 2023 లో కార్యకలాపాల ద్వారా దాని ఆదాయం 2027.34 కోట్లు, ప్రధానంగా బంగారు అభరణాల విక్రయం ద్వారా 2023 ఆర్థిక సంవత్సరానికి సంస్థ ప్రతి రిటైల్ షోరూమ్ ఆదాయం 150-160 కోట్లు, ప్రతి రిటైల్ షోరూమ్ ఈబిఐటిడిఎ 11.3 కోట్లు ఉన్నాయి. ఎఫ్వై 21-23 మధ్య ఆదాయం పిఎటి 18.92 శాతం, 85.81 శాతం సిఎజిఆర్కు పెరిగింది. ఈ కామర్స్ అమ్మకాలు ఎఫ్వై 2019లో 4.16 కోట్ల నుంచి ఎఫ్వై 2023 36.40 కోట్లకు పెరిగాయి. బజాజ్ క్యాపిటల్ లిమిటెడ్, ఎలారా క్యాపిటల్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ బుక్ రన్నింగ్లో లీడ్ మేనేజర్లుగా, రిజిస్ట్రార్ బిగ్ షేర్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ ఈక్విటీషేర్లను బిఎస్ఇ ఎన్ఎస్ఇలో లిస్ట్ చేయాలని ప్రతిపాదించారు.

## బాలకార్మికులు లేకుండా చూస్తాం

### రాష్ట్రబాలల హక్కుల కమిషన్ ఛైర్మన్ అప్పారావు

**తిరుమల,సెప్టెంబర్ 15ప్రభాతవార్తప్రతినిధి:** బడి ఈడు పిల్లలు చదువుకునేలా చూస్తామని, ముఖ్యంగా పుణ్యక్షేత్రం తిరుమలకొండపై బాలకార్మికులు లేకుండా చూస్తామని రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ ఛైర్మన్ కేసలి అప్పారావు తెలిపారు. అక్కడక్కడా బాలకార్మికులు చిన్నచిన్న వస్తువులు, ఆటబొమ్మలు విక్రయించుకుంటూ ఉండటం గమనించామని, వీరందరినీ వారి తల్లిదండ్రులతో మాట్లాడి బడికి పంపేలా చూడాలని అధికారులను ఆదేశించామన్నారు. అలిపిరి కాలినడక మార్గాన్ని తనిఖీ చేసిన ఈ కమిటీ శుక్రవారం ఉదయం తిరుమలకు చేరుకుని ఉదయం విఐపి బ్రేక్ దర్శన సమయంలో కుటుంబసభ్యులతో కలసి అప్పారావు ఆలయంలోనికి చేరుకున్నారు. టిటిడి అధికారులు దర్శనం చేయించి స్వామివారితీర్థప్రసాదాలు అందజేశారు.



## జనాదరణ ఓర్వలేక తప్పుడు కేసులు

### వైఎస్సార్సీకి ప్రజలు చరమగీతం

### టిడిపి,సిపిఐ నేతల రిలే నిరాహారదీక్షలు

**తిరుపతి,సెప్టెంబర్ 15ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో నాలుగేళ్ళ వైసిపి పాలనలో ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని, ప్రజలను మోసం చేస్తూ ప్రశ్నించిన వారిపై అక్రమ కేసులు పెట్టి భయపెడుతున్నారని టిడిపి, సిపిఐ నేతలు అన్నారు. వైసిపి ప్రభుత్వంపై విసిగిపోయిన ప్రజలు ప్రత్యామ్నాయం టిడిపి కోసం వేచిచూస్తున్నారని, ఇటీవల ప్రజల సమస్యలు తెలుసుకునేందుకు టిడిపి అధినేత చంద్రబాబు,ఆయన కుమారుడు నారా లోకేశ్ చేపట్టిన యాత్రలకు జనాదరణ రావడంతో వైసిపిలో వణుకుపుట్టిందన్నారు. ప్రజలకు అందించనున్న సంక్షేమ పథకాల మేనిఫెస్టోను చూసి వైపిసి నేతలు, సిఎం జగన్ కక్షతో కుట్రపూరిత చర్యలు తీసుకుంటున్నారని టిడిపి,సిపిఐ నేతలు మండిపడ్డారు. ఈ ప్రభుత్వానికి త్వరలోనే రాష్ట్రప్రజలు చరమగీతం పాడే రోజులు దగ్గరపడ్డాయని టిడిపి నేతలు సుగుణమ్మ, పుష్పావతియాదవ్, బ్యాంకు శాంతమ్మ, విజయలక్ష్మి, సింధుజ, వసంతమ్మ, మంజుల, కుమారి, దంపూరి రాజ్యలక్ష్మి తదితరులు తిరుపతి తాతయ్యగుంట గంగమ్మకు పొంగళ్ళు పెట్టి వేయికళ్ళదుత్తలు నెత్తిన పెట్టుకుని మొక్కారు.



## శ్రీకాళహస్తిలో ప్రత్యేక ఆకర్షణగా 'మేషరాశి' గణపతి

**శ్రీకాళహస్తి, సెప్టెంబర్ 15 ప్రభాతవార్త:** విఘ్నాలకు అధిపతి వినాయకునికి పూజాది కార్యక్రమాలు నిర్వహించిన తర్వాతే ఏకార్యక్రమమైన ప్రారంభించడం మన సాంప్రదాయం. శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో కూడా యువకులు పోటీలు పడి వినాయచవితి ఉత్సవాలు నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తున్నారు. ఈఏడాది శ్రీకాళహస్తి పట్టణంలో వివిధ రూపాల్లో గణపతి కొలువు దీరనున్నాడు. పర్యావరణానికి ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్తో తయారైన బొమ్మలు వద్దు మట్టివినాయకులే ముద్దు అని యువకులు భావిస్తున్నారు. శ్రీకాళహస్తి పట్టణంలోని బాబుఅగ్రహారం పురపాలక సంఘం ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా విధులు నిర్వహించిన పోలస్వామి.స్వర్ణమూర్తి రిటైర్డ్ అయిన తరువాత కూడా ధార్మిక కార్యక్రమాల్లో తమ భాగస్వామ్యం నిర్వహిస్తున్నారు. అలాగే గురువు మేషరాశిలోకి ప్రవేశించినం దువల్ల గణపతిని మేషరాశి గణపతిగా పోలసామి వీధిలో రూపొందించారు. దీన్ని ముత్యాల మ్మగుడివీధిలోని చక్రేశ్వరస్వామి దేవాలయం ఎదు రుగా వున్న పోలస్వామి లేన్లో ప్రతిష్టించి మూడు రోజులపాటు ఉంచి నిమజ్జనం చేయనున్నట్లు తెలిపారు. గతంలో నారికేళగణపతి, ఈగ గణపతి, వృక్షగణపతి, మత్స్య గణపతి, సింహరాశిగణపతి రూపొందించి ప్రతిష్టించారు. ప్రస్తుతం 'మేషరాశి' గణపతిని రూపొందించారు. 12 రాశులకు సంబందించి 12 సంవత్సరాలుగా ప్రత్యేకతను రూపొందిస్తున్నారు.ప్రతి ఏడాది గురువు మారుతుందని ఈరాశులకు సంబందించి వివిధ రూపాలు ప్రతిష్టించనున్నట్లు చిత్రకారుడు పోలస్వామి స్వర్ణమూర్తి తెలిపారు.





చంద్రబాబు ఆరోగ్యం, విడుదల కోరుతూ గుంటూరులో 'దువా' జరిపిన ముస్లిం నేతలు

## హైదరాబాద్లో హజ్హౌస్ను నిర్మించిన ఘనత చంద్రబాబుదే

### బాబు అరెస్టుతో ముస్లిం తల్లులు, అక్కచెల్లెళ్ల కంటనీరు

### గుంటూరులో 'దువా'లో ముస్లిం నేతలు

**అమరావతి, సెప్టెంబర్ 15, ప్రభాతవార్త ప్రతినిధి:** టిడిపి అధ్యక్షుడు చంద్రబాబు అక్రమ అరెస్టును నిరసిస్తూ ఆయన ఆరోగ్యంకోసం, విడుదల కోసం గుంటూరులో ముస్లింసోదరులు 'దువా' కార్యక్రమం నిర్వహించారు. గుంటూరు తూర్పు నియోజవర్గంలో పార్టీ ఇన్చార్జి మొహమ్మద్ నసీర్ ముస్లిం సోదరులతో కలిసి పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడారు. చంద్రబాబు అరెస్టు విషయాన్ని టీవీల ద్వారా ముస్లిం సమాజంలోని తల్లులు, అక్కచెల్లెళ్లు కంటనీరు పెడుతున్నారని అన్నారు. జగన్కు ఆ శాపంగా మారబోతోందన్నారు. ఏర్పాట్లలో లేని విధంగా ఆడపిల్లల పెళ్ళిళ్లకు భారం కాకూడదని, షాదీ ముబారక్ ద్వారా ఒక తండ్రిగా, ఆకలితో అలమటించేవారికి అన్నగా అన్న క్యాంటీన్ల ద్వారా ఆకలి తీర్చిన మహనుభావుడు చంద్రబాబు అన్నారు. ముస్లిం పవిత్ర హజ్యాత్ర కోసం హైదరాబాద్లో హజ్ హౌస్ను నిర్మించిన ఘనత చంద్రబాబుదే అన్నారు. చంద్రబాబు ప్రభుత్వంలో ముస్లింపై దాడి జరగలేదని, జగన్ ప్రభుత్వ దాడులు, నిందలు, మోసం తప్ప మరొకటి లేదని దలేదన్నారు. కడిగిన ముత్యంలా చంద్రబాబు బయటకు వస్తారని, తిరిగి ముఖ్యమంత్రి కావాలని ముస్లిం సమాజం కోరుకుంటోందన్నారు. ఈ దువా కార్యక్రమంలో మైనారిటి అధ్యక్షుడు పఠాన్జమీర్, ఉస్మాన్, రెహ్మాన్,ముజీబ్ బైగ్, అబ్దుల్ గఫూర్, సైద్ అన్వార్, షేక్ కరిముల్లా, మొహమ్మద్ రఫీ, జాద,బాజీ మాస్టార్, మొహమ్మద్ హఫీజ్, షేక్ అబ్జాల్, ఖుద్దూస్, నాయబ్ రసూల్, ఆదిల్ , ఇర్ఫాన్, సలీం, రబ్బానీ తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబు సిబిఐ, ఇడి విచారణకు సిద్ధపడాలి: మంత్రి రోజా



**విజయవాడ, సెప్టెంబరు15, ప్రభాతవార్తప్రతినిధి:** చంద్రబాబు నాయుడు అవినీతి,అక్రమాలకు పాల్పడక పోతే నిజాయితీగా సీబీఐ.ఈడీ విచారణకు సిద్ధపడాలని ఏపీ పర్యాటకశాఖమంత్రి ఆర్కే రోజా సెల్వమణి సవాల్ చేసారు.మచిలీపట్టణంలో నూతనంగా ఏర్పాటు చేసిన ప్రభుత్వ వైద్యకళాశాలలను సీఎం జగన్ విజయనగరం నుంచి వర్చువల్గా ప్రారంబించారు.ఈ సందర్భంగా మచిలీపట్టణం వెళ్తూ విజయవాడలో రోజా మీడియాతో మాట్లాడుతూ జనసేన అధినేత పవన్ కల్యాణ్పై మంత్రిరోజా తీవ్ర స్ధాయిలో ధ్వజమెత్తారు.తన స్వార్ధం, స్వలాభం కోసం పవన్ జనసేన కార్యకర్తలను పవన్ చంద్రబాబుకు పవన్ తాకట్టు పెట్టారని విమర్శించారు.వార్డు మెంబర్గా కుడా గెలవని పవన్ ముఖ్యమంత్రి జగన్ ఏమీ చేయలేరని స్పష్టం చేసారు.స్కిల్ కుంభ కోణంలో పవన్ ప్యాకేజీ తీసుకున్నాడు.చంద్రబాబుది అక్రమ కేసు కాదన్నారు.అడ్డంగా దొరికిపోయిన కేసు అన్నారు.చంద్రబాబు సీట్లో బాలకృష్ణ కూర్చున 48 గంటల్లోనే పవన్ కల్యాణ్ను రంగంలోకి దింపాడన్నారు.చంద్రబాబు తప్పు చేయకపోతే తన ఆస్తులపై సీబీఐకి డిమాండ్ చేయాలన్నారు.పవన్కు కనీసజ్ఞానం కూడా లేదన్నారు.13 చోట్ల చంద్రబాబు సంతకాలు పెట్టి దొరికిపోయిన దొంగ, స్కిల్ కుంభకోణంలో ఐటీ, జీఎస్టీ, ఈడీలు విచారణలు జరిపాయన్నారు. బాలకృష్ణ తన తండ్రి మీద చెప్పులేసిన చంద్రబాబునే ఏమీ చయలేకపోయాడు.ఇంక సీఎం జగన్ను ఏం చేయగలడన్నారు. చంద్రబాబు నమ్మకద్రోహిని,బాలకృష్ణను టీడీపీలో ఎదగనివ్వడన్నారు. పవన్ కల్యాణ్ నోటిని అదుపులోపెట్టుకుని మాట్లాడాలన్నారు.సీఎం జగన్ ప్రతి విషయాన్ని నేరుగా పారదర్శకంగా ప్రజలతో మాట్లాడుతున్నారన్నారు.ఆయన ప్రతి నిత్యం ప్రజాసంక్షేమ కార్యక్రమాల విషయంలో మీడియాలోనే వివరాలు వెల్లడిస్తున్నారన్నారు.

## రాష్ట్రంలో వచ్చే ఎన్నికల్లో తోడేళ్ల ముఠాతో సింహం తలపడుతుంది: ఎంపీ విజయసాయిరెడ్డి



**విజయవాడ, సెప్టెంబరు15, ప్రభాతవార్తప్రతినిధి:** సీఎం జగన్ నిజాయితీతో, నిబద్దతతో ప్రజలకు సంక్షేమాన్ని అందిస్తున్నారని వైకాంగ్రెస్ పార్టీ పార్లమెంటు సభ్యుడు విజయసాయిరెడ్డి స్పష్టం చేసారు.ప్రజలను జగన్ నమ్ముకున్నారు.వాళ్ళు సీఎంను విశ్వసిస్తున్నారు.ఆయననే మళ్ళి,మళ్ళి ముఖ్యమంత్రిగా చూడలనకుంటున్నారన్నారు. ఎన్ని కుట్రలు చేసినా, ఎన్ని పొత్తులు కూడినా జగన్ విజయాన్ని కుట్ర శక్తులు అడ్డుకోలేరన్నారు. ఎక్స్ వేదిక విజయసాయి రెడ్డి జనసేన,టీడీపీ పొత్తుపై తీవ్రంగా స్పందించారు. స్కిల్ స్కామ్లో చంద్రబాబుపై అభియోగాలను సమగ్రంగా పరిశీలించిన తరువాతనే సీఐడీ సాక్ష్యాధారాలతో కేసు నమోదు చేసింద న్నారు. ఒక నిందితుడిని అరెస్ట్ చేయడంలో తప్పుందా? అని ప్రశ్నించారు.ఆయన ప్రమేయాన్ని కోర్టు గుర్తించిన తరువాతనే ఏసీబీ కోర్టు రిమాండ్ విధించిందన్నారు. అంత బహిరంగంగా ఆయన నేరాలు వెలుగులోకి వస్తే పవన్ కల్యాణ్ ఆయన వెంటనే తాను ఉంటానని తెగేసి చెప్పాడన్నారు. జగన్ ఓడించాలంటే ఒంటరిగా ఉండే తమ బలంచాలదని పవన్ అన్నారన్నారు. ఒంటరిగానే కాదు,అన్ని కుట్ర శక్తులు మూకుమ్మడిగా దండుగా వచ్చిన సీఎం జగన్ను ఒడించలేరన్నారు. వచ్చే ఎన్నికలు దురాశ, ప్రజా సంక్షేమం మధ్య ఉండబోతున్నాయన్నారు అవకాశవాదం,నిజాయితీ మధ్య ఎన్నికలు జరుగుతున్నాయన్నారు. రాజమండ్రి జైలు పవన్ చంద్రబాబును పరామర్శించే వంకతో పొత్తు రాజకీయం చేసాడన్నారు.ఆయన నోటి వెంట నిజాయితీని వర్ణించే.చంద్రబాబును నీతిమంతుడుగా పేర్కొనే మాటలువింటుంటూ హాస్యాస్పదంగా ఉందన్నారు. చంద్రబాబుపై కేసులు ఆయన అక్రమమని భావిస్తే న్యాయపరమైన పోరాటం చేయాలన్నారు.

## అవినీతి రహితంగా పని చేయండి: డిఆర్ఎం మనీష్ అగర్వాల్

**గుంతకల్లు రైల్వే, సెప్టెంబర్ 15 ప్రభాతవార్త:** దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు రైల్వే డివిజన్ పరిధిలో పని చేస్తున్న ప్రతి ఉద్యోగి అవినీతి రహితంగా, బాధ్యతతో పని చేస్తూ తమ వృత్తి ధర్మాన్ని నిర్వర్తిస్తూ ఆదర్శంగా నిలవాలని డిఆర్ఎం మనీష్ అగర్వాల్ కోరారు. స్థానిక రైల్వే ఆఫీసర్స్ క్లబ్లో శుక్రవారం విజిలెన్స్ అవగాహన సదస్సు జరిగింది. ఈశాన్య రైల్వే జోన్లో, రైల్వేకు అవసరమైన ఉత్పత్తులు, వస్తు సామాగ్రిని రవాణా చేసేందుకు సదరు రైల్వే జోన్ ప్రిన్సిపల్ చీఫ్ మెటీరియల్ మేనేజర్ కెసి జోషి, ముందుగా కుదుర్చుకున్న ఒప్పందం ప్రకారం ఓ గుత్తేదారు నుంచి మూడు లక్షల రూపాయల లంచం తీసుకుంటుండగా సిబిఐ అవినీతి నిరోధక శాఖ అధికారులు కెసిజోషిని వలపన్ని పట్టుకున్న విషయం విధితమే. ఈ నేపథ్యంలో రైల్వే సిబ్బంది, అవినీతి రహితంగా పనిచేసే విషయమై ఆయన ప్రత్యేకంగా నిర్వహించిన సెమినార్లో సూచించారు. ఈ సందర్భంగా ప్రజా ప్రయోజనాల వెల్లడి, ఇన్ఫార్మర్ల రక్షణా తీర్మానం-2004 (పిడ్పి) పోస్టర్లను డిఆర్ఎం మనీష్ అగర్వాల్ అదనపు డిఆర్ఎంలు కె.సూర్యనారాయణ, సుధాకర్, సీనియర్ డిపిఓ జయశంకర్చౌహాన్, గతి శక్తి చీఫ్ ప్రాజెక్టు మేనేజర్ అబ్దుల్ రహీమాన్లు ఆవిష్కరించారు. సమావేశంలో ఆయా విభాగాల సంబంధిత ఉన్నతా ధికారులు సిఎంఎస్ డాక్టర్ ప్రభావతి, గజలక్ష్మి, కుందా ప్రదీప్బాబు, అక్కిరెడ్డి, మనోజ్, డాక్టర్ శ్రావణ్ కుమార్, తేజ్దీప్, మంగాచార్యులు, శీతల్ బన్సల్, సుద ర్శన్ రెడ్డి, వీరయ్య, సూర్యనారాయణ, పలువురు అధికారులు సీనియర్ సబార్డినేట్లు అధిక సంఖ్యలో రైల్వే సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



విజిలెన్స్ అవగాహనపై జరిగిన సెమినార్లో పిడ్పిపోస్టర్లను విడుదల చేస్తున్న డిఆర్ఎం మనీష్ అగర్వాల్



# మట్టి వినాయక ప్రతిమలనే పూజిద్దాం

## నగర మేయర్ గొలగాని హరివెంకటకుమారి

విశాఖపట్నం, సెప్టెంబర్ 15, ప్రభాతవార్త

పర్యావరణహితమైన వినాయక చవితి చేసుకోవాలని నగర మేయర్ గొలగాని హరివెంకటకుమారి నగర ప్రజలకు విజ్ఞప్తి చేశారు. శుక్రవారం ఆమె ఎంవిపి రైతుబజార్‌లో జీవీఎంసీ సౌజన్యంతో ఏర్పాటు చేసిన మట్టి వినాయక ప్రతిమలను రైతుబజార్‌లోని రైతులకు బజారుకు వచ్చే కస్టమర్లకు తూర్పు నియోజకవర్గం సమన్వయకర్త పార్లమెంట్ సభ్యులు ఎంవివి సత్యనారాయణ డిప్యూటీ మేయర్ కట్టమూరి సతీష్‌తో కలిసి పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పర్యావరణానికి హాని కలిగించే పిఒపితో తయారుచేసిన వినాయక ప్రతిమలను వినియోగించరాదని నగర ప్రజలకు సూచించారు. రైతు బజార్లలో దాదాపు 2వేల విగ్రహాలను మిగతా 11లో

# దక్షిణ భారతదేశంలోనే వైభవ్ జ్యువెలర్స్ ప్రముఖ అభరణాల బ్రాండ్




11లో

# నార్కోటిక్స్‌ను పూర్తిగా నియంత్రించండి

- పబ్ కల్చర్ ముసుగులో రేవ్ పార్టీలు జరగకూడదు
- ఎల్లవేళలా మహిళల రక్షణకు పెద్దపీట వేయాలి
- ఇంటరేక్షన్ సమావేశంలో పోలీస్ కమిషనర్ రవిశంకర్ అయ్యనార్

10లో

# సీఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన కాయల





11లో

# గంటా హౌస్ అరెస్ట్

-ఇది హేయమైన చర్య -జనసేన పొత్తుతో వైసీపీ నాయకులు గుండెల్లో గుబులు

మాజీ మంత్రి ఉత్తర నియోజకవర్గం ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు



11లో

# వచ్చే ఎన్నికలు జగన్ సంక్షేమ పాలనకు, చంద్రబాబు కపట రాజకీయాలకు యుద్ధం

విశాఖపట్నం, సెప్టెంబర్ 15, ప్రభాతవార్త



2024లో ఆంధ్రప్రదేశ్‌లో జరగనున్న ఎన్నికలు వైఎస్సార్సీపీ టీడీపీ మాత్రమే కాదని, జగన్మోహన్‌రెడ్డి సంక్షేమ పాలనకు చంద్రబాబు అధికార దురాశకు మధ్య జరుగుతున్న ఎన్నికలని రాజ్యసభ సభ్యులు వైకాపా జాతీయ ప్రధాన కార్యదర్శి విజయసాయిరెడ్డి అన్నారు. సోషల్ మీడియా వేదిక శుక్రవారం ఆయన ఈ అంశంపై స్పందించారు అలాగే ఈ ఎన్నికలు విశ్వసనీయతకు యూటర్న్ రాజకీయాలకు స్థిరత్వానికి అస్థిరతకు నిజాయితీకి అవకాశవాదానికి ఐక్యతకు కులరాజకీయాలకు ప్రజలందరి ప్రయోజనాలకోరే నేతకు క్రోనీ క్యాపిటలిజం అనుసరించే నాయకుడికి మధ్య జరుగుతున్న ఎన్నికలని ఆయన అభివర్ధించారు. ఈ ఎన్నికలు సీఎం జగన్ నేతృత్వంలోని ప్రజలకు మొత్తం ప్రతి పక్షానికి మధ్య జరుగుతున్న సమరమని తోడేళ్ల గుంపునకు సింహానికి మధ్య జరుగుతున్న పోరాటమని ఆయన అన్నారు.

**స్కిల్ స్కాంలో చంద్రబాబు పాత్ర సుస్పష్టం**

సీమెన్స్ ప్రమేయమే లేకుండా ఆ సంస్థ పేరుతో చంద్రబాబు బురిడి మిగతా 11లో

# విమానాశ్రయంలో సీఎం జగన్‌కు ఘనస్వాగతం పలికిన నగర మేయర్



విశాఖపట్నం, సెప్టెంబర్ 15, ప్రభాతవార్త

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి శుక్రవారం విజయనగరం ప్రభుత్వ మెడికల్ కాలేజీ ప్రారంభోత్సవానికి విచ్చేసిన సందర్భంగా విశాఖపట్నం జీవీఎంసీ మేయర్ గొలగాని హరివెంకటకుమారి ఘన స్వాగతం పలికారు.

# సందడిగా టిఎస్సార్ జన్మదిన వేడుకలు



11లో



## పేదలకు దుప్పట్లు, చీరలు పంపిణీ



# ముత్తంశెట్టి ఆధ్వర్యంలో గడప గడపకు మన ప్రభుత్వం

గాంధీజీ కలలు కన్న స్వరాజ్యం జగనన్నతోనే అంటున్న ముత్తంశెట్టి



11లో





విశాఖ విమానాశ్రయంలో సీఎం జగన్మోహన్‌రెడ్డికి స్వాగతం పలుకుతున్న డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు, వైసీపీ నాయకురాలు, జెడ్‌పిటిసి ఈర్ల అనురాధ



# డా.సుబ్బరామిరెడ్డిని కలిసిన వైవి.సుబ్బారెడ్డి

జగదాంబ, సెప్టెంబర్ 15, ప్రభాతవార్త

వైఎస్సార్సీపి ప్రాంతీయ సమన్వయకర్త, డాక్టర్ వైవి సుబ్బారెడ్డి మాజీ ఎంపి డా.సుబ్బరామిరెడ్డిని విశాఖ విమానాశ్రయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సుబ్బరామిరెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. డా.వైవి సుబ్బారెడ్డితో పాటు ఎంపి బి.సత్యవతి, ఎమ్మెల్యే అవంతి శ్రీనివాస్, ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ, జిల్లా అధ్యక్షుడు కోలా గురువులు పాల్గొన్నారు.




# పోటీలను ఘనంగా ప్రారంభించిన ఎంపీపీ జగన్మోహన్

-లంకవానిపాలెం సర్పంచ్ దొరబాబు - 14, 17 విభాగంలో బాలురకు క్రీడా పోటీలు

-చదువుతో పాటు క్రీడల్లో ప్రతిభను చూపాలని సూచన



11లో

# పర్యావరణ కాపాడుటలో భాగంగా ఉచిత మట్టి వినాయక ప్రతిమలు పంపిణీ

పశ్చిమ నియోజకవర్గం సమన్వయకర్త ఆడారి



11లో

# గాజువాక కూడలిలో మహాత్మాగాంధీ విగ్రహం ఏర్పాటుకు కృషి

## గాజువాక వైకాపా ఇంచార్జ్ తిప్పల దేవన్ రెడ్డి



11లో

# సిఎంఆర్‌లో నేడు సీడ్ గణేష్ ప్రతిమల పంపిణీ

జగదాంబ, సెప్టెంబర్ 15, ప్రభాతవార్త

పర్యావరణ పరిరక్షణ, పచ్చదనం స్ఫూర్తిగా సిఎంఆర్ ఆధ్వర్యంలో మట్టి, విత్తనాలతో తయారు చేసిన సీడ్ గణేష ప్రతిమలను, వినాయక వ్రతకల్పంను సిఎంఆర్ ఫౌండర్ అండ్ ఛైర్మన్ మావూరి వెంకటరమణ చేతుల మీదుగా మద్దిలపాలెం సిఎంఆర్ సెంట్రల్‌లో ఈనెల 16వ తేదీ శనివారం సాయంత్రం 4 గంటలకు వినాయక ప్రతిమల పంపిణీ చేస్తామని తెలిపారు.

# ఎమ్మెల్యే కన్నబాబు రాజుకు, తేజకు కృతజ్ఞతలు తెలిపిన కోవిరి వెంకటేశ్వరరావు



11లో

# ఎల్‌టి కాలనీలో జగనన్న ఆరోగ్య సురక్షా సర్వే



పాయకరావుపేట, సెప్టెంబర్ 15 ప్రభాతవార్త

పాయకరావుపేట పట్టణ ఎల్‌టికోలనీలో శుక్రవారం ఎండీఓ సాంబశివరావు, ఇవోపిఆర్‌డి సత్యనారాయణ జగనన్న ఆరోగ్యసురక్షా సర్వేకార్యక్రమంలో భాగంగా ఇంటింటా పర్యవేక్షించారు. ప్రాంతప్రజల వద్దకు స్వయంగా వెళ్ళి ఆరోగ్య విషయాలపట్ల ఆరాతీసారు. కుటుంభంలో అంతా ఆరోగ్యంగా ఉన్న విషయం అలాగే ప్రభుత్వం అందిస్తున్న సేవలు సర్వీసుల పట్ల ఎండీఓ ప్రత్యక్షంగా తెలుసుకున్నారు. ఈసందర్భంగా ఎండీఓ సాంభశివరావు, ఇవోపిఆర్‌డి సత్యనారాయణ జగనన్న ఆరోగ్యసురక్షా సేవల విధివిధానాలను తెలియచేసారు.నేటిరోజు 15వతేదీనుండి జగనన్న ఆరోగ్యసురక్షా సర్వేకార్యక్రమం ప్రారంభించినట్లు తెలిపారు.వాలంటీర్లు సంభందిత ప్రాంతాలవారీగా సర్వేచేపడతారని ఈనేపథ్యంలో 15వతేదీనుండి చేపట్టిన సర్వేకార్యక్రమాలలో భాగంగా వారు సేకరించిన ఆరోగ్యసేవలపై పాయకరావుపేట-4 సచివాలయం వద్ద ఈనెల 30వతేదీన ఇందుకు సంభందించి సమస్యదారులకు ఆరోగ్యపర ంగా జరగనున్న క్యాంపు ద్వారా సేవలు అందించడం ఈకార్యక్రమం ముఖ్యోద్దేశం తెలియచేసారు. ఈకార్యక్రమంలో పట్టణపంచాయితీ ఈవో చంద్రశేఖర్, 17వ వార్డుసభ్యులు ధనిశెట్టిబాబి, వైకాపానాయకులు జగతాశ్రీను, వాలంటీర్లు, టిడిపినాయకులు లెక్కలగోవిందు తదితరులు ఉన్నారు.

# అంతా సమానత్వంగా ఉండే సనాతన సాంప్రదాయమే శ్రేయస్కరం

## ఉత్తరాంధ్రా జిల్లాల భీమసేన వ్యవస్థాపక అధ్యక్షులు రవిసిద్దార్ధ

పాయకరావుపేట, సెప్టెంబర్ 15 ప్రభాతవార్త



దళితహక్కులసాధన కోసం సర్వశక్తులు ఒడ్డి పోరాడిన అంభేధ్కర్ దళితుల ఆరాధ్యదైవమని ఉత్తరాంధ్రాజిల్లాల భీమసేన వ్యవస్థాపక అధ్యక్షులు రవిసిద్దార్ధ అన్నారు. భీమసేన ఉమ్మడిజిల్లాల ప్రధానకార్యదర్శి నెలపర్తి అర్జున్ ఆధ్వర్యంలో శుక్రవారం పాయకరావుపేట జాతీయరహదారి ప్రాంతపరిధిలో ఉన్న అంభేధ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి వందన సమర్పణ గావించారు. అనంతరం సనాతనధర్మంపై అనర్ఘలంగా రవిసిద్దార్ధ మాట్లాడారు. భారతదేశంలో చాలామంది నాయకులు ఉన్నారని వారంతా త్యాగాలు చేసినట్లు చరిత్రలో అంతా చెపుతుంటారని అయితే దేశంలో మెజార్టీప్రజలకు అలాగే సగభాగంగా ఉన్న మహిళలకు హక్కులకు దూరంగా ఉన్నవారి అందరికీ నేడు హక్కులు వచ్చాయంటే దానికి బాబాసాహెబ్ అంభేధ్కర్ వల్లే సాధ్యమైనట్లు చెప్పారు. తమపూర్వీకులకు దుస్తులు ధరించే హక్కులేదని రహదారిపైన నడిచే హక్కులేదని కానీ దళితులకు నేడు హక్కులు వచ్చాయంటే అంభేధ్కర్‌చలువవల్లే అన్నారు. చాలామంది ప్రతి చిన్నవిషయానికి బాబాసాహెబ్ అంటారేంటని అంటున్నారని అయితే మాకు అవసరమైన సౌకర్యాలన్నీ నేడు అంభేధ్కర్ వల్ల పొందుతున్నట్లు చెప్పారు. సంవత్సరం మొత్తంమీద వచ్చే ఏపండుగలైనా అవన్నీ బాబాసాహెబ్ అంభేధ్కర్‌తోనే మేము మొదలుపెడతామని అలాగే ముగిస్థామని అన్నారు. అయితే పాతసాంప్రదాయం కావాలంటున్నారని గౌతమ్‌బుద్ధుడు అశోకుడు ఉన్న కాలంలో అందకూ సమానత్వంగా ఉండే సనాతన సాంప్రదాయం ఉండేదని ఇలా కాకుండా దళితుల హక్కులను నిర్వీర్యం చేసేందుకు పాతసాంప్రదాయమే కావాలనుకుంటే అంభేధ్కర్ స్పూర్తితో దళితులమంతా కలిసికట్టుగా పోరాటం సాగించి హక్కులను కాపాడుకుంటామని రవిసిద్దార్ధ ఈసందర్భంగా తెలియచేసారు. ఈకార్యక్రమంలో గారాచంటి తాటిపాకలోవరాజు,అల్లుదాసు, బ్రదర్‌పీటర్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి త్రోబాల్ పోటీలకు శ్రీప్రకాష్ విద్యార్ధిని ఎంపిక



పాయకరావుపేట రూరల్, సెప్టెంబర్ 15 ప్రభాతవార్త

చోడవరం ప్రభుత్వ డిగ్రీకళాశాలలో ఈనెల 14వతేదీన స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జరిగిన త్రోబాల్ పోటీలలో పాయకరావుపేట శ్రీప్రకాష్ జూనియర్ కళాశాల విద్యార్ధిని బంగారు రజని అండర్-19 బాలికల విభాగంలో అత్యుత్తమ ప్రతిభ కనపరచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ భానుమూర్తి శుక్రవారం తెలియచేసారు. ఎంపికైన విద్యార్ధిని రజనిని స్కూలు యాజమాన్యం సిహెచ్‌వికె నరసింహారావు, సంయుక్తకార్యదర్శి విజయప్రకాష్, కోనేబాలరాజు తదితరులు అభినందించారు.

# వర్షాభావ పరిస్థితులలో ప్రత్నామ్యాయ పంటలు

## సాగుచేసుకోవాలి - శాస్త్రవేత్త ప్రసాదరావు

నక్కపల్లి, సెప్టెంబర్ 15 ప్రభాతవార్త



వర్షాభావ పరిస్థితులలో ప్రత్నామ్మాయ పంటలు వేసుకోవాలని శాస్త్రవేత్త ప్రసాదరావు తెలియచేసారు. నక్కపల్లిమండలంలో దొంకాడ, గొడ్డిచెర్ల గ్రామాలలో క్షేత్రపర్యటన చేసారు. నక్కపల్లి మండలంలో 32శాతం వర్షపాతం తక్కువ వల్ల 30 శాతం మాత్రమే వరిఊడ్పులు అయినట్లు తెలుసుకుని దీంతో ప్రత్నామ్మాయ పంటలు సాగుచేసుకోవాల్సిందిగా సూచించారు. వ్యవసాయశాఖ, ఆత్మ విశాఖపట్నం వారి సహకారంతో వర్షాభావపరిస్థితులలో ప్రత్యామ్నాయ పంటలసాగు అలాగే యాజమాన్య పద్ధతులపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లావనరుల కార్యాలయానికు చెందిన విజేత మాట్లాడుతూ వరిలో ప్రస్తుత పరిస్థితిలో తీసుకోవాల్సిన యాజమాన్య పద్ధతులను తెలియచేసారు. 45 నుంచి 60 రోజుల ముదురు నారునాట్లు వేసినప్పుడు మొనలు దగ్గరగా (44మొ) ఎరువులు 20శాతం అదనంగా వేయాలని తెలియచేసారు. నారుముదులు ఎండిపోయినట్లైతే నీటిసదుపాయం ఉన్నట్లైతే తక్కువ కాలపరిమితి గల ఎంటియు-1224లేదా ఎంటియు 1121ను వేసుకోవాలని తెలియజేశారు. వ్యవసాయఅధికారి ఉమాప్రసాద్ మాట్లాడుతూ వరిలో మేలైన యాజమాన్య పద్ధతులు పాటించినట్లైతే అధికదిగుబడులు సాధించవచ్చునని తెలియచేసారు. ఈ కార్యక్రమంలో బిసిటి కృషి విజ్ఞానకేంద్రం సేద్యవిభాగ శాస్త్రవేత్త డాక్టర్ విద్యసాగరావు మాట్లాడుతూ బెట్టపరిస్థితులలో ఎరువుల యాజమాన్యం కలుపునివారణ చర్యలు పురుగు తెగుళ్ళ యాజమాన్యం గురించి తెలియచేసారు. అలాగే వర్షాధార మెట్ట ప్రాంతాలలో అయితే మినుము లేదా రాగి వేసుకోవాలని తెలియచేసారు. ఈకార్యక్రమంలో వ్యవసాయఅధికారిణి తులసి, గ్రామవ్యవసాయసహాయకులతో పాటుగా 32మంది అభ్యుదయ రైతులు పాల్గొన్నారు.

# 98వ వార్డులో గాంధీ విగ్రహం వద్ద తెలుగు తమ్ముళ్ల నిరసన



సింహాచలం సెప్టెంబర్15, ప్రభాతవార్త

98వ వార్డు అధ్యక్షులు పంచదార్ల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో జాతీయ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడును అరెస్టు ను వ్యతిరేకిస్తూ శుక్రవారం నాడు గాంధీనగర్ లో ఉన్న గాంధీజీ విగ్రహానికి పూలమాలలు వేసి పాలాభిషేకం చేసి నిరసన తెలియజేశారు. అనంతరం తెలుగు తమ్ముళ్లు బాబుతో నేను అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ పార్లమెంటు ప్రధాన కార్యదర్శి పాశర్ల ప్రసాద్ మాట్లాడుతూ చంద్రబాబునాయుడును అరెస్టు చేసి కస్టడీలో తీసుకున్న ఈ ప్రభుత్వంకు రాబోయే 2024 ఎన్నికల్లో ప్రజలు తప్పకుండా బుద్ధి చెప్పాలని అన్నారు. అన్యాయంగా అక్రమంగా చంద్రబాబు అరెస్టు చేసి జగన్ ప్రభుత్వం పైశాచిక ఆనందం పొందుతున్నారని ఇది కేవలం కక్ష పెంపు మాత్రమేనని ఎర్రంనాయుడు కుటుంబానికి అశోక్ గజపతిరాజు కుటుంబానికి ఇబ్బంది పెట్టారని అన్నారు. స్కిల్ డెవలప్మెంట్ కు సుమారు 90వేలు మంది నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇప్పించిన ఘనత చంద్రబాబు నాయుడుదని అన్నారు. జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వాన్ని గద్దె దించడమే ప్రధాన కర్తవ్యమని అని పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు 98వార్డు ఉపాధ్యక్షులు, సిరిపురపు సురేష్, పట్నాల ధర్మారావు,కార్యదర్శి,పైడికొండ, తెలుగు యువత అధ్యక్షులు గునిడి అవినాశ్ బాబు, రాజానా, సత్యారావు, లండ,రాంబాబు, బాడితబోయిన వెంకటరావు, మజ్జి, శ్రీనివాసరావు, కనకరావు తదితరులు పాల్గొన్నారు.

# వైకాపాకు ఇవే చివరి ఎన్నికలు : పల్లా



గాజువాక,సెప్టెంబర్ 15,ప్రభాతవార్త

రాష్ట్రంలో రాక్షసపాలన కొనసాగిస్తున్న వైకాపా 2024 ఎన్నికలే చివరవని, అంతిమ విజయం తేదేపాదేనని తెదేపా నేత మాజీ ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు అన్నారు. మాజీ ముఖ్యమంత్రి, తేదేపా అధినేత నారా చంద్రబాబు నాయుడు అరెస్టును వ్యతిరేకిస్తు 3వ రోజు నిరసనలో "నేను సైతం బాబు కోసం" కార్యక్రమంలో భాగంగా పాత గాజువాక కూడలిలో తేదేపా ఏర్పాటుచేసిన సామూహిక నిరసన దీక్ష శిబిరంలో మాజీ ఎమెల్యే, విశాఖ పార్లమెంటరీ తెదేపా అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు పాల్గొని మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వం ఎన్నికతంత్రాలు చేసిన అంతిమంగా ధర్మమేవ గెలుస్తుందని అన్నారు. చట్టాన్ని కాలరాసి, ప్రతిపక్షాలపై సైకో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి కక్షపూరిత చర్యలకు పాల్పడుతున్నారని, అందులోభాగమే చంద్రబాబు అరెస్టు అని ధ్వజమెత్తారు. ఇది కేవలం కక్షపూరిత చర్య అని ఆగ్రహం వ్యక్తం చేసారు. జైలులో కనీసం సౌకర్యాలు కల్పించకుండా వైకాపా ప్రభుత్వం అవకాశం సృష్టించడం అన్యాయమని అన్నారు. నిబంధనల ప్రకారం వారంలో 3సార్లు ములాఖాత్‌కు అవకాశం ఉన్నా అవకాశం కల్పించకపోవడం రాక్షసపాలనకు నిదర్శనం అని అన్నారు. అనుభవజ్ఞుడైన నారా చంద్రబాబునాయుడు సమర్ధత ప్రజా అభ్యుదయానికి దోహదం ఉందని, అలాంటి నాయకుని చంద్రబాబు బయటపడతారని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు బొండాజగన్, పల్లా శ్రీనివాసరావు, గంధం శ్రీనివాసరావు, తేదేపా నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఓటమి భయంతోనే పొత్తు



## ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి సెటైర్

కొయ్యూరు, సెప్టెంబర్15, ప్రభాతవార్త

రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ఓటమి భయంతోనే టిడిపి,జనసేన పార్టీలనేతలు పొత్తు కుదుర్చుకున్నారని, అయినప్పటికీ వైసిపిముందు ఈ పొత్తు చిత్తుకాక తప్పదని పాడేరు ఎమ్మెల్యే కొట్టగుల్లిభాగ్యలక్ష్మి సెటైర్ వేసారు. శుక్రవారం మండలంలోని ఆడాకుల పంచాయితీ పరిధిలోని కించెలి, బి.కొత్తూరు, కన్నంపేట, డి.కొత్తూరు, రాంనగర్ గ్రామాల్లో గడపగడపకు మనప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. దీనికి ముఖ్య అతిధిగా పాల్గొన్న ఎమ్మెల్యేభాగ్యలక్ష్మి 220గడపలను సందర్శించారు. స్థానిక సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వైసిపి ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ,అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. ఈ సంధర్భంగా ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి మాట్లాడుతూ వైసిపిప్రభుత్వానికి ప్రజాదరణ మెండుగా ఉందని, దుష్టశక్తులు ఎన్నికలిసినా వైసిపిదే తుది గెలుపన్నారు. సంక్షేమ,అభివృద్ధి పథకాలతో ప్రజాదరణ పొందిన సిఎంజగన్‌ను చూసి నలభైయేళ్ల అనుభవంగల చంద్రబాబునాయుడు, సినీగ్లామర్ మెండుగా ఉందని చెప్పుకుంటున్న పవన్‌కళ్యాణ్ భయపడ్డారని, అందుకే కలిసి పోటీచేసున్నట్టు ప్రకటించారని ఆమె దుయ్యబట్టారు. ప్రజాక్షేమంకోసం కలిసి పోటీచేస్తే ప్రజలు హర్షించేవారని, కాని ఒక వ్యక్తిని అణగదొక్కడంకోసం కలిసి పోటీచేస్తున్నామని చెప్పడం విడ్డూరంగానూ, హాస్యాస్పదంగానూ ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ మాజీచైర్మన్ అప్పనగజ్జయదొర, ఎంపిపి బడుగురమేష్, వైస్‌ఎంపిపిలు అప్పనవెంకటరమణ, అంబటినూకాలమ్మ, మండలపార్టీ అధ్యక్షులు జల్లిబాబులు, ఎఎంసిచైర్మన్ జైతిరాజులమ్మ, బిసిడైరెక్టర్ గాడినాగమణి, మండల సచివాలయకన్వీనర్ బండిసుధాకర్, జిల్లాప్రచారకమిటి సభ్యులు ధోనిబాబ్జీ, సర్పంచ్‌లఫోరం అధ్యక్షులు రేగటిముసిలినాయుడు, నేతలు గాడిసత్యనారాయణ, గాడిఅచ్చిరాజు, శ్రీను, పాటిశేఖర్, కాళ్లవనంబాబు, రెడ్డినాయుడు, సావిత్రి, రామరాజు, క్రినానాజి, రత్నంపేట రవి, రేసుకట్ల కొండాజి, రాజేశ్వరి, తిరుపతి, సర్పంచులు నత్తూరుశోభన్, పొట్టికశ్రీను, కినపర్తి రేమెలశ్రీను, కోటాశ్రీను, ఎంపిటిసి మల్లేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# పవన్‌కళ్యాణ్ నిర్ణయమే తమకు శిరోధార్యం వేదం

## టిడిపి, జనసేన పొత్తు నిర్ణయంపై మండల జనసైనికుల ప్రతిస్పందన

కొయ్యూరు, సెప్టెంబర్15, ప్రభాతవార్త



జనసేనఅధ్యక్షుడు పవన్‌కళ్యాణ్ నిర్ణయమే తమకు శిరోధార్యం,వేదమని, రాష్ట్ర భవిష్యత్ కొరకు అధినేత పవన్‌కళ్యాణ్ ఎటువంటి నిర్ణయం తీసుకున్నా దానికి తాము కట్టుబడి పనిచేస్తామని మండల జనసైనికులు స్పష్టంచేసారు. శుక్రవారం స్థానిక విలేకరులకు విడుదలచేసిన ఒకప్రకటనలో ఇలా వివరించారు. అక్రమఅరెస్టుకాబడి జైలులో ఉన్న టిడిపిఅధినేత చంద్రబాబును తమ అధినేత పవన్ గురువారం పరామర్శించారన్నారు. ఈ సంధర్భంగా రానున్న సార్వత్రిక ఎన్నికల్లో టిడిపి,జనసేనపార్టీలు పొత్తు కుదుర్చుకోవాలని నిర్ణయించినట్టు ప్రకటించారన్నారు. ఈ ప్రకటనకు తాము కట్టుబడి ఉంటామన్నారు. తమఅధినేత అన్ని విధాలుగా ఆలోచించే ఈ నిర్ణయం తీసుకున్నారని, రాష్ట్రభవిష్యత్‌కోసం, వైసిపిఅరాచకపాలనను, దౌర్జన్యాలను, కక్షసాధింపులను, ముఠారాజకీయాలను అంత మొందించేందుకు తీసుకున్న ఈ నిర్ణయంపై తామంతా సానుకూలంగా ఉన్నామన్నారు. తాము ఒంటరిగా వెళ్లినా 40 నుండి 50సీట్లు గెలుచుకోగలమని, అయితే దీనివలన పరోక్షంగా వైసిపిలాభపడి మరలా అరచాకపాలన వచ్చే అవకాశముంది కావున దీనిని అడ్డుకునేందుకు టిడిపి,జనసేన పొత్తు తప్పదని భావించిన తమఅధినేత పవన్ నిర్ణయమే తమకు వేదమన్నారు. పొత్తు ధర్మాన్ని తు.చ తప్పకపాటిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మండలజనసేననేతలు సాగినబుజ్జిబాబు, మండల అధ్యక్షులు గూడెంలక్ష్మణ్, సెగ్గెసిద్దూ, జుర్రాసూర్యప్రకాష్, పొట్టికరాము, గోకిరిశ్రీనుబాబు, పీటాసుధీర్, వాసంసాయిబాబు, చిలకా నాగార్జున, పుర్రారాజేష్, కారంగినవీన్, దుచ్చరిరమేష్, తూరె సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో రాక్షసపాలన పోవాలి-సైకో జగన్‌ను తరిమికొట్టాలి : చింతకాయల విజయ్

మాకవరపాలెం సెప్టెంబరు 15 ప్రభాతవార్త



రాష్ట్రంలో రాక్షసపాలన నిర్మూలించి సైకో ముఖ్యమంత్రిని తరిమి కొట్టేందుకు ప్రతీ ఒక్కరూ కలిసి రావాలని టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్ పిలుపు నిచ్చారు. ఈమేరకు శుక్రవారం మండల కేంద్రం మాకవరపాలెంలో బాబుగారికితోడుగా-బాబుతోనేను నిరసన దీక్ష కార్యక్రమం చేపట్టారు. మండల టిడిపి అధ్యక్షులు అర్.వై.పాత్రుడు అధ్యక్షతన జరిగిన దీక్షకార్యక్రమానికి ముఖ్యఅతిధిగా విజయ పాల్గోన్నారు.రాష్ట్రాన్ని అన్నిరంగాల్లో ముందు తీసుకువెళ్లేందుకు విజన్-20 నివాధంతో ముందుకు సాగితే సైకోజగన్మోహన్‌రెడ్డి విజన్-420గా వ్యవహరిస్తున్నాడని తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.ఎటువంటి అవినీతి ఆరోపణలు లేని చంద్రబాబుపై కేసు పెట్టి కారాగారంలో ఉంచి పైచాచిక అనందం పడుతున్నాడన్నారు.తెలుగుదేశంపార్టీ అదినేతను అక్రమంగా అరస్టుచేస్తే భయపడే నాయకత్వం కాదన్నారు.మా నాయకుడు మాకు ఇచ్చిన ధైర్యం శిక్షణ అటువంటిదన్నారు.అతి త్వరలో చంద్రబాబు బయటకు రావడం వెను వెంటనే నువ్వు మూల్యం చెల్లించకతప్పదని హెచ్చరించారు. 2024లో అధికారంలోని రాబోయేది తెలుగుదేశం పార్టీ అని మమ్మల్ని ఇబ్బందులు పెట్టి ప్రతీ ఒక్కరిని అంతకుమించి ప్రతీకారం తీర్చుకోవడం జరుగుతుందన్నారు.చంద్రబాబు నాయుడుని అరస్టు చేసారని తెలుసుకున్న వెంటనే రాత్రికిరాత్రి బయలుదేరి వచ్చిన జనసేన అదినేత పవన్‌కళ్యాణ్ సంఘీభావం తెలిపడం పట్ల అయన ప్రత్యేక అభినందనలు తెలిపారు.రాజమ ండ్రి జైల్లో చ ంద్రబాబునాయుడు కలిసి పవన్ బాలకృష్ణ లోకేష్ తదనంతరం మంచి నిర్ణయం పక్రటించారన్నారు. వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం జనసేన కలిసి పోటీచేస్తాయని జనసేన అధ్యక్షులు పవన్‌కళ్యాణ్ ప్రకటిచడంతో వైసిపి నాయకుల్లో తీవ్ర అంధోళన గుబులు పుట్టించిందన్నారు.మాకవరపాలెం జరిగిన నిరసన దీక్షకు నర్సీపట్నం జనసేన నియోజవర్గ ఇన్‌చార్జ్‌తోపాటు మాకవరపాలెంలో జనసేన నాయకులు శిభిరంలోనికి వచ్చి తన సంఘీభావం తెలియజేసారు. అదే విధంగా మండల సిపిఐ కార్యదర్శి పాల్పర్తి తాతబ్బాయి తమపార్టీ తరుపున సంఘీభావం తెలిపారు.నిరసన దీక్షకార్యక్రమంలో పలువురు వక్తలు చంద్రబాబునాయుడు అరస్టును ముక్తకంఠంతో ఖండించారు.ప్రధానంగా మండల టిడిపి అధ్యక్షులు అర్.వై.పాత్రుడు టిడిపి సీనియర్ నాయకులు అల్లు రామునాయుడు యర్రంశెట్టి వెంకటరమణ నర్సీపట్నం జెడ్పీటిసి సభ్యులు సుకల రమణమ్మ తదితరులు ప్రభుత్వం నిరంకుస వైఖరిపై దుయ్యపట్టారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు కేతిరెడ్డి చిరంజీవి లాలం రాము రుత్తల నందకిషోర్ పాసెపు సురేష్ చిటికిల బుచ్చిరాంప్రసాద్ వబ్బలిరెడ్డి గోవింద మాకవరపాలెం సర్పంచ్ అల్లంపల్లి శిరీషా లగుడు శ్రీనివాసరావు సిద్దాబత్తుల శ్రీను సుర్లగౌరీ శంకర్‌రావు అధిక సంఖ్యలో మహిళలు పాల్గోనగా మండలంలోని అన్ని గ్రామాలనుంచి సుమారు వెయ్యిమంది భారీస్థాయిలో కార్యకర్తలు పాల్గొన్నారు.

# టిడిపి జనసేన పొత్తును స్వాగతిస్తున్నాం

## జగన్‌మోహన్‌రెడ్డి నియంత పాలనకు చరమగీతం పాడుతాం : మాజీ ఎమ్మెల్యే పల్లా



గాజువాక,సెప్టెంబర్ 15,ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీతో జనసేనపార్టీ పోత్తుంటుందని జనసేనపార్టీ అధినేత పవన్‌కళ్యాణ్ ప్రకటనను స్వాగతిస్తున్నామని,సైకో ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి నియంత పాలనకు చరమగీతం పాడుతాం అని మాజీ ఎమ్మెల్యే, విశాఖపార్లీమెంటరీ తెదేపా అద్యక్షుడు పల్లా శ్రీనివాసరావు పేర్కొన్నారు. శుక్రవారం గాజువాక తేదేపా కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ స్కిల్ డవలప్మెంట్ స్కాం కేసులో మాజీ ముఖ్యమంత్రి,తేదేపా జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడును అరెస్టు చేయడం దారుణమని మండిపడ్డారు. ప్రతీ పక్షాల గొంతునొక్కి అరెస్టులతో ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి పైశాచిక ఆనందాన్ని పొందుతూన్నాడని ధ్వజమెత్తారు.సియం జగన్‌ను వ్యతిరేకించిన వారికి పథకాలు అందకుండా చేయడం హేయమైన చర్య అని మండిపడ్డారు. వైకాపా అరాచక పాలనను అంతంచేయడానికి జనసేన, తెదేపా పొత్తు చారిత్రాత్మకంగా అవసరం అని అభిప్రాయాన్ని వ్యక్తం చేసారు.ప్రజాస్వామ్యవాదులందరూ మద్దతుగా నిలవాలని కోరారు. రానున్న ఎన్నికలలో తేదేపా,జనసేన కూటమి అత్యధిక సీట్లు కైవసం చేసుకొని ప్రభుత్వాన్ని ఏర్పాడు చేయడం ఖాయమని అన్నారు. చంద్రబాబు నాయుడు వెంటే మేమని, చంద్రబాబునాయుడు విడుదల అయ్యేవరకు పోరాటం ఆగదని అన్నారు. ఈ కార్యక్రమంలో తేదేపా కార్పోరేటర్లులు పల్లా శ్రీనివాసరావు, గంధం శ్రీనివాసరావు,బొండా జగన్, నాయకులు, మహిళానేతలు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# న్యాయం గెలవాలి చంద్రబాబు విడుదలవ్వాలి

## మర్రివాడ దుర్గమ్మ ఆలయంలో టిడిపి నేతల ప్రత్యేకపూజలు

కొయ్యూరు, సెప్టెంబర్15, ప్రభాతవార్త



న్యాయం గెలిచి, టిడిపిఅధినేత చంద్రబాబునాయుడు విడుదలవ్వాలని కోరుతూ శుక్రవారం మండలంలోని మర్రివాడ దుర్గమ్మ ఆలయంలో టిడిపినేతలు ప్రత్యేకపూజలు నిర్వహించారు. టిడిపినేత చంద్రబాబుపై అక్రమకేసు బనాయించి జైలుకు పంపడం అన్యాయమన్నారు. ఎప్పటికైనా న్యాయమే తప్పక గెలుస్తుందని, చంద్రబాబు కడిగిన ముత్యంలా బయటకువస్తారని టిడిపినేతలు ఆశాభావం వ్యక్తంచేసారు. ఈ కార్యక్రమంలో మండలటిడిపి అధ్యక్షుడు గొలిసింగి సత్యనారాయణ, నేతలు పొటుకూరిసన్యాసిరావు, కొర్రుపుల్లారావు తదితరులు పాల్గొన్నారు.

# న్యాయం గెలుస్తుంది... ప్రజలు గమనిస్తున్నారు...

## ఈ ప్రభుత్వానికి రోజులు దగ్గరపడ్డాయి.. రిలే దీక్షలో టిడిపి నేతలు...



నక్కపల్లి, సెప్టెంబర్ 15, ప్రభాతవార్త

నీతికి నిజాయితీకి మారుపేరుగా నిలిచిన టిడిపి జాతీయ నేత మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పక్షాన భగవంతుడు ఉన్నాడని కొద్దిరోజులు ఆగండి.. న్యాయం గెలుస్తుందని టిడిపి పాయకరావుపేట నియోజకవర్గ నాయకులు అన్నారు. టిడిపి మండలశాఖ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్ అధ్యక్షతన టిడిపి రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు టిడిపి రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు, పొలిట్ బ్యూరో సభ్యురాలు, మాజీ ఎమ్మెల్యే వంగలపూడి అనిత ఆధ్వర్యంలో గురువారం ఆర్టీసీ వద్ద కాంప్లెక్స్ చంద్రబాబు అక్రమ అరెస్ట్ నిరసిస్తూ రిలే దీక్షలను పెద్ద ఎత్తున ప్రారంభించారు. ముందుగా కొప్పిశెట్టి వెంకటేష్ స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం మండలం నలుమూలల నుంచి వచ్చిన పార్టీ నాయకులకు కార్యకర్తలకు పూలమాలవేసి దీక్షలో కూర్చోబెట్టారు సైకో పోవాలి.. సైకిల్ రావాలి.. న్యాయం గెలుస్తుంది.. చంద్రన్న బయటకు వస్తారంటూ.. పెద్దఎత్తున నినాదాలు చేశారు. అనంతరం పార్టీ మండల శాఖ అధ్యక్షుడు కొప్పిశెట్టి వెంకటేష్ మాట్లాడుతూ ఈ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత దుర్మార్గంగా వ్యవహరిస్తుందని, న్యాయానికి గంతలు కట్టే విధంగా వ్యవహరిస్తుందని ఇది ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. దేశవ్యాప్తంగా ఇది వర్గాలకు చెందిన మేధావులు ముఖ్యమంత్రులు పార్టీ ముఖ్య నేతలు అందరూ చంద్రబాబు అరెస్టు అక్రమ అంటూ చెబుతున్నారంటే చంద్రబాబు ఎంత గొప్ప నాయకుడు అర్థమవుతుందని అన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో తను చేసిన అభివృద్ధి ఈనాడు కనిపి స్తుందని చంద్రబాబుకు మద్దతుగా దేశవ్యాప్తంగా అనేకమంది రోడ్లపైకి వస్తున్నారని, ఇది చంద్రబాబు గొప్పతనం అని అటువంటి చంద్రబాబును అక్రమంగా అరెస్టు చేసి కక్ష తీర్చుకోవాలని చూస్తున్నారని అన్నారు. న్యాయం గెలుస్తుందని తప్పనిసరిగా బయటికి వస్తారని, తగిన మూల్యం చెల్లించక తప్పదని అన్నారు. పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి లాలం కాశినాయుడు, రాష్ట్ర పార్టీ నాయకులు వి.వినోద్ రాజు, బీసీ సెల్ అధ్యక్షులు గింజల లక్ష్మణరావు, మండల పార్టీ అధ్యక్షులు పెద్దిరెడ్డి చిట్టిబాబు, జానకి శ్రీను, అమలకంటి అబద్ధం, జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు కురందాసు నూకరాజు, జడ్పిటిసి మాజీ సభ్యులు కొప్పిశెట్టి కొండబాబు, రాగిణి వెంకటరమణ, మత్స్యకార నాయకులు గోసల చిన తాతారావు, నల్లపు రాజు వెంకటరాజు, విలియం కేరి, దేవర సత్యనారాయణ, వైబోయిన రమణ, వెలగా శ్రీనివాసరావు, నానేపల్లి రాఘవులు, కొప్పిశెట్టి బుజ్జి తదితరులు మాట్లాడుతూ కక్షపూరితమైన చర్యలో భాగమే మాజీ ముఖ్యమంత్రి టిడిపి జాతీయ నేత నారా చంద్రబాబు నాయుడును అరెస్ట్ చేయడమని అన్నారు. స్కిల్ డెవలప్మెంట్ కేసులో చంద్రబాబు నాయుడు అవినీతికి పాల్పడలేదని ఆ పేరు చెప్పి అక్రమంగా అరెస్ట్ చేసి కక్ష తీర్చుకోవాలని చూడడం సైకో పనిని అన్నారు. ఈ రాష్ట్ర ప్రభుత్వం పరిపాలిస్తున్న ముఖ్యమంత్రి పనితీరు ప్రతి ఒక్కరు గమనిస్తున్నారని తగిన మూల్యం చెల్లించక తప్పదని హెచ్చరించారు. డిఎల్ పురం ఎంపీటీసీ కొండ్రకాసులు గడిచిపోయే రోజులు మళ్లీ రావు నువ్వు చేసే కక్ష పూరితమైన చర్యలు నీకే నష్టం చేకూర్చే రోజులు వస్తాయంటూ పాడిన పాటలు దీక్ష శిబిరంలో ఆకట్టుకుంది. ఒక విజన్ ఉన్న నాయకుడు చంద్రబాబు అని అటువంటి నాయకుడిని ఎంత అనచాలని చూస్తే అంత పైకి వస్తారని త్వరలోనే బయటికి వస్తారు ఎవరు ఏంటో చూపిస్తారని జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి లాలం కాసి నాయుడు అన్నారు. ఉదయం నుంచి చంద్రబాబు అక్రమ అరెస్టు నిరసిస్తూ చేపట్టిన రిలే దీక్షలో కూర్చున్న పార్టీ నాయకులకు కార్యకర్తలకు నిమ్మరసం ఇచ్చి కాసినాయుడు విరమింప చేశారు. శుక్రవారం ఎస్.రాయవరం మండలంలో ఈ రిలే నిరాహార దీక్షలు కొనసాగుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ నాయకులు మెరుగు నాగేశ్వరరావు, ఆకేటి శాంతి, అయినంపూడి అప్పలరాజు, మీగడ సత్యనారాయణమూర్తి, కర్రి వెంకట సత్యనారాయణ, ప్రగడ వీరబాబు, కురం దాసు సింహాచలం, గోసల శ్రీకాంత్, గొలగాన రామకృష్ణ, ఏడిద సత్యనారాయణ, గింజల శ్రీనివాసరావు, అద్దూరి లోవరాజు, అల్లాడ తాతారావు, సన్యాసిరావు, సీనియర్ కార్యకర్త అల్లాడ రాము, నాగిరెడ్డి వెంకటరమణ, కొప్పిశెట్టి వీరబాబు, కోన నరసింహమూర్తి, తోలేటి శ్రీను, పల్లా రాంబాబు, దారబాల బుజ్జి, సౌర కాసురు పెద్దగోవిందు, దార్ల కృష్ణ, పిక్కి కోదండరావ్, గంగరాజు, కోసూరు శ్రీను, టైలర్ అప్పన్న, నాగిరెడ్డి వెంకటరమణ, మడత రాంబాబు, వెలగా సుధాకర్, తూము వెంకట్రావు, గోసల అశోక్ కుమార్, అల్లు చంటి, ఎరుపల్లి అప్పలరాజు, వేగేశ్న సూర్యనారాయణ రాజు, గింజల తాతారావు, తోలేటి శ్రీను, కొప్పిశెట్టి జగదీష్, మనబాలకొండ బాబు, గద్దం గణేష్, చిక్కాల శ్రీను, పద్దు ఉన్నారు.

# రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి తీవ్ర గాయాలు..



నక్కపల్లి, సెప్టెంబర్ 15, ప్రభాతవార్త

మండలంలోని వేంపాడు జాతీయ రహదారిపై గురువారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇరువురు వ్యక్తులు తీవ్రంగా గాయపడ్డారు. మండలంలోని వేంపాడు పెట్రోల్ బంకు పక్కన దాబాలో పనిచేస్తున్న బీజయ యాదవ్ రోడ్డు దాటుతుండగా నక్కపల్లి నుంచి కాకినాడ జిల్లా తుని వైపు వెళుతున్న బైకు ఢీకొట్టడంతో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో యాదవతో పాటు తూర్పుగోదావరి జిల్లా కోట నందూరు మండలం భీమవరపు కోటకి చెందిన కృష్ణమూర్తి గాయపడ్డాడు. విషయం తెలిసిన వెంటనే 108 సిబ్బంది శ్రీనివాస్, రాము సంఘటన స్థలానికి చేరుకుని తుని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పోలీసుల కేసు నమోదు చేయాల్సి ఉంది.

# గ్రావెల్ తవ్వకాలను నిరోధించండి... తహశీల్దార్‌కు వినతి..



నక్కపల్లి, సెప్టెంబర్ 15, ప్రభాతవార్త

మండలంలోని పెద్ద తీనార్ల కొండను అక్రమంగా గ్రావెల్ వ్యాపారాలకు త్రవ్వేస్తున్నారని తక్షణమే ఈ అక్రమ గ్రావెల్ త్రవ్వకాలను నిరోధించాలని కోరుతూ కోస్తా గంగపుత్ర సంక్షేమ సంఘం రాష్ట్ర కన్వీనర్ కంబాల అమ్మోరయ్య గురువారం తహశీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. పెద్దతీనార్ల కొండ చుట్టూ జానకయ్య పేటకు చెందిన కొంతమంది డాక్టర్లు డ్రైవర్లు రాజకీయ నాయకుల అండదండలతో త్రవ్వేస్తు వ్యాపారం చేసుకుంటున్నారని తక్షణమే దీనిని నిరోధించాలని కోరారు. స్పందించిన తహశీల్దార్ చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

# భక్తులతో కిటకిట లాడిన శ్రీ దుర్గాలమ్మ అమ్మవారి ఆలయం

పీఎం పాలెం, సెప్టెంబర్ 15, ప్రభాతవార్త



విశాఖపట్నం జిల్లా మధురవాడ చంద్రంపాలెం జాతర గట్టు శ్రీ దుర్గాలమ్మ అమ్మవారి ఆలయంలో నిజ శ్రావణ మాసం అమావాస్య తత్కాల భాద్రపద శుద్ధ పాడ్యమి శుక్రవారం ఉదయం సుప్రభాత సేవతో ప్రారంభమై ప్రత్యేక కుంకుమార్చన, పుష్పార్చన మొదలగు పూజా కార్యక్రమాలు ఆలయ అర్చకులు జరిపించడం జరిగింది. సాయంత్రం అమ్మవారికి సుగంధ ద్రవ్య పంచామృత జలాభిషేకాలు ఆలయ అర్చకులు పట్నాల సుబ్బారావు శర్మ, హరి ప్రసాద్ శర్మ, పట్నాల మూర్తి శర్మ, హరి చరణ్ శర్మ, హరి స్వామి, శాస్త్రోక్తంగా జరిపించి ప్రత్యేక అలంకరణ, ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి నీరాజన మంత్ర పుష్పం సమర్పించి అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించడం జరిగింది. ఈ సందర్భంగా, ఈరోజు భక్తులు ధన సహాయంతో ఆలయంలో పులిహోర, ప్రసాదాలు ఏర్పాటు చేసి భక్తులకు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త పిళ్లా చంద్రశేఖర్, గ్రామ పెద్దలు పీస రామారావు, సత్యనారాయణ, ఆలయ ప్రతినిధులు పిళ్లా సూరిబాబు, పి.వి.జి.అప్పారావు, నాగోతి తాతారావు, పిళ్లా శ్రీనివాసరావు, పిళ్లా వెంకట రమణ, పోతిన పైడిరాజు, పొట్నూరి హరికృష్ణ, పోతిన శివ, పిళ్లా రమణ, కేశనకుర్తి అప్పారావు, పిళ్లా మోహన్ శివకృష్ణ పిళ్లా పోతరాజు, పి.వెంకట రమణ, పిళ్లా అప్పన్న, పిళ్లా సూరి పాత్రుడు, ఎస్.శ్రీను, పిళ్లా తమ్మునాయుడు, రమేష్, పిళ్లా రాజు, సతీష్, పోతిన రాంబాబు, అధిక సంఖ్యలో భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# నేడు ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేలచే అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాలు

రాజవొమ్మంగి, సెప్టెంబర్ 15, ప్రభాతవార్త

అల్లూరి జిల్లా రాజవొమ్మంగి మండలంలో శనివారం ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ఎమ్మెల్సీ అనంత సత్య ఉదయభాస్కర్, రంపచోడవరం ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి చేతుల మీదుగా పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తారని, నూతన భవనాలను ప్రారంభించనున్నట్లు మండల వైసీపీ కన్వీనర్ సింగిరెడ్డి రామకృష్ణ తెలిపారు. చెరుకుంపాలెంలో సచివాలయం, రైతు భరోసా కేంద్రం, వట్టిగడ్డలో నూతన సచివాలయాల ప్రారంభోత్సవం చేయడం జరుగుతుందన్నారు. దోనెలపాలెం, గొబ్బిలమడుగు రహదారి, రాజవొమ్మంగి, బొరుగుపల్లి రహదారి, రాజవొమ్మంగి- అప్పలరాజుపేట రహదారి, డి.మల్లవరం బీటి రహదారి, లబ్బర్తి జంక్షన్ నుండి కింద్ర కాలనీ రోడ్డు పనులకు శంకుస్థాపన కార్యక్రమాలు జరుగుతాయన్నారు. మండల పరిషత్ కార్యాలయం వద్ద 278 మందికి నూతన పింఛన్లు, ఆసరా చెక్కుల పంపిణీ కార్యక్రమం జరుగుతుందని రామకృష్ణ అన్నారు. ఈ కార్యక్రమాలకు ప్రజాప్రతినిధులు, వైకాపా నాయకులు, కార్యకర్తలు అందరూ పాల్గొనాలని కోరుచున్నారు.



టిడిపి జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టు నిరసిస్తూ టిడిపి రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు మండల పార్టీ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్ ఆధ్వర్యంలో గురువారం ఏర్పాటు చేసిన రిలే నిరాహార దీక్షలో పాల్గొన్న పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉన్న దృశ్యం.. (నక్కపల్లి -ప్రభాతవార్త)

## విశాఖ కార్పొరేటర్లకు కలిసిరాని స్టడీ టూర్

**-గత ఏడాది టూర్‌కు వెళ్లినప్పుడు ఉత్తరాఖండ్ వరదల్లో చిక్కుకున్న వైనం**



**జమ్ముకాశ్మీర్ ,పంజాబ్‌లో పర్యటిస్తున్న కార్పొరేటర్లు**

**-తాజాగా కార్పొరేటర్లు ప్రయాణిస్తున్న బస్సుకు ప్రమాదం**

విశాఖపట్నం, సెప్టెంబర్ 15, ప్రభాతవార్త

విశాఖ జీవీఎంసీ కార్పొరేటర్ల స్టడీ టూర్ ఈపాదంది ఈనెల 10 తేదీ నుంచి కార్పొరేటర్లు టూర్ నిర్వహిస్తారు. జమ్ము కశ్మీర్-పంజాబ్ పర్యటిస్తున్న నేపథ్యంలో తాజాగా కార్పొరేటర్లు ప్రయాణిస్తున్న బస్సుకు ప్రమాదం జరిగింది కానీ తృటిలో ప్రమాదం నుంచి బయటపడి క్షేమంగా ఉన్నారు. గత ఏడాది కూడా స్టడీ టూర్ కార్యక్రమంలో కూడా ఉత్తరాఖండ వరదల్లో చిక్కుకున్నారు. ఈ సంవత్సరం కాట్రా నుంచి జమ్ముకు 70 మంది విశాఖ కార్పొరేటర్లు వెళ్తున్న బస్సు మరో బస్సును ఢీకొని ఫుట్‌పాత్ పైకి దూసుకుపోయింది కాని ఈ ప్రమాదం వివరాలు తెలియాల్సి వుందన్నారు.

## డెబ్బై ఏళ్ళ వృద్ధుడికి అరుదైన శస్త్రచికిత్స చేసిన మెడికవర్ వైద్యులు



జగదాంబ, సెప్టెంబర్ 15, ప్రభాతవార్త

విశేషమైన కడుపునొప్పి, తక్కువ బీపీతో గత కొంతకాలంగా బాధపడుతున్న డెబ్బై ఏళ్ళ వృద్ధుడికి మెడికవర్ హాస్పిటల్స్ ఎమర్జెన్సీ విభాగంకు చేరుకోవడంతో అతన్ని పరీక్షించిన డాక్టర్ కార్తీక్ చంద్రవల్లం-సర్జికల్ అంకాలజీ విభాగాధిపతి సిటి స్కాన్ చేసి అందులో పేషెంట్ పొత్తికడుపులో పెద్దకణుతిమాసం, బహుశా కాలేయం కణిత నుండి ఉత్పన్నమయ్యేలా చూపించిందని డాక్టర్ కార్తీక్ తెలిపారు. వెంటనే పేషెంటికి రక్తమార్పిడి చేసి బిపి స్థిరీకరించామని, రోగి వయస్సురీత్యా పరిస్థితి క్లిష్టంగా ఉన్నందున పేషెంటికి కాలేయంలో అతిపెద్ద రక్తనాళానికి పక్కనే ఉన్న చాలా క్లిష్టమైన ప్రదేశంలో క్యాన్సర్ కణిత ఉందని నిర్ధారించిన డాక్టర్లు అతనికి ఆపరేషన్ చేసి కణితిని తొలగించాలని రోగి బంధువులకు తెలియచేసిన అనంతరం అంకాలజీ విభాగాధిపతి, సర్జన్లు, అనస్థీషియా బృందంతో కలిసి శస్త్రచికిత్స నిర్వహించి కణితిని తొలగించారు. రోగి పొత్తికడుపు నుంచి 2 లీటర్ల రక్తం బయటకు తీసి ఉదరం జరిగిందని, పోస్ట్-ఆపరేటివ్ పేషెంట్ బాగా కోలుకున్నారని, పిఇటి స్కాన్‌లో శరీరంలో మరెక్కడా క్యాన్సర్ వ్యాధి లేదని తేలిందన్నారు. అత్యాధునిక పరికరాలు కలిగిన మెడికవర్ హాస్పిటల్స్‌లో అటువంటివి సాధ్యపడుతున్నాయని డాక్టర్ కార్తీక్ అన్నారు. అంకో సర్జన్లు, మత్తుమందు నిపుణులు, క్రిటికల్ కేర్, మల్టిస్పెషాలిటీలతో కూడి మల్టీడిసిప్లినరి టీమ్ డాక్టర్లు కార్తీక్, సర్జన్ల, రాజశేఖర్, ప్రవీణ్ ప్రయత్నాల కారణంగా, పేషెంటిని స్థిరీకరించి రక్షించగలిగారు. అనంతరం పేషెంట్ మాట్లాడుతూ తనని రక్షించిన వైద్యులకు,యాజమాన్యానికి ధన్యవాదాలు తెలిపారు.

## పట్టువస్త్రాలంకరణలో దర్శనమిచ్చిన అమ్మవారు



జగదాంబ, సెప్టెంబర్ 15,ప్రభాతవార్త

నగరంలోని పన్‌టౌన్ కురుపాం మార్కెట్ ప్రాంతంలోగల కన్యకాపరమేశ్వరి దేవాలయంలో జరుగుతున్న శ్రావణమాస ఉత్సవాల్లో భాగంగా ఆఖరి శుక్రవారానాడు అమ్మవారు పట్టు వస్త్రాలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు.108 ద్రవ్యాలు, వివిధ రకాల పండ్లు రసాలతో ప్రత్యేక క్షీరాభిషేకం నిర్వహించారు. అనంతరం అమ్మవారికి ప్రత్యేక క్షీరాభిషేకం నిర్వహించిన 108 స్వర్ణ పుష్పములతో ప్రత్యేకంగా నివేదన చేయించి భక్తులకు దర్శనభాగ్యం కల్పించినట్టు దేవాలయ సంఘం అధ్యక్షులు ఆరిశెట్టి దినకర్, గంధిదామస్వరావు తెలిపారు. మహిళలు సామూహిక లలితా సహస్రనామ పారాయణం చేసిన పిదప దేవస్థాన ఆస్థాన పురోహితులు ఆరిబిబి కుమారశర్మ నేతృత్వంలో సుమారు 350 మంది మహిళలచే సామూహికంగా కుంకుమ పూజలు నిర్వహించినట్టు దేవాలయసంఘం ప్రతినిధులు తెలిపారు. నిరుపేదలకుశ్రావణమాస ఉత్సవాల ముగింపు సందర్భంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ప్రధానఅర్చకుడు ఆర్‌బిబి కుమార్‌శర్మ నేతృత్వంలో అమ్మవారికి సహస్రదీపాలంకరణ చేపట్టి వచ్చిన భక్తులందరిచేత దీప ప్రజ్వలన చేయించారు.

## కృష్ణ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఆత్మహత్య నివారణ వారోత్సవాలు




విశాఖపట్నం, సెప్టెంబర్ 15, ప్రభాతవార్త

స్థానిక కృష్ణప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రవారం యాంటీ ర్యాగింగ సెల్ జాతీయ సేవా పథకం జిల్లా మానసిక ఆరోగ్య కార్యక్రమం సంయుక్తంగా ఆత్మహత్య నివారణ వారోత్సవాలలో భాగంగా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఐ.విజయబాబు అధ్యక్షత వహించారు. జిల్లా మానసిక ఆరోగ్య కార్యక్రమం సమన్వయ అధికారి డా.రమేష్‌కిషోర్ సూచనల మేరకు సిబ్బంది జి సాయిలక్ష్మి ఎ మధులత విద్యార్థులను ఉద్దేశించి ఆత్మహత్యల వలన అనర్థాలను తెలుపుతూ మానసిక ఆరోగాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. టెలి మానస్ ద్వారా అందించబడుతున్న సేవలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో యాంటీ ర్యాగింగ్ సెల్ కోఆర్డినేటర్ డా.సిహెచ ఎస్ అనురాధ, ఎస్‌ఎస్‌ఎస్‌ప్రోగ్రాం ఆఫీసర్ డా.పోలా ఉమామహేశ్వరరావుఇంక్లూజివ్ సెంటర్ కోఆర్డినేటర్ డా. జి లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

## స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ సందర్శించనివ్వని పోలీసులు



విశాఖపట్నం, సెప్టెంబర్ 15, ప్రభాతవార్త

మాజీ మంత్రి ఉత్తర నియోజకవర్గం ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు శుక్రవారం ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో గల స్కిల్ డెవలప్మెంట్ సెంటర్‌ను సందర్శించాలనుకున్న నేపథ్యంలో గంటా శ్రీనివాసరావును వెళ్ళనీయకుండా ఎం.వి.పి.కాలనీ పోలీసులు హౌస్ ఆరెస్ట్ చేశారు.

## శ్రీ ఆంజనేయస్వామి దేవాలయంలో మన్యుసూక్త హోమం



విశాఖపట్నం, సెప్టెంబర్ 15, ప్రభాతవార్త

విశాఖ నగరం మెయిన్‌రోడ్డు నందు పూర్ణామార్కెట్ దరి వేంచిసిన శ్రీ ఆంజనేయస్వామి వారి దేవస్థానంలో శుక్రవారం పౌర్ణమి సందర్భంగా ఉదయం 9గంటలకు మన్యుసూక్త హోమం నిర్వహించబడును ఈ హోమం రుసుము రూ. 516/- సదరు హోమం ప్రతినెల పౌర్ణమి తిది నాడు జరుగునని, ఈ పూజా హోమం ఫలితం నరఘోష, శత్రుగోషా, రుణభాధ, గ్రహగోషానివారణ, కార్యసిద్ధి కలుగునని దేవాలయం కార్యనిర్వాహనాధికారి అల్లు జగన్నాధరావు ఒక ప్రకటనలో తెలిపారు.

## భక్తిశ్రద్ధలతో అయ్యప్పస్వామి ఉత్తరానక్షత్రం పంచామృత అభిషేకం పూజలు



జగదాంబ, సెప్టెంబర్ 15, ప్రభాతవార్త

శ్రీశ్రీశ్రీ పూర్ణ పుష్కల అయ్యప్ప సేవా ట్రస్ట్, అఖిల భారతీయ అయ్యప్ప ధర్మప్రచార సభ, ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో శుక్రవారం ఉదయం శ్రీ అయ్యప్పస్వామి వారి ఉత్తరా నక్షత్రం పంచామృత అభిషేకం సహా పూజ కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో జరిగాయి. శ్రీకృష్ణ స్వామిచే శంకరమఠంలో పూజ్య గురువులు డా.పైలా అదిమోహన్‌రెడ్డి

## ఇజిసిఇఎల్ మిక్సర్‌గ్రైండర్‌ల కొత్తశ్రేణి

జగదాంబ, సెప్టెంబర్ 15, ప్రభాతవార్త

క్రాంప్టన్ గ్రీవ్స్ కన్స్యూమర్ ఎలక్ట్రికల్స్ లిమిటెడ్ (ఇజిసిఇఎల్) మిక్సర్ గ్రైండర్‌ల కొత్తశ్రేణి ద్యూరో ఎలైట్ ప్లస్, ద్యూరోరాయల్, బోల్ట్‌మిక్స్‌ప్రో, పవర్‌ట్రాన్ మోటార్‌తో 45 నిమిషాలపాటు నిరంతరాయంగా గ్రైండింగ్ చేయడానికి హామి ఇస్తూ దాని తాజా మాస్టర్‌పీస్‌ను ప్రారంభించిందనిక్రాంప్టన్ గ్రీవ్స కన్సూమర్ ఎలక్ట్రికల్ హెడ్ కేతన్ చౌదరి పేర్కొన్నారు.ఆధునిక భారతీయ వంటగదిని పునర్నిర్వచించడానికి సిద్దంగా ఉన్నాయి. ఇక్కటి గ్రైండింగ్ కోరుకునే వినియోగదారులకోసం రపొందించబడింది. స్విఫ్ట్ బెల ఒడింగ్ నుంచి మనికైన, ఉంరదమైన డిజైన్‌ల వరకు , ఈశ్రేణియుక్తి సమర్థత అద్భుతమైనకలయికను కలిగి ఉంది. తద్వారా దీనిని 'సీక్రెట్ ఆఫ్ ఫైన్ టేస్ట్'గా మారుస్తుందని కేతన్‌చౌదరి తెలిపారు.భారతీయ వంటకాల సంక్లిష్టమైన రుచులు,సుగంధ ద్రవ్యాల కలయిక ఖచ్చితత్వాన్ని కోరుతుందని ఆయన తెలిపారు.

## భారతదేశంలో హెచ్టెక్ హానర్ 905 జి ఆవిష్కరణ

విశాఖపట్నం, సెప్టెంబర్ 15, ప్రభాతవార్త

భారతదేశంలోనికి హెచ్టెక్ హానర్ 90 5.జీ ని ఆవిష్కరించింది ఏఐ (వ్లాగ్) మాస్టర్ 3840 హెచ్జెడ్ పిడబ్ల్యుఎం డిమ్మింగ్ టెక్నాలజీతో ఇండస్ట్రీ లీడింగ్ క్వాడ్‌కర్వ్డ్ ఫ్లోటింగ్ డిస్‌ప్లే ఫీచర్‌తో కూడిన అద్భుతమైన 200ఎంపీ ప్రధాన కెమెరాతో హానర్ 90జీ అద్భుతమైన హార్డ్‌వేర్ సాఫ్ట్‌వేర్ ను ఒకే పరికరంలో ప్యాక్ చేస్తుంది. ఈ సందర్భంగా సీఈవో హెచ్టెక్ మాధవ్ షేత్ మాట్లాడుతూ హెచ్టెక్ వద్ద భారతీయుల అత్యాధునిక సాంకేతికత స్వీయ ఆధారిత పర్యావరణ వ్యవస్థను కలిగి ఉన్న బలమైన మెలురాయిని గుర్తించడం సంతోషంగా ఉవన్నారు. బలమైన ఆర్ అండ్ డీ సామర్థ్యాలతో కూడిన డిస్‌ప్లే టెక్నాలజీ బ్యాటరీ టెక్ సాఫ్ట్‌వేర్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌లో ఆవిష్కరణలను తీసుకురావడానికి కృషి చేస్తుంది. ఈ సందర్భంగా అమెజాన్ ఇండియా వైర్‌లెస్ టీవీ డైరెక్టర్ రంజిత్‌బాబు మాట్లాడుతూ హెచ్టెక్ ద్వారా భారతదేశంలో హానర్ పునరాగమనాన్ని చూసి అమెజాన్ లో సంతోషిస్తున్నామని తెలిపారు. హానర్ టెక్ భారతదేశంలో ప్రముఖ స్మార్ట్‌ఫోన్ బ్రాండ్‌గా మారడానికిసహాయపడే అనేక స్మార్ట్‌ఫోన్‌లు శక్తివంతమైన పనితీరు సొగసైన డిజైన్ కెమెరా, సెట్‌తో హానర్ 90 పరిశ్రమలో తరంగాలను సృష్టిస్తుందని అనుకుంటున్నామన్నారు.

## పేదలకు చీరలు, విద్యార్థులకు పుస్తకాల పంపిణీ



ఆరిలోవ, సెప్టెంబర్ 15, ప్రభాతవార్త

విశాఖ పార్లమెంట్ సభ్యులు, తూర్పు నియోజకవర్గం ఎంవీవీ సత్యనారాయణ పుట్టిన రోజు సందర్భంగా స్థానిక 10వ వార్డులో అయ్యరక కార్పొరేషన్ డైరెక్టర్, వైసీపీ బీసీ విభాగం మాజీ అధ్యక్షులు కె.ఆర్. రామన్నపాత్రుడు ఆధ్వర్యంలో విద్యార్థులకు పుస్తకాలు, పేదలకు చీరలు పంపిణీ చేసే కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగాఎంవీవీ సత్యనారాయణ హాజరై ఆయన చేతులు మీదుగా 100 మందికిపైగా పేదలకు చీరలు, 400 మంది విద్యార్థులకు రాతపుస్తకాలు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి ఏడాది రామన్నపాత్రుడు ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు చేయడం ఎంతో సంతోషంగా ఉందని ఆనందం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఏపీ ఎడ్యుకేషనల డైరెక్టర్ పతివాడ వెంకటలక్ష్మి కనకరాజు,విశాఖ పార్లమెంట్ యువజన విభాగం ప్రధాన కార్యదర్శి బొండా శ్రీను, మహిళ విభాగం అధ్యక్షురాలు కృపాజ్యోతి తదితర ముఖ్యనాయకులు పాల్గొన్నారు.

## చంద్రబాబుతో మేము సైతం



ఆరిలోవ, సెప్టెంబర్ 15, ప్రభాతవార్త

దేశంలోనే అవినీతికి మారుపేరైన ఆంధ్రరాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డికి ప్రజలు బుద్ధి చెప్పే రోజులు అతిదగ్గరలోనే ఉందని టీడీపీ శ్రేణులు జోష్యం పలికారు. ఈ మేరకు శుక్రవారం స్థానిక 12వ వార్డు తోటగరువులో జరిగిన చంద్రబాబుతోమేము సైతం అనే రిలే నిరాహార దీక్షలు నిరసన కార్యక్రమంలో పెద్దఎత్తున పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. అనంతరం నిరసన సందర్భంగా సంతకాలు సేకరించి నిరసన తెలియజేశారు.

## సైకో పాలనకు అంతిమ ఘడియలు వచ్చాయి



**రిలే నిరాహార దీక్షలో ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు**

ఆరిలోవ, సెప్టెంబర్ 15, ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా తూర్పు నియోజకవర్గం శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణబాబు తూర్పులో స్థానిక 12వ వార్డు పరిధిలోగల తోటగరువులో రాష్ట్ర కార్యనిర్వహాక కార్యదర్శి ఒమ్మి సన్యాసిరావు ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జీలు,నల్ల దుస్తులు ధరించి రిలే నిరాహార దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సైకో పాలనకు అంతిమ ఘడియలు వచ్చాయని, సైకో పాలనతో రాష్ట్ర ప్రజలు విసిగెత్తిపోయరాని తెలిపారు. 40 ఏళ్ళ సుదీర్ఘ రాజకీయ చరిత్ర గలిగిన ఒక గొప్ప నాయకుడు చంద్రబాబును అన్యాయంగా అ క్రమ అరెస్టు చేయడాన్ని ఆంద్ర రాష్ట్రమేకాకుండా యావత్ భారతదేశం ముక్తకంఠంతో ఖండిస్తోందన్నారు. నీతికి నిజాయితీకి మారుపేరుగా చంద్రబాబు ముఖ్యమంత్రి హోదాలో 14ఏళ్ళు ఆంధ్రరాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో పరుగులు పెట్టించిన చంద్రబాబుపై తప్పుడు కేసులు బనాయించి అరెస్ట్ చేయడం జగన్మోహన్‌రెడ్డి అధికార దుర్వియోగానికి పైశాచకత్వానికి పరాకాష్టమని విమర్శించారు. రాబోయే ఎన్నికల్లో జగన్మోహన్‌రెడ్డిని గద్దెదించి గుణపాఠం చెప్పడానికి ప్రజలు ఎదురు చూస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యనిర్వహాక కార్యదర్శి ఒమ్మి సన్యాసిరావు, విశాఖ పార్లమెంట్ ఎస్సీ సెల్ అధ్యక్షులు బుడుమూరి గోవింద్, విశాఖ పార్లమెంట్ కమిటీ కార్యదర్శి ఏడువాక సన్యాసిరావు, 12వ వార్డు ఇంచార్జ ఒమ్మి అప్పలరాజు, గాడి సత్యం, మజ్జి రమణి, తురకపూడి బాలస్వామి, మగడ రాజరావు, నమ్మి గణేష్ తదితర ముఖ్యనాయకులు పాల్గొన్నారు.

## జేసీఐ విశాఖ వ్యాలీ ఆధ్వర్యంలో పలువురికి సన్మానం



విశాఖపట్నం, సెప్టెంబర్ 15, ప్రభాతవార్త

జేసీఐ విశాఖ వ్యాలీ ఆధ్వర్యంలో వెల్కంటూ గ్రేట్ డే వేడుకలు రామనగర్ లైన్స్ క్లబ్లో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిధిగా జేసీఐ ఇండియా జోనల్ ప్రెసిడెంట్ జిఎస్ఎన్ వర్మ వ్యాలీ ప్రెసిడెంట్ అమరేశ్ హాజరైయ్యారు ఈ సందర్భంగా జెసీఐ సభ్యులు నగరంలోని పలు విభాగాలకు చెందిన పది మంది సేవామూర్తులను ఘనంగా దుశాలువాతో సత్కరించారు అనంతరం మాట్లాడుతూ జేసీఐ విశాఖ వ్యాలీ చేసే సేవలు చాలా అద్భుతంగా ఉన్నాయి అన్నారు. యవకులు అంతా సమాజ సేవకి ముందుకి రావాలి అనిహార్యానీయమన్నారు. 10మంది యువ పారిశ్రామిక వేత్తలు సామాజిక సేవా తారలు మీడియా వ్యక్తులను సత్కరిస్తూ జెసిఐ వీక్ గ్రేట్ డే సెలబ్రేషన్‌లను ఘనంగా నిర్వహించారు.వీరితో పాటు జేసీఐ సభ్యులు కుటుంబ సభ్యులను గౌరవించుకున్నారు. ఈ కార్యక్రమంలో చేసి విశాఖ వ్యాలీ సెక్రటరీ ఇంద్రజ, పూర్వ అధ్యక్షులు పృధ్వి భరత్‌కుమార్ కెవి రావు తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబును అంతం చేయడానికి జగన్‌రెడ్డి కుట్రలు




**బుద్ధ నాగజగదీష్**

అనకాపల్లి, సెప్టెంబర్ 15, ప్రభాతవార్త

టీడీపీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు ను అంతమొందించడానికి జగన్‌రెడ్డి సిఐడి అధికారులు రాజమండ్రి జైల్లో జరుగుతున్న తంతాగాలు చూస్తుంటే అవుననే సమాధానం వస్తుందని నిన్న సిఐడి చీఫ్ సంజయ్ హైదరాబాద్ లో విలేకరుల సమావేశం నిర్వహించారు. రాజమండ్రి జైల్లో సూపరిండెంట్ సెలవుపై వెళ్లడం చూస్తుంటే జగన్‌రెడ్డి జైల్లో జగన్‌రెడ్డి ప్రభుత్వం కొత్త పధక రచన చేసిందని టీడీపీ అనకాపల్లి జిల్లా అధ్యక్షులు మాజీ శాసనమండలి సభ్యులు జగన్ పై విరుచుకుపడ్డారు. హైదరాబాదులో సిఐడి చీఫ్ సంజయ్‌విలేకరుల సమావేశం లో చంద్రబాబు అంతిమ లబ్దిదారులుడు అయనేనని చెప్పడానికి ప్రత్యక్ష ఆధారాలు లేవన్నారని విచారణ చేసిన తర్వాతే నిర్ధారించడం జరుగుతుందని అంతవరకు ఏమి చెప్పలేమని చెప్పిన సంజయ్ రాజకీయ పార్టీ నాయకుడు లాగ దరా ృప్తు జరుగుతున్న కేసు విషయంలో ప్రజలను తప్పుదోవ పట్టించడానికి ప్రభుత్వ అడ్వకేట్ జనరల్ పిన్నవోలు సుధాకర్ రెడి రకరకాల విన్యాసాలు చేస్తున్నారని అడ్వకేట్ జనరల్ హైకోర్టులో 200కేసులకు పైబడి కేసులు విషయంలో ప్రభుత్వం తరపున ఓడిపోయారని అనేక సందర్భాలు హైకోర్టు మొట్టికాయలు వేసిందని అటువంటిది సిబిఐ కోర్టులో మొట్టికాయలు వేసిందని అటువంటిది సిబిఐకోర్టులోనూ వాదన పరిగణనలోకి తీసుకుందని బాబు ముద్దాయిని చెప్పడం చూస్తుంటే నవ్వోస్తుందని జగన్‌రెడ్డి 43వేల కోట్లకు అవినీతికి పాల్పడ్డారని 11సిబిఐ కేసులు ఏడు ఈడీ కేసులతో ప్రాధమిక సాక్షాలు ఆధారంగా 16నెలలు జైలు శిక్ష అనుభవించిన వ్యక్తి ఇన్ని వేల కోట్లు దోచుకున్న జగన్‌రెడ్డి 14సంవత్సరాలు ముఖ్యమంత్రిగా పనిచేసినచంద్రబాబు 279కోట్లు అవినీతికి పాల్పడ్డారని చెప్పడం విడ్డూరంగా ఉందని హైకోర్టు సిఐడి చీఫ్ సంజయ్ కు విలేకరుల సమావేశాలు ఏర్పాటు చేయకూడదని స్పష్టంగా చెప్పినట్పటికి ప్రభుత్వంలో సకల శాఖ మంత్రిగా ఉన్న సజ్జల రామకృష్ణారెడ్డి ఆదేశాలతో ఇటువంటి కుయుక్తులు పొందుతున్నారని మండపడ్డారు. ఎన్ని అక్రమ కేసులు పెట్టిన పోరాటం చేస్తామని జగన్‌రెడ్డి ప్రభుత్వానికి సవాలు విసిరారు ఈకార్యక్రమంలో మల్ల శివన్నారాయణ అక్కిరెడ్డి రమణబాబు, కొట్ని రామకృష్ణ విల్లూరి రమణబాబు తదితరులు పాల్గొన్నారు.

## 20, 21న 28వ ఆసియా పసిఫిక్ ఫోరం వార్షిక సమావేశం



విశాఖపట్నం, సెప్టెంబర్ 15, ప్రభాతవార్త

జాతీయ మానవ హక్కుల కమిషన్ 28వ ఆసియా పసిఫిక్ ఫోరం వార్షిక సమావేశం, ద్వైవార్షిక సమావేశాన్ని ఈనెల 20, 21వ తేదీలలో నిర్వహించనున్నట్లు మానవ హక్కుల కౌన్సిల్ రాష్ట్ర కార్యదర్శి మంత్రి శ్యామ్‌ప్రసాద్ తెలిపారు హ్యూమన్ రైట్స్ కైన్సిల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో శ్యామ్ ప్రసాద్ మాట్లాడుతూ ఈసమావేశంలో ఆసియా పసిఫిక్ దేశాల పరస్పర ప్రయోజనాల సమస్యలతో పాటు మానవహక్కులు వ్యాపార వాణిజ్య సంబంధిత అంశాలను సదస్సులో చర్చిస్తారని చెప్పారు. సదస్సులో అంతర్జాతీయ మానవ హక్కులపై సార్వత్రిక ప్రకటన 30వ వార్షికోత్సవం సందర్భంగా పర్యావరణం వాతావరణ మార్పుపై చర్చిస్తుందని మంత్రి శ్యామ్ ప్రసాద్ అన్నారు. స్వచ్ఛంధ సంస్థలు ప్రభుత్వ ప్రతినిధులు విద్యావేత్తలు సైతం ఈ సదస్సులో పాల్గొంటున్నారని తెలిపారు. ప్రపంచ వ్యాప్తంగా పర్యావరణానికి తీవ్ర విఘాతంగా మారుతున్న వాతావరణం పెనుమార్పుల వల్ల మానవహక్కులు ప్రభావితమవుతున్నాయని వీటి పరిరక్షణకు వివిధ దేశాలలో చట్టపరమైన సంస్కరణలపై చర్చిస్తారని అన్నారు. వృద్ధులు అక్రమ రవాణా బాధితులు మానసిక అనారోగ్య నిరాశ్రయులవుతున్న లక్షలాది మంది పౌరుల హక్కుల పరిరక్షణ కోసం మానవ హక్కులను ప్రోత్సహించడం తదితర అంశాలు కూడా చర్చిస్తుందని పేర్కొన్నారు. ఏపీ తెలంగాణా రాష్ట్రాలలో పనిచేస్తున్న తమ స్వచ్ఛంద సంస్థను ఆహ్వానించారని శ్యామ్ ప్రసాద్ అన్నారు. మీడియా సమావేశంలో మానవ హక్కుల కౌన్సిల్ ప్రతినిధులు ఎస్ వి రమణ, వి ఎస్ ఎన్ మూర్తి అప్పలరాజు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్‌సెల్‌తో మెంటరింగ్ ప్రారంభం

జగదాంబ, సెప్టెంబర్ 15, ప్రభాతవార్త

నారాయణ ఇంజనీరింగ్ కాలేజి (నెల్లూరు,గడూరు) విద్యార్థులకోసం ఇంటర్‌సెల్‌తో మెంటరింగ్‌ప్రోగ్రామ్‌ను ప్రారంభించింది. కెరీర్ డెవలప్‌మెంట్‌లో నారాయణ ముందంజలో ఉంది. విద్యార్థుల ప్రయత్నాలను కొనసాగించడానికి ..ప్రపంచంలోని మొట్టమొదటిఎఐ,సాస్ (ఎస్ఎఎస్) ఆధారిత రీర్ మెంటరింగ్ ఫ్లాట్‌ఫారమ్ ఇంటర్‌సెల్‌తో భాగస్వామ్యంకలిగి ఉంది నెల్లూరు, గూడూరులోని కళాశాల్యంపస్‌లలోని విద్యార్థులు ప్రఖ్యాత కంపెనీలు, ఎంఎన్సీల నుంచి ఇండస్ట్రీ మెంటార్‌లను పొందగలరు. ప్రతి మెంటార్ ఒక టాప్‌కంపెనీలో సీనియర్ లీడర్, ఆయా రంగాల్లో నిపుణులై ఉంటారు. ప్రస్తుతం, మూడు వందలమంది విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొంటారు. నారాయణ ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు ఇండస్ట్రీ మెంటార్‌తో 1:1 వర్చువల్ లైవ్ మెంటరింగ్ సెషన్‌ను బుక్ చేసుకోవచ్చు. ఈ సందర్భంగా నారాయణ ఎడ్యుకేషనల్ సొసైటీ ప్రెసిడెంట్ పునీత్ కొతపా మాట్లాడుతూ నారాయణ ఇంజనీరింగ్ కాలేజ్ ఎపిలో విద్యార్థుల కోసం అకడమిక్, ప్రొఫెషనల్ ఎక్సలెన్స్‌ని సృష్టించడానికి కృషిచేస్తుందన్నారు. ఇంటర్‌సెల్ వ్యవస్థాపకుడు, సిఇఒ అరుణభ్‌వర్మ మాట్లాడుతూ నారాయణ ఇంజనీరింగ్ కాలేజ్‌తో భాగస్వామి అయినందుకు సంతోషిస్తున్నామన్నారు. మా మెంటరింగ్ ప్రోగ్రామ్ విద్యార్థుల కెరీర్ లక్ష్యాలను సాధించడంలో సహాయపడుతుందని పేర్కొన్నారు.

## ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి గ్రీవెన్స్ ఎంతో ఉపయోగం

**జిల్లా ఎస్పీ మురళీకృష్ణ**



అనకాపల్లి, సెప్టెంబర్ 15, ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వుల మేరకు రాష్ట్ర డిజిపి కె వి రాజేంద్రనాథ్రెడ్డి ఆదేశాల మేరకు జిల్లా ఎస్పీ కె వి మురళికృష్ణ తమ కార్యాలయం నందు జిల్లా పోలీసు సిబ్బందికి గ్రీవెన్స్ కార్యక్రమం నిర్వహించారు. జిల్లా పోలీసు సిబ్బంది శాఖ పరమైన తమ సమస్యలను నేరుగా ఎస్పీకి వినతులు ఇచ్చేందుకు ఈ గ్రీవెన్స్ కార్యక్రమం నిర్వహించారు. ఈరోజు జరిగిన గ్రీవెన్స్ కార్యక్రమంలో ముగ్గురు పోలీసు సిబ్బంది జిల్లా పోలీసు కార్యాలయం నందు హాజరు అయి వారి ఆనారోగ్య ఉద్యోగ వ్యక్తిగత సమస్యలను జిల్లా ఎస్పీ కి విన్నవించుకోగా ఎస్పీ వారి విన్నపములను పరిశీలించి సానుకూలంగా స్పందించి వారి నిజా నిజాలను బట్టి సమస్యలను పరిష్కారించవలసినదిగా అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

## డిస్నీ ప్లస్ హాట్ స్టార్‌తో ధమ్స్ అప్ ఫ్యాన్ పల్స్

అల్లిపురం, సెప్టెంబర్ 15, ప్రభాతవార్త

కోకా కోలా కంపెనీ నంచి భారతదేశపు స్వదేశీ పానీయాల బ్రాండ్ డిస్నీ ప్లస్ హాట్‌స్టార్తఓ కలిసి వినూత్నమైన లీనయమ్యే క్రికెట్ అనుభవాన్ని అందించే థరమ్స్ అప ఫ్యాన్‌పల్స్ ని ప్రారంభించడం పట్ల చాలా ఉత్సాహంగా ఉంది ధమ్స్ అప్ ఫ్యాన్ పల్స్ క్రికెట్ పట్ల గల నిబద్ధత కొత్త శకాన్ని పరిచయం చేస్తుంది. నిపుణుల అంతర్దృష్టులతో అసమానమైన అభిమానులు భాగస్వామ్యంతో ప్రతి స్వరాన్ని విస్తరింపచేస్తు ఉద్వేగభరితమైన చర్చలను ప్రోత్సహిస్తుంది . ధమ్స్ అప్ యొక్క నిజమైన స్ఫూర్తితో ప్రతి ధ్వనిస్తూ క్రికెట్ కంటెంట్ లాండ స్కేప్‌ని మార్చేందుకు ప్రయత్నం సెట్ చేయబడింది. ఒక శక్తి వంతమైన ప్రశ్న వేయడానికి ఇది ఒక శక్తివంతమైన ప్రదేశం సౌరవ్ గుంగూలీ, యువరాజ్ సింగ్ వంటి అగ్రశేణి నిపుణులతో కూడిన ఈ సిరీస్ వాయిస్ ఆఫ్ క్రికెట్ హర్షభోగ్లే ద్వారా హోస్ట్ చేయబడింది.


**బ్యాంక్ ఆఫ్ బరోడా** (Bank of Baroda)

మహారాణిపేట బ్రాంచ్, విశాఖపట్నం-530 002

**స్వాధీనతా ప్రకటన** (స్థిరాస్తి కొరకు)

(APPENDIX IV సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002 యొక్క రూల్ 8(1) ప్రకారం)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ప్రకారము **బ్యాంక్ ఆఫ్ బరోడా, మహారాణిపేట బ్రాంచ్** యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002 నందలి సెక్షన్ 13(12)కు అనుబంధమైన రూలు 9 ప్రకారము సంక్రమించిన అధికారములతో **ఋణగ్రహీత: మెస్సర్స్ ప్రవీణ్ పైప్‌లైన్ కన్‌స్ట్రక్షన్స్, ప్రాతినిధ్యం వహిస్తున్నది శ్రీ మర్రి కేశవరావు (ప్రొప్రయిటర్),** 50-79-9, గణేష్ నగర్, సీతమ్మపేట, వార్డు నెం.16, విశాఖపట్నం - 530016 వారు చెల్లించవలసిన బకాయి మొత్తం **తేది.10.04.2023 నాటికి ఓవర్ డ్రాఫ్ట్ నకు రూ.65,55,000/-** (అక్షరాల అరవై ఐదు లక్షల యాభై ఐదు వేల రూపాయలు మాత్రమే) మరియు **తేది.10.04.2023 నాటికి టెర్మ్‌లోన్ నకు రూ.8,06,666.76 పై** (అక్షరాల ఎనిమిది లక్షల ఆరు వేల ఆరు వందల అరవై ఆరు రూపాయల డెబ్బై ఆరు పైసలు మాత్రమే) + ఇతర ఛార్జీలు మొ॥నవి, నోటీసు తేది నుండి 60 రోజులలోగా చెల్లించవలసినదిగా **తేది.13-04-2023న డిమాండ్ నోటీసు** జారీ చేయబడినది.

ఋణగ్రహీత/హామీదారు/తనఖాదారు బకాయి సొమ్మును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఈ దిగువ సంతకందారు సదరు చట్టములోని సెక్షన్ 13(4)కు అనుబంధమైన సదరు సెక్యూరిటీ ఇంటరెస్ట్ రూల్సు 2002 నందలి రూలు 9 ప్రకారము **తేది.15-09-2023న** దిగువ పేర్కొన్న ఆస్తి **స్వాధీనత** తీసుకోవడమైనదని ప్రత్యేకంగా ఋణగ్రహీత/హామీదారు/తనఖాదారు మరియు సాధారణ ప్రజానీకమునకు తెలియజేయడమైనది.

ఈ ఆస్తి విషయమై ఎవరు ఎటువంటి లావాదేవిలు జరుపరాదని, ఎటువంటి లావాదేవీలైనా బకాయి మొత్తం **తేది.10.04.2023 నాటికి రూ.73,61,666.76 పై** (అక్షరాల డెబ్బై మూడు లక్షల అరవై ఒక్క వేల ఆరు వందల అరవై ఆరు రూపాయల డెబ్బై ఆరు పైసలు మాత్రమే) మరియు **తేది.11.04.2023** నుండి వడ్డీ + ఛార్జీలు మొ॥నవి, **బ్యాంక్ ఆఫ్ బరోడా** వారి యొక్క ఛార్జీకి లోబడి వుండునని ప్రత్యేకించి ఋణగ్రహీత/హామీదారు/తనఖాదారు మరియు సాధారణ ప్రజానీకానికి హెచ్చరించడమైనది.

సదరు చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8) నిబంధనల ప్రకారం ఋణగ్రహీత/హామీదారు/తనఖాదారు తమ తనఖా ఆస్తులను విడిపించుకోవడానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించడమునకై శ్రద్ధ వహించవలెను.

**ఆస్తి వివరములు**

పెద గంట్యాడ సబ్ రిజిస్ట్రార్ ఆఫీస్, విశాఖపట్నం గ్రేటర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి, పెద గంట్యాడ గ్రామం, సర్వే నెం.64/11బి లోని 198 చ॥గ॥లు లేదా 165.55 చ॥మీ॥ల విస్తీర్ణంలో 900 చ॥అ॥ల ప్లింత్ ఏరియాతో, కరెంట్ మీటర్ నెం.596, అసెస్‌మెంట్ నెం.1088034923, డి.నెం.14-21-79తో గల ఆర్‌సిసి స్లాబ్‌డ్ ఇంటి యావత్తు ఆస్తి. **హద్దులు: తూర్పు** : సంగర అచ్చియమ్మ గారికి చెందిన ఇల్లు, **దక్షిణం** : సమ్మి ఈశ్వరరావు గారికి చెందిన ఆస్తి, **పడమర:** మర్రి జనార్ధన రావు గారికి చెందిన ఆస్తి, **ఉత్తరం** : రోడ్డు.

**తేది: 15-09-2023** **ప్రదేశం: విశాఖపట్నం**

**సం/- చీఫ్ మేనేజర్ /అధీకృత అధికారి బ్యాంక్ ఆఫ్ బరోడా**



**SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**

రిటైల్ అస్సెట్స్ సెంట్రల్ ప్రాసెసింగ్ సెంటర్ - కూకట్‌పల్లి (18915), 2వ ఫ్లోర్, కెకెఆర్ అరిగే కాంప్లెక్స్, కూకట్‌పల్లి, హైదరాబాద్ - 500072.

**స్వాధీనత ప్రకటన** (రూల్-8(1) ప్రకారం) (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (నెం.3 ఆఫ్ 2002) ప్రకారము **స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, రిటైల్ అస్సెట్స్ సెంట్రల్ ప్రాసెసింగ్ సెంటర్ - కూకట్‌పల్లి (18915), 2వ ఫ్లోర్, కెకెఆర్ అరిగే కాంప్లెక్స్, కూకట్‌పల్లి, హైదరాబాద్ - 500072.** యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002 నందలి సెక్షన్13(12)కు అనుబంధమైన రూలు 3 ప్రకారము సంక్రమించిన అధికారములతో **ఋణగ్రహీతలు: 1. శ్రీ బోరా స్వామి నాయుడు,** తండ్రి : శ్రీ బి. చిన వెంకట రమణ, **2. శ్రీమతి బోరా అమ్ములు,** భర్త : శ్రీ బి. స్వామి నాయుడు, ఇ.నెం.8-43/8/యు/17/1/బి/1, బాలాజీ హిల్స్, రోడ్ నెం.8, వీధి నెం.2, అయ్యప్ప స్వామి గుడి దగ్గర, బోడుప్పల్, హైదరాబాద్ - 500039. **ఆఫీస్ చిరునామా: 1. శ్రీ బోరా స్వామి నాయుడు,** తండ్రి : శ్రీ బి. చిన వెంకట రమణ, **2. శ్రీమతి బోరా అమ్ములు,** భర్త : శ్రీ బి. స్వామి నాయుడు, **మెస్సర్స్ బోరా స్వామి నాయుడు అసోసియేట్స్,** జి-1, శ్రీనివాస కాలనీ, అయ్యప్ప స్వామి గుడి దగ్గర, బోడుప్పల్, హైదరాబాద్ - 500039. **ఆస్తి చిరునామా: 1. శ్రీ బోరా స్వామి నాయుడు,** తండ్రి : శ్రీ బి. చిన వెంకట రమణ, **2. శ్రీమతి బోరా అమ్ములు,** భర్త : శ్రీ బి. స్వామి నాయుడు, డి.నెం.27-సి-77, ఫ్లాట్ నెం.సి-77, ఆర్‌టిసి కాలనీ, మధురవాడ, జివిఎంసి విశాఖపట్నం, విశాఖపట్నం - 530048. **(హోమ్ బ్రాంచ్: ఎస్ఆర్ఐ కూకట్‌పల్లి బ్రాంచ్ (16783) & అకౌంట్ నెం.లు: టిఎల్ (హెచ్ఎల్) - 38991929714, హోమ్ టాప్ అప్ -40282263196, సురక్ష - 39171709193)** వారు **తేది.20-06-2023** నాటికి **రూ.53,73,805/-** (అక్షరాల యాభై మూడు లక్షల డెబ్బై మూడు వేల ఎనిమిది వందల ఐదు రూపాయలు మాత్రమే) + **తేది.21-06-2023** నుండి భవిష్య వడ్డీ, వ్యయాలు, ఛార్జీలు మరియు ఇతర ఖర్చులతో కలిపి నోటీసు తేది నుండి 60 రోజులలోగా చెల్లించవలసినదిగా **తేది.20-06-2023న డిమాండ్ నోటీసు** జారీ చేయబడినది.

ఋణగ్రహీతలు సదరు బకాయి సొమ్మును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఈ దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌పోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (4)కు అనుబంధమైన రూల్స్ నందలి రూలు 8 ప్రకారము దిగువ పేర్కొన్న ఆస్తిని **తేది.11-09-2023న స్వాధీనత** తీసుకోవడమైనదని ఋణగ్రహీతలకు ప్రత్యేకంగా మరియు సాధారణ ప్రజానీకమునకు ఇందుమూలముగా తెలియజేయడమైనది.

ఈ ఆస్తి విషయమై ఎవరు ఎటువంటి లావాదేవీలు జరుపరాదని, ఎటువంటి లావాదేవీలైనా **తేది.11-09-2023** నాటికి **రూ.53,16,977/-** (అక్షరాల యాభై మూడు లక్షల పదహారు వేల తొమ్మిది వందల డెబ్బై ఏడు రూపాయలు మాత్రమే) + **తేది.12.09.2023** నుండి భవిష్య వడ్డీ, కాస్ట్స్ మరియు ఇతర ఖర్చులు **స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, రిటైల్ అస్సెట్స్ సెంట్రల్ ప్రాసెసింగ్ సెంటర్ - కూకట్‌పల్లి (18915), 2వ ఫ్లోర్, కెకెఆర్ అరిగే కాంప్లెక్స్, కూకట్‌పల్లి, హైదరాబాద్ - 500072.** వారి ఛార్జీకి లోబడి వుండునని ప్రత్యేకించి ఋణగ్రహీత/హామీదారు మరియు సాధారణ ప్రజానీకానికి హెచ్చరించడమైనది. తదుపరి మీరు ఏమైన చెల్లించినచో తీసివేయబడును. చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8) నిబంధనల ప్రకారం ఋణగ్రహీతలు తమ తనఖా ఆస్తులను విడిపించుకోవడానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించడమునకై శ్రద్ధ వహించవలెను.

**స్థిరాస్తి వివరములు**

విశాఖపట్నం జిల్లా, మధురవాడ సబ్ రిజిస్ట్రేషన్ డిస్ట్రిక్ట్, గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ ఏరియా పరిధి, మధురవాడ గ్రామ సర్వే నెం.142/3 & 142/4 పార్ట్, వుడా ఆమోదం పొందిన లే అవుట్ ఎల్.పి.నెం.12/1994లో గల ఫ్లాట్ నెం.సి-77 లోని 111 చ॥గ॥లు లేదా 92.811 చ॥మీ॥ల స్థల విస్తీర్ణంలో క్రింది అంతస్తు నందు 800 చ॥అ॥ల ప్లింత్ ఏరియా మరియు మొదటి అంతస్తు నందు 800 చ॥అ॥ల ప్లింత్ ఏరియా కలిగిన, డోర్ నెం.27-సి/77, పాత మున్సిపల్ అసెస్మెంట్ నెం.100018/74398, కొత్త మున్సిపల్ అసెస్మెంట్ నెం.1086053235, ఎలక్ట్రికల్ సర్వీస్ కనెక్షన్ నెం.116515M016000717 లతో గల ఆర్‌సిసి స్లాబ్‌డ్ ఇంటి యావత్తు ఆస్తి మధురవాడ ఎస్ఆర్ఓ లో తేది.07.01.2020న రిజిష్టరు కాబడిన రిజిష్టరు సేల్ డీడ్ నెం.159/2020, తేది.07.01.2020 ప్రకారం 1. శ్రీ బోరా స్వామి నాయుడు, తండ్రి : శ్రీ బి. చిన వెంకట రమణ & 2. శ్రీమతి బోరా అమ్ములు, భర్త : శ్రీ బి. స్వామి నాయుడు గార్ల పేరున కలదు. **హద్దులు : తూర్పు** : 33 అ॥ల వెడల్పు రోడ్డు, **దక్షిణం** : ఫ్లాట్ నెం. సి-76, **పడమర** : ఫ్లాట్ నెం.లు ఎ-5 మరియు ఫ్లాట్ నెం.ఎ-4 యొక్క భాగం, **ఉత్తరం** : ఫ్లాట్ నెం.సి-78. **కొలతలు : తూర్పు వైపు** : 25 అ॥లు లేదా 7.62 మీ॥లు, **దక్షిణం వైపు** : 40 అ॥లు లేదా 12.19 మీ॥లు, **పడమర వైపు** : 25 అ॥లు లేదా 7.62 మీ॥లు, **ఉత్తరం వైపు** : 40 అ॥లు లేదా 12.19 మీ॥లు.,

**తేది : 11-09-2023** **ప్రదేశం : హైదరాబాద్**

**సం/- అధీకృత అధికారి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**



**SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**

మెయిన్ బ్రాంచ్, విశాఖపట్నం, ఫోన్: 9581533116

**బంగారు నగల వేలము ప్రకటన**

ఈ దిగువన ఉదహరించిన వ్యక్తులు బంగారు నగల హామీపై బ్యాంకు నందు అప్పు తీసుకుని బ్యాంకు నిబంధనల ప్రకారం అప్పు తీర్చనందున వారి బకాయి చెల్లించి వారి యొక్క నగలు విడిపించుకోవలసిందిగా కోరుచూ రిజిష్టర్ నోటీసు ద్వారా తెలియజేసినప్పటికీని వారు ప్రతిస్పందించనందున వారు బ్యాంకునకు తాకట్టు పెట్టిన బంగారు నగలు **తేది.20-09-2023 అనగా బుధవారం మధ్యాహ్నం గం.2-00 నుండి సాయంత్రం గం.4-00ల వరకు** బ్యాంకు నందు బహిరంగ వేలము ద్వారా విక్రయించుటకు నిర్ణయించడమైనది.

వేలములో పాల్గొనదలచిన వారు **రూ.5000/- (అక్షరాల ఐదు వేల రూపాయలు)** ధరావత్తు సొమ్మును **"స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా", మెయిన్ బ్రాంచి, విశాఖపట్నం** పేరున డిడి/బ్యాంకర్స్ చెక్ ద్వారా బ్యాంకు పనిచేయు వేళలలో జమచేసి వేలములో పాల్గొనవలెను. వేలములో వస్తువులు పాడుకొనిన వారు మిగతా సొమ్మును **అదే రోజు సాయంత్రం గం.4-00 లోపు** బ్యాంకు నందు చెల్లించి వస్తువులను పొందవచ్చును. అట్లు చెల్లించని ఎడల పాటదారులు తమ యొక్క ధరావత్తు సొమ్మును కోల్పోవుదురు. ఆసక్తి కలిగిన వ్యక్తులు సదరు బహిరంగ వేలములో బంగారు నగలు కొనుగోలు చేయవచ్చును. వేలమునకు సంబంధించిన వివరములు ఇతర విషయములు బ్యాంకు పనిచేయు వేళల యందు బ్యాంకు యొక్క కార్యనిర్వహణాధికారి వారిని సంప్రదించగలరు.

ఎట్టి కారణములు చూపకుండా వేలము తేదీలలో మార్పులు చేయుటగాని, రద్దు చేయుటకు గాని, వేలం ఆఫర్ తిరస్కరించుటకు గాని బ్యాంకునకు సర్వహక్కులు కలిగియున్నవి.

| క్ర. సం | ఖాతా నెం. | ఋణగ్రస్తుని పేరు | నెట్ బరువు గ్రా.లలో |
| --- | --- | --- | --- |
| 1 | 40880338640 | ఐతం ప్రభాకర్, డి.నెం.12-1-21, ప్రకాశరావుపేట, మహారాణిపేట, విశాఖపట్నం | 34.00 గ్రా |

**తేది: 15-09-2023, ప్రదేశం: విశాఖపట్నం** **సం/- బ్రాంచ్ మేనేజర్,స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**

## వినాయక చవితి పండుగ సందర్భంగా పందిళ్ళు

### మండపాలు ఏర్పాటు చేసుకోదలచిన వారు అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలి

### -అనకాపల్లి జిల్లా నర్సీపట్నం ఆడిషన్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్

నర్సీపట్నం, సెప్టెంబర్ 15, ప్రభాతవార్త

వినాయక చవితి పండుగ సందర్భంగా పందిళ్ళు మండపాలు ఏర్పాటు చేసి వినాయక విగ్రహాలు ప్రతిష్టించి ఉత్సవాలు నిర్వహించదలచిన వారు తప్పని సరిగా ముందస్తు పోలీసు అనుమతి పొంది ఈ క్రింద తెలిపిన నియమ నిబంధనలను తప్పనిసరిగా పాటించి ప్రశాంత వాతావరణంలో పండగ జరుపుకోవాలని ప్రజలకు సూచన. వినాయక విగ్రహ ప్రతిష్ట పందిళ్ళు మండపాలు ఏర్పాటు చేసుకోవడానికి సంబంధిత పోలీస్ స్టేషన్ ఎస్.హెచ్.ఓ అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలి. వినాయక విగ్రహ ప్రతిష్ట పందిళ్ళు మండపాలు ఏర్పాటు చేసుకోవడానికి 5 లేదా అంతకంటే ఎక్కువ మంది కమిటీగా ఏర్పడి వారి వివరాలు సంబంధిత పోలీస్ స్టేషన్ లలో తెలిపి, వారి గుర్తింపు కార్డు, సకలు కాపీలు పోలీస్ వారికి చూపించి అనుమతి పొందవలెను.ప్రైవేట్ లేదా పంచాయతీ, మున్సిపాలిటీకి సంబంధించిన స్థలాలలో వినాయక విగ్రహాన్ని ఏర్పాటు చేయదలచిన వారు ముందుగా సదరు ప్రవేటు స్థలమైతే స్థల యజమాని అనుమతి, ప్రభుత్వ స్థలమైతే ఏంటాయతీ లేదా మున్సిపాలిటీ వారి అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలి వారితోపాటు చుట్టుపక్కల నివసించే వారి సమ్మతి కుడా అవసరం.ఫైర్ విద్యుత్ శాఖల అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలి వారు సూచించిన నియమ నిబంధనలకు అనుగుణంగా వినాయక చవితి పందిళ్ళు మండపాలు వద్ద ఇసుక, నీళ్ళను ఏర్పాటు చేసుకుని తగిన ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలి. మండపాలలో దీపారాధనల వలన అగ్ని ప్రమాదాలు జరుగకుండా జాగ్రతలు తీసుకోవాలి విద్యుత్ వైర్లను మరియు ప్రకాశవంతమైన లైట్ల వినియోగంలో జాగ్రతలు వహించాలి. ఎలక్ట్రిక్ షార్ట్ సర్క్యూట్ జరుగకుండా వైరింగ్ జాగ్రత్తగా చేయించుకోవాలి. విగ్రహాల ఎత్తు, బరువు, ఉత్సవం నిర్వహించే రోజుల సంఖ్య, నిమజ్జనం చేసే తేదీ, సమయం, సమజ్జన మార్గం మరియు విగ్రహ నిమజ్జనానికి ఉపయోగించే వాహన వివరాలను విధిగా తెలియజేయాలి. వాహనం నడిపే వ్యక్తి విధిగా డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలి.. పందిళ్ళు మండపాలు వద్ద శబ్దకాలుష్య క్రమబద్దీకరణ మరియు నియంత్రణ నింబంధనలు- 2000 ప్రకారం రెసిడెన్సియల్ ఏరియా నందు పగలు 55, రాత్రి 45 డెసిబల్స్‌కు మించకుండా ఉండే విధంగా స్పీకర్లను ఉపయోగించాలి. ఉదయం 6 గంటల నుండి రాత్రి 10గం.ల వరకు మాత్రమే ఉపయోగించాలి. భద్రత కొరకు రాత్రి సమయాల్లో మండపాల వద్ద విధిగా ఆర్గనైజింగ్ కమిటీ వారి ప్రతినిధులు కాపలా ఉండవలెను. ఎవరికి వారు తగు భద్రతా ఏర్పాట్లు చేసుకొనవలెను. రాత్రి సమయాలలో సందళ్ళు, మండపాలలో డబ్బులు, బంగారం లాంటి విలువైన వస్తువులు ఉంచరాదు. మండపం వద్ద నిర్వాహకులు సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలి. వినాయక పందిళ్ళు గాని, విగ్రహం పెట్టి ప్రదేశం గాని రోడ్డుపైన ఉండరాదు. బ్యానర్లు కానీ, ఫ్లెక్సీలు-గాని రోడ్డుపైన రాకపోకలకు ఆటంకంగా ఉండకూడదు వినాయక పందిళ్ళ వలన ఎటువంటి ట్రాఫిక్ అంతరాయం కలిగించరాదు. ఊరేగింపు సమయంలో ఇతర కులాలు, మతాలకు వ్యతిరేకంగా నినాదాలు చేయరాదు. విగ్రహ నిమజ్జన ఊరేగింపు సమయంలో గులాలు, రంగులు చల్లడం, లౌడ్ స్పీకర్లు ఉపయోగించడం, మందుగుండు సామాగ్రిని పేల్చడం చేయరాదు. ఊరేగింపు సమయంలో పోలీస్ వారి అనుమతి లేకుండా వేషధారణలు, ఎక్కువ శబ్దం వచ్చే వాయిద్యాలు అనగా డి.జె. మొదలుగునవి ఉపయోగించరాదు. సందళ్ళ వద్ద, సమజ్జనం ఊరేగింపు సమయాలలో అనుచిత ప్రదర్శనలు, అసభ్య నాట్య ప్రదర్శనలు జరుగకుండా, మద్యం లేదా మత్తు పదార్థాలను సేవించిన వారు లేకుండా ఉండే విధంగా ఉత్సవ నిర్వాహకులు బాధ్యత వహించాలి. ఈ నిబంధనలను అతిక్రమిస్తే సంబంధిం నిర్వహకులపై చట్టపరమైన చర్యలు తీసుకోబడును. నిమజ్జన ఊరేగింపుకు అనుమతించిన సమయం, నిమజ్జనంకు కేటాయించిన ప్రదేశం, ఊరేగింపునకు కేటాయించిన మార్గము లాంటి నిబంధనలు ఖచ్చితంగా పాటించవలెను. నిమజ్జనానికి వెళ్లేటప్పుడు చిన్న పిల్లలను తీసుకెళ్లకూడదని గణేష్ ఉత్సవ కమిటీ నిర్వాహకులకు పోలీసు వారి విజ్ఞప్తి.ఊరేగింపు సమయంలో చాపిక్ ఇబ్బంది కలుగకుండా రద్దీని నివారించేందుకు మరియు భద్రత కొరకు తగినంత మంది వాలంటీర్లను ఉత్సవ నిర్వాహకులు ఏర్పాటు చేసుకోవాలి. ఈ సమయంలో మందు గుండు సామాగ్రిని ఉపయోగించరాదు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరిగినా అర్జీదారుడు మరియు కార్యనిర్వాహకులే బాధ్యత వహించవలసి ఉంటుంది. పండుగ రోజు నుండి నిమజ్జనం వరకు జరిగి పూజలు, వేడుకల సందర్భాలలో ఎటువంటి అవాంచనీయ సంఘటనలు తలెత్తకుండా శాంతియుత వాతావరణంలో ప్రశాంతంగా ప్రజలందరూ. వినాయక చవితి పండుగను జరుపుకోవాలని ఉద్దేశంతో ముందస్తు చర్యలలో భాగంగా పై నియమ నిబంధనలు సూచించామని వాటిని వినాయక విగ్రహాన్ని ఏర్పాటు చేసే నిర్వాహకులు లేదా కమిటీ -సభ్యులు తప్పనిసరిగా పాటించాలని ఏదైనా అవాంఛనీయ సంఘటనలు తలెత్తితే పూర్తి బాధ్యత నిర్వాహకులు లేదా కమిటీ సభ్యులపైన ఉంటుందని, కావున వినాయక విగ్రహం ఏర్పాటు చేసిన నిర్వాహకులే తగిన భద్రతా ఏర్పాట్లు చూసుకోవాలని ఏదైనా అవాంఛనీయ సంఘటన జరిగే అవకాశం ఉంటే ముందుగానే సంబంధిత పోలీస్ అధికారులకు ఆడిషన్ సూపరింటిండెంట్ ఆఫ్ పోలీస్, నర్సీపట్నం సెట్-డివిజన్ తెలిపారు.

## వైఎస్సార్ ఆసరా కార్యక్రమం

యలమంచిలి, సెప్టెంబర్ 15, ప్రభాతవార్త



యలమంచిలి మున్సిపల్ కార్యాలయంలో శుక్రవారం వైఎస్సార్ ఆసరా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే యువి రమణమూర్తి రాజు మున్సిపల్ చైర్పర్సన్ రమాకుమారి డిసిసిబి మాజీ చైర్మన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యువి రమణ మూర్తి రాజు మాట్లాడుతూ సంక్షేమ పథకాలు పేద ప్రజలకు అందించడంలో దేశంలో ఎవరు అందని వారికి కూడా సారించేసి సంక్షేమ పథకాలు ఇచ్చే ప్రభుత్వం ఒక్క వైఎస్సార్ ప్రభుత్వమే ఒకటేనని ఎమ్మెల్యే అన్నారు. గతంలో వైఎస్సార్ ఆసరాలో నిలిచిపోయిన 17 గ్రూపులకు రూ.69 లక్షల 95 చెక్కులను ఆయా గ్రూపులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కొండలరావు పట్టణ పార్టీ అధ్యక్షులు బొద్దు ఎర్రయ్య దొర, కౌన్సిలర్లు రాపేటి సంతోష్ దూది నరసింహమూర్తి కో-ఆపరేటివ్ బ్యాంక్ అధ్యక్షులు కొండబాబు వైసిపి నాయకులు దాసరి కుమార్ పిల్ల గ్రినాథ్ గంధం శివ డిఈ వీరయ్య టిపిఓ శ్రీలక్ష్మి మేనేజర్ ప్రభాకర్ మెప్మా ఏపీఎం పద్మావతి మెప్మా సిబ్బంది సచివాలయ సిబ్బంది నాయకులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛతాహి సేవ కార్యక్రమం



యలమంచిలి, సెప్టెంబర్ 15, ప్రభాతవార్త

కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛతాహి సేవ అనే పక్షోత్సవం గురజాడ ప్రభుత్వ కళాశాలలో శుక్రవారం ప్రారంభించారు. కేంద్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన స్వచ్ఛతాహి సేవ అనే పక్షోత్సవం గురజాడ ప్రభుత్వ కళాశాలలో ప్రారంభించారు. సెప్టెంబర్ 15 నుండి అక్టోబర్ రెండవ తేదీ వరకు కొనసాగించబడు ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం అన్ని పరిసరాలు పరిశుభ్రంగా ఉంచడం పరిశుభ్రత సేవా అనే నినాదంతో దీనిని కొనసాగించడం జరుగుతుందని ప్రతి పౌరుడు కనీసం వారంలో రెండు గంటలైనా సేవా కార్యక్రమాల్లో పాల్గొనేలా ప్రేరణ కలిగించాలని, ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు అందరూ ప్రభుత్వ కళాశాల ప్రాంగణాన్ని పరిశుభ్రం చేయడం జరిగింది. డా.పి.చంద్రశేఖర్ వైస్ ప్రిన్సిపాల్ రేఖ రామారావు ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ చిట్టిబాబు అధ్యాపక అధ్యాపకేతర బృందం పాల్గొన్నారు.

## మండల స్థాయి క్రీడా పోటీలకు జట్ల ఎంపిక

యలమంచిలి, సెప్టెంబర్ 15, ప్రభాతవార్త



యలమంచిలి పట్టణంలో కొత్తపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో రెండు రోజుల నుంచి జరుగుతున్న నేషనల్ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో మండల స్థాయి క్రీడా పోటీలలో బాలిక ఆటల పోటీల్లో మండలంలోని పది పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు. కొత్తపేట పాఠశాలలో నియోజకవర్గస్థాయిలో తలపడే మండల స్థాయి జట్లును ఎంపిక చేశారు. ఈ కార్యక్రమంలో పి.డీలు షబ్బీర్ సురేష్ శారద సూర్యప్రభ రాజు వంశీ మూర్తి పర్యవేక్షణ జరిపారని కో-ఆర్డినేటర్ వెంకట్రావు తెలియజేశారు.

## మూడో రోజుకు చేరిన టిడిపి చంద్రన్న నీవెంటే మేము రిలే నిరాహార దీక్షలు..



యలమంచిలి, సెప్టెంబర్ 15, ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడును జైలు నుండి విడుదల చేసే వరకు మా పోరాటం ఆగదని యలమంచిలి నియోజకవర్గ ఇన్చార్జ్ నాగేశ్వరరావు అన్నారు ఎలమంచిలి తెలుగుదేశం పార్టీ కార్యాలయం దగ్గర మూడోరోజు నిర్వహించిన రిలే నిరాహార దీక్షలో పాల్గొన్న ప్రజలు మాట్లాడుతూ సరైన ఆధారాలు లేకుండా అక్రమంగా జైల్లో పెట్టారంటే జగన్మోహన్ రెడ్డికి వాటం భయం పట్టుకుందని ప్రజలకు అర్థం అయిపోయిందని మా అధినాయకుడు ఎన్ని ఇబ్బందులు పెట్టినా ప్రజలు తెలుగుదేశం పార్టీకే ఓటు వేయడానికి సిద్ధంగా ఉన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ పార్లమెంట్ సభ్యులు కప్పల చలపతిరావు మాట్లాడుతూ ఆవేశపూరిత ఆలోచనలు నాయకత్వానికి పనికిరావని ఇవి వెనక్కి తీసుకోకపోతే మరింత నష్టపోయే పరిస్థితి ఉంటుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి ధూళి రంగనాయకులు పార్లమెంట్ పార్టీ సభ్యులు కొలుకులూరి విజయబాబు పట్టణ పార్టీ అధ్యక్షులు నానాజీ కార్యదర్శి ఆర్బర్ రమణబాబు మండల పార్టీ అధ్యక్షులు దింబాబు రాజు సర్పంచ్ సన్యాసినాయుడు కౌన్సిలర్ రామకృష్ణ టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మాజీ సీఎం నిర్దోషిగా బయటకు రావాలని ప్రార్థనలు

యలమంచిలి, సెప్టెంబర్ 15, ప్రభాతవార్త

యలమంచిలి పట్టణంలో తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టు నుండి నిర్దోషిగా బయటకు రావాలని స్థానిక మసీదులో శుక్రవారం ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మాజీ ఎంపీ పప్పల చలపతిరావు యలమంచిలి నియోజకవర్గ నాగేశ్వరరావు రాష్ట్ర కార్యదర్శి దులిప్ రంగనాయకులు యలమంచిలి పట్టణ పార్టీ అధ్యక్షుడు నానాజీ మనోహర్ మండల పార్టీ అధ్యక్షులు దొడ్డి శ్రీను తెలుగుదేశం జిల్లా ఉపాధ్యక్షుడు కొలుకులూరి విజయబాబు పట్టణ కార్యదర్శి రమణబాబు కౌన్సిలర్ రామ కన్నా సాహెబ్ సాగర్ హుస్సేన్ షేక్ శ్రీను కర్రం రవి కుమార్ ముస్లిం పెద్దలు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## భారీ వర్షాలకు నేలకూలిన గిరిజన మహిళ ఇల్లు

పెదబయలు సెప్టెంబర్ 15 ప్రభాతవార్త



మండలంలో మూడురోజుల పాటు కురిసిన భారీ వర్షాలకు ఆదివాసీ గిరిజన మహిళా ఇల్లు నేలకూడంతో బాధితురాలు సాగెని పార్వతమ్మ దిక్కుతోచని స్థితిలో ఆందోళన చెందుతుంది. మండల బహుజన సమాజ పార్టీ అధ్యక్షులు పంగి తోదుబాబు శుక్రవారం విలేకరులకు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మూడురోజులు ఏకధాటిగా కురిసిన భారీ వర్షానికి కించురు పంచాయితీకి కించురు గ్రామంలో స్థిర నివాసి అయినా కించురు పార్వతమ్మ భర్త పడన్నాలు నివాసం ఉంటున్నారు. మాటి ఇల్లు నేలకులడంతో దిక్కుతోచని స్థితి ఉన్నారని ప్రభుత్వం ఆదుకోవాలని సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసినా కనీసం స్పందించలేదని ఆవేదన వ్యక్తపరిచారు. ఆపదలో ఉన్న కుటుంబాని ఆదుకోండని మొరపెట్టుకొన్నారు. స్థానిక అధికారులు చీమ కూటినట్లు కూడ లేదని అల్లూరి జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేయనునట్లు బాధితులకు తలడచుకోవాడినికి తినడనికి తిండి గింజలు తక్షణ సహాయం అందించే చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు బి.బాలరాజు బి.రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## జగనన్నకు చెబుదాం అనే కార్యక్రమం

పెదబయలు, సెప్టెంబర్ 15, ప్రభాతవార్త



అల్లూరి జిల్లా కలెక్టర్ వారి ఆదేశాల మేరకు పెదబయలు మండలపరిషత్ కార్యాలయంలో జగనన్నకు చెబుదాం అనే కార్యక్రమం మండలపరిషత్ అధికారి అయినా ఎల్. పూర్ణయ్య, తహశీల్దార్ క్రిష్ణరావు వారి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 94 వివిధ శాఖలకు సంబంధించి వినతులు లను ప్రజా ప్రతినిధులు, ప్రజలు దగ్గరనుంది వినతులు స్వీకరించడం జరిగింది ఎక్కువగా ఇంజినిరింగ్ శాఖ సంబంధించి సీసీ రోడ్లు బిటి రోడ్లు మంచినీటి సదుపాయాలు పాఠశాల మరమ్మతులు తదితర శాఖలకు సంభందించినటువంటి వినతులు స్వీకరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండలంలో పని చేస్తున్నటువంటి అన్ని శాఖల అధికారులు హాజరయ్యారు. అర్జీ దారుల సౌకర్యం హెల్ప్ డిస్కులు అర్జీ స్వికరణ కేంద్రాలు ఆన్లైన్ రిజిస్ట్రేషన్ వినతులు పరిశీలానా కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగింది ఎటువంతు ఇబ్బంది లేకుండా మహిళా పోలీసులు పంచాయితీ కార్యదర్శిలు అందుబాటులో ఉంచి అర్జీదరు లకు కావలసిన పేపర్లు, అర్జీలు రాయటానికి సహకరించడజం జరిగింది ఉదయం 10 గంటలకు ప్రారంభించి నా షెడ్యూల్ప్రకారం ఒంటి గంటకు వరకు కార్యక్రమం కొనసాగింది. ఎంపీపీ బి.వరహాలమ్మ జడ్పీటీసీ బొంజుబాబు వైస్ఎంపీపీ రాజుబాబు సర్పంచ్ మాధవరావు పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మట్టి వినాయక విగ్రహాలు పంపిణీ

అరకులోయ, సెప్టెంబర్ 15, ప్రభాతవార్త




అరకులోయ ప్రభుత్వ డిగ్రీ కళాశాల, మహిళా డిగ్రీ కళాశాలలో శుక్రవారం మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేశారు. కళాశాల జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో జరిగిన మట్టి వినాయక విగ్రహాల పంపిణీ కార్యక్రమంలో ఆయా కళాశాలల ప్రిన్సిపాల్ డా.భరత్ కుమార్ నాయక్, సిహెచ్ రామకృష్ణలు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మట్టి వినాయక విగ్రహాల తో వేడుకను జరుపుకొని స్వామివారిని పూజించాలని కోరారు. నేడు పర్యావరణం కలుషితమవుతుందని, ప్లాస్టర్ ఆఫ్ పారిస్, పాదరసం, సీసం, రసాయనాల రంగులు వంటివి వాడి వినాయక విగ్రహాలు తయారు చేయడం వలన జల వనరులు కలుషితం అవుతున్నట్లు వారు తెలియజేశారు. పర్యావరణం పరిరక్షించడంలో భాగంగా ప్రతి ఒక్కరూ మట్టితో తయారుచేసిన వినాయక విగ్రహాలతో వినాయక చవితి వేడుకను ఘనంగా జరుపుకొని స్వామివారిని పూజించుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల వయసు ప్రిన్సిపల్ డాక్టర్ పుష్పరాజు, ఎన్ఎస్ఎస్ పిఓలు పి.నాగబాబు, వై.విజయలక్ష్మి, ఎం.అనిత కుమారి, ఐక్యుఏసి కోఆర్డినేటర్ డా.పి.కొండబాబు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## 19 నుండి తమిళనాడు రాష్ట్రంలో ఆదివాసీ అధికార రాష్ట్రీయ మంచ్ 4వ జాతీయ మహాసభలు ప్రారంభం




అరకులోయ, సెప్టెంబర్ 15, ప్రభాతవార్త

తమిళనాడు రాష్ట్రం నమ్మక్కల్‌లో ఈనెల 19వ తేదీ నుండి మూడు రోజులపాటు ఆదివాసి అధికార రాష్ట్రీయ మంచ్ 4వ జాతీయ మహాసభలు జరగనున్నట్లు ఆదివాసి గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కిల్లో సురేంద్ర, అల్లూరి సీతారామరాజు జిల్లా నాయకుడు పొద్దు బలదేవ్ తెలిపారు. శుక్రవారం స్థానిక గిరిజన సంఘం భవనంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ నామ్మక్కల్‌లో దేశవ్యాప్తంగా 15 ఆదివాసీ సంఘాల ప్రతినిద్యం వహిస్తున్న ఆదివాసీ అధికార రాష్ట్రియ మంచ్ 4వ జాతీయ మహాసభలకు దేశవ్యాప్తంగా 18 రాష్ట్రాల నుండి 500 మంది ఆదివాసీ మేదావులు, విద్య వేత్తలు ఉద్యమ ప్రతినిధులు హాజరు కానున్నారని తెలిపారు. ఈ సమావేశానికి ఆంధ్ర రాష్ట్రం నుండి 34 మంది ప్రతినిధులు హాజరు కానున్నారని, అల్లూరి సీతారామరాజు జిల్లా నుండి తమతో పాటు సంఘం నాయకులు ఏస్. దర్మన్న పడల్, కే.సత్య నారాయణ, కే.నర్సయ్య. పి.కుమారి, జీ.చిన్నబాబు, టి.కౌసల్య తదితర ఆదివాసీ గిరిజన సంఘం ఉద్యమ ప్రతినిధులు ఆంధ్రరాష్ట్రం నుండి హాజరు కానున్నట్లు వారు తెలియజేశారు. మూడు రోజుల పాటు జరిగే కార్యక్రమంలో అధ్ర ప్రదేశ్‌లో అమలు కానీ ఆదివాసీ హక్కులు, చట్టాల పై చర్చించడం జరుగుతుందని చెప్పారు. దేశవ్యాప్తంగా 700 పైగా ఆదివాసీ తెగలు ఎదుర్కొంటున్న సమస్యలు, రాజ్యాంగం ఆదివాసీలకు కల్పించిన హక్కులు ఉల్లంఘున పెస, అటవి హక్కులు, చట్టాలు, 6,5వ షెడ్యూల్స్ ప్రాంతంలో అడవులు, భూమి సహజ వనరులపై పూర్తి హాక్కు ఆదివాసులకు ఉండాలని, షెడ్యూల్ ప్రాంతంలో భారీ ప్రోజెక్టు నిర్మాణం,మైనింగ్ త్రవ్వకాల పేరుతో లక్షలాది మంది ఆదివాసీలకు నిరాశ్రయులు చెయ్యడం, అడవులు నుండి బలవంతంగా గెంటి వెయ్యడం తదితర అంశాలపై ప్రధానంగా చర్చించడం జరుగుతుందని వారు తెలిపారు. అలాగే కేంద్ర బిజెపి ప్రభుత్వం ఇటీవల పార్లమెంట్‌లో ఆమోదించి చట్టం చేసిన అటవీ,పర్యవరణ చట్టం రద్దు చేయాలని, నిర్వాసితు ఆదివాసీ ప్రాంతంలో ఉమ్మడి సివిల్ కోడ్ అమలుకు వ్యతిరేకంగా ఆదివాసీ ప్రాంతంలో గ్రామసభలకు పూర్తి అధికారాలు ఇవ్వాలని, అటవి హక్కుల చట్టం పటిష్టంగా అమలు చేయాలని, ఇటీవల కేంద్ర బిజెపి ప్రభుత్వం పార్లమెంట్‌లో ఆమోదించిన అటవీ పర్యావరణ చట్టాన్ని అమలు చేయకుండ రద్దు చేయాలన్న తదితర డిమాండ్స్‌పై దేశవ్యాప్తంగా 700 పైగా 10 కోట్ల మంది ఆదివాసీలపై మూడురోజులు పాటు చర్చిస్తామన్నారు. అలాగే నాన్ షెడ్యూల్ గిరిజన గ్రామాలు షెడ్యూల్ ఏరియాలో కలపాలని తదితర అంశాలపై మరియు దేశవ్యాప్తంగా అనేక ఆదివాసీ ప్రాంతంలో ఉన్న సమస్యలపై చర్చించి భవిష్యత్ కార్యాచరణ ప్రణాళిక రూపకల్పన చెయ్యడం, కేంద్ర బిజెపి ప్రభుత్వం మణిపూర్ ఆదివాసీలపై జరుపుతున్న దాడులకు వ్యతరేకంగా మూడురోజులు పాటు జరిగే మహాసభల్లో చర్చించి రాబోయే మూడేళ్ల కాలంలో ఉద్యమ కార్య చరణ చెయ్యడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో గిరిజన సంఘం నాయకుడు, సుంకరమెట్ట సర్పంచ్ చినబాబు పాల్గొన్నారు.

## మాకు కష్టం వస్తే... మీకెందుకు సునకానందం : మండల టిడిపి పార్టీ నాయకులు

గొలుగొండ, సెప్టెంబర్ 15, ప్రభాతవార్త



మా నాయకుడికి కష్టం వచ్చిందని మండల స్థాయిలో చేపట్టిన నిరసనగలంపై వైసీపీ నాయకులకు ఎందుకు అంత అత్యుత్సాహం అంటూ మండల టిడిపి నాయకులు ధ్వజమెత్తారు. వైసీపీ నాయకులు గురువారం చేసిన ఆరోపణలు ఖండిస్తూ తప్పు చేస్తే ఎవరైనా శిక్ష అర్హులేనని 16 కేసుల్లో ఏ వన్ ముద్దాయిగా ఉన్న జగన్మోహన్ రెడ్డి 43 వేల కోట్లు ఈడి అటాచ్మెంట్‌లో ఉన్న సంగతి ప్రజలందరికీ తెలిసిందే అన్నారు. మా నాయకుడు చింతకాయల విజయ్ టీడీపీ ప్రధాన కార్యదర్శిని ఆయన స్థాయిలో రాష్ట్రంలో ఏ నాయకుడిని అయినా ప్రశ్నించే అధికారం ఉందన్నారు. మీ పార్టీ గురించి కానీ, మండల నాయకులు గురించి గానీ మా నిరసనగలంలో మాట్లాడలేదని ఊరికినే భుజాలు తడుముకునే ప్రయత్నం చేయొద్దు అన్నారు. ప్రజాక్షేత్రంలో ఎవరిని ఏ విధంగా గౌరవిస్తారు నేడు మా నాయకుడు చంద్రబాబు నాయుడుని అక్రమంగా అరెస్టు చేసిన విధానం పై దేశవ్యాప్తంగా ఆయనకు మద్దతుగా నిలుస్తున్న ఉద్యోగులు ఇది తప్పు అంటూ చెబుతున్న మేధావులు ఆయన నిజాయితీకి నిదర్శనంగా చెప్పుకొచ్చారు. మండల నాయకులు మీరు మీ స్థాయిని పెట్టి మాట్లాడితే బాగుంటుందని, మండల స్థాయిలో ఏ నాయకుడిని మేము విమర్శించలేదని ఇది మంచి పద్ధతి కాదని హెచ్చ రించారు. రాబోవు ఆరు నెలల్లో ఎవరు సత్తా ఎంతో ప్రజలే తెలియజేస్తారని అన్నారు. మండల పార్టీ అధ్యక్షుడు అడిగర్ల అప్పలనాయుడు, సీనియర్ నాయకులు చిటికెల సాంబ మూర్తి, తెలుగు యువత ఉపాధ్యక్షుడు గడ్డం ఆనంద్, గ్రామ పార్టీ అధ్యక్షులు బొడ్డు సత్యనారాయణ, కామిరెడ్డి గోవింద, జోగంపేట మాజీ సర్పంచ్ సుర్ల బాబ్జి, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## ఉక్కు రక్షణకై యాత్రను జయప్రదం చేయండి

గాజువాక, సెప్టెంబర్ 15, ప్రభాతవార్త



విశాఖ ఉక్కు రక్షణకై ఉత్తరాంధ్ర బైక్ యాత్రను జయప్రదం చేయండి అని స్టీల్ సిఐటియు గౌరవాధ్యక్షులు జె.అయోధ్యరామ్ పిలుపునిచ్చారు. శుక్రవారం స్టీల్‌ప్లాంట్ స్టోర్ జంక్షన్ వద్ద బైక్ యాత్ర గోడపత్రులను స్టీల్ అఖిలపక్ష కార్మిక సంఘాలు ఆవిష్కరించారు. జె.అయోధ్యరామ్ మాట్లాడుతూ విశాఖ స్టీల్‌ప్లాంట్‌పై కేంద్ర ప్రభుత్వం 100% వ్యూహాత్మక అమ్మకానికి వ్యతిరేకంగా జరుగుతున్న పోరాటానికి మద్దతుగా, ఉత్తరాంధ్ర జిల్లాలలో ప్రజలను చైతన్య పరచడం కోసం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఈ యాత్ర జరుగుతోందని ఆయన వివరించారు. ఈ యాత్ర విశాఖ నగరంలోని జివిఎంసి వద్ద జరుగుతున్న దీక్షా శిబిరం నుంచి ఈనెల 20న బయలుదేరి 1050 కిలోమీటర్లు ప్రయాణించి ఈనెల 29న స్టీల్ ప్లాంట్ వద్ద జరుగుతున్న రిలే నిరాహారదీక్ష శిబిరం వద్ద ముగుస్తుందని ఆయన అన్నారు. దీనిలో విశాఖ స్టీల్‌ప్లాంట్‌పై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల వైఖరిని వివరించడం ద్వారా ఈ ప్రజా ఉద్యమాన్ని మరింత బలోపేతం జరుగుతుందన్న ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు. ఈ యాత్రను జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్టీల్ గుర్తింపు యూనియన్ ప్రధాన కార్యదర్శి డి.ఆదినారాయణ, స్టీల్ ఐఎన్‌టియుసి అధ్యక్షులు నీరుకొండ రామచంద్రరావు, స్టీల్ సిఐటియు అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు వైటి దాస్, యు.రామస్వామి, స్టీల్ అఖిలపక్ష కార్మిక సంఘాల ప్రతినిధులు, వివిధ విభాగాల అధ్యక్ష కార్యదర్శులు అధిక సంఖ్యలో కార్మికులు పాల్గొన్నారు.

## కోటవురట్ల మండల వైసీపీ అధ్యక్షులుగా పైల రమేష్



కోటవురట్ల, సెప్టెంబర్ 15, ప్రభాతవార్త

కోటవుట్ల మండలం వైసిపి పార్టీ మండల అధ్యక్షులుగా కే.వెంకటాపురం గ్రామానికి చెందిన పైల రమేష్ నియమితులయ్యారు. ఈ మేరకు తనకు నియామక ఉత్తర్వులు అందినట్లు పైల రమేష్ తెలిచేశారు. నన్ను నమ్మి అప్పగించిన పదవి పట్ల బాధ్యతగా వ్యవహరించి వచ్చే ఎన్నికల్లో సీఎం జగన్మోహన్ రెడ్డి పార్టీ గెలుపునకు కృషి చేస్తానని తెలిపారు. నాకు ఈ పదవి వచ్చేలా కృషి చేసిన స్థానిక ఎమ్మెల్యే గొల్ల బాబురావుకి, మాజీ ఎమ్మెల్సీ డివి సూర్యనారాయణ రాజుకి ధన్యవాదాలు తెలియజేశారు.

## చంద్రబాబుకు మద్ధతుగా నిరసన దీక్షలు

ఎస్.రాయవరం, సెప్టెంబర్ 15, ప్రభాతవార్త



మాజీ ముఖ్యమంత్రి తెదేపా జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడుకు మద్దత్తుగా నిరసన దీక్షలు కొనసాగుతున్నాయి. శుక్రవారం ఉదయం మండలంలోని పెదగుమ్ములూరు గ్రామంలో తెదేపా శ్రేణులు నిరసన దీక్షను కొనసాగించాయి. తమ నేతపై అక్రమ కేసు బనాయించి జైలుకు పంపి శునకానందం పొందుతున్న సైకో జగన్‌కు బుద్ధి వచ్చేలా రానున్న ఎన్నికల్లో పార్టీ శ్రేణులు పనిచేయాలని జిల్లా తెదేపా కార్యదర్శి లాలం కాశీనాయ్డు పిలుపునిచ్చారు. అవినీతిలో మొదటి స్థానం, కేసుల్లో ప్రధమస్థానం పొందిన జగన్మోహన్ రెడ్డి చంద్రబాబును అరెస్టు చేయడం ద్వారా తన గొయ్యి తానే తవ్వుకున్నాడన్నారు. చంద్రబాబును అన్యాయంగా ఎటువంటి సాక్ష్యాలు లేని కేసులు ఇరికించి తను పైశాచికానందం పొందుతున్న జగన్ చర్యలపట్ల రాష్ట్రంలో ప్రజలు గమనించి ఈసడించుకుంటున్నారని మాజీ ఎంపిపి తెదేపా సీనియర్ నాయకుడు వినోద్‌రాజు అన్నారు. రానున్న రోజులు అత్యంతకీలకమైనం దున శ్రేణులు అప్రమత్తంగా ఉండాలని పిలుపునిచ్చారు. నాలుగు మండలాల పార్టీ అధ్యక్షులు అమలకంటి అబద్ధం, జానకి శ్రీను, కొప్పిశెట్టి వెంకటేష్, పెదిరెడ్డి చిట్టిబాబు, అన్నిగ్రామాల నాయకులు పాల్గొన్నారు.

## అర్హులందరికీ సంక్షేమఫలాలు జగనన్న లక్ష్యం

ఎస్.రాయవరం, సెప్టెంబర్ 15, ప్రభాతవార్త



అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమఫలాలు అందించడమే జగనన్న లక్ష్యమని కొరుప్రోలు సహాయసహకార పరపతి సంఘం అధ్యక్షుడు చేకూరి శ్రీరామచంద్రరాజు అన్నారు. శుక్రవారం ఉదయం కొరుప్రోలు గ్రామ సచివాలయంలో ఆయన కొత్తగా పెన్షన్ మంజూరయిన లబ్ధిదారులకు పెన్షన్లు అందచేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలకు ఎటువంటి తేడాలు చూడకుండా సంక్షేమఫలాలు అందిస్తున్న ఏకైక ప్రభుత్వం జగన్మోహనరెడ్డి ప్రభుత్వమన్నారు. ప్రజల సౌఖర్యార్ధమే జగన్ మానసపుత్రికగా సచివాలయ వ్యవస్థ ఆవిర్భవించిందన్నారు.ప్రభుత్వ అందిస్తున్న సంక్షేమఫలాలు ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ రామలక్ష్మి సచివాలయసిబ్బంది అప్పారావు పాల్గొన్నారు.

## నేడు రాజయ్యపేట తీరంలో స్వచ్ఛ సాగర్



నక్కపల్లి, సెప్టెంబరు 15, ప్రభాతవార్త

జిల్లాలో నక్కపల్లి మండలం రాజయ్యపేట తీరప్రాంతంలో శనివారం ఉదయం 7గం.ల నుంచి 9 గం.ల వరకూ స్వచ్ఛసాగర్ -సురక్షిత సాగర్ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్టు మత్స్యకార సేవా సమితి ప్రతినిధులు శుక్రవారం చెప్పారు. ఈ మేరకు గ్రామంలో అవగాహనా ర్యాలీ నిర్వహించారు. తీర ప్రాంత పరిశుభ్రత కార్యక్రమంలో భాగంగా జరిగే స్వచ్ఛభారత్కు జిల్లా స్థాయిలో పలువురు అధికారులు, అనేక సంస్థల ప్రతినిధులు పాల్గొంటారని మత్స్యకార సేవా సమితి ప్రతినిధులు వాసుపల్లి శివ, వాసుపల్లి నూకరాజు, సారిపల్లి అప్పలరాజు, రాజు తదితరులు పాల్గొన్నారు.

## నార్కోటిక్స్‌ను పూర్తిగా నియంత్రించండి

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

విశాఖ నగరంలో పబ్ కల్చర్ ముసుగులో రేవ్ పార్టీలు వంటివి జరగకుండా నగరమంతా గట్టి నిఘా ఏర్పాటు చేయాలని విశాఖ నగర పోలీస్ కమిషనర్ రవిశంకర్ అయ్యనార్ అన్నారు. శుక్రవారం నగర పోలీస్ కమిషనర్ డా.ఏ.రవి శంకర్ నగర పోలీసు కాన్ఫరెన్స్ హాల్‌లో నగర ఎడిసిపీలు, ఏసీపీలు, ఎస్.హెచ్.ఓలు, టాస్క్ ఫోర్స్, క్రైమ్, ట్రాఫిక్ అధికారులతో ఇంటరేక్షన్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సిపీ రవిశంకర్ నగరంలో పరిస్థితులను ఆయా సంబంధిత అధికారుల ద్వారా తెలుసుకున్నారు. నగరంలో క్రైమ్‌ను అదుపులో ఉంచేందుకు తీసుకోవలసిన చర్యలపై చర్చించారు, నగరంలో గల సీసీ టీవీల సంఖ్య, మరిన్ని కెమెరాల ఇన్స్టాలేషన్ కార్యాచరణ వేగవంతం చేయాలనీ ఆదేశించారు. నార్కోటిక్స్‌ను పూర్తిగా నియంత్రించాలని ముఖ్యంగా నగరం గుండా గంజాయి రవాణాపై ప్రత్యేక శ్రద్ద పెట్టి వాహనాలను నిరంతరం తనిఖీ చేస్తూ అక్రమ రవాణా జరగకుండా నిరోధించాలనీ, నగర పోలీసింగ్ నందు ఎల్లవేళలా మహిళల రక్షణకు పెద్దపీట వేయాలని తెలిపారు, నగరంలో ట్రాఫిక్ పై ఆయా అధికారులతో చర్చించి రద్దీ సమయాలా నందు ట్రాఫిక్ స్థంబించకుండా ఉండేటట్లు చేయువిధంగా, నగరంలో ముఖ్య కూడళ్ళలో, పర్యాటక ప్రాంతాలలో, రద్దీ ప్రదేశాలలో పార్కింగ్ ప్రాంతాలు ఉండేలా పలు ఆదేశాలు జారీ చేశారు. నగర పోలీసుశాఖలో ఉత్తమ విధులు నిర్వహిస్తూ శాంతి భద్రతలు కాపాడడంలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి ప్రశంసా పత్రంతో పాటూ, తగు అభినందనలు అందజేస్తామని ఈ సందర్భంగా నగర పోలీస్ కమిషనర్ రవి శంకర్ తెలియజేసారు.

## పోలీసు సిబ్బంది గ్రీవెన్స్‌కి తొమ్మిది వినతులు

### వినతులను పరిశీలించిన సీపీ రవిశంకర్ అయ్యనార్

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

నగర పోలీస్ కమిషనర్ డా.ఏ.రవిశంకర్ తమ కార్యాలయంలో నగర పోలీసు సిబ్బందికి గ్రీవెన్స్ కార్యక్రమం నిర్వహించారు. నగర ఎల్ అండ్ ఓ, ట్రాఫిక్, క్రైమ్, ఆర్మడ్ రిజర్వు సిబ్బంది శాఖ పరంగా ఉన్న తమ సమస్యలను నేరుగా సిపి రవిశంకర్ కి వినతులగా ఇచ్చేందుకు ప్రతీ నెలా మూడవ శుక్రవారం ఈ గ్రీవెన్స్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది. సమస్యలు ఉన్న సిబ్బంది నిర్దేశించిన సమయంలో నగర కమిషనర్ కార్యాలయంనకు వచ్చి సిపికి తమ వినతులు తెలియజేయవచ్చు.శుక్రవారం జరిగిన గ్రీవెన్స్ కార్యక్రమంలో తొమ్మిది మంది సిబ్బంది తమ వినతులను సిపి రవిశంకర్‌కి తెలియజేశారు. ప్రమోషన్లకు సంబంధించిన, డిప్యూటేషన్ నుండి వచ్చిన కొందరు ఇంక్రిమెంట్లకు సంబంధించిన, క్వార్టర్స్ రద్దు చేసి హెచ్.ఆర్.ఏ మంజూరుకు సంబంధించిన వినతులు అందజేశారు. ఈ సందర్భంగా సిపి రవిశంకర్ వినతులను పరిశీలించి అవసరమైన వాటికి వెంటనే పరిష్కరించవలసి నదిగా సంబంధిత సిబ్బందిని అదేశించారు.

## హెటల్‌లో కార్పొరేటర్ల బాహాబాహీ

### రూం తాళాల విషయమై తన్నుకున్న ప్రజాప్రతినిధులు

విశాఖపట్నం, సెప్టెంబర్ 15, ప్రభాతవార్త

అధ్యయన యాత్రకు బయల్దేరిన కార్పొరేటర్లు తన్నుకున్నారు. హెటల్ రూం రిసెప్షన్ ఎదుట బాహాబాహీకి దిగారు. శ్రీనగర్ సహా పలు ప్రాంతాల్లో జరుగుతున్న అభివృద్ధిని అధ్యయనం చేసేందుకు 10న 70మంది వరకూ కార్పొరేటర్లు టూర్‌కు వెళ్లిన సంగతి తెలిసిందే. అందులలో భాగంగా శుక్రవారం ఉదయం వీరంతా కాత్రా నుంచి అమృత్‌సరి వెళ్లి స్వర్గదేవాలయంతో పాటు జలియన్ వాలాబాగ్, వాఘా సరిహద్దు ప్రాంతాల్ని చూడాల్సి ఉంది. ఈ క్రమంలో గురువారం రాత్రి ఆ ప్రాంతంలోని ఓ హెటల్‌లో కార్పొరేటర్లు బసకు దిగారు. అయితే 28వ వార్డు కార్పొరేటర్ ఉరుకూటి నారాయణ, 82వ వార్డు కార్పొరేటర్ కందుల నాగరాజుకు కలిపి నిర్వాహకులు ఒకే రూం కేటాయించారు. అయితే తన పని పూర్తయిన వెంటనే నారాయణ రూం తాళాలు బయటకు పట్టుకుపోయారన్నది ఆరోపణ. తాను రూంలోకి వచ్చేసరికి తాళాలు లేవనేసరికి కందుల నాగరాజు ఆగ్రహించారు. ఇదే విషయమై నారాయణను ప్రశ్నించగా ఆయన నిర్లక్ష్యంగా సమాధానం ఇవ్వడంతో వారిద్దరూ గట్టిగా వాగ్వాదానికి దిగారని, వారి చేతిలో ఉన్న బాటిల్లను సైతం విసిరేసుకున్నారని కూడా తెలిసింది. అంతేకాకుండా జనసేన పార్టీని నారాయణ, వైసీపీ తీరును కందుల నాగరాజు దూషించారని, ఇతర కార్పొరేటర్లంతా సర్దిచెప్పడంతో పరిస్థితి సద్దుమణిగిందని సమాచారం. ఇదిలా ఉంటే శుక్రవారం వారు ప్రయాణిస్తున్న బస్సు రోడ్డు ప్రమాదానికి గురి కావడంతో కార్పొరేటర్లంతా తమ తదుపరి యాత్రను రద్దు చేసుకున్నారు.

### చంద్రబాబు విడుదల కావాలంటూ..

## ఆరోగ్యంగా ఉండాలని అమ్మవారి ఆలయంలో ప్రత్యేకపూజలు..

పాడేరు,సెప్టెంబర్ 15, ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ సిఎం నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టు నిరసనగా గిరిజనులు ఆరాధ్యదైవమైన శ్రీ మోదకొండమ్మ వారి ఆలయంలో పాడేరు నియోజక వర్గ నాయకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే చంద్రబాబు నాయుడు ఆరోగ్యం బాగుండాలని, వెంటనే విడుదల కావాలని అమ్మవారికి దేశం పార్టీ నాయకులు కొబ్బరి కాయలు కొట్టి పూజలు చేశారు. అక్కడనుండి పాడేరు ఆర్టీసి కాంప్లెక్స్ వద్ద గత మూడు రోజులుగా చేపట్టిన రిలే నిరాహార దీక్షలు నిర్వహించారు. ఈ దీక్షకు జనసేన పార్టీ ఇంచార్జి డా.వంపూరి గంగులయ్య, తన కార్యకర్తలతో మద్దతు తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో మాజీ జిసిసి చైర్మన్, టిడిపి కార్యదర్శి ఎంవివి ప్రసాద్, టిడిపి రాష్ట్ర కార్యదర్శి బొర్రా నాగరాజు నియోజకవర్గ అబ్జర్వర్ రాజమండ్రి నారాయణ, మాజీ జిల్లా పరిషైర్మన్ కాంతమ్మ, బొర్రా విజయ రాణి తెలుగుదేశం పార్టీ తెలుగు యువత కొత్తగుల్లి సుబ్బారావు, పాడేరు సర్పంచ్ ఉషారాణి, ఉల్లి రామారావు, వణుకుదేముడు మాజీ జడ్పిటిసి గాడి శ్రీరామ్మూర్తి బొడ్డేటి వరలక్ష్మి, చల్లంగి జ్ఞానేశ్వరి, చింతపల్లి మండల అధ్యక్షులు పూర్ణచంద్రరావు తదితరులు సర్పంచులు మాజీ ఎంపీటీసీలు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## రూ. 1కోటి 10లక్షల ఆసరా పంపిణీ

పాడేరు, సెప్టెంబర్ 15, ప్రభాతవార్త

ప్రభాతవార్త జిల్లాలో గత మూడు విడతల్లో వైఎస్ఆర్ ఆసరా మంజూరు కాని 60 గ్రూపులకు రూ.1 కోటి 12 లక్షల వైఎస్ఆర్ ఆసరా చెక్కును ఐటిడిఏ పిఓ వి.అభిషేక్ శుక్రవారం ఆయన కార్యాలయంలో లబ్దిదారులకు పంపిణీ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళా సంఘాలకు అందిస్తున్న ఆర్థిక ఆసరాను సక్రమంగా సద్వినియోగం చేసుకోవాలని పిఓ సూచించారు. ఈ కార్యక్రమంలో వెలుగు ఎపిడి వి.మురళి, వెలుగు సిబ్బంది, మహిళా సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# గంటా హౌస్ అరెస్ట్

### -ఇది హేయమైన చర్య -జనసేన పొత్తుతో వైసీపీ నాయకులు గుండెల్లో గుబులు

### -మాజీ మంత్రి ఉత్తర నియోజకవర్గం ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు

విశాఖపట్నం, సెప్టెంబర్ 15, ప్రభాతవార్త

జాతీయ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా గత వారం రోజులుగా తెలుగుదేశం పార్టీ శ్రేణులు వివిధ రకాల కార్యక్రమాలు చేపడుతున్నారు. అందులో భాగంగా శుక్రవారం రెండు కార్యక్రమాలు చేపట్టడం జరిగింది. ఒకటి స్కిల్ డెవలప్మెంట్ రాష్ట్రంలో ఎక్కడా లేవు కేవలం డబ్బులు డైవర్ట్ చేయడానికి కోసమే పెట్టినటువంటి పథరం అని వైసీపీ నాయకులు కేసు పెట్టి చంద్రబాబునాయుడుని జైలుకు పంపించారు. రాష్ట్రంలో ఈ స్కిల్ డెవలప్మెంట్ ట్రైనింగ్ సెంటర్లు ఎక్కడెక్కడ ఉన్నవి ఎంతమంది స్టూడెంట్స్ ఇందులో ఉత్తీర్ణత పొంది ఎంతమందికి ఉపాధి కలిగింది. అనిఫిజికల్‌గా విజిట్ చేసి వాటిని నిరూపించడానికి ఈ కార్యక్రమం చేపట్టడం జరిగింది అయితే సాక్షాత్తు ఆంధ్ర యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ మొన్న ప్రెస్‌మీట్ పెట్టి ఆంధ్ర యూనివర్సిటీలో స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ నుంచి 6వేల మందికి స్కిల్ ట్రైనింగ్ ఇచ్చి ట్రైనింగ్ పొంది వారికి ఉపాధి కల్పన జరిగిందని ఆంధ్రా యూనివర్సిటీ గ్రేడ్ పెరిగిందని వైస్ ఛాన్సలర్ చెప్పడం జరిగింది. అంటే మనమందరికి తెలిసిందే ప్రభుత్వం యొక్క వీసీ ఏవిధంగా ప్రభుత్వ యొక్క విధేయుడుగా ఉంటాడో మనందరికీ తెలిసిందే అయితే ఇందులో భాగాంగానే ఆంధ్రా యూనివర్సిటీ పాలిటెక్నిక్ కాలేజీలో స్కిల్ డెవలప్మెంట్ సెంటర్‌ను సందర్శించడం మరియు మసీదులు అంటే మసీదులో చంద్రబాబునాయుడు క్షేమంగా ఉండాలని వారు విడుదల కావాలని పూజలు చేసేందుకు నార్త్‌లో కార్యక్రమం పెట్టడం జరిగింది అయితే పోలీసులు శుక్రవారం జగన్ వస్తున్నారు. సార్ విజయనగరం టూర్‌లో భాగంగా విశాఖ ఎయిరో ఫ్టర్‌లో ల్యాండ్ అయ్యి విశాఖ ఎయిర్పోర్ట్ నుంచే హెలికాప్టర్లో విజయనగరం వెళ్లే కార్యక్రమం కానీ విశాఖలో పర్యటన రోడ్డు మార్గాన్ని గాని ఎటువంటి పర్యటన లేకుండా తెలుగుదేశం పార్టీ నేతలను హౌస్ అరెస్ట్ చేసి ఇబ్బందులకు గురి చేస్తున్నారు. కానీ ఇక్కడ సాక్షాత్తు ఏసిపి నే ఇంటికి వచ్చి హౌస్ అరెస్ట్ చేయడం జరిగింది. అనేక రాజకీయపార్టీలు నిరసనలు తెలియజేస్తారు. రకరకాలుగా నిరసనలు తెలియజేస్తారు రాజకీయ పార్టీలు నిరసన తెలియజేసే ఫండమెంటల్ రైట్ ను కూడా ఈ ప్రభుత్వం కాలరాస్తుంది కాబట్టి సాయంత్రం ఏడు గంటలకి కొత్త సిపిని కలవాలని నిర్ణయించుకుని వారిని కలిసి ఏడు రోజులుగా ఏ విధంగా ఇబ్బంది గురిచేస్తున్నారు ఏ విధంగా హౌస్ అరెస్టులు చేస్తున్నారు అనే అంశాలపై మాట్లాడుతామని నిర్ణయించుకున్నాం అని అన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో 12జిల్లాల్లో ఎక్కడా లేని ఆకాంక్షలు విధానాలు ఈ విశాఖపట్నం జిల్లాలోనే ఉండడం చాలా శోచనీయం ఇదేం విడ్డూరం అని అడిగితే సిపి లేరు సార్ అని చెప్పి వ్యవస్థను నిర్వీర్యం చేస్తున్నారు. సిని లేకపోతే వ్యవస్థ నీర్వీర్యం అవతుందా ఇది ఎంతవరకు సమంజసం అనేది మా ప్రశ్న అలాగే నిన్న ములాఖత్ తర్వాత పవన్‌కళ్యాణ్ లోకేష్ బాలకృష్ణ చంద్రబాబునాయుడును కలిసి బయటకు వచ్చి ప్రత్యేకించి జరిగిన డెవలప్మెంట్ గురించి చెప్పారు. పవన్‌ని వైసీపీ నాయకులు రెచ్చగొట్టే విధంగా మాట్లాడారు జనసేన టిడిపి కలుస్తుందా కలిస్తే ఏం చేస్తారు. అనేవిధంగా అన్నారు. టిడిపి జనసేన కలిస్తే వైసీపీకి ఎటువంటి సౌండ్ లేకుండా రౌండ్ అవుతుందని ఎప్పుడైతే పొత్తు ఖరారు అయిందో అప్పుడే విజయం ఖాయమని అన్నారు. జనసేన నాయకులు కూడా సంఘీభావం తెలుపుటకు వస్తున్నారని జనసేన టిడిపి కలిస్తే వైసీపీకి ఓటమి ఖాయమని అన్నారు. రేపు సాయంత్రం జనసేన టిడిపి మిత్రపక్షాలు కలిసి కాగడాల ప్రదర్శన బీచ్ రోడ్డులో నిర్వహించుటకు ప్లాన్ చేశామని తెలిపారు. చంద్రబాబునాయుడు తత్కాలికంగా ఇప్పుడు అరస్టు చేసి ఇబ్బంది పెట్టినంతమాత్రాన ప్రపంచంలోనే ఒక టాల్ లీడర్ పొలిటికల్ రిఫార్మర్, లెజెండ్రీ పర్సనాలిటీ అయిన చంద్రబాబు నాయుడు ఇటువంటి వాటికి భయపడరని కేవలం రాజకీయ కక్షతో 16నెలలు తాను జైల్లో ఉన్నానని ఆ బురదను చంద్రబాబునాయుడుకి కూడా అంటించాలనే లక్ష్యంతోనే కేవలం ఒక ఫాల్స్ అండ్ ఫాబ్రికేటెడ్ కేసుని పెట్టడం జరిగింది. నేను హెచ్ఆర్ డి మినిస్టర్గా 2014-19 మధ్య పనిచేసినప్పుడు ఆయనతో కలిసి పని చేశాను ఆయనను దగ్గరగా చూశాను. ఏదైనా ఫైల్ మూవ్ చేయాలి అంటే అది లీగల్‌గా ఉందా గైడ్లెన్స్‌లో ఉందా డివియేషన్ లేకుండా ఉందా అని అడిగి తెలుసుకుని అప్పుడు మాత్రమే దానికి అప్రూవల్ ఇచ్చేవారు. నిన్న రిటైర్డ్ సిఎస్ ఎల్వీ సుబ్రహ్మణ్యం కూడా అదే స్పష్టం చేశారు. ఫైల్ మూమెంట్ చేస్తే సెక్రటరీ ద్వారా మినిస్ట్రీకి వెళ్లడం అనేది మినిస్టర్ ఒకలాగా సెక్రటరీ ఒకలాగా రాస్తే తప్ప సీఎం కి వెళ్లదని అటువంటి జీవో ఉంది అని సిసం గురించి క్లియర్‌గా చెప్పారు. ఎంక్వయిరీలు జరిగి 35మందిపై కేసు పెట్టి ఎఫ్ఐఆర్ రాసి ఉన్నా సరే అందులో చంద్రబాబు పేరు లేకుండా ఎటువంటి ప్రమేయం లేకుండా అక్రమ కేసు పెట్టి ఇబ్బంది పెట్టి అరెస్టు చేయడం అనేది జరిగింది. అందుకే నిరసనగా ఈరోజు కళ్లకు నల్ల రిబ్బన్లు కట్టుకొని ఈ నిరసన తెలియజేశాం. మరలా రేపు టిడిపి ఘనవిజయం సాధించి మళ్లీ సీఎంగా చంద్రబాబు నాయుడు గెలిచి తీరుతారని ధీమా వ్యక్తం చేశారు.

## దక్షిణ భారతదేశంలోనే వైభవ్ జ్యువెలర్స్ ప్రముఖ అభరణాల బ్రాండ్

విశాఖపట్నం, సెప్టెంబర్ 15, ప్రభాతవార్త ప్రతినిధి

వైభవ్ జ్యువెలర్స్ దక్షిణ భారతదేశంలోని ప్రముఖ ప్రాంతీయ ఆభరణాల బ్రాండ్. ఇది ఆంధ్రప్రదేశ్, తెలంగాణలలో మార్కెట్‌లో ఉంది. వైభవ్ జ్యువెలర్స్ ఎనిమిది పట్టణాలు, రెండు నగరాల్లో 13 షోరూమ్‌లలో కలిగి ఉంది. ఎఫ్‌వై 2023లో ఈ రెండు రాష్ట్రాల్లో వ్యవస్థీకృత మార్కెట్‌లో పది శాతం కలిగి ఉంది. ప్రారంభ పబ్లిక్ ఆఫర్ కోసం ప్రైస్ బ్యాండ్ ఈక్విటీ షేరుకు 204 నుంచి 215 వరకు నిర్ణయించారు. కంపెనీ ప్రారంభ పబ్లిక్ ఆఫర్ కోసం ప్రైస్ బ్యాండ్ ఈక్విటీ షేరుకు 204 సబ్‌స్క్రిప్షన్ కోసం సెప్టెంబర్ 22, శుక్రవారం నుంచి తెరుచుకుంది. సెప్టెంబర్ 26,2023 మంగళవారం ముగుస్తుంది. పెట్టుబడిదారులు కనీసం 69ఈక్విటీ షేర్లు, ఆ తర్వాత 69 ఈక్విటీ షేర్ల గుణకాలలో వేలం వేయవచ్చు. ఫ్లోర్ ధర ఈక్విటీ షేర్ ముఖ విలువ కంటే 204 రెట్లు, క్యాప్ ధర ఈక్విటీ షేర్ ముఖవిలువ కంటే 21.5 రెట్లు. ఈక్విటీ షేర్‌కు పది రూపాయల ముఖ విలువ కలిగిన పబ్లిక్‌కో 210 కోట్ల వరకు విలువైన తాజా ఈక్విటీ షేర్‌లను జారీ చేయడం, 2.8 మిలియన్ల ఈక్విటీ షేర్‌ల ఆఫర్ ఫర్ సేల్ ఉంటుంది. 2007లో విశాఖలో తమ ఫ్లాగ్‌షిప్ షోరూమ్‌ను 29,946 చదరపు అడుగుల విస్తీర్ణంలో ప్రారంభించింది. వీరి రిటైల్ షోరూమ్‌లలో 77శాతంలో 2 టైర్ 3 నగరాల్లో ఉన్నాయి. ప్రతి షోరూమ్‌లలో విభిన్నమైన డిజైన్‌లలో బంగారు ఆభరణాలు, వజ్రాభరణాలు, రత్నాలు, ప్లాటినం అండ్ వెండి ఆభరణాలు, వస్తువుల విస్తృత శ్రేణిలో కలిగి ఉంది. విది సబ్ బ్రాండ్ విశేష బంగారం, వజ్రాభరణాల ప్రీమియం సెగ్మెంట్‌కు సేవలు అందిస్తోంది. జూన్ 30, 2023 తో ముగిసిన మూడు నెలల కాలానికి, కార్యకలాపాల ద్వారా వచ్చిన ఆదాయం 508.90 కోట్లు నికర లాభం 19.24కోట్లు, ఎఫ్‌వై 2023లో కార్యకలాపాల ద్వారా దాని ఆదాయం 2027.34 కోట్లు, ప్రధానంగా బంగారు ఆభరణాల విక్రయం ద్వారా 2023 ఆర్థిక సంవత్సరానికి ప్రతి రిటైల్ షోరూమ్ ఆదాయం 150-160 కోట్లు, ప్రతి రిటైల్ షోరూమ్ ఈబిటిడిఏ 11.3 కోట్లు ఉన్నాయి. ఎఫ్‌వై 21-23 మధ్య ఆదాయం పిఏటి 18.92 శాతం, 85.81 శాతం సిఏజీఆర్‌కు పెరిగింది. ఈ కాంపౌండ్ అమ్మకాలు ఎఫ్‌వై 2019లో 4.16 కోట్ల నుంచి ఎఫ్‌వై 2023 36.40 కోట్లకు పెరిగాయి. బజాజ్ క్యాపిటల్ లిమిటెడ్, ఎలారా క్యాపిటల్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ బుక్ రన్నింగ్‌లో లీడ్ మేనేజర్లుగా, రిజిస్ట్రార్ బిగ్ షేర్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ ఈక్విటీషేర్లను బిఎస్ఇ ఎన్ఎస్ఇలో లిస్ట్ చేయాలని ప్రతిపాదించింది.

## మట్టి వినాయక ప్రతిమలనే పూజిద్దాం

7వ పేజీ తరువాయి

పంపిణీ చేశామని తెలిపారు. చాలా స్వచ్ఛంద సంస్థలు పర్యావరణ పరిరక్షణలో భాగంగా ముందుకు వచ్చి మట్టి విగ్రహాలను పంపిణీ చేస్తున్నాయని తెలిపారు. అనంతరం పార్లమెంట్ సభ్యులు మాట్లాడుతూ పివిపితో తయారు చేసిన వినాయక విగ్రహాలను ఉపయోగించడం వలన పర్యావరణానికి హాని కలుగుతుందని జల కాలుష్యంవలన మత్స్య సంపదతో పాటు మానవాళికి హాని కలుగుతుందన్నారు అందుకు అందరూ మట్టి వినాయక ప్రతిమలను ఉపయోగించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జీవీఎంసీ ప్రాజెక్టు డైరెక్టర్ పాపి నాయుడు, ఏపిడి దుర్గాప్రసాద్ ఎంపిటి రైతుబజార్ ఎస్టేట్ ఆఫీసర్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కన్నబాబు రాజుకు, తేజకు కృతజ్ఞతలు తెలిపిన కోవిరి వెంకటేశ్వరరావు

విశాఖపట్నం, సెప్టెంబర్ 15, ప్రభాతవార్త

జీవీఎల వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా నియామకంలో ఎగ్జిక్యూటివ్ మెంబర్‌గా నియమించారు. రాంబిల్లి మండలం వాడ నరసాపురం గ్రామం నుంచి నియమితులైన కోవిరి వెంకటేశ్వరరావు ఎలమంచిలి శాసన సభ్యులు యు.వి.రమణమూర్తి రాజు (కన్నబాబు)కు యు.సుకుమార్‌వర్మ (తేజ)కు పుష్పగుచ్ఛాలతో ఎమ్మెల్యేకు తేజకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వాడ నరసాపురం గ్రామ నాయకులు పాల్గొన్నారు.

## వచ్చే ఎన్నికలు జగన్ సంక్షేమ పాలనకు, చంద్రబాబు కపట రాజకీయాలకు యుద్ధం

7వ పేజీ తరువాయి

కొల్లగొడితేనట్లు స్పష్టమయ్యిందని విజయసాయిరెడ్డి చెప్పారు. ఖైదీ నంబర్ 7691 (చంద్రబాబు) కుట్ర పథకేలో వెలుగులోకి వచ్చిందని తెలిపారు. అగ్రిమెంట్ లో తేదీ లెటర్ నంబర్ కూడా లేదని స్కాం కు సంబంధించిన ఫైళ్లను సెక్రటేరియట్ లో తగులబెట్టారని అన్నారు. ఈ స్కాంలో రూ.కోటి విలువను 250కోట్లకు పెంచారని తెలిపారు. నాలుగు లేయర్లలో డబ్బులు పంపిణీ జరిగినట్లు ఆధారాలు లభించినట్లు తెలిపారు.

### వైద్యం, వైద్య విద్యకు అధిక ప్రాధాన్యం

రాష్ట్ర చరిత్రలో ఎన్నడూ లేని విధంగా ఏకకాలంలో 5మెడికల్ కాలేజీల్లో అకడమిక్ తరగతులు ప్రారంభించడం గొప్ప విషయమని ఇది జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వంలోనే సాధ్యపడిందని విజయసాయిరెడ్డి తెలిపారు. ఏలూరు, విజయనగరం రాజమహేంద్రవరం నంద్యాల మచిలీపట్నంలో మొత్తం 5ప్రభుత్వ మెడికల్ కాలేజీలు ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి చేతుల మీదుగా శుక్రవారం ప్రారంభం కావడం గొప్ప పరిణామమని ఆయన తెలిపారు.

## గాజువాక కూడలిలో మహాత్మాగాంధీ విగ్రహం ఏర్పాటుకు కృషి

### గాజువాక వైకాపా ఇంచార్జ్ తిప్పల దేవన్ రెడ్డి

గాజువాక, సెప్టెంబర్ 15, ప్రభాతవార్త

గాజువాక జంక్షన్‌లో జాతిపిత మహాత్మాగాంధీ విగ్రహాన్ని ఏర్పాటుచేసేందుకు కృషిచేస్తానని గాజువాక వైకాపా ఇంచార్జ్ తిప్పల దేవన్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం అఖిల భారత మానవ హక్కుల సంఘం ఏపీ వర్కింగ్ ప్రెసిడెంట్, బిసి నాయకులు జాగారపు శ్రీను గాజువాక వైకాపా ఇంచార్జ్ తిప్పల దేవన్‌రెడ్డిని కలిసి గాజువాక జంక్షన్ నుంచి 60 ఫీట్ రోడ్డుకు వచ్చే డివైడర్ వద్ద గాంధీ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని కోరుతూ వినతిపత్రాన్ని అందజేసారు. గత 5 సం.లుగా గాజువాక జంక్షన్‌లో జాతిపిత మహాత్మాగాంధీ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని కోరుతూ అధికారుల చుట్టూ తిరిగామని కాని ఇంతవరకు ఫలితం దక్కలేదని, దీంతో దేవన్‌రెడ్డిని కలిసి సమస్యను ఆయన దృష్టికి తీసుకెళ్ళామని, విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని కోరుతూ వినతిపత్రాన్ని అందజేసినట్లు జాగారపు శ్రీను తెలిపారు. దీనిపై స్పందించిన తిప్పల దేవన్‌రెడ్డి విగ్రహం ఏర్పాటుకు తనవంతు కృషి చేస్తానని తెలిపారు. జాగారపు వెంట ఎస్సీ సెల్ నాయకురాలు గంగులూరి రోజారాణి, జి.శ్రీనివాస్ రెడ్డి, తోకాడరాము, రాఘవరెడ్డి, సురేష్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

## పోటీలను ఘనంగా ప్రారంభించిన ఎంపీపీ జగన్మోహన్

### - లంకవానిపాలెం సర్పంచ్ దొరబాబు - 14, 17 విభాగంలో బాలురకు క్రీడా పోటీలు - చదువుతో పాటు క్రీడల్లో ప్రతిభను చూపాలని సూచన

అనకాపల్లి, సెప్టెంబర్ 15, ప్రభాతవార్త



మండలంలోని ప్రభుత్వ జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో బాలుర అండర్ 14, 17 విభాగాల్లో క్రీడా పోటీల నిర్వహణ ప్రారంభించడం జరిగింది. స్కూల్ గేమ్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో మండల స్థాయిలో కె.కోటపాడు ఉన్నత పాఠశాలలో బాలురకు శుక్రవారం నుంచి ప్రారంభమైన ఈ క్రీడా పోటీలు హెచ్ఎం పద్మావతి పర్యవేక్షణలో జరగనున్నాయి. ఈరోజు ప్రారంభమైన ఈ పోటీలను ఎంపిపి రెడ్డి జగన్ మోహన్‌రెడ్డి సర్పంచ్ వేచలపు దొరబాబు ముఖ్య అతిధులుగా హాజరు అయ్యి ప్రారంభించారు. పోటీలు ప్రారంభంలో భాగంగా జ్యోతి ప్రజ్వలన చేసి పావురాలను గాలిలోనికి విడిచి ఎంపిపి జగన్మోహన్‌రెడ్డి సర్పంచ్ వేచలపు దొరబాబు పోటీలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి జగన్‌మోహన్‌రెడ్డి మాట్లాడుతూ క్రీడలు విద్యార్థుల్లో మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయి అని తల్లిద ండ్రులు విద్యార్థులు చదువుతోపాటు క్రీడలు విద్యార్థుల్లో మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయి అని దండ్రులు విద్యార్థుల్లో మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయి అని తల్లిదండ్రులు విద్యార్థులతో పాటు క్రీడలకు కూడా ప్రాధాన్యతను ఇవ్వాలని సూచించారు. సర్పంచ్ దొరబాబు మాట్లాడుతూ క్రీడల్లో ప్రతిభతో ఉన్నత చదవులలోను ఉద్యోగ అవకాశాలులోనూ ప్రత్యేక గుర్తింపు లభిస్తుందని క్రీడల్లో రాణించిన పుల్లెల గోపీచంద్ సైనా నెహ్వాల్ సానియా మిర్జా సచిన్ టెండూల్కర్ ఇలా గొప్ప గొప్ప క్రీడాకారులు పాఠశాల స్థాయి నుంచి ఎదిగిన వారే అని వారిలాగే ఇక్కడ పాల్గొన్న ప్రతివిద్యర్థి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరుకున్నారు. చదవులో ఎదుర్కొంటున్న ఒత్తిడిని విద్యార్థులు ఆటలు ఆడటం ద్వారా పోగోట్టుకోవచ్చు అని కాబట్టి ప్రతి తల్లి దండ్రులు తమ పిల్లలని ఆటలు ఆడేలా ప్రోత్సహించాలని విద్యార్థులలో దాగిన వివిధ ప్రత్యేకతలను గుర్తించి ప్రొత్సహించాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఈ సందర్భంగా తమ చిన్న నాటి జ్ఞాపకాలను నెమరవేసుకున్నారు. అండర్ 14, 17 విభాగంలో బాలురకు బ్యాట్మింటన్ కబడ్డీ, ఖోఖో టెన్నికాయిట్ త్రోబాల్, వాలీబాల్ యోగా అథ్లెటిక్స్ పోటీలను ప్రారంబించారు. పాఠశాలల నుంచి 210 మంది విద్యార్థులు పోటీలకు హాజరైనట్లు ఎంఈవోలు సత్యనారాయణ, డివిడీ ప్రసాద్ తెలిపారు ఈ పోటీల్లో పలు విభాగాల్లో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను నియోజకవర్గం స్థాయిలో పోటీలకు ఎంపిక చేయనున్నట్లు ఫిజికల్ డైరెక్టర్ ఆర్ లక్ష్మి తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ నాయకులు సర్పంచులు, ఎంపీటీసీలు రొంగలి వెంకటరమణ చీపురుపల్లి అచ్చిబాబు వర్రి రామునాయుడు బొడ్డు రవి, చల్ల మంగ సీనియర్ ఉపాధ్యాయుడు బోకం ఎర్రునాయుడు, పీడీలు త్రినాధ్ రాజు రోహిణీ, దేముళ్ల ఉమామహేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ కాపాడుటలో భాగంగా ఉచిత మట్టి వినాయక ప్రతిమలు పంపిణీ

### పశ్చిమ నియోజకవర్గం సమన్వయకర్త ఆడారి

విశాఖపట్నం, సెప్టెంబర్15, ప్రభాతవార్త

పర్యావరణ కాపాడుటలో భాగంగా ఉచిత మట్టి వినాయక ప్రతిమలను పంపిణీ చేయాలని పశ్చిమ నియోజకవర్గం సమన్వయకర్త ఆడారి ఆనంద్‌కుమార్ శుక్రవారం సాయంత్రం శ్రీ ఆంజనేయస్వామి దేవస్థానం దేవాలయం ఎదురుగా గల ములగాడ హౌపింగ్ కాలనీ డబుల్ రోడ్డు ప్రారంభం దగ్గర, నెహ్రూ నగర్ లేబర్ జంక్షన్ రోడ్డు వద్ద సిద్ధి వినాయక వ్రతకల్పం పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హిందువులు ఎంతో పవిత్రంగా కొలిచే ఆదిదేవుడు ప్రథమ పూజ్యుడు మహాగణపతి స్వామి వారిని ప్రతి ఒక్కరూ పూజించుకునేలా పర్యావరణానికి హాని కలగకుండా ముందు తరాలకు ఆరోగ్య కరమైన వాతావరణం ఉండాలని ఉచిత మట్టి గణపతి విగ్రహాలను వ్రత కల్పం పుస్తకంను పంపిణీ చేయొచ్చు గణపతి మహిమలను ప్రజలందరికీ తెలియజేశారు. ఈసందర్భంగా ప్రజలంతా మహా గణపతి పూజను నిష్టగా ఆచారించి ఆదిదేవుడు కృపకు పాత్రులు కాగలరని ప్రతి ఒక్కరికి ముందుగా వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు. ఈ వార్డు కార్యక్రమంలో వార్డు అధ్యక్షులు రేవళ్ల సత్యనారాయణ 58వ వార్డు అధ్యక్షడు గులిగిందల కృష్ణారావు సీనియర్ నాయకులు పెంటారావు సచివాలయం కన్వీనర్స్ రాజుభూపతి మ అమరావతి, కుంచారావు, సరోజ, ఖాన్ వై సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ముత్తంశెట్టి ఆధ్వర్యంలో గడప గడపకు మన ప్రభుత్వం

### గాంధీజీ కలలు కన్న స్వరాజ్యం జగనన్నతోనే అంటున్న ముత్తంశెట్టి

విశాఖపట్నం, సెప్టెంబర్ 15, ప్రభాతవార్త

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఆదేశాలతో భీమిలి నియోజకవర్గం శాసనసభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పర్యటనలో భాగంగా చిన నాగమయ్యపాలెం లో రెండవ రోజు 10 క్లస్టర్స్‌లలో 539 ఇళుల గడప గడపకు వెళ్ళి ఈ నాలుగు ఏళ్ళలో వైసీపీ ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలు అమలు పాలనపై ప్రజలకు వివరించడం జరిగింది. పర్యటనకు విచ్చేసిన ముత్తంశెట్టి శ్రీనివాసరావుకి బొడ్డు దుర్గారావు ఆధ్వర్యంలో అడుగడుగన పూలవర్షంతో నినాదాలతో అశేష నాయక ప్రజానీకంతో సాధర స్వాగతం పలకడం జరిగింది. స్థానిక సూపర్ సర్పంచ్ బోడ్డు దుర్గారావు ఈ నాలుగు ఏళ్ళలో శ్రీనివాసరావు చేసిన పలు అభివృద్ధి పనులను ప్రజలకు వివరిస్తూ అవంతికి ధన్యవాదాలు తెలిపారు. చిన నాగమయ్యపాలెంలో దీర్ఘకాలిక సమస్యలు ఏమైనా ఉన్నాయా అని అవంతి అడుగగా ఆయన దృష్టిలో పెట్టిన సమస్యలు డ్రైనేజీ వ్యవస్థ, సిసి రోడ్లు నిర్మాణం చేపట్టాలని, తాగునీటి సౌకర్యార్థం ఇంటింటి కొళాయిలు, పలు కారణాలు చేత సంక్షేమ పథకాలు అమలు కాలేదు వాటిని పునర్వపరిశీలన చేసి అందేలా చేయాలని సమస్యలన్ని విన్న ముత్తంశెట్టి త్వరితగతిన సమస్యలు పరిష్కారం పూర్తి చేయాలని ఆదేశాలు జారీ చేశారు. అడుగడుగనా సాదర స్వాగతం పలికి కడ వరుకూ నడిచిన చిన నాగమయ్యపాలెం పంచాయితీ పెద్దలు ప్రజలకు యువకులకు అవంతి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో భీమిలి మండలం వైసీపీ పార్టీ శ్రేణులు ప్రభుత్వ ఆధికారులు ఆయా పదవుల్లో ఉన్న వారుసచివాలయం కన్వీనర్‌లు గృహసారధులు సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సందడిగా టిఎస్సార్ జన్మదిన వేడుకలు

జగదాంబ, సెప్టెంబర్ 15, ప్రభాతవార్త

కేంద్ర మాజీ మంత్రి, కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ శాశ్వత ఆహ్వానితులు డా.టి.సుబ్బరామిరెడ్డి జన్మదిన వేడుకలు సిరిపురం సమీపంలోని ఆయన నివాసంలో ఘనంగా జరిగాయి. ప్రతీఏటా టిఎస్సార్ తన పుట్టినరోజు వేడుకలను విశాఖపట్నంలో ఈనెల 16, 17, తేదీల్లో నిర్వహించడం ఆనవాయితీ, అయితే ఈ ఏడాది 17వ తేదీన హైదరాబాద్‌లో సిడబ్ల్యుసి సమావేశం ఉన్న నేపథ్యంలో ముందస్తుగా 15వ తేదీన విశాఖలో తన అభిమానులు, మిత్రులు, శ్రేయోభిలాషుల మధ్య సందడిగా జరుపుకున్నారు. వివిధ సంఘాల ప్రతినిధులు హాజరై టిఎస్సార్‌కు శుభాకాంక్షలు తెలిపారు. అభిమానుల మధ్య టిఎస్సార్ కేక్ కట్‌చేసి అందరికి పంచిపెట్టారు. ఈ సందర్భంగా డా.టి.సుబ్బరామిరెడ్డి మాట్లాడుతూ విశాఖ ప్రజలంటే తనకు అమితమైన అభిమానమని అన్నారు. గత 36 ఏళ్ళుగా ప్రతిఏటా మహాశివరాత్రి మహోత్సవాలను విశాఖలో నిర్వహిస్తున్నట్టు తెలిపారు. భవిష్యత్‌లో కూడా ఈ ఆధ్యాత్మిక కార్యక్రమం కొనసాగుతుందన్నారు. తన పుట్టినరోజు సందర్భంగా సినీ, రాజకీయ, ఆధ్యాత్మిక ప్రముఖులను విశాఖకు తీసుకువచ్చి కార్యక్రమాలను అట్టహాసంగా నిర్వహించిన సందర్భాలను ఆయన గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా పేదలకు దుప్పట్లు, చీరలు పంపిణీ చేశారు.

### విశాఖ నుంచి లోక్‌సభ అభ్యర్థిగా పోటీపై ఆలోచించి ప్రకటిస్తా:

సుదీర్ఘకాలం పాటు కేంద్రమంత్రిగా, ఎంపిగా విశాఖ ప్రజలకు తాను నిస్వార్థసేవలందించానని, ఈ నేపథ్యంలో మళ్ళీ తనను విశాఖ లోక్‌సభ అభ్యర్థిగా పోటీచేయాలని ప్రజలు కోరుతున్నట్టు తెలిపారు. ఈ విషయంపై ఆలోచించి తన నిర్ణయాన్ని ప్రకటిస్తానని అన్నారు. రాష్ట్ర విభజనకు కాంగ్రెస్ పార్టీయే కారణమన్న భావన రాష్ట్రమంతటా వ్యక్తమయ్యిందని, వాస్తవానికి అన్ని పార్టీలు కరిన మీదటే రాష్ట్ర విభజన జరిగిందన్నారు. రాష్ట్ర విభజనకు కాంగ్రెస్‌పార్టీ కటే కారణం కాదన్న వాస్తవాన్ని ఆంధ్రప్రదేశ్ ప్రజల్లోకి తీసుకువెళ్ళాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు తిప్పలగురుమూర్తిరెడ్డి, చింతలపూడి వెంకట్రామయ్య, కోఆప్షన్‌సభ్యులు బెహరా భాస్కరరావు, కాంగ్రెస్ నగర అధ్యక్షుడుగొంప గోవింద్, యల్లపు రఘురామ్, పేడాడరమణీకుమారి, కస్తూరి వెంకట్రావు, టిఎస్సార్ కార్యదర్శి ఎస్.కె.భాషా, అభిమానులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సీఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన కాయల

విశాఖపట్నం, సెప్టెంబర్ 15, ప్రభాతవార్త

విజయనగరం జిల్లా మెడికల్ కాలేజీ ప్రాంగణం నుంచి 5 ప్రభుత్వ మెడికల్ కాలేజీలు (విజయనగరం, రాజమహేంద్రవరం, ఏలూరు, మచిలీపట్నం, నంద్యాల)లను వర్చువల్‌గా ప్రారంభోత్సవ కార్యక్రమంలో భాగంగా ఏపీ సీఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పర్యటన నిమిత్తం విజయనగరం మెడికల్ కళాశాల ప్రాంగణంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి ఆంధ్రప్రదేశ్ మారిటైమ్ బోర్డు ఛైర్మన్ కాయల వెంకటరెడ్డి స్వాగతం పలికారు. సీఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఏం వెంకటరెడ్డి ఎలా ఉన్నావు అని అప్యాయంగా పలు విషయాలు మాట్లాడటం జరిగింది.

## జగ్గుపిల్ల ఆధ్వర్యంలో ఎంవీవీ జన్మదిన వేడుకలు

ఆరిలోవ, సెప్టెంబర్ 15, ప్రభాతవార్త



విశాఖ పార్లమెంట్ సభ్యులు, తూర్పు నియోజకవర్గం సమన్వయకర్త ఎంవీవీ సత్యనారాయణ జన్మదిన వేడుకలు సందర్భంగా స్థానిక 10వ వార్డు పరిధిలోగల రవీంద్రనగర్‌లో వార్డు ఇంచార్జు, మాజీ కార్పొరేటర్ జగ్గుపిల్ల జయ అప్పలరాజు ఆధ్వర్యంలో ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఎంవీవీ బర్త్‌డే కేక్‌కట్ చేసి అందిరికీ పంచిపెట్టారు. అనంతరం ఆయన చేతుల మీదుగా 200 మంది మహిళలకు చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఎడ్యుకేషనల్ డైరెక్టర్ పతివాడ వెంకటలక్ష్మి కనకరాజు, విశాఖ పార్లమెంట్ యువజన విభాగం పధాన కార్యదర్శి బొండా శ్రీను, అయ్యరక కార్పొరేషన్ డైరెక్టర్ కె.రామన్నపాత్రుడు, మహిళ విభాగం అధ్యక్షురాలు కృపాజ్యోతి, కంట్రెడ్డి కన్నబాబు, పార్టీ సీనియర్ నాయకులు ఒమ్మి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## వైద్యులకు గుడ్‌న్యూస్

### విమ్స్‌లో వైద్యులు పోస్టులకు గ్రీన్ సిగ్నల్ - ఈనెల 21న ఇంటర్వ్యూ..

ఆరిలోవ, సెప్టెంబర్ 15, ప్రభాతవార్త



విశాఖ ఇన్నిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్స్ (విమ్స్) ఆసుపత్రి ఖాళీగా ఉన్న 43 స్పెషలిస్టు వైద్యుల పోస్టులకు అర్హులైన అభ్యర్థులంతా ఈ నెల 21న విమ్స్ ఆసుపత్రిలో నిర్వహించే ఇంటర్వ్యూకు హాజరుకావాలని విమ్స్ డైరెక్టర్ కె.రాంబాబు ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి ఉన్న అభ్యర్థులంతా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. మరిన్ని వివరాలకు డిఎంఈ డాట్ ఏపీ ఎన్ఐసీ డాట్ ఇన్ వెబ్ సైట్‌ను సంప్రదించాలని కోరారు. ఈ ఇంటర్వ్యూలు 21వ తేదీ ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు ఏపీ మెడికల్ రిక్రూట్‌మెంట్ బోర్డు మంగళగిరి అధికారుల ఆధ్వర్యంలో జరగనున్నట్లు తెలిపారు. భారీ వేతనంతో వైద్యుల పోస్టులు భర్తీ చేస్తున్న నేపథ్యంలో మంచి అవకాశాన్ని ఉపయోగించుకోవాలని కోరారు.

## చంద్రబాబు అక్రమ అరెస్టు, నేతల గృహ నిర్బంధాలను నిరసిస్తూ సిపిని కలిసిన టిడిపి నేతలు

జగదాంబ, సెప్టెంబర్ 15,ప్రభాతవార్త



విశాఖ పోలీస్ కమిషనర్ డాక్టర్ రవిశంకర్‌ను టిడిపి విశాఖ పార్లమెంట్ అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, మాజీ మంత్రి బండారు సత్యనారాయణమూర్తి, ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు, మాజీ ఎమ్మెల్యే గండి బాబ్జీ, ఎమ్మెల్సీ దువ్వారపు రామారావు, వేపాడ చిరంజీవిరావు, భీమిలి నియోజకవర్గం నుంచి కోరాడ రాజబాబు, చిక్కాల విజయ్‌బాబు కలిశారు. ఈ సందర్భంగా పల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజాస్వామ్యం కనిపించడంలేదని, నీసం నిరసన చేసే హక్కు కూడా లేదంటున్నారు. పోలీసు అనుమతి లేకుండా నిరసన చేయకూడదంటున్నారు. అనుమతి లేఖ పెడితే తిరస్కరిస్తున్నారు. ప్రైవేటు ప్రదేశంలో నిరసన చేయాలంట. సిఎం ఆఫీస్ అనుమతి ఇవ్వడం లేదని చెప్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మాజీ మంత్రి బండారు సత్యనారాయణవర్తి మాట్లాడుతూ పొనవోలు సుధాకర్‌రెడ్డి భాగోతం మాకు తెలుసు అసలు ఎజి శ్రీరామ్ ఎక్కడ ఉన్నారు. ఇప్పటివరకు ఒక్క కేసు గెలవని సుధాకర్ ఈ కేస్ విజయం సాధించాడా. సిఐడి చీఫ్ సంజయ్ మూడు పదవులు చేస్తున్నాడు. రాజకీయ నాయకుడిలా మాట్లాడుతున్నాడని అన్నారు. ఆయన ఐపిఎస్ అధికారిలా ప్రవర్తించాలన్నారు.

## రూ.2.50 కోట్ల బ్యాంకు లింకేజీ పంపిణీ



పాడేరు సెప్టెంబర్ 15, ప్రభాతవార్త

డుంబ్రిగుడ మండలానికి చెందిన 110 స్వయం సహాయ సంఘాలకు రూ.2కోట్ల 50 లక్షల 71 వేల బ్యాంకు లింకేజీ చెక్కును ఐటిడిఏ పిఓ వి.అభిషేక్ చేతుల మీదగా లబ్ధిదారులకు శుక్రవారం ఐటిడిఏ సమావేశ మందిరంలో పంపిణీ చేశారు. బ్యాంకు లింకేజీని సక్రమంగా సద్వినియోగం చేసుకోవాలని పిఓ సూచించారు. ఈ కార్యక్రమంలో వెలుగు ఎపిడి వి.మురళి, ఎస్‌డిసి వి.వి.ఎస్. శర్మ, ఎల్‌డిఎం రవితేజ, వెలుగు సిబ్బంది, స్వయం సహాయ సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

## ఖాళీ అంగన్వాడీ పోస్టుల భర్తీకి అర్హుల నుంచి దరఖాస్తులు ఆహ్వానం : పాడేరు ఐసిడిఎస్ పిఓ ఝాన్సీరాణి

పాడేరు, సెప్టెంబర్15, ప్రభాతవార్త

పాడేరు ఐ.సి.డి.ఎస్. ప్రాజెక్టు పరిధిలో ఖాళీగా ఉన్న అంగన్వాడీ మినీ అంగన్వాడీ కార్యకర్తల, సహాయకుల పోస్టుల భర్తీ చేయనున్నామని ప్రాజెక్ట్ అధికారిని ఝాన్సీ రాణి శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అర్హత కలిగిన అభ్యర్థులు ఈ నెల 22 వ తేదీ సాయంత్రం 5గం.లు లోగా నేరుగా లేదా పోస్ట్ ద్వారా అందజేయాలని పీఓ సూచించారు. అంగన్వాడీ కార్యకర్తలు, సహాయకుల, మినీ అంగన్వాడీ కార్యకర్తల నియామకంనకు స్థానిక స్థిర నివాసం కలిగిన వివాహిత మహిళా అభ్యర్థుల నుండి సదరు పోస్టుల ఎంపిక కొరకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నామన్నారు. అంగన్వాడీ కార్యకర్తలు, సహాయకుల, మినీ అంగన్వాడీ కార్యకర్తల నియమకమునకు కావలసిన అర్హతలు 21సం. నిండి 35సం.ల లోపు వయస్సు గల వారై వుండవలెను. అంగన్వాడీ కార్యకర్తలు, సహాయకుల, మినీ అంగన్వాడీ కార్యకర్తల నియామకమునకు స్థానిక వివాహిత మహిళా అభ్యర్థులు మాత్రమే అర్హులని అంగన్వాడీ కార్యకర్తల, సహాయకులు పోస్టులకు అభ్యర్థులు 10వ తరగతి ఉత్తీర్ణులై వుండవలెను. 10వ తరగతి పాస్ అయిన అభ్యర్థి లేనిచో తదుపరి ఎక్కువ విద్యార్హత కలిగిన వారి ధరఖాస్తును పరిశీలించబడునని అంగన్వాడీ కేంద్రాలలో 21సం.లు నిండిన అభ్యర్థులు లభ్యం కానీ యెడల 18సం.లు నిండిన అభ్యర్థుల దరఖాస్తులు పరిశీలించ నున్నామను పీఓ స్పష్టం చేశారు. అభ్యర్థులు తమ పూర్తి వివరములతో దరఖాస్తు చేసుకొనవలెను. దరఖాస్తుతో పాటు మీ కులము, నివాసం మొదలగు ధృవపత్రములు నకల్లు గజిటెడ్ అధికారిచే అటస్టేషన్ చేయించి జతపచాలన్నారు. గొడ్డలిపాడు మిని అంగన్వాడీ, నడింవీధి అంగన్వాడీ హెల్పర్, ఎం.కే.వీధి అంగన్వాడీ హెల్పర్, వంజంగి అంగన్వాడీ హెల్పర్, బంగారు మెట్ట అంగన్వాడీ హెల్పర్ పోస్టులు అర్హత కలిగిన అభ్యర్థులతో భర్తీ చేయనున్నామని పీఓ ఝాన్సీ రాణి సూచించారు.

## పర్యాటక కేంద్రాలలో మట్టి పాత్రల స్టాల్స్ ఏర్పాటుకు ప్రోత్సాహం



### శాలివాహన కార్పోరేషన్ చైర్మన్‌కు కలెక్టర్ హామీ

పాడేరు, సెప్టెంబర్15 ప్రభాతవార్త

జిల్లా పర్యటనకు వచ్చిన కుమ్మరి, శాలివాహన కార్పోరేషన్ చైర్మన్ మండేపూడి పురుషోత్తం జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్‌ను గురువారం కలెక్టర్ చాంబర్‌లో మర్యాదపూర్వకంగా కలిసి శాలి వాహన కార్పొరేషన్ ద్వారా అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలుపై చర్చించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎంతో నమ్మకంతో తనకు కార్పోరేషన్ చైర్మన్ పదవి ఇచ్చారని, ఆయన నమ్మకాన్ని వమ్ము చేయకుండా కుమ్మరి, శాలివాహన ప్రజల శ్రేయస్సుకు శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని చెప్పారు. చేదోడు పథకం కుండలు తయారుచేసే వారికీ కూడా వర్తింప చేయాలని ముఖ్యమంత్రిని కోరామని, త్వరలో నే కుమ్మరి వృతివారికి కూడా చేదోడు పథకం కింద రూ.10 వేలు ఆర్థిక సహాయం అందించే అవకాశం ఉందని అన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పర్యాటక రంగానికి మంచి భవిష్యత్తు ఉన్నందున మట్టి పాత్రలు తయారు చేసే వారికి, మట్టి పాత్రల స్టాల్స్ ఏర్పాటుకు ప్రోత్సాహం అందిస్తామని చైర్మన్‌కు కలెక్టర్ హామీ ఇచ్చారు. జిల్లాలో నలుగురు సభ్యులతో కుమ్మరి, శాలివాహన సంక్షేమ కమిటీ జిల్లాలో నలుగురు సభ్యులతో కుమ్మరి, శాలివాహన సంక్షేమ కమిటీ ఏర్పాటైనట్లు ఆ కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్ మండేపూడి పురుషోత్తం వెల్లడించారు. జిల్లాలో కలెక్టర్ అధ్యక్షతన ఏర్పటయ్యే అధికారిక కమిటిలో జిల్లా ఎస్పీ, జిల్లా సహకార అధికారి, డిఆర్డిఏ ప్రాజెక్ట్ అధికారి, జిల్లా పంచాయతి అధికారి సభ్యులుగా ఉంటారని, అదేవిధంగా జిల్లాకు చెందిన కుమ్మరి, శాలివాహన సి.ఎస్.ఎఫ్ లిమిటెడ్ డైరెక్టర్ ఒక సభ్యునిగా ఉంటారని, బిసి సంక్షేమ శాఖాధికారి మెంబర్- కన్వీనర్‌గా ఉంటారని, వీరితో పాటు కలెక్టర్ ఎంపిక చేసిన కుమ్మరి, శాలివాహన వృత్తికి చెందిన నలుగురు వ్యక్తులు కూడా సభ్యులుగా ఉంటారని చైర్మన్ వివరించారు. పాడేరు నియోజకవర్గం నుండి శ్రీకాకుళపు వరలక్ష్మి, శ్రీకాకుళపు అప్పారావు, రంపచోడవరం నియోజకవర్గం నుండి మోదుంపురుపు ఈశ్వర్ తేజ, అరకు నియోజకవర్గం నుండి రెల్లి వెంకటేష్‌లను సభ్యులుగా నియమిస్తూ జారీ చేసిన ఉత్తర్వులను జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా అందజేశారు. రాష్ట్ర కుమ్మరి, శాలివాహన సంక్షేమ కార్పోరేషన్ చైర్మన్‌తో పాటు కుమ్మరి, శాలివాహన సంక్షేమ కార్పోరేషన్ రాష్ట్ర డైరెక్టర్ వెంకట రావు, బిసి సంక్షేమ శాఖాధికారి రాజేశ్వరి, శాలివాహన సంక్షేమ కార్పోరేషన్ జిల్లా సభ్యులు శ్రీకాకుళపు వరలక్ష్మి, శ్రీకాకుళపు అప్పారావు, మోదుంపురుపు ఈశ్వర్ తేజ, రెల్లి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## సత్య డిగ్రీ, పీజీ కళాశాలలో హెటిరో లాబ్స్ లిమిటెడ్ జాబ్ మేళా



మాధవధార, సెప్టెంబర్ 15,ప్రభాతవార్త

స్థానిక తోట పాలెంలో గల సత్య డిగ్రీ, పీజీ కళాశాల 15న హెటిరో లాబ్స్ లిమిటెడ్ కంపెనీతో జాబ్ మేళాను నిర్వహించారు. ఈ మేళాకు 300 మంది అభ్యర్థులు ఎంఎస్సీ కెమిస్ట్రీ, బి ఫార్మసీ, బిఎస్సీ కెమిస్ట్రీ, డిప్లొమా మెకానికల్, ఐటీఐ ఫిట్టర్ వాళ్లు హాజరు అయ్యారు. హెటిరో లాబ్స్, నక్కపల్లి, విశాఖపట్నం జిల్లా హెచ్ఆర్టీమ్ అయిన వంశీ హెచ్ఆర్ ఎక్జిక్యూటివ్, మనోజ్, సీనియర్ ఆఫీసర్, నరసింహ హెచ్ఆర్ ఆఫీసర్ మణికంఠ హెచ్ఆర్ ఆఫీసర్ అభ్యర్థులకు వ్రాత పరీక్ష, ఇంటర్వ్యూ చేసి 102 మంది అభ్యర్థులను ఎంపిక చేశారు. ఈ కార్యక్రమంలో అభ్యర్థులకు కళాశాల సంచాలకులు డా.ఎం.శశి భూషణరావు మాట్లాడుతూ అన్నిటికన్నా ఎక్స్పీరియన్స్ ముఖ్యం కావున ఈ అవకాశాన్ని వినియోగించుకొని బాగా ఇంటర్వ్యూ ముగించుకొని ఉద్యోగం సంపాదించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డా.ఎంవి సాయిదేవమణి, ప్లేస్మెంట్ ఆఫీసర్ ఎం.ఉదయ్ కిరణ్, ఎన్ఎస్ఎస్ అధికారి బి.సూరపు నాయుడు పాల్గొన్నారు.

## లాగరాయిలో త్రాగునీటి సమస్య పరిష్కారం

రాజవొమ్మంగి, సెప్టెంబర్ 15, ప్రభాతవార్త



అల్లూరిజిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలం లాగరాయి గ్రామ కమ్మరిపేటలో ఉన్న త్రాగునీటి పథకం మరమ్మత్తులకు గురి కావడంతో సర్పంచ్ మిరియాల గనిలక్ష్మి వెంటనే స్పందించారు. రూ.20వేల వ్యయంతో కొత్త మోటార్‌ను ఏర్పాటు చేశారు. 100 కుటుంబాలకు నీటి సమస్య పరిష్కరించడం జరిగిందని సర్పంచ్ తెలిపారు. నీటి సమస్యను పరిష్కరించి నందుకు సర్పంచ్‌కు ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో మండల వ్యవసాయ కమిటీ చైర్మన్ బొడ్డు వెంకటరమణ, వీరంరెడ్డి బాబ్జి, వెంకన్న పాల్గొన్నారు.

## వినాయక విగ్రహ ఏర్పాటుకు పోలీస్ అనుమతి తప్పనిసరి : ఎస్.ఐ.రఘునాధరావు



రాజవొమ్మంగి, సెప్టెంబరు 15, ప్రభాతవార్త

18వ తేదీ నుంచి జరిగే వినాయక చవితి వేడుకలలో పందిళ్లు, మండపాలు ఏర్పాటు కోసం జడ్డంగి పోలీస్ స్టేషన్ నుండి తగిన సమాచారం ఇచ్చి అనుమతులను తీసుకోవాలని జడ్డంగి ఎస్.ఐ టి.రఘునాథరావు తెలియజేస్తున్నారు. మండపాల నిర్వాహకులు ఉత్సవకమిటి సభ్యులు వారి వివరాలు తెలుపాలన్నారు. వినాయక విగ్రహాన్ని ఏర్పాటు చేయాలనుకుంటే సంబంధిత స్థల యజమాని లేదా సంబంధిత విభాగపు అధికారుల అనుమతి ఉండాలన్నారు. మండపం వద్ద జాగ్రత్తలు పాటించాలని, నిమజ్జనం ప్రాంతం వివరాలు పోలీసులకు తెలపాలని ఎస్.ఐ అన్నారు.

## మత్స్య లింగేశ్వర స్వామిని దర్శించుకున్న దేవదాయ ధర్మదాయ శాఖ కమిషనర్

హుకుంపేట, సెప్టెంబర్ 15, ప్రభాతవార్త



ప్రముఖ పుణ్యక్షేత్రమైన మత్స్య గుండంలోని శ్రీ మత్స్య లింగేశ్వర స్వామి వారిని శుక్రవారం దేవదాయ ధర్మ ధాయ శాఖ జిల్లా సహా కమిషనర్ ఎస్.చంద్రశేఖర్ దర్శించుకుని, ప్రత్యేక పూజలు, అభిషేకం చేశారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉత్తరాంధ్ర జిల్లాల్లోనే ప్రముఖ దేవాలయం ఐనా మత్స్య గుండం శ్రీ మత్స్య లింగేశ్వర స్వామి వారిని ఈ రోజు దర్శించు కోవడం తన అదృష్టం గా భావిస్తున్నాను అని అన్నారు. దేవాలయం వద్ద తరతరాలుగా అర్చకులుగా పనిచేస్తున్న స్థానిక గ్రామస్తుని కి నెలకి కొంత గౌరవ వేతనం ఇస్తామన్నారు. ఆలయంలో నిత్యం దీప, ధూప నైవేద్యాలను సక్రమంగా నిర్వహించాలని ఆయన అర్చకునికి సూచనలు చేశారు. అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అయనకు శాలువాతో సన్మానించి ఆలయ చరిత్ర పుస్తకంను అందజేశారు. ఈ కార్యక్రమంలో దేవదాయ శాఖ జూనియర్ అసిస్టెంట్ చంద్రతేజ, అర్చక సమాఖ్య అల్లూరి జిల్లా అధ్యక్షులు రామకృష్ణ పరమ హంస, ఆలయ కమిటీ పెద్దలు టీ.అప్పారావు, ఏం.సూర్య నారాయణ నాయుడు, సభ్యులు ఏం.సింహ చలం నాయుడు,పీ మత్స్య కొండ బాబు, ఏం రాంబాబు, ఏ.బాలయ్య, సిహెచ్ హరినాధ్, కెరాంబాబు, ఏం.మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## హెటిరో పరిశ్రమ సాయంతో రోడ్లులకు శంకుస్థాపన అభినందించిన గ్రామస్తులు



నక్కపల్లి, సెప్టెంబర్ 15, ప్రభాతవార్త

హెటిరో చైర్మన్ రాజ్యసభ సభ్యులు డా.బండి పార్థసారథి రెడ్డి ఆదేశాల మేరకు మండలం లోని రాజయ్యపేట గ్రామంలో ఇరు రోడ్లు లకు శుక్రవారం శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు. హెటిరో ప్రతినిధులు రాజారెడ్డి, కుఛాయిరెడ్డి, సుబ్బారెడ్డిలు చేతుల మీదుగా రాజయ్యపేట గ్రామానికి సుమారు 1.1కోట్లుతో రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. రాజయ్యపేట గ్రామ అభివృద్ధికి అన్ని విధాలుగా సహాయసహకారం పరిశ్రమ యాజమాన్యం నుండి ఉంటుందన్నారు. గ్రామానికి చెందిన పలు పార్టీల నాయకులు రోడ్డు పనులకు శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొని హెటిరో యాజమాన్యాన్ని అభినందించారు. పరిశ్రమ యాజమాన్యం తమ గ్రామాని మరింతగా అభివృద్ధికి సహకారం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో నక్కపల్లి జెడ్పిటిసి గోసల కాసులమ్మ, టిడిపి తెలుగు నక్కపల్లి మండల యువత అధ్యక్షులు పిక్కి రాంబాబు, వైకాపా నాయకులు ఏరిపిల్లి నగేష్, నాయకులు పిక్కి కోదండరావు, పిక్కిసత్తియ్య, పిక్కి గంగరాజు, యజ్జల అప్పలరాజు, దేవుడు, తాతాజీ తదితరులు పాల్గొన్నారు.

## నక్కపల్లి మండల పార్టీ అధ్యక్షుడిగా సీరం నరసింహమూర్తి

నక్కపల్లి, సెప్టెంబర్ 15, ప్రభాతవార్త



వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నక్కపల్లి మండలం అధ్యక్షులుగా సీరం నరసింహ మూర్తిని పార్టీ రాష్ట్ర కమిటీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు నియమిస్తూ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. నరసింహమూర్తి మాట్లాడుతూ తనకు మండల పార్టీ అధ్యక్షులుగా అవకాశం కల్పించిన స్థానిక శాసనసభ్యులు గొల్ల బాబురావుకు కృతజ్ఞతలు తెలిపారు. ఆయన ఆధ్వర్యంలో పార్టీ కోసం పని చేస్తానని చెప్పారు. రాష్ట్ర మంత్రులు గుడివాడ అమర్నాథ్, బూడి ముత్యాల నాయుడు, ప్రభుత్వ విప్ కర్రం ధర్మశ్రీ, డా.బి సత్యవతి, జిల్లా పార్టీ అధ్యక్షులు బొడ్డేడ ప్రసాద్, వ్యవసాయ మండల చైర్మన్ చిక్కాల రామారావులతో పాటు పార్టీ నాయకులకు కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు.

## వినాయక ఉత్సవాలకు అనుమతులు తప్పనిసరి

### నిమజ్జన ప్రదేశాల్లో రెస్క్యూ మేనేజ్‌మెంట్ చర్యలు -మండపాల వద్ద సౌండ్ 10 డెసిబుల్స్ మించరాదు -మట్టి విగ్రహాల వినియోగంపై ప్రజలకు అవగాహన కల్పించండి

విశాఖ క్రైమ్, - ప్రభాతవార్త



విశాఖ నగరంలో వినాయక చవితి ఉత్సవాలకు అనుమతులు తప్పనిసరిని పోలీస్ కమిషనర్ రవిశంకర్ అయ్యనార్ అన్నారు. శుక్రవారం నగర పోలీస్ కమిషనర్ ఆయన నగర పోలీసు కాన్ఫరెన్స్ హాల్‌లో వినాయక చవితి సందర్భం గా జి.వి.ఎం.సీ, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు, ఫైర్ సర్వీస్ డిపార్ట్మెంట్, మెడికల్ అండ్ హెల్త్ డిపార్ట్మెంట్, ఏ.పి.ఎస్. ఆర్.టి.సి, ఏ.పి.ఈ.పి.డి. సి.ఎల్, ట్రాన్స్‌పోర్ట్ డిపార్ట్మెంట్, ఏ.పి ఫిషరీస్ డిపార్ట్మెంట్, మెరైన్ పోలీస్ అధికారులతో కో-ఆర్డినేషన్ మీటింగ్ సమావేశం నిర్వహించారు. ముందుగా గణేష్ మండపాలను ఏర్పాటు చేయదలిచిన నిర్వాహకులు సంబంధిత అధికారులను సంప్రదించి ఎన్ఓసిలను తీసుకొని సంబంధిత ఎస్.హెచ్.ఓలను సంప్రదించినచో సదరు పోలీస్ స్టేషన్ నుండి అనుమతి ఇవ్వబడునని పేర్కొన్నారు. ఈ సమన్వయ సమావేశంలో సిపీ రవిశంకర్ అన్ని శాఖ అధికారులతో మాట్లాడుతూ నిమజ్జన ప్రదేశాలలో సరైన బారికేడింగ్, లైటింగ్, పబ్లిక్ అడ్రస్ సిస్టమ్, సీసీ కెమెరాలు, జనరేటర్ ఏర్పాట్లు పై.జి.వి.ఎం.సి, ఏపీ ఫిషరీస్ ద్వారా తగినంత మంది గజ ఈతగాళ్ళను అందుబాటులో ఉంచాలన్నారు. సరిపడా లైఫ్ జాకెట్లు అందించడం, గణేష్ విగ్రహాలను నిమజ్జనం చేసేందుకు వీలుగా ముఖ్యమైన ఇమ్మర్షన్ పాయింట్ల వద్ద తగినంత హైడ్రాలిక్ హై-ఎండ్ క్రేన్‌లను ఏర్పాటు చేయాలన్నారు. మట్టి విగ్రహాల వినియోగంపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు పాఠశాలలు, కళాశాలల ద్వారా కరపత్రాలను పంపిణీ చేయాలన్నారు. మానవ జీవితానికి హాని కలిగించే పిఓపి, సింథటిక్ పెయింట్లు, నిషేధం కలిగి ఉన్న పదార్థాలను నివారించేందుకు అవగాహన ప్రచారాలను నిర్వహించాలన్నారు. ముఖ్యంగా హాస్పిటల్, పాఠశాలలు, మతపరమైన ప్రదేశాలలో లౌడ్ స్పీకర్ల వాడకంపై పరిమితులు విధించడంతోపాటు, గణేష్ మండపాల వద్ద సంగీతం 10 డెసిబుల్స్ మించి ఉండరాదని తెలిపారు. నిమజ్జన ప్రదేశాలలో అగ్నిమాపక దళం, రెస్క్యూ మేనేజ్‌మెంట్ చర్యలు సమర్థవంతముగా చేపట్టాలన్నారు. ఏదైనా అగ్ని ప్రమాదాన్ని నివారించడానికి ముఖ్యమైన గణేష్ మండపాల వద్ద మొబైల్ ఫైర్ ఎక్స్‌టింగ్విషర్లను, బకెట్ ఇసుక అండ్ నీటిని అందుబాటులో ఉంచడానికి నిర్వాహకులకు అవగాహన కల్పించాలన్నారు. సాగరనగర్, అప్పికొండ నిమజ్జన ప్రదేశాలలో తగినన్ని 108 అంబులెన్సులు ఏర్పాటు చేయడంతో పాటు సంబంధిత ఎస్.హెచ్.ఓలను సంప్రదించి, తగు టెంట్లు వేసి వైద్య బృందాలను అందుబాటులో ఉంచాలన్నారు. నిమజ్జనం, ఊరేగింపు సమయంలో సాగర్ నగర్, అప్పికొండ, ఇతర నిమజ్జన ప్రదేశాలలో సంబంధిత ఎస్.హెచ్.ఓలను సంప్రదించి ఆర్టీసీ బస్సుల మళ్లింపు చర్యలు చేపట్టాలన్నారు. నిమజ్జనం చేసే ప్రదేశాలలో నిరంతర విద్యుత్ సరఫరా ఉండాలన్నారు. ప్రమాద వశాత్తు మంటలను నివారించడానికి గణేష్ మండపాలకు తాత్కాలిక విద్యుత్ కనెక్షన్లు అందించాలన్నారు. విగ్రహాలను తీసుకువెళ్లే వాహనాలను తనిఖీ చేసి ఫిట్నెస్ సర్టిఫికేట్ జారీ చేయాలని, సదరు ఫిట్నెస్ సర్టిఫికేట్‌ను నిమజ్జనంకు వినియోగించే ప్రతీ వాహనం వారితో పాటుగా కలిగి ఉండాలని తెలిపారు.

## సీతంలో ఘనంగా ఇంజనీర్స్ డే వేడుకలు



మాధవధార, సెప్టెంబర్ 15,ప్రభాతవార్త

స్థానిక గాజులరేగ పరిధిలో గల సీతం ఇంజినీరింగ్ కళాశాలలో భారత రత్న మోక్షగుండం విశ్వేశ్వరయ్య జయంతిని పురస్కరించుకుని, 56వ ఇంజనీర్స్ డే ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆంధ్ర ప్రదేశ్ కమాండ్ ఏరియా అథారిటీ, జల వనరుల శాఖ జాయింట్ డైరెక్టర్ కె.సుబ్బరాయ శాస్త్రి విచ్చేశారు. ఆయన మాట్లాడుతూ ఈ సంవత్సరం ఇంజనీర్స్ డే థీమ్ ఇంజినీరింగ్ ఎ రెసిలెంట్ ఫ్యూచర్ బిల్డింగ్ స్ట్రాంగర్, స్మార్టర్, సేఫర్ ఈ స్ఫూర్తిని విద్యార్థులంతా తమలో అవగతం చేసుకోవాలని కోరారు. అలాగే తన వివేకవంతమైన ఉపన్యాసంతో ఇంజనీరింగ్ రంగంలో తాజా పురోగతి, నమూనా మార్పులపై లోతైన అవగాహన విద్యార్థులకు కల్పించారు. సీతం డైరెక్టర్ డా.మజ్జి శశిభూషణ రావు మాట్లాడుతూ విద్యార్థులు తమ విద్యా విషయాలలో రాణించడమే కాకుండా వాస్తవ ప్రపంచ సవాళ్లను ఎదుర్కోవడానికి సమాజంపై శాశ్వత ప్రభావాన్ని చూపడానికి వారి ఇంజనీరింగ్ నైపుణ్యాన్ని ఉపయోగించుకోవాలని సూచించారు. అలాగే ఈ కార్యక్రమంలో ఇంజనీర్స్ డే వేడుకలను పురస్కరిం చుకుని సివిల్ ఇంజనీరింగ్ విభాగం నిర్వహించిన వివిధ కార్యక్రమాల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు సర్టిఫికెట్లు, బహుమతులు ముఖ్యఅతిథి చేతుల మీదుగా అందజేశారు. సీతం కళాశాల ప్రిన్సిపాల్ డా.డి.వి.రామమూర్తి వైస్ ప్రిన్సిపాల్ సి.హెచ్.వెంకటలక్ష్మి వైస్ ప్రిన్సిపాల్ డా.టి.డి.వి.ఎ.నాయుడు, సివిల్ ఇంజినీరింగ్ విభాగాధిపతి డా.జి.రవి కిషోర్, ఇతర విభాగాధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## నేడు టి.డి.పి రిలే నిరాహార దీక్ష

రాజవొమ్మంగి, సెప్టెంబర్ 15, ప్రభాతవార్త

టి.డి.పి పార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అరెస్టు, రిమాండ్‌కు నిరసనగా రాజవొమ్మంగి సొసైటీ ఆఫీసు దగ్గర శనివారం రిలే నిరాహార దీక్ష కార్యక్రమం జరుగుతుందని రాజవొమ్మంగి మండల టి.డి.పి అధ్యక్షులు గొల్లపూడి పెద్దిరాజు, ప్రధాన కార్యదర్శి ముప్పన కేశవ్‌లు తెలిపారు. టిడిపి పార్టీ శ్రేణులంతా పాల్గొనాలని కోరుచున్నారు.

## తుంగమడుగులలో ఘనంగా నిర్వహించిన పోషకాహారం మాసోత్సవం

అడ్డతీగల, సెప్టెంబరు15, ప్రభాతవార్త



అడ్డతీగల మండలం తుంగమడుగుల గ్రామ పంచాయితీ పరిధిలో గల అంగన్వాడి కేంద్రంలో పోషకాహార మాసోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అడ్డతీగల ఐసిడిఎస్ ప్రాజెక్టు సిడిపిఓ వి.దీప్తి, తుంగమడుగుల గ్రామ సర్పంచ్ తీగల కృష్ణారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా అంగన్వాడీ కేంద్రంలో చిరుధాన్యాలు, కూరగాయలతో ఏర్పాటు చేసిన ఆహార స్టాళ్లను తిలకించారు. అనంతరం సిడిపిఓ వి.దీప్తి మాట్లాడుతూ గర్భం దాల్చిన నుండి ప్రతీ మహిళకు పుట్టిన బిడ్డకు రెండు సంవత్సరాల వయస్సు వచ్చేవరకు ఉన్న మధ్యకాలంలో తీసుకోవలసిన పోషకాహారం, ఆరోగ్య పరీక్షల కొరకు గర్భవతులకు బాలింతలకు అవగాహన కల్పించారు. గర్భవతులు బాలింతలు స్థానికంగా దొరికే చిరుధాన్యాలు, ఆకుకూరలు, కూరగాయలు, పండ్లను ఆహారంలో భాగంగా తీసుకోవాలని సూచించారు. అంగన్వాడీ కేంద్రాల ద్వారా ప్రభుత్వం అందిస్తున్న పోషకాహారాన్ని బాలింతలు గర్భవతులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ పి.పావని, గ్రామ సచివాలయం కన్వీనర్ కె.కోటేశ్వరరావు, పి.వెంకటేశ్వరరావు, గర్భవతులు, బాలింతలు, గ్రామ సచివాలయ సిబ్బంది, అంగన్వాడీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## టిడ్కో గృహాలు రానివారికి డబ్బులు వాపస్ ఇవ్వకపోవడంతో ఆగ్రహం వ్యక్తం చేసిన ఎమ్మెల్యే వి.రమణ మూర్తి రాజు

యలమంచిలి, సెప్టెంబర్ 15, ప్రభాతవార్త



యలమంచిలి మున్సిపాలిటీ ఆవరణలో జరిగిన ఒక కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే యూవీ రమణ మూర్తి రాజు ఒక్కసారిగా అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. గత ప్రభుత్వంలో ప్రారంభమైన గృహాలు డబ్బులు కట్టిన లబ్ధిదారులకు కొంత మందికి వ్యవహార మంజూరు కాకపోవడంతో వారికి కట్టిన డబ్బు వాపస్ ఇచ్చేందుకు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన ఎప్పటికీ వరకు ఎందుకు వాపస్ ఇవ్వలేదని సంబంధిత మున్సిపల్ అధికారులపై ఎమ్మెల్యే అగ్రహారం వ్యక్తం చేశారు. దీనికి చైర్పర్సన్ సమాధానం చెబుతూ గతంలో లబ్ధిదారులు కట్టిన రికార్డులు సరిగా లేవని అవి సరిచేసి సమావేశం కౌన్సిల్ సమావేశం ఏర్పాటు చేసి వారి కౌన్సిల్ అనుమతి తీసుకున్నాక వాడికి అందజేయడం జరుగుతుం దని సమాధానం ఇవ్వడంతో మరింత ఆగ్రహానికి గురై తాను ఎంతో కష్టపడి సంబంధిత మంత్రిని పట్టుకుని అవి వెనక్కి తేవడం జరిగిందని మీరు రేపు రేపు అంటూ రోజులు గడిచిపోతున్న లబ్ధిదారులకు ఇవ్వడం లేదని తిరిగి ప్రభుత్వాన్ని పంపించడం జరుగుతుందని హెచ్చరించారు. దీనిపై రేపే కౌన్సిల్ సమావేశం ఏర్పాటు చేసి వెంటనే లబ్ధిదారులకు ఆ నగదును వాపస్ ఇవ్వాలని సూచించారు. చైర్పర్సన్ రమాకుమారి కమిషనర్ కొండలరావు సమాజం ఏర్పాటు చేసి వెంటనే లబ్ధిదారులకు అందజేయడం జరుగుతుందని ఎమ్మెల్యే యువి రమణ మూర్తిరాజుకి తెలిపారు. నిరుపేదలైన ఎంతో కష్టపడి వారు గృహాలు వస్తాయన్న ఆశతో డబ్బులు కట్టారని గృహాలు ఇవ్వకపోగా డబ్బులు తిరిగి ఇవ్వడానికి మీకు ఏంటి ఇబ్బంది అంటూ ఆగ్రహం వ్యక్తం చేస్తూ రెండు మూడు రోజుల్లో తిరిగి ఇచ్చేయాలంటూ అధికారులను ఆదేశించారు.

## గిరిజన సాంస్కృతిని కాపాడాల్సిన బాధ్యత అందరిది : గిరిజన పరిశోధన శిక్షణ సంస్థ అధికారి పి.శంకర్ రావు

హుకుంపేట. సెప్టెంబర్ 15, ప్రభాతవార్త



గిరిజన సాంస్కృతిక సాంప్రదాయాలు మరుగున పడకుండా కా పాడవలసిన బాధ్యత మనమందరు తీసుకోవాలని గిరిజన పరిశోధన శిక్షణ సంస్థ అధికారి పి.శంకర్ రావు అన్నారు. శుక్రవారం గుజరాత్ రాష్ట్రము నుండి గిరిజన సాంస్కృతిపై పరిశోధన సంస్థ బృందం గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కామయ్యపేటలో గల ప్రముఖ స్వతంత్ర సమరయోధుడు మర్రి కామయ్య సమాధిని సందర్శించి నివాళులర్పించారు. అదే విధంగా మరి కామయ్య కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజన సాంస్కృతి ఆచార వ్యవహారాలు జీవన విధానం మరుగున పడకుండా కాపాడేందుకు అధ్యయనం చేస్తున్నామని తెలిపారు. ఈనెల 16వ తేదీ వరకు పలు ప్రాంతాల్లో పర్యటించి తమ కావాల్సిన పూర్తి వివరాలు సేకరించి పూర్తిస్థాయి అధ్యయనం చేస్తామని పేర్కొన్నారు. గిరిజన స్వాతంత్ర సమరయోధుడు మర్రి కామయ్య విగ్రహాన్ని లంబసింగి లో గుజరాత్ రాష్ట్రంలో నూతనంగా ఏర్పాటు చేయనున్న మ్యూజియంలో మర్రి కామయ్య విగ్రహాన్ని కూడా ఏర్పాటు చేస్తామని ఆయన తెలిపారు. అదే కాక కామయ్యపేట గ్రామంలో మర్రి కామయ్య భారీ విగ్రహ ఏర్పాటు చేయనున్నట్టు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీహార్ గిరిజన సాంస్కృతిక సంస్థ బృందం సభ్యులు మర్గీ పాటిల్, పాటిల్, విపుల్రమణీ, రాహుల్ దర్వాకార్ తదితరులు పాల్గొన్నారు.

## కోటవుట్లలో విజయవంతంగా జగనన్నకు చెబుదాం కార్యక్రమం

### కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ రవి పటాన్ శెట్టి

కోటవురట్ల, సెప్టెంబర్ 15 ప్రభాతవార్త



జిల్లా కలెక్టర్ రవిపట్టన్ శెట్టి ఆధ్వర్యంలో జగనన్నకి చెబుదాం కార్యక్రమం మండల కేంద్రంలో శుక్రవారం జరిగింది. ఈ కార్యక్రమానికి భారీ సంఖ్యలో అర్జీదారులు వచ్చి తమ సమస్యలను నమోదు చేయించుకుని కలెక్టర్ సమర్పించారు. సమస్యల్లో అధిక శాతం రెవెన్యూ, హౌసింగ్ సమస్యలపై ఫిర్యాదు చేయగా, అక్రమ ఇసుక రవాణా, భూ రీ సర్వేపై కొంతమంది కలెక్టర్ సమక్షంలో ఫిర్యాదు చేశారు. అన్నవరం గ్రామంలో రీసర్వే సక్రమంగా జరగలేదని అలాగే ఇంటింటి కుళాయిలు సందర్భంగా రోడ్లు ధ్వంసం చేశారని ఫిర్యాదు చేశారు. మండలంలో జల్లూరు ఎండపల్లి మధ్య గల వంతెన, పందూరు వరాహ నదిపై నిర్మాణంలో ఉన్న వంతెన పూర్తి చేయాలని జడ్పీటిసి ఉమాదేవి కలెక్టర్‌కు విజ్ఞప్తి చేశారు. ఎప్పటి కప్పుడు వచ్చిన సమస్యలపై కలెక్టర్ రవి పట్టణ శెట్టి, జాయింట్ కలెక్టర్ జాహ్నవి ఆయా శాఖ అధికారు లను వెంటనే పిలిచి ఫిర్యాదుదారు సమక్షంలోనే విచారించారు. కోటవురట్ల పెట్రోల్ బంకు వెనుకగల జగనన్న కాలనీలో రహదారులు లేవని వెంటనే రహదారి ఏర్పాటు చేయాలని అధికారులకు ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ జయరామ్, నర్సీపట్నం ఎస్పి అది రాజ్ సింగ్ రానా, వివిధ శాఖల జిల్లా అధికారులు, మండల ప్రత్యేక అధికారి ఉదయశ్రీ, ఎంపీడీవో కాశీ విశ్వనాథరావు, మండల శాఖ అధికారులు, అధిక సంఖ్యలో ఆర్చిదారులు పాల్గొన్నారు.

## ఆరాడకోటలో జగన్ అన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం

పెదబయలు, సెప్టెంబర్ 15, ప్రభాతవార్త



పెదబయలు మండలం ఆరాడకోట సచివాలయం పరిధిలో ఆరాడకోట గ్రామంలో జగన్ అన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో అరకు శాసన సభ్యులు చెట్టి పాల్గొన్నారు. పాల్గుణ ప్రజల ఆరోగ్యం పట్ల ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని గ్రామంలో 104 వాహ నాలతో పెమిలి డాక్టర్ కాన్సెప్ట్ తీసుకొచ్చి గ్రామంలో నెలకు ఒకసారు గ్రామంలో సోయంగా డాక్టర్స్ వెళ్లి ప్రజలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించడం తద్వారా మందులు ఇవ్వడం అలానే బిపి షుగర్ వంటీ జబ్బులకు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని సలహాలు సూచనలు ఇస్తూ వర్ష కాలం కారణంగా వ్యాధిలు ప్రభలకుండా జాగ్రత్త వహించాలని ఆరోగ్యం పట్ల జాగ్రత్తగా ఉండాలని సూచన చేశారు. ఈ కార్యక్రమం ఎమ్మెల్యేతో పాటు స్థానిక డా.నీక్కాల్, స్థానిక సర్పంచ్ రూడా మత్స్యలింగం ఎంపీటీసీ కొర్రా రాజుబాబు వైఎస్సార్సీపీ అల్లూరి జిల్లా వాణిజ్య విభాగం అధ్యక్షులు వొంట్టుబ్బు శ్యామలరావు మండల పార్టీ అధ్యక్షులు వి.ఆనందరావు జడ్పీటీసీ సభ్యులు కూడా బొంజుబాబు పెదా కొడపల్లి ఎంపీటీసీ పి.అప్పరావు సర్పంచ్ బి.చిట్టీ బాబు వైఎస్సార్సీపీ సీనియర్ నాయకులు జి.సూర్యయా కోప్రెటివ్ చైర్మన్ జి.వెంకయ్య తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఆట వస్తువులు విద్య సామాగ్రి పంపిణీ

అరకులోయ, సెప్టెంబర్ 15, ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా డుంబ్రిగుడ మండలం కొర్రై పంచాయితీ గత్తర జిల్లేడ గ్రామంలో గిరిజన విద్యార్థులకు శుక్రవారం సేవభరత్ వారి ఆట వస్తువులను, విద్య సామాగ్రిని ఆమ్ ఆద్మీ పార్టీ అల్లూరి జిల్లా ఇన్‌ఛార్జి సుజాత సాల్మన్ పంపిణీ చేశారు. ఈ మేరకు విద్యార్థులకు ఆట వస్తువులు, విద్యా సామాగ్రిని పంపిణీ చేసినట్లు వర్క్ ఆఫ్ క్రిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు తెలగంజి సాల్మన్ విలేకరులకు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మారుమూల గిరిజన గ్రామాల్లో పిల్లలను శారీరకంగా మానసికంగా ఉల్లాసంగా ఉంటేనే మంచి విద్య నేర్చుకుంటారన్నారు. పిల్లలకు నైతిక విలువలు నేడు ఎంతో అవసరం ఉందని, వాటి సాధనకు ఏజెన్సీ ప్రాంతంలో గత కొన్ని సంవత్సరాలుగా తమ సంస్థ నిరంతరం పనిచేస్తుందని, అందులో భాగంగానే గత్తర జిల్లెడలో కార్యక్రమంను నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమానికి సహకరించిన సేవభరత్ వారికి, ఆమ్ ఆద్మీ పార్టీ అల్లూరి జిల్లా ఇన్‌ఛార్జి మొస్య సుజాత సాల్మన్‌కు ఆయన ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సేవభరత్ రాష్ట్ర నాయకులు శివారెడ్డి, వెంకటేశ్వేరులు, సుధీర్, నానాజీ, ఏఎస్‌సి కల్బ్ ఉపాధ్యాయులు స్థానిక పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## డ్వాక్రా సంఘాల బలోపేతానికి కృషి

### వివోఏల సమావేశంలో పాల్గొన్న డిఆర్‌డిఎ పిడి లక్ష్మీపతి



గొలుగొండ, సెప్టెంబర్ 15, ప్రభాతవార్త

డ్వాక్రా సంఘాలు మరింత బలోపేతం చేసేందుకు కృషి చేస్తున్నట్లు డిఆర్‌డిఏపి డి.లక్ష్మీపతి తెలిపారు. స్థానిక ఐకెపి కార్యాలయాన్ని పిడి శుక్రవారం సందర్శించారు. అక్కడ జరుగుతున్న వివో ఏల సమావేశంలో పాల్గొని రివ్యూ నిర్వహించారు. డ్వాక్రా సంఘాల పనితీరు రుణాల చెల్లింపు, సంఘాల నిర్వహణపై ఆరా తీశారు. అలాగే స్త్రీ నిధి రుణాలు రికవరీ బాయ్ కూడా మాట్లాడినట్లు తెలిపారు. డ్వాక్రా సంఘాలకు ప్రభుత్వం అన్ని విధాల సహకారం అందిస్తుందన్నారు. అనంతరం ఐకెపి కార్యాలయంలో పెరటి మొక్కల పెంపక విత్తనాలను ఆయన డ్వాక్రా సభ్యులకి అందజేశారు. సంఘాల నిర్వహణపై వివోలు ఎప్పటికప్పుడు సమీక్ష జరపాలని, సంఘాల సభ్యులతో సమావేశం ఏర్పాటు చేసి సమన్వయం కుదిర్చి రుణాలు సకాలంలో చెల్లించి లబ్ధి పొందేలా చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపిఎం మంగ, సీసీలు శ్రీరామ్‌తో పాటు వివోఏలు, సిబ్బంది పాల్గొన్నారు.

## స్పందనలో స్వీకరించిన అర్జీలు..

పాడేరు సెప్టెంబర్ 15, ప్రభాతవార్త

స్పందనలో స్వీకరించిన అర్జీలు పరిష్కారానికి అధికారులు ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదేశించారు. జాయింట్ కలెక్టర్ జె.శివ శ్రీనివాసు, ఓ.అభిషేక్, డిఆర్ఓ పి.అంబేద్కర్ సంయుక్తంగా వివిధ మండలాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి 85 ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన స్వీకరించిన అర్జీలను సంబంధిత అధికారులకు అందజేసి త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. కొయ్యూరు మండలం రైతు ఉత్పతిదారుల సంఘానికి ఐతు ఉత్పత్తులు కలక్షన్ సెంటర్ నిర్మాణానికి కొయ్యూరు మండలం శరభన్న పాలెంలో 10 సెంట్ల స్థలాన్ని మంజూరు చేయాలని సంస్థ చైర్మన్ పెదరాజ బాబు, డైరెక్టర్ ఎస్. సత్యనారాయణ వినతిపత్రం సమర్పించారు. పాడేరు మండలం లగిశపల్లి గ్రామంలో తాగునీటి సమస్య పరిష్కరించాలని చెట్టి క్రాంతి వినతి పత్రం సమర్పించారు. జి.మాడుగుల మండలం చుట్టు మెట్ట గ్రామస్తుడు వంతాల కృష్ణారావు పట్టాదారు పాస్ పుస్తకం మంజూరు చేయాలని వినతి పత్రం అందజేసారు. హుకుంపేట మండలం మఠం పంచాయితీ ఎం.గన్నేరుపుట్టు గ్రామానికి చెందిన పొంగి క్రిష్ణ చైతన్య సికిల్ సెల్ ఎనిమియా పింఛను కోసం దరఖాస్తు చేసారు. ముంచంగి పట్టు మండలం బంగారుమెట్ట పంచాయత్ రావిడిపుట్టు గ్రామానికి తాగునీరు, విద్యుత్ సౌకర్యం కల్పించాలని గ్రామస్తులు గుర్రం అర్జునరావు, పొంగి గురు వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌డిసి వివి ఎస్.శర్మ, గిరిజన సంక్షేమ శాఖ ఉప సంచాలకులు ఐ.కొండలరావు, ఇఇలు డివిఆర్ఎం రాజు, కె.వేణుగోపాల్, పంచాయితీ రాజ్ ఇఇన్ ఇటి. కొండయ్య పడాల్, గ్రామీణ నీటి సరఫరా విభాగం ఇఇ లీలా క్రిష్ణ, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా.జమాల్ భాషా వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి : జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్

పాడేరు, సెప్టెంబర్15, ప్రభాతవార్త



ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ప్రధాన మంత్రి మత్స్య సంపద యోజన పథకంలో రాజవొమ్మంగి యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా శాఖ మంజూరు చేసిన రూ.13.39 లక్షల విలువైన వాహనాన్ని మత్స్యకారుడు ముమ్మన ఆదినారాయణకు శుక్రవారం ఐటిడిఏ కార్యాలయం వద్ద లబ్దిదారునికి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రూ.5.31 లక్షల రాయితీని ప్రభుత్వం మంజూరు చేస్తుందని చెప్పారు. మిగిలిన రుణాన్ని సకాలంలో బ్యాంకుకు చెల్లించాలని సూచించారు. ప్రభుత్వ పథకాన్ని సక్రమంగా వినియోగించుకుని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని సూచించారు. వి.అభిషేక్, డిఆర్ఓ పి.అంబేద్కర్, ఎల్‌డిఎం రవితేజ, జిల్లా ఫిషరీస్ అధికారి శ్రీనివాసరావు, ఎఫ్‌డిఓసిహెచ్ రమేష్ పాల్గొన్నారు.

## స్వచ్ఛ సర్వేక్షణలో విశాఖను అగ్రగామిగా నిలపాలి

గాజువాక, సెప్టెంబర్ 15, ప్రభాతవార్త



జీవీఎంసీ 87వ వార్డు ఎరుకుల వీధి సచివాలయం వద్ద, జీ.వి.ఎం.సీ సిబ్బంది ఆధ్వర్యంలో స్వచ్ఛ సర్వేక్షణ్, ఫ్రైడే – డ్రైడే కార్యక్రమంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. శుక్రవారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో జి.వి.ఎం.సీ అడిషనల్ కమీసినార్ సన్యాసిరావు పాల్గొని మాట్లాడుతూ ఫ్రైడే – డ్రైడే పాటించడం వలన డెంగ్యూ, చికెన్ గున్య వ్యాధులను నివారించవచ్చని అన్నారు. తడి-పొడి చెత్తను వేరుచేసి జీ.వి.ఎం.సీ సిబ్బందికి ఇవ్వాలని అన్నారు. తడి చెత్తతో సేంద్రియ ఎరువుల తయారీ, పొడి చెత్తతో ఎంటువంటి కాలుస్యంలేని విద్యుత్‌తో పాటు చెత్తను రిసైకిల్ చేయవచ్చునని చెప్పారు. ఇంటి ఆవరణంలో తడి చెత్తను ఉపయోగించి సేంద్రియ ఎరువులు తయారుచేయటం వలన, జీ.వి.ఎం.సీకి అందించే చెత్తను తగ్గించవచ్చు అని చెప్పారు. ప్లాస్టిక్ వలన కలిగే అనర్థాలను వివరించి, సింగిల్ యూస్ ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా తగ్గించాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొని వచ్చిన యూజర్ చార్జీలను ప్రతి ఒక్కరు చెల్లించలాని, స్వచ్ఛ సర్వేక్షణలో విశాఖను అగ్రగామిగా నిలపాలని కోరారు. పర్యావరణ పరిరక్షణకై ప్రతి ఒక్కరు మొక్కలు మొక్కలు నాటాలని, వారంలో ఒకరోజు (ఫ్రైడే–డ్రైడే) నిర్వహించడం వలన డెంగ్యూ మలేరియా వ్యాధులను అరికట్టవచ్చని వివరించారు. ఈ కార్యక్రమంలో గాజువాక జోన్–6 జోనల్ కమీసినార్ పొందూరి సింహాచలం, ఏ.ఎం.హెచ్.ఓ డా.కిరణ్ కుమార్ 87వ వార్డు వై.ఎస్.ఆర్.సీ.పీ ఇన్‌చార్జ్ కోమటి శ్రీనివాసరావు ప్రగడ వేణుబాబు, బొడ్డ గోవింద్, ముద్దపు దామోదర్, దుగ్గపు దానప్పలు, శానిటరీ సూపర్ వైసర్ రామరావు, శానిటరీ ఇన్‌స్పెక్టర్ అప్పారావు, సచివాలయం సిబ్బంది, డ్వాక్రా సిబ్బంది, ఏ.ఎన్.ఎంలు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

## చట్టం పరిధిలోనే చవితి ఉత్సవాలు జరుపుకోవాలి : మల్కాపురం సీఐ జీడీ బాబు



ములగాడ, సెప్టెంబర్ 15, ప్రభాతవార్త

చట్టం పరిధిలోనే వినాయక చవితి ఉత్సవాలు జరుపుకోవాలని మల్కాపురం పోలీస్టేషన్ లా అండ్ ఆర్డర్ సిఐ జీడీ బాబు సూచించారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ చవితి ఉత్సవాల నిర్వాహకులు నిబంధనలు తప్పక పాటించాలని కోరారు. బహిరంగ ప్రదేశాల్లో ఉత్సవాలు నిర్వహించేవారు, తప్పనిసరిగా పోలీస్, అగ్నిమాపక శాఖ అనుమతులు తీసుకోవాలన్నారు. ముందుగా ఐదుగురు సభ్యులతో కమిటీని ఏర్పాటు చేసుకోవాలన్నారు. నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. అసాంఘిక శక్తులను కదలికలపై నిఘా పెట్టామనన్నారు. అనుమతులు లేకుండా ఎటువంటి కార్యక్రమాలు చేపట్టకూడదని, నిబంధనలు వ్యతిరేకించినవారిని ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. నిబంధనలు పాటిస్తూ వినాయక చవితి పండుగను ఆనందంగా ప్రజలు జరుపుకోవాలన్నారు. ప్రజలకు వినాయకచవితి శుభాకాంక్షలు తెలిశారు.

## చెట్టుపల్లిలో నూతన పింఛన్లు పంపిణీ

నర్సీపట్నం, సెప్టెంబర్ 15, ప్రభాతవార్త

నర్సీపట్నం మండలం చెట్టుపల్లి గ్రామంలో నూతనంగా మంజూరైన పింఛన్లను వైస్ ఎంపిపి ఇన్నం రత్నం రమణ చేతుల మీదుగా శుక్రవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వైస్ఎంపిపి మాట్లాడుతూ. ముఖ్యమంత్రి వైఎస్.జగన్ మోహన్ రెడ్డి హయాంలో అర్హులందరికి సంక్షేమ పథకాలు అందజేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు పాల్గొన్నారు.

## నర్సీపట్నం పాలిటెక్నిక్ కళాశాలలో స్టూడెంట్ చాప్టర్ ప్రారంభం

నర్సీపట్నం, సెప్టెంబర్ 15,ప్రభాతవార్త



నర్సీపట్నం పాలిటెక్నిక్ కళాశాలలో శుక్రవారం ప్రిన్సిపాల్ జివి.రామచంద్రరావు ఆధ్వర్యంలో ఇంజనీర్ల దినోత్సవంను పురస్క రించుకొని ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీర్స్ (ఇండియా) స్టూడెంట్ చాప్టర్ ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి భీమునిపట్నం గవర్నమెంట్ పాలిటెక్నిక్ ఫర్ ఉమెన్స్, అండ్ నేషనల్ కౌన్సిల్ మెంబర్ డా.జి. పద్మావతి, వాటర్ రిసోర్స్ డిపార్టుమెంట్ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎన్.రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా చంద్రయాన్–3పై పోస్టర్ ప్రదర్శన, సాంకేతిక ప్రాజెక్టు ప్రదర్శనలను వీక్షించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పట్టిన పీడ పోవాలంటే జగన్ రెడ్డి ఓడాలి

బొబ్బిలి, సెప్టెంబర్15ప్రభాతవార్త



మన రాష్ట్రానికి పీడ పోవాలంటే జగన్‌రెడ్డిని గద్దె దింపాలి అని జనసేన రాష్ట్రాకార్యక్రమాల కార్యదర్శి పాలూరు బాబురావు అన్నారు. ఇటీవల చంద్రబాబునాయుడును అరెస్ట్ దరిమిల రాష్ట్రజనసేన అధ్యక్షుడు కె.పవన్‌కళ్యాణ తెలుగుదేశంపార్టీతో కలిసి పోటీ చేసి రాష్ట్రాన్ని ఆదుకొంటామని అన్నారు. దీనితో ప్రజలలోకివెళ్ళి ప్రభుత్వ వెతిరేక విధానాలను ప్రజలలోకితీసుకు వెళతామన్నారు. జగన్ రెడ్డి ప్రభుత్వం పోయే వరకు పోరాడుతామని అన్నారు.రాష్ట్రంలో శాంతి,ప్రజాస్వామ్యం నెలకొల్పడమే లక్ష్యంగా మేము జనసైనికులంతా పోరాడి ఓడిస్తామని అన్నారు. తెల్ల బెలూన్లు, నల్ల బెలూన్లు ఎగరవేసారు.

## నిరాహరదీక్షకు సంఘీ భావంగా ఎంఎల్సీ

బొబ్బిలి, సెప్టెంబర్15ప్రభాతవార్త



తెలుగు దేశంపార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్ట్‌లకు నిరసనగా 3వరోజు స్థానిక ఆంజనేయ కొవిల సెంటర్‌లో తెలుగుదేశంపార్టీ యువకులు రిలే నిరాహర ధీక్ష చేసారు. దీనికి ఎమ్ఎస్సీ వేపాడ చిరంజీవి రావు వారికి సంఘీభావం తెలియజేయడానికివిచ్చేసారు. యువతను ఉత్తేజ పరుస్తూ కాలంలో జనసేన అధినేత పవన్‌కళ్యాన్ తెలుగుదేశంపార్టీతో కలసి పని చేస్తానని ప్రకటించడం పై హార్షం వ్యక్తం చేసారు.తనతో కలిసి పనిచేసి మనం జగన్‌మోణరెడ్డిపార్టీని అంతం చేయడమేలక్ష్మంగా పనిచేయాలని కార్యక్తలకు పిలుపు నిచ్చారు. పైచాసిక ఆనందంకోసం చంద్రబాబునాయుడునుఎలా అయిన అడ్డుకోవాలన్న ఉద్దేశంతో ఇలా కేసులో ఇరికించారు.ఈకార్యక్రమంలో ఆర్‌వి ఎస్‌కెకె రంగారావు (బేబినాయన) ఆద్వర్యంలో ఆయన మాట్లాడుతూ కార్యకర్తలను ఉత్సాహపరిచారు.ప్రజలు భవిష్యత్‌లో అక్రమ ఆరెస్ట్‌లకు ప్రతీ కారంగా ప్రాధర్భారులో అంతం చేయడం లక్ష్యంగా చేసుకోవాలని పిలుపు నిచ్చారు. ఈసందర్భంగా సంతకాలు సేఖరణకూడా చేసారు.

## ఏపీపీఈసెట్ కౌన్సిల్ మెంబర్‌గా డాక్టర్ బార్గవరామ్

శృంగవరపుకోట, సెప్టెంబర్ 15 ప్రభాతవార్త



ఏపీపీఈసెట్ (ఆంరధప్రదేశ్ స్టేట్ కౌన్సిల్) సెట్ 2023-24 ఆడ్మిషన్ కమిటీ మెంబర్‌గా మండలంలోని భవానీనగర్‌లోని డాక్టర్ వరలక్ష్మి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఆదిరెడ్డి బార్గవరామ్‌ను నియమించినట్లు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు నియామక పత్రాన్ని ఏపిఎస్ హెచ్ఇ చైర్మన్ ప్రొఫెసర్ కె.హిమచంద్రారెడ్డి, ఎపిపిఈసెట్ కన్వీనర్ డాక్టర్ పీపీఎన్‌పాల్ కుమార్‌లు అందజేశారని తెలిపారు. ఏపీపీఈసెట్ కౌన్సిల్ మెంబర్‌గా ఎంపికైన డాక్టర్ బార్గవరామ్‌ను కళాశాల అధినేత డాక్టర్ వరలక్ష్మి కళాశాల నిర్వాహకులు రాజేంద్రప్రసాద్, డైట్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర ఎం.వెంకటరమణ, డివిఎల్ స్కూల్ ప్రిన్సిపాల్ కె.రమేష్, పలువురు ఉపాధ్యాయులు ఈ సందర్భంగా అభినందించారు.

## చందలూరులో జగనన్న ఆరోగ్యశ్రీ సర్వేని ప్రారంభించిన : ఎంపిపి

లక్కవరపుకోట, సెప్టెంబర్ 15 ప్రభాతవార్త



రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం కొత్తగా ప్రవేశ పెట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా ప్రజలకు ఎంతో మేలు జరగనుందని ఎంపిపి గేదెల శ్రీనివాసరావు అన్నారు. శుక్రవారం జగనన్న ఆరోగ్య సురక్ష సర్వే కార్యక్రమం చందులూరు గ్రామంలో ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎంపిపి గేదెల శ్రీనివాసరావు పాల్గొని సర్వేని ఆరోగ్య సురక్ష బ్రోచర్‌ని ప్రారంభించారు. ఎంపిపితో పాటు ఎంపిడిఒ జ్ఞానేశ్వరరావు ఎల్‌కోట పిహెచ్‌సి డాక్టర్ మురళికృష్ణ చందులూరు ఎంపిటిసి యడ్ల కిశోర్ గ్రామ నాయకులు గ్రామ ప్రజలు సచివాలయ సిబ్బంది వాలంటీర్లు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎంపిపి మాట్లాడుతూ జగనన్న ఈ రోజు నుంచి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని సీఎం జగన్మోహన్‌రెడ్డి ప్రారంభించడం ద్వారా ప్రతీ ఒక్కరికీ ఇంటికే వైద్యాన్ని అందించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని ఇప్పటికే ప్రతి గ్రామంలో ప్రతి ఒక్కరికి ప్రభుత్వం నుంచి 104,108 ద్వారా ఫ్యామిలీ పిజిషియ్ డాక్టర్ ద్వారా అరోగ్యశ్రీ ద్వారా గాని సీఎం రిలిఫ్ ఫండ్ నుంచి గాని ఇప్పడు వరకు ఏ వైద్య సౌకర్యాలు అందాయో తెలుసుకోవడం అనారోగ్య సమస్యలు ఉంటే సెప్టెంబర్ 30 నుంచి వివిధ రకాల పరీక్షలు చేసి వారికి ఏ సమస్యలు ఉన్నా డాక్టర్లే నేరుగా వచ్చి ఆ గ్రామంలో వైద్య సేవలు అందించి ప్రతి ఒక్క కుటబం ఆరోగ్యంగా ఉండేలా చూడటం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని ఎంపిపి తెలిపారు. ఇది ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఇది ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి గొప్ప ఆలోచనగా తెలియజేశారు. ఈ మధ్యనే జగనన్న సురక్ష కార్యక్రమంలో ప్రతీ ఒక్కరికి అన్ని రకాల సర్టిఫికేట్లు అందించి ఉచితంగా ఇవ్వడం జరిగిందని ఇపుపడు ఆరోగ్య సురక్ష ఇలా రాష్ట్రంలో వినూత్న సంక్షేమ పథకాల ఆమలుతో ప్రజల గుండెల్లో స్థానం పొందుతునన గొప్ప ముఖ్యమంత్రిగా జగన్మోహన్‌రెడ్డి కొనియాడారు. ఇటువంటి ముఖ్యమంత్రి మళ్ళీ గెలిపించుకుని ముఖ్యమంత్రిగా చేసుకోవాలని ప్రతి ఒక్కరికి విజ్ఞప్తి చేశారు.

## ఇంజనీర్ల మార్గదర్శకుడు మోక్షగుండం : డాక్టర్ జాషువా

గరివిడి, సెప్టెంబర్ 15 ప్రభాతవార్త



మోక్షగుండం విశ్వేశ్వరయ్యను ప్రతి ఇంజనీరు విద్యార్థి ఆదర్శంగా తీసుకుని ముందుకు వెళ్లాలని అవంతీస్ సెయింట్ థెరిస్సా ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి.జాషువాజయప్రసాద్ కోరారు. మోక్షగుండం విశ్వేశ్వరయ్య జయంతి వేడుకలు, ఇంజనీర్స్ డే సంబరాలు అవంతీస్ కళాశాలలో శుక్రవారం ఘనంగా జరిగాయి. తొలుత మోక్షగుండం చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. జ్యోతి ప్రజ్వలన అనంతరం ఆయన దేశానికి సాధించిన విజయాలను ప్రిన్సిపాల్ వివరించారు. దేశ అభివృద్ధిలో విశ్వేశ్వరయ్య పాత్ర కీలకమన్నారు. భారతదేశ ఇంజనీరింగ్ మార్గదర్శకుడు, ఇంజనీర్లకు ఆదర్శప్రాయుడు మోక్ష గుండమన్నారు ప్రతి విద్యార్థి మోక్షగుండం స్ఫూర్తిగా భావించి పురోగమించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ బి.వి.రమణ, పరిపాలనాధికారి జి.అనిల్‌కుమార్, వివిధ విభాగాధిపతులు పాల్గొని ఇంజనీర్స్ డే ప్రాముఖ్యతను వివరించారు. కాగా ఇంటర్నేషనల్ ఆఫ్ ఫేమ్ అండ్ ఎన్విస్ విత్ ఎర్రర్ ఎనలిసిస్‌పై మెకానిక్ విద్యార్థులకు వర్క్‌షాప్ నిర్వహించారు. వర్క్‌షాప్‌కు అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ జె.బాబాబాస్కర్ వ్యవహరిస్తున్నారు. రెండు రోజుల పాటు వర్క్‌షాప్ జరుగుతుందని డాక్టర్ బాస్కర్ తెలిపారు.

## కొణిశెకి కిరీటం

గరివిడి, సెప్టెంబర్ 15 ప్రభాతవార్త



గరివిడి మండల వైకాపా అధ్యక్షునిగా మాజీ ఎంపిపి, సీనియర్ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు కొణిశె కృష్ణంనాయుడు ఎంపికయ్యారు. జిల్లా నాయకుడు కొణిశె కృష్ణంనాయుడు ఎంపికయ్యారు. జిల్లా వైకాపా అధ్యక్షుడు మజ్జి శ్రీనివాసరావు నియామక ఉత్తర్వులు జారీ చేశారు. పార్టీ పురోభివృద్ధికి నిబద్ధత, అంకిత భావంతో పని చేస్తానని ఈ సందర్భంగా కృష్ణంనాయుడు స్పష్టం చేశారు. అన్ని వర్గాల నాయకులను కలుపుకుని పార్టీ బలోపేతానికి ధ్యేయంగా పురోగమిస్తానని ఆయన అన్నారు. పెద్దలు సలహాలు, మేధావుల సూచనలు పరిగణలోకి తీసుకుని ముందుకు పోతానని కొణిశె పేర్కొన్నారు.

## చంద్రబాబుకు బెయిల్ కావాలని గుడిలో పూజలు

సాలూరు, సెప్టెంబర్ 15 ప్రభాతవార్త



జాతీయ పార్టీ అధ్యక్షుడు మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా టీడీపీ పట్టణ అధ్యక్షుడు నిమ్మాది తిరుపతి ఆధ్వర్యంలో శుక్రవారం నాయకులు, కార్యకర్తలు, అభిమానులు శ్రీ కన్యకాపరమేశ్వరి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం తిరుపతి మాట్లాడుతూ చంద్రబాబు సీఎంగా ఉన్నప్పుడు రాష్ట్రాన్ని ఎంతో అభివృద్ధి చేశారని ప్రజలకు ఎన్నో సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు చేశాన్నారు. మా అధినేత ఆరోగ్యంగా ఉండాలని అలాగే వెంటనే బెయిల్ రావాలని ఆ కన్యకాపరమేశ్వరికి పూజలు చేసి అందరూ కోరుకుంటున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు కూనిశెట్టి భీమారావు, రమణ, చంద్ర, అశోక్, దబ్బికృష్ణ, యశోద, శోభారాణి, సాలూరు పట్టణ మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## నాటుసారాతో పట్టుబడిన వాహనాలు వేలం

గరుగుబిల్లి, సెప్టెంబర్ 15 ప్రభాతవార్త



పార్వతీపురం మన్యం జిల్లా పోలీసు సూపరింటెండెంట్ విక్రాంత్ పాటిల్ ఆదేశాలు మేరకు మండలంలోని ఆయా గ్రామాల పరిధిలో నాటుసారాతో పట్టుబడ్డ వాహనాలను ఈ నెల 20వ తేదీన పోలీస్‌స్టేషన్ ఆవరణలో వేలం వేయనున్నామని మండల పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ ఎం.రాజేష్ తెలిపారు. ఈ మేరకు స్థానిక పోలీస్‌స్టేషన్లో శుక్రవారం స్థానిక విలేకర్లతో మాట్లాడారు. ఆయా గ్రామాల పరిధిలో నాటు సారాతో అక్రమంగా రవాణా చేస్తున్న నాలుగు వాహనాలను వేలం వేస్తున్నట్లు తెలిపారు.

## టీడీపీ సంతకాల సేకరణ



గజపతినగరం, సెప్టెంబర్ 15 ప్రభాతవార్త

తమ నిరసన కార్యక్రమాల్లో భాగంగా శుక్రవారం కరణం శివరామకృష్ణ ఆధ్వర్యంలో టీడీపీ నాయకులు సంతకాల సేకరణ కార్యక్రమాన్ని చేపట్టారు. బాబుకు తోడుగా ఒక నియంతపై పోరాటం కోసం మేము సైతం అనే నినాదంతో సంతకాల సేకరణ కార్యక్రమాన్ని నిర్వమించారు. సంతకాల సేకరణ బ్యానర్‌పై కరణం శివరామకృష్ణ తొలి సంతకం చేశారు. శుక్రవారం రిలే నిరాహారదీక్షలో బొండపల్లి మండలం నాయకులు, కార్యకర్తలు మద్దతుగా కూర్చున్నారు. ఈ సందర్భంగా శివరామకృష్ణ మాట్లాడుతూ తమ అధినేత చంద్రబాబునాయుడు విడుదల చేసే వరకు తమ దీక్షలు కొనసాగుతాయన్నారు. రాష్ట్ర, దేశవ్యాప్తంగా చంద్రబాబునాయుడు అరెస్టు అక్రమని నిరసనలు తెలుపుతున్న ఈ ప్రభుత్వానికి సిగ్గు లేదన్నారు. రాబోయే ఎన్నికల్లో ఓటమి భయంతోనే చంద్రబాబునాయుడుని అన్యాయంగా అరెస్టు చేశారన్నారు. దీనికి భారీ మూల్యం వైకాపా ప్రభుత్వం చెల్లించుకుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో బొండపల్లి మాజీ సర్పంచ్ ఇల్లాపు కృష్ణ, బోర మహేశ్వరరావు, మాజీ ఎంపిటిసి గొర్లె సత్యవతి, యడ్ల పైడినాయుడు, దాసరి శ్రీనివాసరావు, పైల శ్రీనివాసరావు, తాళ్లపూడి అప్పలనాయుడు, చంద్రరావు, సత్యం, రాము, బాలరాజు, కనకరాజు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కొట్యాడలో ఉచిత నేత్ర శిబిరం

లక్కవరపుకోట, సెప్టెంబర్ 15 ప్రభాతవార్త



మండలంలోని కొట్యాడ గ్రామంలో గడచిన మంగళవారం శంకర్‌ఫౌండేషన్ కంటి ఆసుపత్రి విశాఖపట్నం వారు ఏర్పాటు చేసిన ఉచితనేత్ర వైద్య శిబిరంలో కంటి చూపు కోల్పోయి ఇబ్బంది పడుతున్న 35 మంది రోగులకు విశాఖ తీసుకెళ్ళి విజయవంతంగా ఉచితంగా ఆపరేషన్ చేసి శుక్రవారం వారిని కొట్యాడ గ్రామానికి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా తమకి కంటి వెలుగు నిచ్చిన డాక్టర్స్‌కి ఆసుపత్రిలో డెప్యూటీ జనరల్ మేనేజర్ బంగారాజుకి ఎస.అప్పలరారాజుకి సీనియర్ మేనేజర్‌కి సిబ్బందికి 35 మందిఇ రోగులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అలాగే కొట్యాడ సర్పంచ్ కొట్యాడ దేవి, వైసిపి నాయకులు కొట్యాడ మహేష్, ఎఎంసి డైరెక్టర్ ఎర్రా శ్రీనివాసరావు కూడా ఆసుపత్రి సిబ్బందికి శంకర్‌ఫౌండేషన్ యజమాన్యానికి అభినందనలు తెలిపారు.

## తప్పుడు కేసులతో రాజకీయాలు సరికాదు

నెల్లిమర్ల, సెప్టెంబర్ 15 ప్రభాతవార్త

రాష్ట్రంలో అధికారంలో ఉన్న వైసిపి నాయకులు తప్పుడు కేసులు బనాయించి రాజకీయాలు చేయడం సరికాదని మాజీ మంత్రి పతివాడనారాయణస్వామినాయుడు, నియోజకవర్గ ఇన్‌చార్జి కర్రోతు బంగారాజు అన్నారు. మచ్చలేని నాయకుడు, టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడుపై అక్రక కేసులు బనాయించి జైలుకు పంపిన చంద్రబాబు రిమాండ్‌కు నిరసనగా నెల్లిమర్లలో కొనసాగుతున్న రిలే నిరాహారదీక్ష శిబిరాన్ని వారు శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి పతివాడ నారాయణస్వామినాయుడు, కర్రోతు బంగారాజు మాట్లాడుతూ వైసిపి నాయకులు ఎన్ని ఫీట్లు చేసిన దర్మం, న్యాయం చంద్రబాబు వైపే ఉంటాయని అన్నారు. వైసిపి నాయకుల కుట్రలను ప్రజలు అరథం చేసుకుంటున్నారని అన్నారు. కుట్ర రాజకీయాలు ఎంతకాలం నిలవబోవన్నారు. రానున్న ఎన్నికల్లో వైసిపికి ప్రజలు బుద్ధి చెబుతారన్నారు. చంద్రబాబుపై బనాయించిన అక్రమ కేసులను, అక్రమ రిమాండ్‌ను రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలు వ్యతిరేకిస్తున్నారన్నారు. తెలంగాణలో కూడా చంద్రబాబు రిమాండ్ పట్ల నిరసనలు కొనసాగిన విషయాన్ని ప్రతీ ఒక్కరూ తెలుసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకుడు సువ్వాడ రవిశేఖర్, పార్టీ జిల్లా మాజీ అధ్యక్షుడు మహంతి చిన్నంనాయుడు, జిల్లా మహిళా అధ్యక్షురాలు సువ్వాడ వనజాక్షి, డెంకాడ మాజీ ఎంపిపి కంది చంద్రశేఖర్, మాజీ జడ్పీటీసీ పతివాడ అప్పలనారాయణ, అదికార ప్రతినిది గేదెల రాజారావు, జిల్లా కార్యదర్శి లెంక అప్పలనాయుడు, పార్టీ నగర పంచాయతీ కమిటీ అధ్యక్షురాలు బైరెడ్డి లీలావతి, ప్రదాన కార్యదర్శి అవనాపు సత్యనారాయణ, జిల్లా పద్మశాలి కన్వీనర్ వానపల్లి వీరభద్రరావు, ఎస్.సిసెల్ రాష్ట్ర అదికార ప్రతినిధి పి.రాజప్పన్న, మండల తెలుగు యువత అద్యక్షుడు నల్లం శ్రీనివాసరావు, మండల ప్రధాన కార్యదర్శి గురాన చక్రధర్, అధికార ప్రతినిధి దన్నాన రామ్మూర్తి పార్టీ నాయకులు, కాల్ప రాజశేఖర్, బైరెడ్డి కల్యాణ్, క్రిస్టియన్ సెల్ రాష్ట కార్యదర్శి చీకటి సుహాసిని, నియోజకవరగ మహిళా అధ్యక్షురాలు చల్ల పద్మ, కోట్ల సునీత తదితరులు పాల్గొన్నారు. నిరసన కార్యక్రమంలో భాగంగా ఓ భారీ ఫ్లెక్సిపై పార్టీ నాయకులు సంతకాల సేకరణ చేశారు.

## తల్లిని అతి కిరాతకంగా హత్య చేసిన తనయుడు

రామభద్రపురం, సెప్టెంబర్ 15 ప్రభాతవార్త



మండలంలోని హెడ్‌క్వార్టర్ మెయిన్ రోడ్డులో శుక్రవారం అతి కిరాతకంగా తల్లిని చంపిన తనయుడు రామభద్రపురం సబ్‌ఇన్‌స్పెక్టర్ బి.సురేంద్ర నాయుడు, ఎ.ఎస్.ఐ చిన్నయ్య అందించిన వివరాలిలా ఉన్నాయి. మృతురాలు ఉప్పాల రవణమ్మ (75) తన కుమారుడు శ్రీను మద్యం మత్తులో ఉండగా తల్లి రమణమ్మ రోజూ తాగి వస్తున్న కొడుకుని మందలించింది. దీంతో మద్యం మత్తులో ఉన్న శ్రీను సుత్తితో తల్లి తలపై మోదాడు. దీంతో ఆమె అక్కడికక్కడే మృతి చెందిందిని పోలీసులు తెలిపారు. తల్లిని చంపిన కుమారుడు పోలీసులకు లోంగిపోయాడని ఎస్.ఐ సరేంద్రనాయుడు చెప్పారు. మృతురాలిని బసంగి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి పోస్టుమార్టం చేయించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

## వైఎస్సార్ సిపి మండల పార్టీ అధ్యక్షునిగా స్వామినాయుడు

గుర్ల, సెప్టెంబర్ 15 ప్రభాతవార్త



గుర్ల వైఎస్సార్‌సిపి మండల పార్టీ అధ్యక్షునిగా స్వామినాయుడు నియమితులయ్యారు. ఈ మేరకు పార్టీ వర్గాల నుంచి ఉత్తర్వులు అందాయని తెలిపారు. ప్రభాతవార్తతో మాట్లాడుతూ నిరంతరం పార్టీ కోసం పని చేస్తున్న నాకు ఈ పదవి ఇచ్చినందుకు చాలా ఆనందంగా ఉందన్నారు. ఇక నుంచి కూడా పార్టీ బలోపేతానికి తనవంతు కృషి చేస్తానని తెలిపారు. తనకి అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డికి, మంత్రి బొత్స సత్యనారాయణకి, జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, ఎం.పి బెల్లాన చంద్రశేఖర్‌కి, నాయకులు కార్యకర్తలకు నా హృదయ పూర్వక ధన్యావాలు తెలియజేశారు. ఇంతటి నమ్మకాన్ని నా మీద ఉంచి నాకు ఈ పదవి ఇచ్చినందుకు వైఎస్సార్‌సిపి పార్టీకి ఎప్పుడూ రుణ పడి ఉంటానని తెలియజేశారు.

## రక్తదాతలు ప్రాణదాతలు

పార్వతీపురం, సెప్టెంబర్ 15 ప్రభాతవార్త



ప్రాణపాయ స్థితిలో ఉన్నవారిని రక్షించేందుకు రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలవాలని ఎమ్మెల్యే అలజంగి జోగారావు అన్నారు. శుక్రవారం ఇంజనీర్స్‌డే పురస్కరించుకుని స్థానిక పంచాయతీరాజ్ కార్యాలయ ఆవరణలో ఇంజనీర్ల ఆధ్వర్యాన నిర్వహించిన రక్తదాన శిబిరాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని దానాల్లో కంటే రక్తదానం మిన్న అన్నారు. సామాజిక సేవా భావంతో ప్రతి ఒక్కరూ రక్తదానం చేసేందుకు ముందుకు రావాలని కోరారు. యువత స్ఫూర్తిగా తీసుకుని ప్రజల్లో రక్తదానంపై చైతన్యం తీసుకురావాలన్నారు. అపోహాలను వీడి ప్రతీ ఆరు నెలలకు రక్తదానం చేయడం వల్ల ఆరోగ్యంతో పాటు స్వీయ సంతృప్తి పొదవచ్చని తెలిపారు. మరిన్ని రక్తదాన శిబిరాలు నిర్వహించి జిల్లాలో రక్త నిల్వలు పెంచాల్సిన అవశ్యకత ఉందన్నారు. రక్తదానం ప్రాణదానంతో సమానమన్నారు. యువత రక్తదానంపై ప్రజల్లో అవగామన కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమలో జిల్లా పంచాయతీ అదికారి జి. మల్లికార్జున రావు, డాక్టర్ ఎం.వి.జి కృష్ణాజీ, డి.ఎం.అండ్‌హెచ్.ఒ డాక్టర్ బాగాది జగన్నాథరావు, జి.గంటా చంద్రమౌళి, డిఇలు, లక్ష్మణరావు, రత్నకుమార, లోక్‌నాథం, వైద్యులు పి.అప్పారావు, ఎం.మదు, సి.హెచ్.నాయక్, పి.వి.జ్యోతి, జిల్లా అధికారులు గ్రామ సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబు ఎవరికీ భయపడరు : ఎమ్మెల్యే కోళ్ల



శృంగవరపుకోట, సెప్టెంబర్ 15 ప్రభాతవార్త

టీడీపీ అధినేత చంద్రబాబు ఎవరికీ భయపడరని ఎటువంటి అక్రమ కేసులు పెట్టినా నిజాయితీ బయటకు వస్తారని మాజీ ఎమ్మెల్యే కోళ్ళ లలితకుమారి తెలిపారు. చంద్రబాబు అరెస్టుకు నిరసనగా ఎస్.కోటలోని గాంధీ బొమ్మ జంక్షన్ సమీపంలో బాబుకు నేనుతోడు అంటూ ప్రజా చైతన్య రిలేనిరాహారదీక్షలు కార్యక్రమాలను మూడవ రోజు శుక్రవారం కూడా కొనసాగించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కోళ్ళ మాట్లాడుతూ రావణుడు రాజ్యంలో రామపరిపాలన సాధ్యమేనా అన్నట్లు రావణుడుగా సైకో ముఖ్యమంత్రి జగన్ తయారయ్యాడని ఇక రాష్ట్రంలో అవినీతి ఆరాచకాలే తప్పా మంచి సుపరిపాలన ఎక్కడ ఉందని ఆమె ప్రశ్నించారు. రాష్ట్రంలో మంచి సుపరిపాలన కావాలంటే అది ఒక్క చంద్రబాబుతోనే సాధ్యమని ఆమె తెలిపారు. చంద్రబాబు నిర్వహించిన సభలకు మంచి ప్రజాదరణ రావడంతో ఆది చూసి తట్టుకోలేక సైకో సీఎం జగన్ అణగదొక్కేందుకు అక్రమ కేసులు పెట్టి అక్రమంగా అరస్టులు చేయడం సిగుమాలని పని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టీడీపీ కార్యనిర్వాహక కార్యదర్శి కోళ్ళ రాంప్రసాద్, మండల టీడీపీ అధ్యక్షుడు జీ.ఎస్.నాయుడు, పలువురు టీడీపీ నేతలు, అయిదు మండలాల మాజీ సర్పంచ్, ఎంపిటసిలు, గ్రామ కమిటీ అధ్యక్షులు, టి.ఎస్ఎస్ఎఫ్, తెలుగు యువత, తెలుగు మహిళ, తెలుగు రైతులు పాల్గొన్నారు.

పార్వతీపురం మన్యం
విజయనగరం
వార్త
25 Glorious years

## రాష్ట్రంలో మరో అయిదు మెడికల్ కళాశాలలు: సీఎం

విజయనగరం, సెప్టెంబర్ 15 ప్రభాతవార్త ప్రతినిధి



వచ్చే ఏడాది రాష్ట్రంలో మరో అయిదు మెడికల్ కళాశాలలు అందుబాటులోకి రానున్నాయని రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ పేర్కొన్నారు. జిల్లా కేంద్రంలోని మెడికల్ కళాశాల శుక్రవారం ఆయన లాంఛనంగా ప్రారంభించారు. ఉదయం పదిన్నర గంటలకు విజయనగరం చేరుకున్న ఆయన ముందుగా మెడికల్ కళాశాల ప్రాంగణంలో స్వర్గీయ వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి విగ్రహాన్ని ఆవిష్కరించారు. అనంతరం పోటో ఎగ్జిబిషన్‌ను తిలకించారు. ఈ తరువాత రాజమండ్రి, నంద్యాల, ఏలూరు, మచిలీపట్నంలోని మెడికల్ కళాశాలను జగన్ వర్చువల్‌గా ప్రారంభించారు. కార్యక్రమంలో భాగంగా ఆయన ఆయా జిల్లాల కలెక్టర్లు మెడికల్ కళాశాల విద్యార్థినీ విద్యార్థులతో వర్చల్‌గా ఇంటరాక్ట్ అయ్యారు. చివరిగా సీఎం జగన్ మాట్లాడుతూ వచ్చే ఏడాది రాష్ట్రంలో అయిదు, ఆ పై ఏడాది మరో ఏడు మెడికల్ కళాశాలలు ప్రారంభిస్తామన్నారు. వీటిలో మొదటి ఏడాది ఆడ్మిషన్లు కూడా ప్రారంభిస్తామన్నారు. దీంతో రాష్ట్రంలో పదిహేడు మెడికల్ కళాశాలలు ఏర్పాటు చేసినట్లు అవుతుందన్నారు. వీటివల్ల వైద్య విద్య అభ్యసించే విద్యార్థినీ విద్యార్థులకు మంచి భవిష్యత్ ఏర్పడుతుందని జగన్ అన్నారు. ఈ మెడికల్ కళాశాలలు ఏర్పాటు చేయడం వల్ల వైద్య రంగంలో విప్లవాత్మక మార్పులు రావడమే కాకుండా వేలాది మంది రావడమే కాకుండా వేలాది మంది రోగులకు మెరుగైన వైద్య సేవలు అందుతాయన్నారు. స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుంచి ఇప్పటి దాకా రాష్ట్రంలో 11 మెడికల్ కళాశాలలు ఉండగా, అధికారంలోకి వచ్చిన నాలుగున్నరేళ్లలో ఐదు మెడికల్ కళాశాలలు ఏర్పాటు చేసిన ఘనత వైసిపి ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. ఈ మెడికల్ కళాశాల్లో అత్యాధునిక సదుపాయాలు కల్పించడమే కాకుండా జీరో వెహికన్సీ పాలసీని అమలు చేస్తామని సీఎం జగన్ పేర్కొన్నారు. రాష్ట్రంలో ఆరోగ్యశ్రీ పథకాన్ని క్రమేపీ విస్తరిస్తున్నామని ఆయన అన్నారు. అందుబాటులోకి వచ్చిన మెడికల్ కళాశాలల్లో విద్యనభ్యసించి ఉన్నత స్థాయికి వెళ్ళాలని రాష్ట్రంలోని పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆయన ఈ సందర్భంగా మెడికల్ కళాశాల విద్యార్థినీ విద్యార్థులకు సూచించారు. మంత్రులు బొత్స సత్యనారాయణ, డిప్యుటీస్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి, విడదల రజని, బూడి ముత్యాలనాయుడు, జడ్పీచైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, పలువురు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు కలెక్టర్ నాగలక్ష్మి కూడా పాల్గొన్నారు.

## మండల పార్టీ అధ్యక్షునిగా రాపాక కృష్ణమూర్తి నియామకం

దత్తిరాజేరు, సెప్టెంబర్ 15 ప్రభాతవార్త



మండల పార్టీ అధ్యక్షునిగా రాపాక కృష్ణమూర్తిని నియమిస్తూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు జగన్మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు ఎమ్మెల్యే బొత్స అప్పలనర్సయ్య ఎంపిపి సింహాద్రప్పలనాయుడు సహకారంతో మండల పార్టీ అధ్యక్షునిగా నియమించబడ్డారని మండల పార్టీ కన్వీనర్ కృష్ణార్జున అన్నారు. ఈ సందర్భంగా ఆయన స్థానిక విలేకర్లతో మాట్లాడుతూ ఏదైతే పెద్దలు పార్టీ అధ్యక్ష పదవి అప్పగించారో తుచా తప్పకుండా పార్టీని ముందుకు నడిపించి నాయకులు మధ్య బేదాభిప్రాయాలు లేకుండా సరిచేస్తానని వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో దత్తిరాజేరు మండల నంచి వైసిపి పార్టీకి ఎమ్మెల్యే బొత్స అప్పలనర్సయ్యకి అత్యధిక ఓట్లు మెజారిటీ తెప్పించే విధంగా పార్టీకి కష్టపడి పని చేస్తానని అన్నారు.

## క్రీడా సామాగ్రి వితరణ

బాడంగి, సెప్టెంబర్ 15 ప్రభాతవార్త



బాడంగి ఉన్నత పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు గొర్లె బంగారునాయుడు తన సొంత డబ్బులు 30 వేలు రూపాయలతో సాఫ్‌టబాల్ క్రీడా సామాగ్రిని కొని ప్రధానోపాధ్యాయులు దత్తి సత్యనారాయణ ద్వారా సాఫ్ట్‌బాల్ విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా హెచ్‌ఎం మాట్లాడుతూ పిడి సొంత డబ్బులతో క్రీడా సామాగ్రి కొనడం అబినందించదగ్గ విషయమని వీటిని ఉపయోగించుకుని విద్యార్థులు, స్టేట్, నేషనల్ విజేతలుగా ఎదిగి పాఠశాలకు తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కొల్లి ఈశ్వరరావు, యు.రామారావు, ఎఈ శ్రీరామమూర్తి విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉచిత మెగా వైద్య శిబిరానికి అనుహ్యాస్పందన

పాచిపెంట, సెప్టెంబర్ 15 ప్రభాతవార్త



ఐ.ఆర్.డి.ఎస్ అద్యక్షురాలు చిక్కాల స్వాతిశ్రీ, నవజీవన్ ఆశ్రమం నిరా వ్యాహకులు అయ్యా ఎలా ఉంది ఆధ్వర్యంలో ఉచిత మెగా కంటి వైద్య శిబిరం పాచిపెంట కమ్యూనిటీ భవనంలో శుక్రవారం నిర్వహించారు. విజయనగరం పుష్పగిరి ఐ హాస్పిటల్ సిబ్బంది ఉచిత మెగా కంటి శిబిరంలో తనిఖీలు నిర్వహించారు. కంటి పరీక్షలు నిర్వహించి ఉచితంగా ముందులు పంపిణీ చేశారు. 121 మందికి తనిఖీలు చేయగా వీరిలో 45 మందికి కంటి ఆపరేషన్లు చేయనున్నట్లు వైద్యులు తెలిపారు. అంతేకాకుండా కంటి పరీక్షలు నిర్వహించిన అనంతరం ఆపరేషన్ నిమిత్తం పుష్పగిరి హాస్పటల్‌లో ఉచితంగా ఆపరేషన్ చేయిస్తారు. ఈ సందర్భంగా మేనేజర్ చిన్నమ్మలు మాట్లాడుతూ తిరుపతి నవజీవన్ ట్రస్టు పౌండర్ కె.శ్రీధర్, ఆచార్య ఆర్థిక సహాయంతో ఐఆర్డీఎస్ ఆధ్వర్యంలో ఉచిత మెగా కంటి వైద్య శిబిరం నిర్వహించామన్నారు. దీని ద్వారా పేదలెందరో కంటి చూపును పొందుతున్నందుకు చాలా ఆనందంగా ఉందన్నారు. పుష్పగిరి ఐ హాస్పటల్ డాక్టర్ ఎం.పి సుజిత్, కోఆర్డినేటర్ పి.సురేష్, రవికుమార్ నవజీవన్ సిబ్బంది పాల్గొన్నారు.

## జీసీసీ వ్యాపార సముదాయాలపై ఇంటర్నల్ ఆడిట్



గుమ్మలక్ష్మీపురం, సెప్టెంబర్ 15 ప్రభాతవార్త

గుమ్మలక్ష్మీపురం జీసీసీ బ్రాంచ్ పరిధిలో గల వ్యాపార సముదాయాలపై ఇంటర్నల్ ఆడిటర్ ఎస్.ఎం.నాయుడు శుక్రవారం ఆడిట్ నిర్వహించారు. ఈ మేరకు భద్రగిరిలో గల జీసీసీ ఎంఎస్ గొడౌన్‌ను గ్యాస్ గొడౌన్‌ను పీలేవిడి సమీపంలో గల పెట్రోల్ బంక్‌పై ఆడిట్ నిర్వహించారు. ఈవ్యాపార సముదాయాల్లో అన్ని లావాదేవీలు రికార్డులు సరిపోవడంతో ఆడిటర్ సంతృప్తి వ్యక్తం చేశారు. ఆడిటర్ వెంట డీసీసీ బ్రాంచ్ మేనేజర్ సత్యనారాయణ, ఎంఎల్ఎస్ గోడౌన్ సూపరింటెండెంట్ సాంబరావు, జీసీసీ కార్యాలయ అకౌంటెంట్ గణపతిరావు పాల్గొన్నారు.

## నూతన పింఛన్లను పంపిణీ చేసిన డిప్యూటీ సీఎం

మక్కువ, సెప్టెంబర్ 15 ప్రభాతవార్త



మండల పరిధిలోని నూతనంగా మంజూరైన పింఛన్లను రాష్ట్ర గిరిజన శాఖ మంత్రి డిప్యూటీ సీఎం పీడక రాజన్నదొర పింఛన్‌దారులకు అంజదేశారు. మండలంలో నూతనంగా 359 పింఛన్లు మంజూరు అయ్యాయని జగనన్న నవరత్నాల్లో భాగంగా 2750 పింఛన్ పథకాన్ని అవ్వ తాతలకు అందించిన ఘన జగన్మోహన్‌రెడ్డికి సాధ్యమని డిప్యూటీ సీఎం అన్నారు. బడుగు బలహీన వర్గాలకు అండగా నిలిచేది వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. సాలూరు నియోజకవర్గ మొత్తం 39 వేల పింఛన్లు అందజేస్తున్నామన్నారు. నియోజకవర్గ మొత్తంలో పింఛను అందుకున్న వారు మక్కువ మండలం అధికంగా ఉన్నారని రాజన్నదొర అన్నారు. సంక్షేమ పథకాలకు వస్తే నియోజవకర్గంలో 135 కోట్లు రూపాయలు లబ్ది చేకూర్చమన్నారు. ప్రతిపక్షాలు మాట వింటే నష్టపోయేది మనమేనని జన్మభూమి కమిటీలు లాగా పింఛన్ మంజూరు చేయడానికి ఏ ఒక్కరికీ లంచం ఇవ్వాల్సిన అవసరం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో లేదని అర్హత ఉంటే చాలని జన్మభూమి కమిటీలు లంచం తీసుకుని పింఛన్ అందజసే ప్రభుత్వాలు మనకు అవసరమా అన్నారు. ఈ విధమైన సంక్షేమ పథకాలు అందాలంటే మళ్ళీ జగనన్నే రావాలని ఆ బాధ్యత మనపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి మర్రది పారమ్మ, జడ్పీటీసీ మామిడి శ్రీనివాసరావు, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మామిడి రంగునాయుడు, ఎంపిడిఒ సూర్యనారాయణ, తహశీల్దార్ సూర్యనారాయణ, వైసిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పోస్ట్ కార్డు ఉద్యమం చేపడతాం

## చంద్రబాబుకు బెయిల్ వచ్చే వరకు రిలే దీక్షలు,పూజలు,ప్రార్థనలు



### జోన్-2 కో-ఆర్డినేటర్ రవికుమార్

**పి.గన్నవరం (అంబాజీపేట),సెప్టెంబరు 15, ప్రభాతవార్త** రాజమహేంద్రవరం సెంట్రల్ జైల్లో రిమాండ్లో ఉన్న టీడీపీ జాతీయ అధ్యక్షులు,ఏపీ మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుని పార్టీశ్రేణులు స్వయంగా కలుసుకునే అవకాశం లేకపోవడంతో మీవెంట మేమున్నామని చంద్రబాబుకు బరోసా కల్పిస్తూ' పోస్టుకార్డు' ద్వారా తెలియజెప్పేందుకు సమాయత్తం అవుతున్నామని ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల టీడీపీ జోన్-2 కో-ఆర్డినేటర్ మందలపు రవికుమార్ తెలిపారు. చంద్రబాబు అక్రమ అరెస్టు,రిమాండ్కు నిరసనగా పి.గన్నవరం నియోజకవర్గ టీడీపీ శ్రేణులు గత నాలుగురోజులుగా పి.గన్నవరంలో చేపడుతున్న రిలే నిరాహార దీక్షలో బాగంగా అయినవిల్లి మండల టీడీపీ శ్రేణులు శుక్రవారం దీక్షను చేపట్టారు.ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాలలోని 5 పార్లమెంటు,36 అసెంబ్లీ స్థానాలకు కో-ఆర్డినేటర్గా పని చేస్తున్న రవికుమార్ దీక్షా శిబిరాలను సందర్శిస్తూ పి.గన్నవరంలో దీక్షా శిబిరానికి విచ్చేసారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అక్రమంగా జైల్లో రిమాండ్లో ఉన్న చంద్రబాబుకు పార్టీ కేడర్ అండగా నిలవాలని,పోస్ట్కార్డుపై చంద్రబాబును ఉద్దేసిస్తూ మీకు అండగా మేమున్నాం..అని వ్రాసి,పేరు,సెల్ నెంబరు,నియోజకవర్గ పేరును వ్రాసి రాజమండ్రి సెంట్రల్ జైల్కు పోస్ట్ చేయాలని పిలుపునిచ్చారు.ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల నుండి సుమారు 2 లక్షలు,రాష్ట్ర వ్యాప్తంగా 10 లక్షల పోస్ట్ కార్డులు రాజమండ్రి సెంట్రల్ జైల్కి పంపేలా సమాయత్తమవుతున్నామని రవికుమార్ తెలిపారు.స్కిల్ డవలప్మెంట్ కేసులో పి.వి.రమేష్ సీఐడీకి వాగ్మూలం ఇవ్వలేదని తెలిపారని,విజన్టెక్ యజమాని వికాశ్కాన్,శరత్ ఆడిట్ కంపెనీలు స్కిల్ డవలప్మెంట్ ప్రాజెక్టులో ఏవిదమైన అవకతవకలు జరగలేదని చెప్పారన్నారు.సైబరాబాద్ సృష్ఠికర్త చంద్రబాబు కృషితో వేలాది మంది ఉద్యోగావకాశాలు పొందారని,ఉమ్మడి,విభజిత ఆంధ్రప్రదేశ్ను అన్ని విదాలా అభివృద్ధి చేసిన చంద్రబాబును కక్షపూరితంగా వైసీపీ ప్రభుత్వం అక్రమ కేసులో ఇరికించిందన్నారు.చంద్రబాబు బెయిల్ వచ్చేవరకు రిలే దీక్షలు,జైల్బరో,పూజలు, ప్రార్థనలు చేపడతామని,ఆయనపై జరిగిన కుట్రను పాంప్లేట్స్ ద్వారా రాష్ట్ర ప్రజలకు వివరిస్తామన్నారు.స్కిల్ డవలప్మెంట్ ప్రాజెక్టుకు అనుమతులిచ్చిన అప్పటి అధికారులను ప్రశ్నించకపోవడం దారుణమని రవికుమార్ అన్నారు.అంతకుముందు అంబాజీపేట,మామిడికుదురు మండలాల టీడీపీ శ్రేణులు చంద్రబాబు బెయిల్ రావాలంటూ ఆయా మసీదులలో ముస్లీం సోదరులతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు చేసారు.ఈ కార్యక్రమంలో టీడీపీ అధికార ప్రతినిధి మోకా ఆనందసాగర్,పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డొక్కా నాథ్బాబు,అయినవిల్లి మండలశాఖ అధ్యక్ష,కార్యదర్శులు చిట్టూరి శ్రీనివాస్,కుడుపూడి దుర్గారావు,సయ్యపురాజు సత్యనారాయణరాజు,బొప్పా ప్రభాత్కుమార్,సలాది పుల్లయ్యానాయుడు,మట్టపర్తి రాజేశ్వరరావు,కళ్ళేపల్లి వెంకట సుబ్బారావు,వస్కా శ్యామసుందర్,గెల్లి అశోక్, మద్దుల రాజా,బండి లక్ష్మీబాయి,చిత్రపు రమణమాల,అంబాజీపేట,పి.గన్నవరం,మామిడికుదురు మండలాల టీడీపీ శ్రేణులు,తెలుగు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఏలూరులో సాకారమైన ప్రభుత్వ వైద్య కళాశాల

## వర్చువల్ విధానంలో లాంఛనంగా ప్రారంభించిన సిఎం జగన్

**ప్రభాతవార్త-ఏలూరు** ఎట్టకేలకు గత ఐదు సంవత్సరాలుగా ఎదురుచూస్తున్న మెడికల్ కళాశాల నిర్మాణం కల వైకాపా పాలనలో సాకారం అయ్యింది. ఈ నెల 1వ తేదీ నుండి ఏలూరులో గల మెడికల్ కళాశాలలో మొదటి ఏడాది వైద్య విద్య తరగతులను ప్రారంభించగా శుక్రవారం రాష్ట్ర



ఏలూరులోని ప్రభుత్వ వైద్య కళాశాలను సిఎం జగన్ ప్రారంభించిన కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఉపముఖ్యమంత్రి ఆళ్ళనాని, ఎంపి కోటగిరి శ్రీధర్, కలెక్టర్ వెంకటేష్, జడ్పీచైర్మన్ పద్మశ్రీ, మేయర్ నూర్జహాన్

ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్ రెడ్డి వర్చువల్ విధానం ద్వారా ఈ వైద్య కళాశాలను విజయనగరం నుండి లాంఛనంగా ప్రారంభించారు. 2019వ సంవత్సరంలో మాజీ ఉప ముఖ్యమంత్రి ఆళ్ళనాని ఆధ్వర్యంలో ఏలూరు నగరంలో నిర్మితమవుతున్న ఈ మెడికల్ కళాశాలకు ప్రభుత్వం రూ.525 కోట్ల నిధులను కేటాయించగా ప్రస్తుతం తాత్కాలికంగా ఏలూరులోని డిఎంహెచ్ఓ కార్యాలయ ప్రాంగణంలో నూతన భవనాన్ని నిర్మించి ప్రారంభించారు. మరో ఏడాదిలోపు ఏలూరు ప్రభుత్వాసుపత్రిలో నిర్మాణంలో వున్న శాశ్వత భవన సముదాయాలు పూర్తి చేసి అందులోకి ఈ వైద్య కళాశాలను మార్పు చేయనున్నారు. విజయనగరం గాజులరేగలో వైద్య కళాశాలను ప్రారంభించిన అనంతరం ఏలూరులోని వైద్య కళాశాలను కూడా సిఎం వర్చువల్ విధానం ద్వారా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉప ముఖ్యమంత్రి ఆళ్ళనాని, ఏలూరు ఎంపి కోటగిరి శ్రీధర్లు ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిఎం జగన్ వైద్య విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చిన దగ్గర నుండి రాష్ట్రంలో 11 మెడికల్ కళాశాలలు మాత్రమే వున్నాయని ఈ దృష్ట్యా మరో 17 మెడికల్ కళాశాలలను వైద్య విద్యార్థుల కోసం అందుబాటులోకి తీసుకురావడం జరుగుతుందని స్పష్టం చేశారు. ఇందులో భాగంగా ప్రస్తుతం గత నాలుగేళ్ళలో ఏర్పాటు చేస్తున్న ఈ 17 వైద్య కళాశాలల కోసం రూ.8480 కోట్ల నిధులు ఖర్చు చేస్తూ మొత్తం 2550 ఎంబిబిఎస్ సీట్లు అదనంగా అందుబాటులోకి తీసుకువస్తున్నామన్నారు. శుక్రవారం రాష్ట్రంలో పలు జిల్లాల్లో నిర్మితమైన 5 వైద్య కళాశాలలను ప్రారంభిస్తున్నామని, 2023-24 సంవత్సరంలో మరో 5 వైద్య కళాశాలలు ప్రారంభించడంతో పాటు 2024-25 సంవత్సరానికి మరో 7 మెడికల్ కళాశాలలు రాష్ట్రంలో ప్రారంభిస్తామన్నారు. పేద, మధ్య తరగతి కుటుంబీకులకు వైద్య విద్య అందని ద్రాక్షలాగ మారిన నేపథ్యంలో ఈ వైద్య కళాశాలలు ప్రతిభ వున్న విద్యార్థులను మంచి ఉత్తమమైన వైద్యులుగా తీర్చిదిద్దనుందన్నారు. ప్రతి పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలో ఒక మెడికల్ కళాశాల ఏర్పాటు చేసే దిశగా వైసిపి ప్రభుత్వం అడుగులు వేస్తుందన్నారు. ప్రభుత్వ వైద్య కళాశాలల్లో విద్యనభ్యసించి బయటకు వెళ్ళే వైద్య విద్యార్థులు ప్రజలకు మంచి మెరుగైన సేవలు అందించాలని ఆకాంక్షించారు.

# బాబు అరెస్టును ఖండించాల్సిందే!

## మణిపూర్ ఉక్కుమహిళ ఇరోమ్ చాను షర్మిల స్పందన

**అమరావతి, సెప్టెంబర్15, ప్రభాతవార్త ప్రతినిధి:** తెదేపా జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు అరెస్టుపై దేశవ్యాప్తంగా పలువురు ప్రముఖులు పెద్దఎత్తున స్పందిస్తున్న సంగతి విదితమే. తాజాగా ఈ విషయంపై మణిపూర్ ఉక్కుమహిళ ఇరోమ్ చాను షర్మిల తనదైన రీతిలో స్పందిస్తూ వీడియోను పోస్ట్ చేశారు.దేశంలో దార్శనికత కలిగిన నేతల్లో చంద్రబాబు ఒకరని, ఆయన ఎంతో పేరొందారని పేర్కొన్నారామె.. అలాంటి నాయకుడిని అక్రమంగా నిర్బంధించటాన్ని తనతోపాటు అందరూ ఖండించాల్సిందే అని వ్యాఖ్యానించారు.. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లోఅభివృద్ధికి చంద్రబాబు బాటలు వేశారన్నారు. రాజకీయ నేతల అవినీతికివ్యతిరేకంగా దర్యాప్తునాగితే..ఒక్క భాజపా నేతపై కూడీ ఈడీ ఎందుకు నేరాన్ని మోపలేదని పేర్కొన్నారు. తన రాజకీయ ప్రత్యర్థులను నిర్వీర్యంచేసేందుకే మోదీనే చేయిస్తున్నారనేది స్పష్టమవుతోందని అన్నారు.. ప్రజానేతలను అవినీతి ముద్ర వేసి అణచివేయకూడదనిఅన్నారు. ఎంతోమంది రాజకీయ ఖైదీలుగా ఏళ్లతరబడి జైళ్లలోఉన్నారని, ప్రజాస్వామ్యం, మానవహక్కులను గౌరవించి వీరందరినీ ప్రధాని విడుదల చేయాలని కోరారు. ఈ వీడియోను తెదేపా తనఅధికారిక ట్విట్టర్లోషేర్ చేయగా, వైరల్అవుతోంది.. దీనిపై పలువురు నెటిజన్లు స్పందిస్తున్నారు.



# చంద్రబాబుకు వస్తున్న మద్దతును చూసి ఓర్వలేక వైఎస్సార్సీ తప్పుడు ప్రచారం: అచ్చెన్నాయుడు

**అమరావతి, సెప్టెంబర్ 15, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్ర వ్యాప్తంగా చంద్రబాబునాయుడుకు మద్దతుగా వేలాది మంది స్వచ్ఛందంగా పాల్గొంటున్ననిరసన కార్యక్రమాలను చూసి ఓర్వలేక వైకాపా సోషల్మీడియా విభాగం తప్పుడు ప్రచారానికి తెరతీసిందని ఏపి తెదేపా అధ్యక్షుడు అచ్చెన్నాయుడు ప్రకటనచేశారు.. తన పేరుతో పార్టీ అనుబంధ విభాగాలను హెచ్చరిస్తూ ఒక ఫేక్లెటర్ను విడుదల చేసి ప్రజలను, పార్టీ కేడర్ను తప్పుదోవ పట్టించే ప్రయత్నం జరుగుతోందని తెలిపారు..పార్టీ అనుబంధ విభాగాలన్నీ ప్రతి జిల్లాలో క్రియాశీలకంగా తమ అధినేత చంద్రబాబుకు మద్దతుగా అనేక కార్యక్రమాలు చేపడుతున్నట్టు తెలిపారు.. కావున దయచేసి ఎవరూ వైకాపా తప్పుడు ప్రచారాన్ని నమ్మవద్దని కోరుతున్నానని అచ్చెన్నాయుడు పేర్కొన్నారు.

# నలుగురు రౌడీ షీటర్లపై పిడి యాక్ట్!

**చిత్తూరు, సెప్టెంబర్ 15 ప్రభాతవార్త:** చిత్తూరు జిల్లా పోలీసులు శుక్రవారం ఒక్కరోజే నలుగురు రౌడీషీటర్లపై పిడియాక్ట్ నమోదు చేశారు. జిల్లాలో శాంతి భద్రతలకు భంగం కల్గించి రౌడీషీటర్స్ తెరవబడిన కరుడుగట్టిన నలురుగు రౌడీ షీటర్లపై ఎస్పీ రిశాంత్రెడ్డి పిడి యాక్ట్ ప్రయోగించారు. కలెక్టర్ సగిలి షన్మోహన్ ఉత్తర్వుల మేరకు చిత్తూరు టుటౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో ముగ్గురు ఎంజి ఆనంద్బాబు(34), కె.సాయిరామ్(25), ఎం.శరవణ(38), యాదమరి పోలీస్ స్టేషన్ పరిధిలో కలికిరి సురేష్కుమార్(37) రౌడీషీటర్పై పిడి యాక్ట్ చేసి కడప సెంట్రల్ జైలుకు తరలించడం జరిగిందని ఎస్పీ రిశాంత్రెడ్డి పేర్కొన్నారు. చిత్తూరు మిట్టూరులో నివాసం వుంటున్న ఎం.జి.ఆనంద్ రామ్నగర్కాలనీ ఎఫ్ క్రాస్ వీధిలోని జోత్స్నను రెండవ పెళ్ళి చేసుకొని ఆమెను శారీరకం, మానసికంగా వేధింపులకు గురి చేసేవాడన్నారు. భార్య కాపురానికి రాలేదని ఆమె అన్న మణికంఠ ప్రతాప్, అతని షాపులో పని చేసే సిబ్బందిపై హత్యాయత్నంకు ప్రయత్నించాడని, పలుమార్లు వీధిలో నిలబడి భార్య కుటుంబసభ్యులను అసభ్యకరంగా మాట్లాడి అవమానించాడని, అలాగే భార్య కుటుంబ సభ్యులను హతమార్చడానికి ఎంజి ఆనంద్ తన స్నేహితులు సాయిరాం, రవికుమార్లతో కలిసి పెట్రోల్ బాంబ్ను ఇంట్లో పేల్చి భయభ్రాంతులకు గురి చేశాడన్నారు. ఎంజి కుమార్పై చిత్తూరు వన్, టు టుటౌన్ పోలీసు స్టేషన్లలో 14 కేసులు వున్నాయి. చిత్తూరు ఎంజిఆర్ వీధిలో నివాసం వుంటున్న కె.సాయిరామ్ సామాన్య ప్రజల్లో భయాందోళనలు సృష్టించడం, భౌతిక దాడులు, హింసాత్మక కార్యకలాపాల్లో పాల్గొని సంఘ విద్రోహకశక్తిగా మారి కరుడుగట్టన నేరస్తుడు ఎంజి ఆనంద్బాబుతో కలిసి హింసాత్మక కార్యకలాపాలకు పాల్పడుతున్నాడు. ఇతనిపై చిత్తూరు వన్, టు టౌన్ పోలీస్ స్టేషన్లతో పాటు ఇతర పోలీసు స్టేషన్లలో 6 కేసులు నమోదు అయ్యాయి. చిత్తూరు బాలాజీనగర్ కట్టెలదొడ్డిలో నివాసం వుంటున్న ఎం.శరవణ కరుడుగట్టిన మనస్తత్వం కలిగి తన కుటుంబ సభ్యులతో కలిసి కట్టెల దొడ్డిలో నివాసం వుంటున్న గోవిందస్వామి కుటుంబసభ్యులపై పాతకక్షలతో పలుమార్లు దాడి చేసి హత్యాప్రయత్నాలు చేశాడు. 2008 సంవత్సరం నుండి ఇప్పటి వరకు ఇతనిపై చిత్తూరు వన్, టు టౌన్ పోలీసు స్టేషన్లలో 12 క్రిమినల్ కేసులు వున్నాయి. యాదమరి పోలీస్ స్టేషన్ పరిధిలోని మాదిరెడ్డిపల్లి గ్రామంకు చెందిన కలికిరి సురేష్కుమార్ కరుడుగట్టిన మనస్తత్వం కలిగి గ్రామంలో తరచు అందరితో గొడవలు చేస్తూ ఆ ప్రాంతంలో అల్లర్లకు పాల్పడేవాడు. 2020 సంవత్సరంలో గ్రామంలోని ప్రజలను భయాందోళనలకు గురి చేస్తున్న సమయంలో పోలీసులు అతనిని అదుపులోకి తీసుకోవడానికి వెళ్ళిన సమయంలో పోలీసులపై దాడి చేసి గాయపరిచాడు. ఇతనిపై తిరుచానూరు, తిరిపతి జిల్లా పరిధిలోని పలు పోలీస్ స్టేషన్లలో కేసులు వున్నాయి.

# సచివాలయ ఉద్యోగులకు షోకాజ్ నోటీసులు

## రాష్ట్ర సేవల సొమ్ము జమ చేయని డిఎలు - 5గురికి తాఖీదులు

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, అమలాపురం రూరల్, సెప్టెంబర్ 15, ప్రభాతవార్త:** విధి నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన గ్రామ సచివాలయ ఉద్యోగులపై డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా కొరడా ఝుళిపించారు. ఏపీ సేవ పోర్టల్ సర్వీస్ల క్రింద వచ్చిన నగదును ప్రభుత్వానికి జమ చేయకుండా పక్కదారి పట్టి ంచిన గ్రేడ్-6 గ్రామ పంచాయతీ సెక్రటరీల (డిజిటల్ అసిస్టె ంట్ల)కు షోకాజ్ నోటీసులు జారీ చేశారు. చలానా రూపంలో ప్రభుత్వానికి సేవల నగదు జమ చేయని డీఏలపై చర్యలకు ఉపక్రమించారు. అందులో భాగంగానే డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలోని 5గురు డిజిటల్ అసిస్టె ంట్లకు తాకీదులు అందాయి. తమపై అజమాయిషీ చేసేవారు ఎవరు లేరన్నట్లుగా వ్యవహరించే సచివాలయ ఉద్యోగులకు షోకాజ్ నోటీసులు అందడంతో ఇప్పుడు కలవరం మొదలైంది. పూర్తి వివరాల్లోకి వెళ్తే... ప్రజలకు పారదర్శక పాలన అందించేందుకు ప్రభుత్వం గ్రామ సచివాలయ వ్యవస్థను తీసుకు వచ్చింది. అన్ని ప్రభుత్వ శాఖలకు సంబంధించి ప్రజా సమస్యలను తక్షణమే పరిష్కరించాలన్న ఉద్దేశ్యంతో గ్రామస్థాయి అధికారులను కూడా నియమించింది. గ్రామ సచివాలయ వ్యవస్థ ద్వారా సుమారు 500 పౌర సేవలు అందించేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఆ సేవలందించే బాధ్యతను గ్రామ సచివాలయ గ్రేడ్-6 పంచాయతీ సెక్రటరీల (డిజిటల్ అసిస్టెంట్లు)కు అప్పగించింది. సంబంధిత సేవలను ఉపయోగించుకుని ప్రజలు కట్టే సొమ్మును చలనా రూపంలో ప్రభుత్వానికి చెల్లించాలంటూ ఆదేశాలు ఇచ్చింది. అయితే తమను ఎవరు ఏమీ చేయలేరులే అన్నట్లుగా కొందరు డిజిటల్ అసిస్టె ంట్లు బరితెగించారు. పిల్లి పాలు తాగుతూ తనను ఎవరు చూడడం లేదులే అన్న చందాన పౌర సేవల ద్వారా వచ్చిన డబ్బును ప్రభుత్వానికి జమ చేయకుండా పక్కదారి పట్టి ంచారు. దర్జాగా వారి పనివారు చేసుకుంటూ ముందుకు సాగుతున్నారు. ఇంతలో 2023 ఆగష్టు 24వ తేదీన జీవి డబ్ల్యూవి, విఎస్డబ్ల్యూఎస్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ రివ్యూ మీటింగ్లో గ్రామ పంచాయతీ కార్యదర్శులు చేసిన బాగోతం బట్టబయలైంది. దాంతో ఆయన ఈ విషయాన్ని సీరియస్గా తీసుకున్నారు. ప్రభుత్వానికి చెల్లించాల్సిన ప్రజా ధనాన్ని గ్రామ సచివాలయ డిజిటల్ అసిస్టెంట్ల వద్ద ఉంచుకోవడం ఏమిటంటే ఆరా తీశారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలోని అమలాపురం రూరల్ మండలం భట్నవిల్లి గ్రామ పంచాయతీ కార్యదర్శి (డిజిటల్ అసిస్టెంట్) ఆర్ అనీల్కుమార్ ఏపి సేవ పోర్టల్ సర్వీస్కు సంబంధించి రూ.1,62,455 రూపాయలు ప్రభుత్వానికి జమ చేయలేనట్లుగా గుర్తించారు. అలాగే ఉప్పలగుప్తం మండలం ఎస్ యానం గ్రామ సచివాలయ డిజిటల్ అసిస్టెంట్ రూ.1,83,067,



# మున్సిపల్ కాంప్లెక్సును సేకరిద్దాం సిబ్బందికి ఇంటి స్థలాలు

## ధర్మకర్తల మండలి సమావేశంలో తీర్మానం

**శ్రీకాళహస్తి,సెప్టెంబర్ 15 ప్రభాతవార్త** శ్రీకాళహస్తీశ్వరాలయం నెప్పాళ మండపం పక్కన ఉన్న మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్సుకు నష్టపరిహారం చెల్లించి సేకరిద్దామని,అలాగే టిటిడిలా దేవస్థానం సిబ్బందికి ఇళ్ల స్థలాలు ఇప్పిద్దామని శుక్రవారం జరిగిన ధర్మకర్తల మండలి సర్వసభ్యసమావేశంలో చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు ప్రతిపాదించారు.సమావేశం పరిపాలనా భవనంలో సుమారు మూడు గంటల పాటు జరిగి వివిధ అభివృద్ధికి సంబంధించిన అంశాలను చర్చించారు. శాసనసభ్యుడు బియ్యపుమదుసూధనరెడ్డి ముఖ్యఅతిధిగా హాజరైన సమావేశంలో పలు కీలక అంశాలను చర్చించారు.పలు అభివృద్ధికి సంబందించిన అంశాల ఫైళ్ళను దేవాదాయశాఖ కమిషనర్ కార్యాలయానికి పంపగా అనుమతి లభించటం లేదని సమావేశంలో చర్చించారు.దానికి స్పందించిన శాసనసభ్యుడు ఎఇఒ ధనపాల్కు బాధ్యతలు తీసుకోమంటూ సూచించారు. అయితే తన ఒక్కడి వల్ల జరగదని ఇఒ లేదా చైర్మెన్ వస్తే తప్ప సాధ్యం కాదని బదులిచ్చారు.దాంతో పెండింగ్ ప్రతిపాదనలతో వెళ్ళాలన్నారు. శ్రీకాళహస్తీశ్వరాలయం సారధ్యంలో అభివృద్ధియే లక్ష్యంగా పరిపాలన సాగుతుందని శాసనసభ్యుడు బియ్యపు మధుసూదనరెడ్డి అన్నారు. తాము బాధ్యతలు చేపట్టిన తరువాత నియమించిన పాలకమండలి ఎన్నోఅభివృద్ధి కార్యక్రమాలను చేపట్టామన్నారు. రాబోవు రోజుల్లో కూడా పారదర్శకతతో పరిపాలన సాగిస్తూ రాబోవు 50సంవత్సరాల వచ్చే భక్తులను పరిగణలోకి తీసుకొని అభివృద్ధి చేపడుతున్నామని ఈ అంశాన్ని ప్రతి ఒక్కరు గుర్తించాలన్నారు. సమావేశంలో 15 అంశాలను పొందుపరచారు. వీటితో పాటు ఇతర అంశాలను టేబుల్ అజెండగా ప్రవేశపెట్టారు. ఇందులో ఆలయ అంశాలు ఇంజనీరింగ్ విభాగానికి చెందినవే. ముఖ్యంగా ధర్మరాజుల స్వామి ఆలయం వద్ద ఖాళీ స్థలాన్ని అన్యాక్రాంతం కాకుండా కాపాడాలని అక్కడ కళ్యాణమండపం నిర్మించాలని ప్రతిపాదించారు. బంగారమ్మ ఆలయం వద్ద ఫ్యాబ్రిక్ సిస్టంతో కళ్యాణ మండపం నిర్మాణాన్ని చేపట్టాలని, వేయి లింగాల కోన వద్ద పున: నిర్మాణానికి సంబంధించి శుక బ్రహ్మాశ్రమం వద్ద కోనేరును నిర్మించాలని,జ్ఞాన ప్రసూనాంబ సదన్ నుంచి భరద్వాజసదన్ వరకురోడ్డు నిర్మాణానికి గాను భూసేకరణ గావించాలని రామసేతు వంతెన నుంచి కొత్త వంతెన వరకు ఉన్న ఖాళీ స్థలంలో సూర్యభగవానుని విగ్రహం ఏర్పాటు గురించి ప్రతిపాదించారు. జలవినాయక ఆలయం దక్షిణ భాగంలో దక్షిణామూర్తి విగ్రహం ఏర్పాటు చేయుట,సన్నిధివీధిలో కర్మక్రియల మండపం ఆధునీకరణ,భక్తకన్నప్ప కొండపై కోట్లతో నిర్మించిన శివపార్వతుల విగ్రహాల చుట్టూ అందమైన పార్కును అభివృద్ధి చేయుట తేరువీధిలోని నెప్పాళ మండపం పక్కన ఉన్న మున్సిపల్ కాంప్లెక్సును స్వాధీనం చేసుకొనుట, వరదరాజస్వామి ఆలయంలోని నైరుతి విభాగంలో సీతా రాముల వారి కళ్యాణమండపాలను నిర్మించుటకు ప్రతిపాదించారు.అన్ని అంశాలను ఏక గ్రీవంగా తీర్మానించారు.

సిబ్బందికి ఇళ్ళ స్థలాలు:

ధర్మకర్తల మండలి సమావేశంలో ఆలయ సిబ్బందికి ఇళ్ళ స్థలాలను రామచంద్రాపురం వద్ద కోమటి వాని గుంట వద్ద ఇవ్వటానికి ప్రతిపాదించారు.అయితే దీనిపై చర్చ జరిగిన తరువాత అక్కడ సిబ్బందికి ఇళ్ళ స్థలాలతో పాటు నిరుపేదల కోసం కళ్యాణ మండపం నిర్మించాలని సమావేశం తీర్మానించారు.ఇక శక్తి ఆలయాల వద్ద బ్రాహ్మణులను నియమించడం పై పట్టణంలో చోటుచేసుకున్న విమర్శలను సమావేశంలో చర్చించారు. అక్కడ జంతు బలులు, పొంగళ్ళు పెట్టుకుంటుండగా కొట్టి అక్కడ నియమించటం తగదని సమావేశంలో చర్చజరగగా కొందరు సిబ్బంది మీడియాకు దేవస్థానంపై వ్యతిరేక సమాచారం అందిస్తున్నారని ఇఒ శాసనసభ్యునికి వివరించారు సమావేశంలో అజెండాను శ్రీహరి చదవగా ఇఒ కె.వి సాగర్బాబు, ఎఇఒలు ధనపాల్, సతీష్మాలిక్, ఎసి మల్లికార్జున ప్రసాద్ డెప్యూటి ఇఒ వెంకటసుబ్బయ్య, కృష్ణారెడ్డి, లోకేష్రెడ్డి, ప్రసాద్, అర్చకులు సంబంధం గురుకుల్, కరుణాకర్ గురుకుల్స్ పాల్గొన్నారు.

# కార్మిక వర్గాన్ని చైతన్యం చేయడమే లక్ష్యం

## నిరంకుశ ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలపైనే మాపోరాటం - అటు మోడీ, ఇటు జగన్ను గద్దె దింపాల్సిందే - రాష్ట్రస్థాయి ఉద్యోగ, కార్మిక, వైజ్ఞానిక శిక్షణా తరగతుల్లో ఎఐటియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఓబులేసు




**అనంతపురం, సెప్టెంబర్ 15 ప్రభాతవార్త బ్యూరో** నిరంకుశ ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాడేందుకు కార్మిక వర్గాన్ని చైతన్య పరచడమే లక్ష్యంగా రాష్ట్రస్థాయి ఉద్యోగ, కార్మిక, వైజ్ఞానిక శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నామని సిపిఐ రాష్ట్ర క ఆర్యదర్శి వర్గ సభ్యుడు, ఎఐటియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఓబులేసు పేర్కొన్నారు. అనంతపురం జిల్లా కేంద్రంలోని బిజిఆర్ ఫంక్షన్ హాల్లో 3 రోజులపాటు రాష్ట్ర స్థాయి ఉద్యోగ, క ఆర్మిక, వైజ్ఞానిక శిక్షణా తరగతులు ఏర్పాటు చేశారు. ఎఐటియుసి రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో శుక్రవారం జరిగిన శిక్షణా సమ్మేళనాలను ఎఐటియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఓబులేసు ప్రారంభించారు. మొదటి రోజు ఎఐటియుసి రాష్ట్ర అధ్యక్షుడు రావులపల్లి రవీంద్రనాథ్ అధ్యక్షతన జరిగిన శిక్షణా సమ్మేళనానికి ఓబులేసుతోపాటు ట్రేడ్ యూనియన్ కౌన్సిల్ వర్కింగ్ ప్రెసిడెంట్ రామారావ్, కమిటీ సభ్యుడు రమణయ్య, గౌరవాధ్యక్షులు రాధాకృష్ణమూర్తి, ఉప ప్రధాన కార్యదర్శి వెంకటసుబ్బయ్య, కోశాధికారి కొండల్రావ్, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జగదీష్, జిల్లా కార్యదర్శి జాఫర్, సహాయ కార్యదర్శి నారాయణస్వామి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ముందుగా కమిటీ సభ్యుడు రమణయ్య ఎఐటియుసి జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఓబులేసు మాట్లాడుతూ.. కార్మిక వర్గంలో పనిచేసే వారికి ఎప్పటికప్పుడు ఈ దేశంలో జరుగుతున్న రాజకీయ పరిణామాలు, వాటితో కార్మిక వర్గాలకు జరుగుతున్న నష్టం, పాలక వర్గాలు అనుసరించే విధానంపై స్పష్టమైన అవగాహన కల్పించేందుకు శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నామనాను. ఇప్పటికే ఒంగోలు, విశాఖ జిల్లాల్లో యువ మహిళ, యువ కార్మిక వర్క్షాపులు ఆశించిన రీతిలోనే విజయవంతంగా జరిగాయన్నారు. 1880లోనే భారత కార్మిక వర్గం తమ అలుపెరగని పోరాటంతో 44 కార్మిక చట్టాలు హక్కుగా సాధించి పెట్టారని గుర్తు చేశారు. భారతదేశ ఆర్థిక వ్యవస్థ కార్మిక వర్గాల శ్రమతో నడుస్తున్నాయని దీన్ని ప్రధాని నరేంద్రమోదీ నాశనం చేసేందుకు ప్రయత్నిస్తున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జగదీష్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగులను, కార్మికులను నిలువునా మోసం చేస్తోందని ఏకరువు పెట్టారు. ఉదో య్గగ, కార్మిక సంఘాల్లో ప్రభుత్వ అనుకూలతను సృష్టించుకునేందుకు వారిలో చీలికలు తెచ్చి పోరాట పటిమను నీరుగారుస్తున్నారని, పాలక ప్రభుత్వాలపై మండి పడ్డారు. ఈ కార్యక్రమంలో ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి రాజారెడ్డి, అధ్యక్షుడు రాజేష్గౌడ్, ఉప ప్రధాన కార్యదర్శి మల్లికార్జున, ఎపి మహిళ సమాఖ్య జల్లాప్రధాన కార్యదర్శి పద్మావతి, అధ్యక్షురాలు పార్వతి ప్రసాద్, నాయకులు కృష్ణుడు, రాజు, శ్రీనివాసులు, బాషా, నారాయణ, అక్బర్, కృష్ణానాయక్, శివకృష్ణ, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల కోసం కాదు, చంద్రబాబు కోసమే పవన్ జెండా: మంత్రి రోజా



**నగరి, సెప్టెంబరు 15 ప్రభాతవార్త:** బాబుతో పవన్ ప్యాకేజీ మిలాఖత్ బహిర్గతమైందని మంత్రి రోజా అన్నారు. టీడీపీతో కలసి పోటీ చేస్తామని పవన్కల్యాణ్ ప్రకటించడంపై ఆమె వీ ం డి య ా ా తో మాట్లాడుతూ జగనన్న చాలా ముందు చూపుతున్న వ్యక్తి కాబట్టే పవన్ కల్యాణ్ అనే వ్యక్తి తత్త పుత్రుడు, ప్యాకేజీ స్టార్ అని మొదటి నుంచి చెబుతున్నారన్నారు. దేశంలోనే పార్టీ పెట్టే పక్కవాడి కోసం తాను పని చేయడమే కాకుండా తన కార్యకర్తలను కూడా జెండా కూలీలుగా మార్చి ఇతర పార్టీల జెండాను మోయించే ఏకైక నాయకుడు పవన్ కల్యాణ్ అన్నారు. జైల్లో ఖైదీగా ఉన్న నాయకునితో పొత్తు పెట్టుకున్న ఏకైక పార్టీ జనసేన అన్నారు. ముద్రగడ పద్మనాభం కుటుంబాన్ని బూతులు తిట్టించి, కొట్టి హింసిస్తే, ఎందుకు ఆ నాడు ఎందుకు పోరాటం చేయలేదన్నారు. సంఘీభావం తెలపడానికి వచ్చిన చిరంజీవిని అరెస్టు చేస్తే ఎందుకు నోరు తెరవలేదన్నారు. కాపుల మీద చంద్రబాబు అక్రమ కేసులు పెట్టి, లాఠీ చార్జ్ చేసినప్పుడు పవన్కల్యాణ్ ఏమయ్యారన్నారు. నేడు ప్యాకేజీ కోసం నిస్సిగ్గుగా చంద్రబాబు కోసం పని చేస్తున్నట్లు పవన్కల్యాణ్ ప్రకటించారన్నారు. తన ప్యాకేజీ కోసం దొంగ కోసం నమ్మిన కార్యకర్తలను రోడ్డు మీదకు తీసుకొచ్చిన పవన్ కల్యాణ్ను చూసి ప్రజలు నవ్వుకుంటున్నారు. స్కిల్ డెవలప్మెంట్ స్కాంలో చంద్రబాబు ఎక్కడా సంతకాలు పెట్టలేదని చెప్పే పవన్ 13 చోట్ల చంద్రబాబు ఎక్కడెక్కడ సంతకాలు పెట్టాడో ప్రూఫ్లతోసహా సీఐడీ చీఫ్ క్లియర్గా చూపించారని చదువు రాకపోతే సీఐడీ ఆఫీసుకు వెళ్లి భూతద్దం పెట్టుకుని వెతికి చూసుకోవాలన్నారు.

# జనసేన-టిడిపి పొత్తుతో భవిష్యత్తు రాజకీయాల్లో పెను ప్రభావం

## జనసేన జిల్లా అధ్యక్షుడు డా॥పసుపులేటి హరిప్రసాద్

**తిరుపతి(విద్య) సెప్టెంబర్ 15 ప్రభాతవార్త:** జనసేన-టిడిపి పొత్తు అనేది భవిష్యత్తు రాజకీయాల్లో పెను ప్రభావం చూపబోతోందని జనసేన పిఏసి సభ్యుడు,ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షుడు డా॥పసుపులేటి హరిప్రసాద్ అభిప్రాయపడ్డారు.శుక్రవారం జనసేన పార్టీ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీలకూడదని , అరాచక పాలన సాగిస్తున్న వైసిపి ప్రభుత్వాన్ని గద్దె దించడానికి తమ అధినేత పవన్కళ్యాణ్ పనిచేస్తున్నారని అన్నారు.ఈ మేరకు ఆయన ఓ పత్రికా ప్రకటన విడుదల చేశారు.తమ అధినేత చెప్పినట్లు టిడిపితో పొత్తును తాము మనస్ఫూర్తిగా స్వాగతిస్తున్నా మని, ఆయన మాటే మాకందరికీ శిరోధార్యమని చెప్పారు.అలాగే వచ్చే ఎన్నికల్లో అధికార పార్టీపై యుద్ధం చేసేందుకు ఇరు పార్టీల కార్యకర్తలందరూ సిద్ధంగా ఉండాలని ఆయన పిలుపునిచ్చారు. భవిష్యత్ రాష్ట్ర ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని తమ అధినేత పవన్కళ్యాణ్ ఈ రాజకీయ నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు.రాష్ట్రంలో రాక్షస పాలన సాగుతోందని,దీనిని ఎదుర్కోవాలంటే ప్రతి ఒక్కరు త్యాగాలకు సిద్ధపడాలన్నారు.రెండు పార్టీలు స్నేహపూరిత వాతావరణంలో అధికార పార్టీని ఇంటికి సాగనంపాలన్న ఏకైక లక్ష్యంతో పనిచేయాలని కోరారు.




# జగన్ పాలన విధ్వంసంతోనే మొదలైంది

## మాజీ మంత్రి ఏరాసు ప్రతాప్రెడ్డి

**అనంతపురం, సెప్టెంబర్ 15 ప్రభాతవార్త బ్యూరో** జగన్ పాలన విధ్వంసంతోనే మొదలైందని అది ఇప్పుడు చంద్రబాబు అరెస్టు వరకు వెళ్లిందని ఇక ఆయన పతనాన్ని ఎవరు ఆపలేరని మాజీ మంత్రి ఏరాసు ప్రతాప్రెడ్డి అన్నారు. రాప్తాడు మండల కేంద్రంలో తెలుగుదేశం పార్టీ నాయకులు చేపట్టినటువంటి బాబుతోనే నేను కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. మాజీ మంత్రి పరిటాల సునీతతోపాటు ఇతర ముఖ్య నాయకులు అంతా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. అలాగే జనసేన, సిపిఐ, ఎమ్మార్పిఎస్, న్యాయవాదులు, కులసంఘాల నాయకులు ఈ నిరసనకు మద్దతు పలికారు. క్రిస్టియన్ సోదరులు ప్రత్యేకంగా ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏరాసు ప్రతాప్రెడ్డి మాట్లాడుతూ.. సిఎం జగన్ వైఖరి మొదటి నుంచి ఇలానే ఉందని 16 నెలలు జైల్లో ఉన్నారని అందుకే చంద్రబాబును కూడా జైలుకు పంపారన్నారు. జైలు నుంచి బయటకు వచ్చాక జగన్ ఏదో ఊహించుకుని అధికారంలోకి వస్తానని భ్రమలు పడ్డారని కానీ ఆ తర్వాత చంద్రబాబు అధికారంలోకి వచ్చారన్నారు. ప్రజలు తనను ఓడించారన్న కక్షతో ఇప్పుడు వారిని అన్ని రకాలుగా ఇబ్బందులు పెడుతున్నారన్నారు. దాదాపు మూడువేల కిలోమీటర్ల పాదయాత్ర చేయించారన్న కసితో రాష్ట్రంలో రోడ్లన్నీ గుంతల మయంగా మార్చారన్నారు. నిద్రాహాలు లేకుండా తిరిగానన్న ఆవేదనతో ప్రజలకు విద్యుత్ కోతలు ధరలు పెంపుతో ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. ముఖ్యమంత్రి అయ్యాక మొదట ప్రజా వేదికను కూల్చారని కేవలం చంద్రబాబు మీద కక్షతోనే కోట్లు విలువ చేసే భవనాన్ని కూల్చిపడేశారని ప్రతాప్రెడ్డి మండి పడ్డారు. ఆయనకు ఒక్క సీటు కూడా వచ్చే అవకాశ: లేదని ఏరాసు ప్రతాప్రెడ్డి విమర్శలు గుప్పించారు.

# ప్రజాస్వామ్యాన్ని చంపేస్తున్న ప్రభుత్వం

## చంద్రబాబు భద్రతపై డిజిపి మౌనం ఎందుకు? : వంగలపూడి అనిత



**అమరావతి, సెప్టెంబర్ 15,ప్రభాతవార్త ప్రతినిధి:** లక్షలాదియువతకు నైపుణ్యాభివృద్ధి శిక్షణ నిప్పించి, వేలాది మందికి జీవనోపాధి కల్పించిన చంద్రబాబును అన్యాయంగా, దారుణంగా స్కిల్ డెవలప్మెంట్ ప్రాజెక్టులో అవినీతి జరిగిందని నిందలేసిజైలుకు పంపిన తీరుచూశాక ఈ ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని ఎంత దారుణంగా చంపేస్తుందో ప్రతిఒక్కరికీ అర్థమైందని తెలుగుమహిళ అధ్యక్షురాలు వంగలపూడి అనిత అన్నారు..శుక్రవారం ఇక్కడి పార్టీ జాతీయ కేంద్రకార్యాయలంలో ఆమె మీడియాతో మాట్లాడారు.. నాలుగున్నరేళ్లుగా రాష్ట్రంలో జరుగుతున్న పరిణామాలు చూస్తేఈ ప్రభుత్వం ఎంత కర్కశంగా వ్యవహరించిందో అర్థమవుతోందని అన్నారు. చంద్రబాబుకి రాజమహేంద్రవరం జైలులోతగిన భద్రత ఉందా అనే అనుమానం కలుగుతోందని ఈ ప్రభుత్వ వైఖరి చూశాక ప్రతి ఒక్కరికీ కలుగుతోందని అన్నారు. ఇంతవరకు మాజీ సిఎం రక్షణ విషయాలపై తీసుకుంటున్న చర్యలపై డిజిపి మాట్లాడకపోవటం రాష్ట్ర ప్రజల అనుమానాల్ని మరింత బలపరుస్తోందన్నారు. చంద్రబాబు భద్రతపై మంత్రులు వ్యాఖ్యలు, డిజిపి మౌనంగా ఉండటం అనుమానం కల్గిస్తోందని అన్నారు. చంద్రబాబు ఎన్ఎస్జీ కమెండోల భద్రతలోఉన్నపుడే ఈ ప్రభుత్వం ఆయనపై దాడులుచేయించిందన్నారు. గతంలో తెదేపా అధినేత ఇంటిపై రౌడీమూకల్ని పంపించిందన్నారు. అపుడే అలా చేసిన ఈప్రభుత్వం ఇపుడు ఆయనకు జైలులో కట్టుదిట్టమైన భద్రత కల్పిస్తోందని అనుకోవటం ముమ్మాటికీ పొరపాటే అవుతుందన్నారు.

# స్నానంలో హడావుడెందుకు?



చాలా మంది స్నానాన్ని హడావుడిగా ముగిస్తారు. కానీ అందంతో పాటు ఆరోగ్యానికీ శుభ్రంగా స్నానం చేయడం అవసరం అంటున్నారు నిపుణులు. శిరోజాల నుంచి పాదాల వరకు రోజూ శుభ్రపరచాల్సిన ప్రాంతాలున్నాయంటున్నారు. దీంతో సంపూర్ణ ఆరోగ్యవంతులుగా ఉండొచ్చని సూచిస్తున్నారు.

**శిరోజాలు :** వారానికి మూడు సార్లైనా తలస్నానం తప్పనిసరి. లేదంటే మాడుపై మురికి చేరి శిరోజాలు రాలే సమస్య మొదలవుతుంది. అరగంట ముందు కొబ్బరి నూనెతో మర్దనా చేసి, ఆ తర్వాత చేసే తలస్నానం శిరోజాలను ఆరోగ్యంగా ఉంచుతుంది. ముఖానికి అందాన్నిచ్చే జుట్టు మరింత మృదువుగా కనిపిస్తుంది.

**బహుమూలలు..** కాలాలతో నిమిత్తం లేకుండా చెమట సమస్య ఉంటుంది. వేసవిలో అయితే అందరికీ ఉంటుంది. బాహుమూలల్లో ఎక్కువగా చెమట పట్టి, మురికి దాంతోపాటు బ్యాక్టీరియా చేరుతుంది. ఇరుకుగా ఉండే ఆ ప్రాంతాన్ని రోజూ రెండు పూటలా శుభ్ర పరచకపోతే దురద, అలర్జీలు, చర్మసమస్యలు వస్తాయి. దుర్వాసనా మొదలవుతుంది.


**జననేంద్రియాలు..** రోజూ లోదుస్తులను మార్చడం, జననేంద్రియాల పరిశుభ్రత తప్పనిసరి. గోరువెచ్చని నీటితో శుభ్రం చేసుకోవడం ఆరోగ్యకరం. లేదంటే బ్యాక్టీరియా చేరి తీవ్రమైన అనారోగ్యాలకు దారి తీసే ప్రమాదం ఉంటుంది. అంతేకాదు, మెత్తని, మృదువైన కాటన్ లోదుస్తులనే వాడాలి. ఇవి సౌకర్యంగా ఉండటమే కాదు, ఆరోగ్యాన్నీ ఇస్తాయి.

**పాదాలు :** రోజంతా శరీరం బరువును మోసే పాదాలను ఆరోగ్యంగా ఉండేలా చూసుకోవడం తప్పనిసరి. శరీరంలో ఇవీ ఒక భాగమే అని మరవకూడదు. రాత్రి నిద్రపోయే ముందు గోరువెచ్చని నీటిలో ఒక నిమ్మచెక్క రసాన్ని పిండి, అందులో పాదాలను అరగంట సేపు ఉంచి ప్యూమిస్ స్టోన్‌తో శుభ్రపరచాలి. దీంతో మురికిపోయి పగుళ్ల సమస్య ఉండదు. రోజంతా నడిచిన అలసటా దూరమవుతుంది. ❑

# ఆయుర్వేద వంటలతో అంతర్జాతీయ పురస్కారం

**ఆరోగ్య సమస్య ఏదైనా ఇవి తినాలి. అవి వద్దు అంటూ ఆహారానికి సంబంధించిన సలహాలొచ్చేస్తాయి. నిజానికి ఏమిటి, ఎంత తినాలన్న దానిపై దృష్టి పెడితే చాలు. ఆరోగ్యం మన చేతుల్లోనే అంటారు గీతా రమేస్! అంతేకాదు ఈ విషయాలను జోడిస్తూ పుస్తకం రాసి.. అంతర్జాతీయ పురస్కారాన్నీ అందుకున్నారు.**

'కాస్త నూనె కాగగానే ఆవాలు చిటపటలాడిస్తాం. ఆపైన జీలకర్ర కాస్త పసుపు. ఇలా ఒక్కోటీ జోడించుకుంటూ వెళతాం. ఏ భారతీయ వంటైనా ఈ దినుసులకు తప్పక చోటుంటుంది. వంటకాలకి సువాలసనలు అద్దడమో, అందం పెంచడమో వీటి ఉద్దేశం కాదు. ప్రతిదాని వెనకా ఓ ఆరోగ్య రహస్యం ఉంటుంది. శరీరాన్ని సురక్షితంగా ఉంచే ఎన్నో గుణాలను వంటలకు జోడిస్తాయివి. రోగాలు వచ్చాక శ్రద్ధ తీసుకోవడం కాదు. రాకుండా చేస్తాయివి. అందుకే మన జీవనశైలిలో వీటికి అంత ప్రాధాన్యం' అంటారు గీత. ఈవిడది కేరళ. ఆల్టర్నేటివ్ సిస్టమ్స్ ఆఫ్ మెడిసిన్ అండ్ సర్జరీలో బ్యాచిలర్స్



బయోకెమిస్ట్రీలో పిజి చేశారు. ఇంట్లో అందరూ ఆయుర్వేద వైద్యులే. దీంతో గీతకీ దీనిపై ఆసక్తి కలిగింది. ఈమెకు తగ్గట్టే భర్త కెవి రమేష్‌కీ ఆయుర్వేదంపై నమ్మకమెక్కువ. ఆయన సాయంతో 1989లో ఢిల్లీలో 'కైరలి ఆయుర్వేదిక్ సెంటర్' ప్రారంభించారు. తర్వాత కేరళలో మరో సెంటర్‌ని ప్రారంభించి 'కైరలి ఆయుర్వేదిక్ హీలింగ్ విలేజ్'గా మార్చారు. దీని శాఖలు భారత్‌లోనే కాదు పదికిపైగా దేశాల్లోనూ ఉన్నాయి. వివిధ ఆరోగ్య సమస్యలకు ఆహారం, చికిత్స, మసాజ్‌ల ద్వారా పరిష్కారం చూపుతారు. దీనిపై ప్రపంచవ్యాప్తంగా అవగాహన కల్పించాలనే ఉద్దేశంతో పుస్తకాలను రచించడం మొదలు పెట్టారు.

'అయిదు వేల ఏళ్ల చరిత్ర ఆయుర్వేదానిది. దీని ప్రాముఖ్యం ప్రపంచానికి తెలియజేయలనుకున్నా అందులో భాగంగానే 'ఆయుర్వేదిక్ హెర్బల్ మసాజ్, ఆయుర్వేదిక్ కుక్ బుక్. ద ఆయుర్వేదిక్ వెల్‌నెస్ కుక్‌బుక్ అనే మూడు పుస్తకాలు రచించా.

వీటిల్లో థెరపీలు, ఫిట్‌నెస్, డీటాక్సిఫికేషన్‌కి తీసుకోవాల్సిన ఆహారం, పాటించాల్సిన నియమాలకు సంబంధించిన విషయాలుంటాయి. ఇవి ఇంగ్లీష్, డచ్ సహా ఎన్నో భాషల్లోకి తర్జుమా ఆయ్యాయి' అనే గీత ఎన్నో జాతీయ, అంతర్జాతీయ పురస్కారాలు అందుకున్నారు. తాజాగా రాసిన ద ఆయుర్వేదిక్ వెల్‌నెస్ కుక్‌బుక్ స్వీడన్‌లో దేశాల నుంచి లక్షకుపైగా



పుస్తకాలు పోటీలో పాల్గొనగా గీత ఈ పురస్కారం అందుకున్నారు. ఆయుర్వేదంలో కెలోరీల లెక్క ఉండదు. పరిమాణం, తాజా ఆహారాలకే ప్రాముఖ్యం. పైగా దీన్ని సులువుగా చేసుకునేలా. అన్ని రకాల శరీర తత్వాల వారికి పనికొచ్చేలా తీసుకొచ్చా. ఆదరణను చూస్తే ఆనందమేస్తోంది. అవార్డు గెలుచుకోవడం గర్వంగా ఉంది అంటారామె. ❑

# అందమైన కంచిపట్టు చీరెలు





పండగ వేళ హరివిల్లులోని వర్ణాలని అందిపుచ్చుకుని.. అంచుల్లో అందాలని అద్దుకున్న ఈ కంచిపట్టు చీరల సోగసుల చూసేయండి మరి..





## చెలి చిట్కా

అప్పడాలను నిల్వ ఉంచిన ఉబ్బాలో చెంచా కందిపప్పు వేస్తే మెత్తబడకుండా, విరిగిపోకుండా ఉంటాయి. ❑

## ఆరోగ్య భాగ్యం

# పిల్లల్లో ఆకలి



డాక్టర్. కె.ఉమాదేవి, తిరుపతి


మనం తిన్న ఆహారం నోరు, అన్నవాహిక ద్వారా జీర్ణకోశంలోకి చేరి జీర్ణం కావడానికి 4 గంటలు, చిన్న ప్రేవుల్లో 4-5 గంటలు, పెద్ద ప్రేవుల్లో 12 గంటలుండి తర్వాత వ్యర్థ పదార్థాలుగా మల మూత్రాదుల ద్వారా విసర్జితమవుతుంది. జీర్ణమయ్యే ఆహారం ద్వారా మనకు కావలసిన పోషకాలు శరీరానికి అందడం వల్ల కావలసిన ఎదుగుదల, శక్తి మనకు అందుతుంది. ఇది ఆకలి వేయడం వల్ల మనం తీసుకునే పోషకాహారం బట్టి ఉంటుంది. పిల్లల్లో ఒకరిలో ఉన్నట్లు మరొకరిలో ఆకలి ఉండదు. పిల్లల్లో ఆకలిలో హెచ్చు తగ్గులుండానికి అనేక కారణాలున్నాయి.

**కారణాలు :** ఆసిడ్ రిఫ్లెక్స్ వల్ల, మలబద్ధకం, థైరాయిడ్ గ్రంధి లోపాలు, రక్తహీనత, గొంతునొప్పి, విరేచనాలు, తలనొప్పి, జ్వరాలు, శ్వాసకోశ, జీర్ణకోశ వ్యాధులు, స్ట్రెస్, భయాలు, ఇంట్లో గొడవలు, పిల్లలపై కేర్ లేకపోవడం, డిప్రెషన్ అనోరెక్సియా నర్వోసా, కడుపులో పురుగులుండడం, కాలేయ వ్యాధులు, దంతాలు వచ్చేటప్పుడు, ఆటిజమ్, ఎలర్జీలు, ఫుడ్ సెన్సిటివిటీ ఆహారం రుచిలో కాని చూడడానికి నచ్చకపోవడం, పిల్లల్ని కొట్టినా, తిట్టినా, పనిష్‌మెంట్ ఇచ్చినా, పరిసరాలు మారినా, వాతావరణంలో మార్పులు, ఆటల్లో చదువులోపడి టివి, ఫోన్ చూస్తూ తిండి సరిగా తినరు. అలాగే ఆకలిని ప్రేరేపించే హైపోథాలమస్ గ్రంధిలో లోపాలు, జీర్ణకోశం లోని హార్మోన్స్, ఎంజైమ్స్ ఇంబాలెన్స్, లోపాల వల్ల కూడా ఆకలిలో తేడా ఉంటుంది. పిల్లల్లో 2-6 సంవత్సరాల మధ్య ఆకలి తగ్గుతుంది. జంక్ ఫుడ్, చిప్స్, మసాలాలు, స్వీట్స్, చాక్‌లెట్స్, బిస్కట్స్, ఐస్‌క్రీమ్స్, పిజ్జా, బర్గర్స్, కూల్‌డ్రింక్స్, పిల్లలకి అలవాటు చేస్తే కూడా ఆకలి తగ్గుతుంది.

**జాగ్రత్తలు :** పిల్లలకి ఆహారం కొద్ది కొద్దిగా తక్కువ మోతాదులో ఇవ్వాలి. పిల్లల కిష్టమైన విధంగా పోషకాహారాన్ని ఇవ్వాలి. టైమ్ ప్రకారం ఆహారన్ని ఇవ్వాలి. పిల్లలు తక్కువ తింటున్నా ఫిజికల్‌గా, మెంటల్‌గా ఆక్టివ్‌గా ఉంటే వర్రీ కానక్కరలేదు. పిల్లలు ఆకలి ఉన్నా ఆటపాటల్లో పడి, కుతూహలంతో పరిసరాల్ని చూడడం అన్ని క్రొత్తగా నేర్చుకోవడంతో తిండి విషయం పట్టించుకోరు. పిల్లలు వాళ్ళే అన్ని తినేలాగా ఓపికతో ట్రైనింగ్ ఇవ్వాలి. రోజూ ఒక డైట్ కాకుండా మార్చాలి. జంక్‌ఫుడ్ ఇవ్వరాదు. జ్వరాలు, ఇన్ఫెక్షన్స్ వచ్చినప్పుడు, మందుల వాడకం వల్ల ఆకలి తక్కువగా ఉండి మళ్ళీ రికవరీ అవుతారు. పిల్లలు నీరసంగా డల్‌గా తినకుండా 2-3 నెల ఉంటే డాక్టర్ దగ్గరికి వెళ్ళి చూపించాలి. పిల్లలు జీర్ణశక్తి పెంపొందించేలా సులభంగా జీర్ణమయ్యే పోషకాహారాన్ని పండ్లు, సూప్స్, సలాడ్స్, కిచిడీ, రాగిజావ, తేనె, గ్రుడ్లు, ఉడికించిన కూరగాయలు, ఆకు కూరల్ని, నాన్‌వెజ్ ఇవ్వవచ్చు. డీ హైడ్రేషన్ లేకుండా నీళ్ళు కొద్ది కొద్దిగా త్రాగించాలి. పిల్లల కండీషన్, సీజన్స్, వయస్సును బట్టి పిల్లల ఆహార పానీయాల్ని మారుస్తుండాలి. పిల్లలు నమిలి తినేటట్లు ప్రోత్సహించాలి. వారికి బలవంతంగా నోట్లో పెట్టకూడదు. కాలి లేదని ఇష్టానుసారం మందులు వాడకూడదు. ❑

# మట్టి గణపతినే పూజిద్దాం!





విఘ్నేశ్వర పూజతోనే ఆరంభమవుతుంది. ప్రతి శుభ కార్యంలోనూ తొలిసారిగా ఆరాధింపబడే దైవం వినాయకుడు. గణపతిని కొలిచేవారికి కార్యసిద్ధి అవుతుందని, గొప్పబుద్ధి కలుగుతుందని చెబుతారు. ఏ విధంగా చూసినా వినాయకుడు అందరికీ ఇష్టమైన దైవం. భాద్రపద శుక్లపక్షం చవితినాడు వినాయకుని ప్రతిమను ప్రతిష్ఠించి తొమ్మిది రోజులు భక్తిభావంతో పూజించిన తరువాత విగ్రహాలను నదులలో, చెరువులలో నిమజ్జనం చేయడం ఆనవాయితీ. ఈ విగ్రహాలను తయారుచేయడంలో రసాయనాలతో కూడిన రంగులు వాడడం వల్ల జలాశయాలు కలుషితం అవుతున్నాయి. దాంతో పర్యావరణానికి ముప్పు వాటిల్లుతోంది. పర్యావరణ పరిరక్షణను ప్రతి ఒక్కరూ తమ బాధ్యతగా భావించాలి. ఇళ్లలో, కాలనీలలో ప్రతిష్ఠించే వినాయక విగ్రహాలను సాధ్యమైనంత వరకు చిన్నవిగా ఉండేటట్లు చూడాలి. గణేష్ విగ్రహాలు పోటీపడి భారీస్థాయిలో ప్రతిష్ఠించి, మైకులలో చుట్టుపక్కలవారికి ఇబ్బంది కలిగించకుండా జాగ్రత్తలు తీసుకుంటే మంచిది. మట్టి విగ్రహాలను పసుపు, కుంకుమ, పూలతో అలంకరిస్తే అవి చూడముచ్చటగా ఉంటాయి. విగ్రహాలను నిమజ్జనం చేసినప్పుడు నీటిలో పూర్తిగా మునిగిపోవాలి. అప్పుడే నిమజ్జనకు అర్థం. పరమార్థం. పర్యావరణాన్ని దృష్టిలో పెట్టుకొని రంగులు ఉపయోగించని విగ్రహాలను ప్రతిష్ఠించాలి. జలాశయాలు, నీటి వనరులు కలుషితం కాకుండా, ఆర్భాటాలకు దూరంగా గణపతి నవరాత్రి ఉత్సవాలను సమృద్ధిగా పండుతాయని మన పురాణాలు చెబుతున్నాయి. అందుకే నీటిలో సులభంగా కరిగిపోయే మట్టి విగ్రహాలనే పూజించాలి. పర్యావరణాన్ని మనమే పరిరక్షించుకోవాలి. పోలీసు అధికారులు సూచించిన నియమని బంధనలను ఖచ్చితంగా పాటిస్తూ వినాయక చవితి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో ప్రశాంతమైన వాతావరణంలో జరుపుకోవాలి.

**ఓంకార స్వరూపమే గణతి** స్వరూపం. ఓంకారానికి మరోపేరు ప్రణవనాదం. ఆ ప్రణవనాద స్వరూపుడు విఘ్నేశ్వరుడు. నిందలను తొలగించి ముక్తిని ప్రసాదించే గణనాథుడిని భక్తిశ్రద్ధలతో కొలిస్తే ఆయన అనుగ్రహం తప్పకుండా లభిస్తుంది. విఘ్నగణాలను ఆయన తన ఆధీనంలో ఉంచుకొని భక్తుల అవిఘ్నములను తొలగించి శుభాలను ప్రసాదిస్తూ ఉంటాడు. త్రిమూర్తులు తరువాత విశేషంగా పూజలందుకునే దైవం వినాయకుడు, ఏ పూజయినా, ఏ కార్యక్రమమైనా నిర్విఘ్నంగా పూర్తి కావడానికి



- కాయల నాగేంద్ర,

# వారాంతంలో సంతోషంగా..



ఎప్పుడెప్పుడు సెలవు వస్తుందా అని చాలా మంది ఆత్రుతగా ఎదురు చేస్తారు. తీరా ఆ రోజు ఏం చేస్తుందో అర్థం కాదు. విశ్రాంతి తీసుకున్నట్టూ ఉండదు. అలాకాక సెలవు రోజుని తృప్తిగా ఎలా గడపొచ్చు. ఫలితంగా తర్వాత వారానికి తగినంత శక్తిని ఎలా పొందొచ్చు నేది నిపుణులు వివరిస్తున్నారు.

**నచ్చిన చోటు..** ఇల్లెంత ఉన్నా, మనకు నచ్చిన గది లేదా చోటు ఒకటి ఉంటుంది. టీ తాగడం, పుస్తకపఠనం, కాసేపు టివి చూసే ప్రాంతాన్ని అందంగా సర్దుకోవచ్చు. అక్కడ కూర్చున్నప్పుడల్లా ప్రశాంతంగా ఉండేలా కొన్ని ఇండోర్ మొక్కలను అందమైన జార్స్‌లో సర్ది అక్కడ ఉంచాలి. వారమంతా తీసి పడేసిన పుస్తకాలను అందంగా అమర్చుకుంటే చాలు. అది మరింత ఇష్టపడే ప్రాంతంగా మారిపోతుంది.

**స్నేహితులతో..** స్నేహితులను పలకరించాలని ఉన్నా.. వీలుదొరక్క పోవచ్చు. అటువంటి వారి జాబితా రాసుకొని అందరితోనూ కాసేపు మాట్లాడాలి. కామన్ ఫ్రెండ్స్ అయితే గ్రూప్ కాల్ చేయచ్చు. వీడియో కాల్‌తో మరింత ఉత్సాహంగా ఉంటుంది. ఇది మనసు నిండా శక్తి నింపుతుంది.

**నచ్చిన వంటకం..** ఎప్పటి నుంచో తినాలని ఉన్నా, కుదరని వంటకాన్ని ఎవరినైనా అడిగి, లేదా యూట్యూబ్‌లో చూసి చేసి వేడి వేడిగా లాగిస్తే చాలు. ఆ ఆనందమే వేరు. దూరంగా ఉన్న కుటుంబ సభ్యులతో వీడియో కాల్ మాట్లాడండి. వారంతం సంతోషంగా గడవడమే కాదు. రెట్టింపు ఉత్సాహంతో కొత్త వారాన్ని మొదలుపెడతాం. ❑

# టమాటా వెర్మిసెల్లి సూప్



**కావలసినవి :** టమాటా ముక్కలు- ముప్పావు కప్పు, వెర్మిసెల్లి-పావుకప్పు (చిన్నముక్కలుగా చేసి), నూనె-ఒక టేబుల్‌స్పూన్, వెల్లుల్లి ముక్కలు- రెండు టీ స్పూన్లు, ఉల్లి ముక్కలు (సన్నగా తరిగినవి)- రెండు టేబుల్ స్పూన్లు, టమాటా ప్యూరీ (గుజ్జు)- ఒక టేబుల్ స్పూన్, వెజిటబుల్ స్టాక్ మూడు కప్పులు, ఉప్పు-రుచికి సరిపడా, మీగడ, ఒక టేబుల్ స్పూన్.

**తయారీ :** వెడల్పాటి నానస్టిక్ పాన్‌లో నూనె వేడిచేయాలి. అందులో వెల్లుల్లి, ఉల్లి ముక్కలు వేసి ఓ మాదిరి మంట మీద రెండు నిమిషాలు వేగించాలి. తరువాత టమాటా ముక్కలు వేసి మరో రెండు నిమిషాలు వేగించాలి. టమాటా గుజ్జు, వెజిటబుల్ స్టాక్ వేసి మధ్యమధ్యలో గరిటెతో కలుపుతూ మరో మూడు నిమిషాలు ఉడికించాలి. పానని స్టవ్ మీద నుంచి దింపి చల్లార నివ్వాలి. బాగా చల్లారాక మిశ్రమాన్ని మిక్సీ జార్‌లో వేసి మొత్తగా బ్లెండ్ చేయాలి. ఈ మిశ్రమాన్ని పానలో వేసి అందులో వెర్మిసెల్లి ఉప్పు, మిరియాలు వేసి కలపాలి. ఓ మాదిరి మంట మీద మధ్యమధ్యలో గరిటెతో కలుపుతూ ఐదు నిమిషాలు ఉడికించాలి. లేదా వెర్మిసెల్లి మెత్తబడేవరకు ఉంచాలి. తరువాత మీగడ వేసి వేడివేడిగా తాగేయాలి. ❑

16-09Pg10exHMNWJQEBPR:Layout 1 1/2/02 7:43 PM Page 1



# టోకు ధరల ద్రవ్యోల్బణం ప్రతికూలమే..

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 15:** టోకు ధరల ద్రవ్యోల్బణం ఆగస్టులో వరుసగా ఐదవ నెలలో 0.52శాతం వద్ద ప్రతికూల స్థాయిలోనే ఉంది. జులైలో డబ్ల్యుపిఐ ద్రవ్యోల్బణం 1.36శాతం వద్ద ఉంది. వాణిజ్యం అండ్ పరిశ్రమల మంత్రిత్వ శాఖ డేటా ప్రకారం ఈ సంవత్సరం ఆగస్టులో ద్రవ్యోల్బణం ప్రతికూల రేటు మినరల్ ఆయిల్స్, బేసిక్ మెటల్స్, కెమికల్ ప్రొడక్ట్స్, టెక్స్‌టైల్స్, ఫుడ్ ప్రొడక్ట్స్ ధరలు తగ్గుముఖం పట్టాయి. ద్రవ్యోల్బణం రేటు ఆగస్టు 2023లో 2.37శాతంగా ఉంది. ఇది జులైలో 2.51 శాతంగా ఉంది. ఆహార వస్తువుల ద్రవ్యోల్బణం ఆగస్టులో 10.60శాతం వద్ద రెండంకెల స్థాయిలోనే ఉంది. కానీ ఈయేడాది జులైలో 14.25శాతం కంటే తక్కువగా ఉంది. జులై 2023తో పోలిస్తే ఆగస్టు 2023 నెలలో డబ్ల్యుపిఐ సూచికలో నెలవారీ మార్పు 0.33శాతంగా ఉంది. కేంద్రం డేటా ప్రకారం జులై 2023తోపోలిస్తే 2023 ఆగస్టులో మినరల్‌ఆయిల్స్ 4.02శాతం, విద్యుత్ 1.79 శాతం ధరలు పెరిగాయి. ఫుడ్ బాస్కెట్ ధరల పెరుగుదల ఆగస్టులో 10.6శాతంగా ఉంది. ఇది జులైతో 14.25శాతంగా ఉంది. అంటే ఫుడ్ బాస్కెట్ ధరల పెరుగుదల శాతం తగ్గుముఖం పట్టింది. అంటే ఫుడ్ బాస్కెట్ ధరల పెరుగుదల శాతం తగ్గుముఖం పట్టింది. కూరగాయలు, పప్పులు, ఉల్లి ధరలు ఇప్పటికీ అధికంగానే ఉన్నాయి. తృణధాన్యాలు 11.85శాతం, పప్పులు, ఉత్పత్తులు 13.04శాతం, సుగంధ ద్రవ్యాలు 23.19 శాతం, పాల ఉత్పత్తుల్లో 7.73 శాతం ద్రవ్యోల్బణం పెరుగుదల కొనసాగుతోంది. ధరలను అదుపు చేసేందుకు ప్రభుత్వం గత నెల రోజులుగా అనేక చర్యలు చేపట్టింది. 5 మిలియన్ టన్నుల గోధుమలు, 2.5 మిలియన్ టన్నుల బియ్యాన్ని బహిరంగ మార్కెట్‌లో విడుదల చేయాలని నిర్ణయించింది. మినప, కంది పప్పుపై పరిమితులను విధించింది. గోధుమలు, బాస్మతీయేతర వైట్ రైస్, చక్కెరపై ఎగుమతి నిషేధం విధించింది. ఉల్లి ఎగుమతులపై 40శాతం సుంకం విధించింది.




## టైమ్ మ్యాగజైన్ జాబితాలో ఇన్ఫోసిస్

**ముంబై, సెప్టెంబరు 15:** ఐటి దిగ్గజం ఇన్ఫోసిస్ లిమిటెడ్ టైమ్ మ్యాగజైన్ ప్రపంచంలోని 100 అత్యుత్తమ కంపెనీల లిస్ట్‌లో చోటు సంపాదించుకుంది. అంతేకాకుండా ఈ జాబితాలో చోటు దక్కించుకున్న భారతీయ సంస్థ ఇన్ఫోసిస్ మాత్రమే కాకుండా విశేషం. ప్రపంచ దిగ్గజ కంపెనీలకు ధీటుగా 64వ స్థానంలో ఇన్ఫీ తన ప్రత్యేకతను చాటుకుంది. అలాగే ప్రపంచంలోని తొలి మూడు ప్రొఫెషనల్ సేవల కంపెనీలలో ఒకటిగా కూడా ఇన్ఫోసిస్ నిలిచింది. ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు ఊతమిస్తున్న కంపెనీల ర్యాంకింగ్ మొత్తం 750 కంపెనీలను పేర్కొన్నాయి. అయితే ఇన్ఫోసిస్‌తో పాటు, మరో ఏడు భారతీయ కంపెనీలు 750 కంపెనీలున్న టైమ్ జాబితాలో ప్లేస్ దక్కించుకున్నాయి. ఆన్‌లైన్ డేటా ప్లాట్‌ఫారమ్ స్టాటిస్టా సంకలనం చేసిన 2023 ప్రపంచ అత్యుత్తమ కంపెనీల టాప్ 100 జాబితాలో చోటు దక్కించుకున్న ఏకైక భారతీయ కంపెనీ ఇన్ఫోసిస్. ఈ జాబితాలో మైక్రోసాఫ్ట్, ఆపిల్, ఆల్ఫాబెట్ మెటా లాంటి టెక్ కంపెనీలు టాప్‌లో ఉన్నాయి. రాబడి వృద్ధి, ఉద్యోగుల సంతృప్తి సర్వేలు, పర్యావరణ హిత విధానాలు, సామాజిక, కార్పొరేట్ గవర్నెన్స్ డేటా ఆధారంగా ఆ ర్యాంకింగ్‌లను కేటాయించారు. ఒకప్పుడు ప్రపంచ ఆర్థిక వ్యవస్థను నడిపించిన తయారీదారులు, వినియోగ వస్తువుల కంపెనీలు, ఫాస్ట్ మూవింగ్




టెక్ రాంకింగ్‌లున్నాయి. ఇక ఈ జాబితాలో విప్రో లిమిటెడ్ 174వ స్థానంలో, మహీంద్రా గ్రూప్ 210వ స్థానంలో, రిలయన్స్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ 248వ స్థానంలో, హెచ్‌సిఎల్ టెక్నాలజీస్ లిమిటెడ్ 262వ స్థానంలో, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు 418వ స్థానంలో, డబ్ల్యుఎన్ఎస్ గ్లోబల్ సర్వీసెస్ 596వ స్థానంలో, ఐటిసి లిమిటెడ్ 596వ స్థానంలో నిలిచాయి.

## రూ.90వేల కోట్ల ఆన్‌లైన్ విక్రయాలు: రెడ్‌సీర్ అంచనా!

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 15:** రాబోయే పండుగ సీజన్‌లో ఆన్‌లైన్ విక్రయాల జోరు కొనసాగనున్నట్లు మార్కెట్ రీసెర్చ్ సంస్థ 'రెడ్‌సీర్ స్ట్రాజీ కన్సల్టెంట్స్' అంచనా వేసింది. దాదాపు రూ.90వేల కోట్లు విలువ చేసే విక్రయాలు జరిగే అవకాశం ఉందని తెలిపింది. ఈ లెక్కన ఈ యేడాది 18-20శాతం వరకు వృద్ధి నమోదవుతుందని తెలిపింది. లాభాలు, వాణిజ్య ప్రకటనలు, ప్రమోషన్ ఆదాయం పరంగా చూస్తే మునుపెన్నడూ లేని విధంగా



ఈ సారి భారీ గణాంకాలు నమోదయ్యే అవకాశం ఉందని రెడ్‌సీర్ అంచనా వేస్తోంది. కనీసం 14 కోట్ల మంది ఆన్‌లైన్ షాపింగ్‌లో పాల్గొనే అవకాశం ఉందని తెలిపింది. వీరంతా పండుగ సీజన్‌లో కనీసం ఒక్కసారైనా ఆన్‌లైన్ లావాదేవీ జరుపుతారని అంచనా వేస్తోంది. కొవిడ్ నేపథ్యంలో గత మూడేళ్లుగా విక్రయాలు నెమ్మదించినట్లు పేర్కొంది. ఈ నేపథ్యంలో ఈ సారి షాపింగ్ సెంటిమెంట్ బలంగా ఉంటుందని తెలిపింది. పండుగ సీజన్‌లో పదేళ్లుగా ఇ-కామర్స్ సంస్థలు ప్రత్యేక విక్రయాలను నిర్వహిస్తున్నాయి. ఈ కాలంలో 'స్థూల సరుకుల విక్రయ విలువ' దాదాపు 20శాతం పెరిగింది. షాపింగ్‌లో పాల్గొనే వారి సంఖ్య కూడా 15శాతం పుంజుకుంది. 2014లో మొత్తం యేడాదిలో ఇ-కామర్స్ వేదికగా జరిగిన స్థూల సరుకుల విక్రయాల విలువ 27వేల కోట్ల రూపాయలు. 2023లో అది 5.25 లక్షల కోట్ల రూపాయలకు చేరుతుందని రెడ్‌సీర్ తాజాగా అంచనా వేసింది.

# గోధుమ ధరలు పైపైకి

## వాణిజ్యం

**ముంబై, సెప్టెంబరు 15:** దేశంలో గోధుమల ధరలు పెరుగుతూనే ఉన్నాయి. లోక్ సభ ఎన్నికలకు ముందు గోధుమల ధరలు పెరగడంతో ప్రభుత్వం రంగంలోకి దిగింది. ధరల పెరుగుదలను దృష్టిలో పెట్టుకుని కేంద్ర ప్రభుత్వం గోధుమల నిల్వ పరిమితిని 3వేల టన్నుల నుంచి 2వేల టన్నులకు తగ్గిస్తున్నట్లు ప్రకటించింది. ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం వెంటనే అమల్లోకి వచ్చింది. ఇటీవలి కాలంలో గోధుమ ధరల పెరుగుదలను దృష్టిలో పెట్టుకుని, స్టాక్ పరిమితిని సమీక్షించామని ఆహార కార్యదర్శి సంజీవ్ చోప్రా తెలిపారు. సెప్టెంబరు 14, 2023 నుంచి వ్యాపారులు, టోకు వ్యాపారులు, పెద్ద చైన్ రిటైలర్లు స్టాక్ పరిమితిని తగ్గించినట్లు చెప్పారు. నిల్వ పరిమితిని 2వేల టన్నులకు తగ్గించినట్లు వివరించారు. అంతకు ముందు జూన్ 12, 2023న ప్రభుత్వం గోధుమ వ్యాపారుల కోసం మార్చి 2024 వరకు 3వేల టన్నుల గోధుమ స్టాక్ పరిమితిని విధించింది. ప్రస్తుతం దీన్ని 2వేల టన్నులకు తగ్గించింది. గత నెలలో ఫ్యూచర్స్ ట్రేడింగ్‌లో ఎన్‌సిడిఇఎక్స్‌లో గోధుమ ధరలు నాలుగు శాతం పెరిగాయి. గోధుమల ధరల క్వింటాల్‌కు రూ.2,550కి పెరిగింది. దేశంలో తగినంత గోధుమ లభ్యత ఉందని, అయితే కొందరు కృత్రిమంగా గోధుమల కొరతను సృష్టించేందుకు ప్రయత్నిస్తున్నట్లు కనిపిస్తోందని ఆహార కార్యదర్శి చెప్పారు. గోధుమ దిగుమతులపై పన్నును



ఎత్తివేసే యోచన ప్రభుత్వం వద్ద లేదని స్పష్టం చేశారు. రష్యా నుంచి గోధుమల దిగుమతిపై ప్రభుత్వ వైఖరిని కూడా ఆయన స్పష్టం చేశారు. ప్రస్తుతం ప్రభుత్వం వద్ద అలాంటి ప్రణాళిక లేదని అన్నారు. ఆహార సరఫరా మంత్రిత్వ శాఖ తన విడుదలలో అన్ని గోధుమ నిల్వ సంస్థలు గోధుమ స్టాక్ పరిమితి పోర్టల్‌లో నమోదు చేసుకోవాలని స్పష్టం చేశారు. ప్రతి శుక్రవారం పోర్టల్‌లో స్టాక్ సమాచారాన్ని వారికి అందించాలని పేర్కొంది. అలాచేయని వ్యాపారులపై నిత్యావసర వస్తువుల చట్టం ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కొత్త ఆర్డర్ నోటిఫికేషన్ జారీ చేసిన 30 రోజుల్లోగా నిర్దేశిత స్టాక్ పరిమితికి మంచి ఎక్కువ స్టాక్ ఉన్న వ్యాపారులు నిర్ణీత పరిమితిలోపు స్టాక్‌ను తీసుకురావాలని ప్రభుత్వం తెలిపింది. దేశంలో గోధుమలకు కృత్రిమ కొరత ఏర్పడకుండా చూసేందుకు, కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం స్టాక్ పరిమితిని పర్యవేక్షిస్తూనే ఉంటాయని చెప్పింది. ధరలను నియంత్రించేందుకు, మార్కెట్‌లో అందుబాటులో ఉండేలా నిశితంగా పరిశీలిస్తామని ప్రభుత్వం స్పష్టం చేసింది.

# రిలయన్స్ రిఫైనరీ యూనిట్స్ తాత్కాలిక క్లోజ్!

**ముంబై, సెప్టెంబరు 15:** దేశంలో అత్యంత విలువైన కంపెనీగా రిలయన్స్ ఇండస్ట్రీస్ కొనసాగుతోంది. ఈగ్రూపు కంపెనీల్లో ఆయిల్ రిఫైనరీ యూనిట్లు కూడా ఓ భాగంగా ఉన్నాయి. రష్యా చమురు వల్ల భారీగా లాభపడుతున్న ఈ విభాగాన్ని మూసివేస్తున్నట్లు వచ్చిన వార్తలు కలకలం రేపాయి. తనిఖీ, నిర్వహణ కార్యకలాపాల కోసం ముందుగా నిర్ణయించిన షెడ్యూల్‌కు అనుగుణంగా ఈ చర్యలు తీసుకుంటున్నట్లు కంపెనీ క్లారిటీ ఇవ్వడంతో ఇన్వెస్టర్లు ఊపిరిపీల్చుకున్నారు. ఇందులో భాగంగా జామ్ నగర్ ప్లాంట్‌లోని 3 యూనిట్లను తాత్కాలికంగా మూసివేయనున్నట్లు వెల్లడించింది. ప్రపంచంలోని అతిపెద్ద రిఫైనింగ్ కాంప్లెక్స్‌గా జామ్‌నగర్ యూనిట్ ప్రఖ్యాతిగాంచింది. దీనిలో రోజుకు 1.4మిలియన్ బ్యారెల్స్ రిఫైనింగ్ సామర్థ్యంతో కూడిన 2 యూనిట్లున్నాయి. వీటిలో క్రూడాయిల్ డిస్టిలేషన్ యూనిట్‌ను ప్రస్తుతం నిలిపివేస్తున్నట్లు ఎక్స్ఛేంజీలకు కంపెనీ తెలిపింది. సుమారు ఏడువారాల పాటు మెయింటెనెన్స్ పనులు కొనసాగుతాయని స్పష్టం చేసింది. మూసివేయనున్న 3 యూనిట్లు మినహా ఇతర విభాగాలు ఎప్పటిలాగే పనిచేస్తాయని రిలయన్స్ ఇండస్ట్రీస్ వెల్లడించింది. ఈ చర్యల వల్ల జామ్ నగర్ కాంప్లెక్స్ మొత్తం కార్యకలాపాలపై ఎటువంటి ప్రభావం ఉండదని చెప్పింది. అయితే వీటి మూసివేత వల్ల కంపెనీ ముడి దిగుమతులు తగ్గి, గ్యాసోలిన్ మార్జిన్లు పెరుగుతాయని మార్కెట్ వర్గాలు భావిస్తున్నాయి.

# నిఫ్టీ రికార్డు క్లోజింగ్

**ముంబై, సెప్టెంబరు 15:** దలాల్ స్ట్రీట్‌లో రికార్డుల మోత మోగింది. దేశీయ సూచీలు రికార్డుస్థాయిల వద్ద ఉత్సాహంగా ముగిసాయి. ప్రధానంగా బ్యాంకు, ఐటి, ఆటో షేర్లు భారీ లాభాలను ఆర్జించాయి. గత కొన్ని సెషన్లుగా దూకుడుగా ఉన్న నిఫ్టీ శుక్రవారం 20,200 పాయింట్ల మార్కును దాటింది. చివరికి సెన్సెక్స్ 320 పాయింట్లు పెరిగి 67,838.63 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 89 పాయింట్లు పెరిగి 20,192 పాయింట్ల వద్ద నిలిచింది. ఎఫ్ఎంసిజి, ఆయిల్ అండ్ గ్యాస్, పవర్, రియాల్టీ 0.4-1శాతం చొప్పున క్షీణించగా, ఆటో, బ్యాంకు, ఫార్మా, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ 0.3-1 శాతం పెరిగాయి. బజాజ్ ఆటో, గ్రాసిమ్, మహీంద్రా అండ్ మహీంద్రా, హీరో మోటో కార్ప్, హెచ్‌సిఎల్ టెక్నాలజీ టాప్ గెయినర్స్‌గా ఉండగా, జియో ఫైనాన్షియల్, బిపిసిఎల్, ఏసియన్ పెయింట్స్, హిందుస్థాన్ యూనిలీవర్, టాటా కన్స్యూమర్ వంటి షేర్లు టాప్ లూజర్స్‌గా నిలిచాయి.



## భారత్ మార్కెట్‌పై గ్లోబల్ లగ్జరీ బ్రాండ్ల ఆసక్తి!

**ముంబై, సెప్టెంబరు 15:** గ్లోబల్ లగ్జరీ బ్రాండ్లు గూచి, కార్టియర్, లూయిస్ విటన్ సహా ఇతర కంపెనీలు భారత్ మార్కెట్‌పై కన్నేశాయి. వేగవంతమైన వృద్ధిని సాధిస్తున్న భారత మార్కెట్లో అవకాశాలను అందిపుచ్చుకునేందుకు లగ్జరీ బ్రాండ్లు భారత్ మార్కెట్‌కు క్యూ కడుతున్నాయి. దీనికోసం ఆసియాలోనే అత్యంత సంపన్నుడైన ముఖేష్ అంబానీకి చెందిన ముంబై, మాల్‌లో రిటైల్ స్థలాలను లీజుకు తీసుకోవడానికి ఒప్పందం చేసుకున్నాయి. ఆర్థిక వ్యవస్థ వృద్ధితో పాటు దేశంలో పెరుగుతున్న మిలియనీర్లను దృష్టిలో పెట్టుకుని కంపెనీలు దేశీయ మార్కెట్లో పెద్ద ఎత్తున విస్తరించాలని భావిస్తున్నాయి. ఇంకా డజనుకుపైగా లగ్జరీ వినియోగవస్తువులబ్రాండ్లు ఈయేడాది పండుగ సీజన్‌కు దేశీయమార్కెట్లో అడుగుపెట్టేందుకు సిద్ధంగాఉన్నాయి. గత కొంతకాలంగా దేశంలోని చిన్నపట్టణాల్లో కూడా ప్రీమియం కొనుగోళ్లుపెరుగుతున్నాయి. అధిక ఆదాయమే దీనికి కారణం.




## సూపర్‌ఫోర్ మ్యాచ్‌లో

# పోరాడి ఓడిన భారత్

### ఆరుపరుగుల తేడాతో గెలిచిన బంగ్లాదేశ్

**కొలంబో, సెప్టెంబరు 16:** ఫైనల్‌మ్యాచ్‌కు ప్రాక్టీస్‌మ్యాచ్‌గా భావించిన భారత్ శుక్రవారం నిర్వహించిన బంగ్లా భారత్ మ్యాచ్‌లో ఆరుపరుగుల తేడాతో ఓటమి పాలయింది. తొలుత బ్యాటింగ్‌చేసిన బంగ్లాదేశ్ 8 వికెట్ల నష్టానికిగాను 265 పరుగులుచేసింది. తదనంతరం లక్ష్యఛేదనలో భారత్ చివరి వరకూ పోరాడినా 259 పరుగులకే ఆలౌట్ అయింది. చివరకు బంగ్లాదేశ్ ఆరు పరుగుల తేడాతో పోరాడి గెలిచింది. బంగ్లా జట్టులో కెప్టెన్ షకీబ్ అల్‌హసన్ 85 బంతుల్లో ఆరుఫోర్లు మూడు సిక్స్‌లతో 80 పరుగులుచేసాడు. టౌహిత్ హృదయ్ 81 బంతుల్లో ఐదు ఫోర్లు రెండు సిక్స్‌లతో 54 పరుగులుచేసాడు. ముందుగా బ్యాటింగ్‌చేయడంతో బంగ్లాజట్టు 265 పరుగులవరకూస్కోరును లాగింది. చివరిలో నసుమ్ అహ్మద్ 44, మెహదీ హసన్ 29 పరుగులతో నాటౌట్‌గా నిలిచాడు. భారత బౌలర్లలో శార్దూల్‌ఠాకూర్ 65 పరుగులిచ్చి 3 వికెట్లుతీస్తే మహ్మద్ షమీ 35 పరకుగులిచ్చి రెండు వికెట్లు తీసాడు. ప్రసిద్‌కృష్ణ, అక్షర్‌పటేల్, రవీంద్రజడేజాకు తలో వికెట్ దక్కింది. టాస్ ఓడి బ్యాటింగ్‌చేపట్టిన బంగ్లాకు ఆదిలోనే గట్టిషాక్ తగిలింది. ఇన్నింగ్స్ 3వ ఓవర్‌లోనే ఓపెనర్ లిటన్‌దాస్‌నుమహ్మద్‌షమీ డకౌట్‌గా పంపించాడు. మరో ఓపెనర్ తన్జిద్ హసన్‌ను శార్దూల్‌ఠాకూర్ క్లీన్ బౌల్డ్‌చేసాడు. క్రీజులోకి వచ్చిన అనముల్ హక్‌ను నాలుగుపరుగులకే ఠాకూర్ పెవిలియన్‌చేరిస్తే మెహదీ హసన్‌ను 13 పరుగులవద్ద అక్షర్‌పటేల్ ఔట్‌చేసాడు. దాంతో బంగ్లాదేశ్ 59 పరుగులకే ఐదు వికెట్లు కోల్పోయి పీకల్లోతు కష్టాల్లోపడింది. ఈపరిస్థితిలో కెప్టెన్ షకీబ్ అల్‌హసన్ తౌహిద్ హృదయ్‌లు బంగ్లాదేశ్‌ను ఆదుకున్నారు. వీలుచిక్కినపుడల్లా బంతిని బౌండరీలకు తరలించారు. దీనికితోడు భారత ఫీల్డింగ్ తప్పులుకూడా వీరికి కలిసొచ్చాయి. ఇక భారత్ పరంగా చూస్తే శుభ్‌మన్‌గిల్ సెంచరీ వృధాఅయింది. అక్షర్‌పటేల్‌వీరోచిత పోరాటం విజయాన్ని తీసుకురాలేదు. 49.5 ఓవర్లలోనే 259 పరుగులకు ఆలౌట్ అయింది. ఇద్దరూ కూడా కీలక సమయాల్లో ఔట్ అయ్యారు. బంగ్లా బౌలర్లలో ముస్తఫిజుర్‌రహ్మాన్ మూడు వికెట్లతో చెలరేగితే తన్జిమ్ హసన్ షకీబ్ రెండు వికెట్లు తీసాడు.

## వాటర్ బాయ్‌గా కోహ్లి

**కొలంబో:** టీమిండియా తన చివరి సూపర్‌ఫోర్ మ్యాచ్‌ను బంగ్లాదేశ్‌తో ఆడుతోంది. ఫైనల్‌కుముందు జరుగుతున్న ఈప్రాక్టీస్ మ్యాచ్‌లో కోహ్లికి విశ్రాంతి ఇచ్చారు. దీంతో ఆతడు వాటర్‌బాయ్‌గా మారాడు. బంగ్లా ఆటగాడు అనముల్ హక్ ఔట్ అయిన తర్వాత కోహ్లిమైదానంలో ఉన్న తన సహచరులకు నీళ్ల బాటిళ్లు తీసుకెళ్లాడు. ఆ సమయంలో ఆతడు పరుగెత్తిన తీరు ఫన్నీగా ఉంది. ఇందుకు సంబంధించిన విడియోలు ప్రస్తుతం సోషల్‌మీడియాలో వైరల్‌గా మారడంతో విరాట్‌కామెడీ టైమింగ్‌కు నెటిజన్లు ఫిదా అయిపోయారు. తాజాగా ఆసియాకప్‌లో బంగ్లాతో జరుగుతున్న మ్యాచ్‌లో కోహ్లి వాటర్‌బాయ్ అవతారం అందరినీ నవ్వించింది.

# బంగ్లాతో మ్యాచ్‌లో హిట్‌మ్యాన్ అరుదైన రికార్డు

**కొలంబో:** బంగ్లాదేశ్‌తో జరుగుతున్న మ్యాచ్‌లో హిట్‌మ్యాన్ కెప్టెన్ రోహిత్‌శర్మ మరో అరుదైన ఘనత సాధించాడు. ఆసియాకప్ 2023లో భాగంగా బంగ్లాదేశ్‌తోజరుగుతున్న ఈ మ్యాచ్‌లో మెహిదీ హసన్ మీరజ్‌క్యాచ్ వన్డేల్లో 91వ క్యాచ్‌పట్టడంద్వారా హిట్‌మ్యాన్ అంతర్జాతీయ క్రికెట్‌లో అన్ని ఫార్మాట్లలోను కలిపి 200 క్యాచ్‌మార్కును అందుకున్నాడు. అంతర్జాతీయ క్రికెట్‌లో రోహిత్‌కుముందు 34 మంది ఈ ఘనత సాధించారు. 449 మ్యాచ్‌ల్లో హిట్‌మ్యాన్ 200 క్యాచ్‌లుఅందుకున్నాడు. అంతర్జాతీయ క్రికెట్‌లో అన్ని ఫార్మాట్లలో కలిపి అత్యధిక క్యాచ్‌లు అందుకున్న రికార్డు లంకదిగ్గజం మహేళ జయవర్ధనేపేరిట ఉంది. జయవర్ధనే 652 మ్యాచ్‌ల్లో మొత్తం 440 క్యాచ్‌లు అందుకున్నాడు. ఈజాబితాలో రోహిత్‌కుముందు రాహుల్‌ద్రవిడ్ 334, విరాట్‌కోహ్లి 303, అజహరుద్దీన్ 261, సచిన్ టెండూల్కర్ 256 లాంటి భారత ఆటగాళ్లు ఉన్నారు.












24.5 cm డిస్‌ప్లేతో స్మార్ట్ మిర్రర్ మోనిటర్^



ఇల్యూమినేటడ్ స్కఫ్ ప్లేట్^



అడ్వాన్స్డ్ ఆంబియెంట్ లైటింగ్ సిస్టమ్^



పడల్ ల్యాంప్^

for a test drive, call on 1800 315 4444. select variants available in CSD. special offers for defence personnel, government, PSU and corporate employees. for bulk enquiries, contact corpsales@renault.com
for further details, connect on renault.co.in

terms and conditions apply. *benefits up to ₹65 000/- are applicable on select variants of the BS6 step 2 range. benefits include cash up to ₹25 000/- on select variants, exchange benefits up to ₹20 000/- on select variants & loyalty cash up to ₹20 000/- on select variants. Renault Urban Night Edition is available in all models - TRIBER/KIGER/KWID - for a limited period till stocks last in a single color option - stealth black. ^accessories shown as part of the Urban Night Limited Edition are exclusive to the edition and are covered by warranty for 2 years or 50 000 km, whichever is earlier (same as the vehicle). all mentioned benefits except cash benefits shall be applicable on the Urban Night Limited edition variants. any other accessory purchased in addition to these, will be subject to standard accessory warranty of 1 year or 20 000 km. every precaution has been taken to ensure that this publication is accurate and up to date on the date it is printed. please contact your nearest dealer for the latest information. all rights are reserved. the reproduction in any format and by any means of all or part of this publication without prior written authorization from Renault is prohibited. corporate/PSU/defence personnel/government employee/professional benefits applicable on each model are basis eligibility of the customer and based on submission of required proof by the customer. for detailed offers, visit www.renault.co.in/offers. Renault India Pvt. Ltd. reserves the right at its absolute discretion to withdraw the offer, or vary any of these terms and conditions at any time without prior notice. offers may vary across variants and cities. the above mentioned offers & benefits are valid till 30th September 2023 and can be availed through Renault dealerships. Renault India Pvt. Ltd. shall not be liable for any loss or damage arising from your failure to comply or understand the offer details. in the event of any dispute, all matters shall be governed by all applicable laws of India, and court at Gurugram shall have the exclusive jurisdiction. for detailed terms and conditions, please visit www.renault.co.in

SHOWROOM: ANDHRA PRADESH: VISAKHAPATNAM: RENAULT Visakhapatnam Mob: +91 8527240397.


Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.